అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

బుధవారం 20-9-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 231 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



టాటా..వీడుకోలు


గ్రూప్ ఫోటోతో పాత పార్లమెంట్ భవనానికి బైబై



నూతన పార్లమెంట్‌లో అడుగుపెట్టడానికి కొన్ని గంటల ముందు లోక్‌సభ, రాజ్యసభ సభ్యులంతా పాత భవనం లోపలి ప్రాంగణంలో సమావేశమయ్యారు. అందరూ కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఆ తరువాత లోక్‌సభ సభ్యులు, రాజ్యసభ సభ్యులు వేర్వేరుగా గ్రూఫ్ ఫోటోలకు పోజులిచ్చారు. ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్, ప్రధాని మోడీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ నారాయణ్ సింగ్, మాజీ ప్రధానులు మన్మోహన్ సింగ్, హెచ్‌డి దేవెగౌడ మొదటి వరుసలో కూర్చున్నారు. మరో ఫోటోలో ఉపరాష్ట్రపతి, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మధ్యలో ప్రధాని మోడీ కూర్చుకున్నారు. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే, కేంద్ర మంత్రులు, లోక్‌సభలో ఎనిమిది, అంతకంటే ఎక్కువ మంది, రాజ్యసభలో ఐదు అంతకంటే, అంతకంటే ఎక్కువ మంది సభ్యుల బలం కలిగిన పార్టీల నాయకులు, సీనియర్ సభ్యులు, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, లోక్‌సభ, రాజ్యసభ సెక్రెటరీ జనరల్స్ ముందు వరుసలో కూర్చున్నారు.

అయితే ఈ కార్యక్రమంలో చిన్నపాటి అపశృతి చోటు చేసుకుంది. బీజేపీ రాజ్యసభ ఎంపీ నరహరి అమీన్ స్పృహ కోల్పోయారు. 68 ఏండ్ల నరహరి అమీన్ ఉన్నట్టుండి కుప్పకూలిపోయారు. దీంతో వెంటనే మిగతా సభ్యులంతా కలిపి ఆయనను పైకి లేపారు. మంచి నీళ్లు ఇచ్చారు. దీంతో 5 నిమిషాలపాటు ఆందోళనకర వాతావరణం నెలకొంది. అయితే ఆ తర్వాత నరహరి కోలుకున్నారు. దీంతో మళ్లీ తిరిగి ఫోటో సెషన్‌లో పాల్గొన్నారు.

రాజ్యాంగం పట్టుకొని కొత్త భవనంలోకి అధీర్ రంజన్ చౌదరి



పాత పార్లమెంట్‌లో ఫోటో సెషన్ ముగిసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోడీతో సహా ఎంపీలంతా నూతన పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. ఎంపీలంతా పాత భవనం నుంచి కొత్త భవనకు వరకు పాదయాత్రగా వెళ్లారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రులు పీయూశ్ గోయల్, నితిన్ గడ్కరీ, ఇతర సభ్యులు కొత్త పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. అలాగే లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత అయినా నాయకుడు అధీర్ రంజన్ చౌదరి, ఎంపీలు రాహుల్ గాంధీ, గౌరవ్ గొగోయ్ తదితరులు మధ్యాహ్నం లోక్‌సభ సమావేశాల నిమిత్తం పార్లమెంటు కొత్త భవనంలోకి ప్రవేశించారు. కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటు కొత్త భవనంలోకి ప్రవేశించినప్పుడు అధీర్ రంజన్ చౌదరి

...5లో

ఏ చిన్న అవకాశం దొరికినా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓట్ల రాజకీయానికి సిద్ధమైపోతోంది. ఇన్నాళ్లూ అటకెక్కించిన మహిళా బిల్లును ఎట్టకేలకు ఎన్నికల ముందు పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టింది. కారణాలేమైనప్పటికీ ప్రతిపక్షాలు సైతం బిల్లును స్వాగతిస్తుండటంతో ఆమోదం ఖాయంగా కనిపిస్తోంది. కానీ జనగణన, ఆ పైన నియోజకవర్గాల పునర్విభజన జరిగిన తర్వాతే బిల్లు అమల్లోకి వస్తుందని బీజేపీ సర్కారు మెలిక పెట్టడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇందులో ఎన్నికల్లో బూస్టింగ్ అవుతుందనే ఉద్దేశమే తప్ప, బిల్లు అమలు పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదనే విమర్శలు తలెత్తుతున్నాయి.

లోక్‌సభలో మహిళా బిల్లు..



నియోజక వర్గాల పునర్విభజన తర్వాతేనంటూ మెలిక

- 2029 తార్వాతే ఆచరణకు
- అమలు 15 ఏండ్లే
- నేడు చర్చ



న్యూఢిల్లీ : చట్ట సభల్లో మహిళలకు 33శాతం సీట్లు కేటాయించే రిజర్వేషన్ల బిల్లు ఎట్టకేలకు లోక్‌సభ ముందుకు వచ్చింది. అయితే, ఈ బిల్లు వల్ల తక్షణమే మహిళా లోకానికి జరిగే ప్రయోజనం ఏమీ లేదు. బిల్లులో పేర్కొన్న అంశాల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన సకాలంలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పూర్తయి, ఎటువంటి న్యాయపరమైన వివాదాలు తలెత్తకుండా ఉంటే 2029 ఎన్నికల నాటికి రిజర్వేషన్లు అమలులోకి వచ్చే అవకాశం ఉంది. అప్పుడు కూడా దిగువ సభలకే రిజర్వేషన్లను పరిమితం చేశారు. రాష్ట్రాలలో శాసనసభకు, కేంద్రంలో లోక్‌సభకు మాత్రమే నూతన బిల్లు ప్రకారం రిజర్వేషన్లు వర్తిస్తాయి. ఈ బిల్లు అమలులోకి వచ్చిన తరువాత 33 శాతం రిజర్వేషన్లు 15 సంవత్సరాలు మాత్రమే అమలులో ఉంటాయి. ఆ తరువాత సమీక్షించి నిర్ణయం తీసుకుంటారు.

శాసనమండళ్లు, రాజ్యసభకు ఈ బిల్లు వర్తించదు. మరోవైపు ఒబిసిలను విస్మరించారంటూ ఇప్పటికే నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పార్లమెంటు నూతన భవనంలో మంగళవారం జరిగిన మొట్టమొదటి సమావేశంలోనే కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. నారి శక్తి వందన్ అభియాన్ పేరుతో రూపొందించిన ఈ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. న్యాయశాఖ మంత్రి బిల్లును ప్రవేశపెట్టడానికి ముందు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మాట్లాడుతూ ఈ బిల్లుతో కొత్త చరిత్రను రాస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 19 దేశ చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతుందని అన్నారు. బిల్లుపై లోక్‌సభలో నేడు (బుధవారం) చర్చ, ఓటింగ్ జరగనుంది. లోక్‌సభ ఆమోదం అనంతరం గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. మహిళా బిల్లు 2010లోనే రాజ్యసభలో ఆమోదం పొందింది. అయితే, తాజాగా క్యాబినెట్ ఆమోదం పొందిన బిల్లు 2010 నాటిది కాదని, కేంద్రం కొత్తగా రాజ్యాంగానికి సవరణ ప్రతిపాదించిందని,

...5లో

ఏకగ్రీవంగా ఆమోదం తెలపండి

'మహిళా రిజర్వేషన్ బిల్లును సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించండి. ఎంతో ముఖ్యమైన బిల్లును తీసుకువస్తున్నాం. మహిళల నేతృత్వంలో అభివృద్ధి జరగడమే లక్ష్యం. ఇది మన ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది.'

- ప్రధాని మోడీ

మరో జుమ్లా కాకూడదు



మహిళా రిజర్వేషన్ల బిల్లు 2024 ఎన్నికలకు ముందు ఓటర్లను మభ్యపెట్టడానికి ఉద్దేశించిన మరో మోడీ జుమ్లా కాకూడదు. ఈ మేరకు ' ఇది ఎప్పుడు ఆమోదం పొందినా తదుపరి జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన పూర్తయిన తరువాతే 2029నాటికి అమలులోకి వస్తాయి'. ' ఎట్టకేలకు మహిళా రిజర్వేషన్ల బిల్లు వచ్చింది. 2014 ఎన్నికల ప్రచార సమయంలో తాను ప్రధాని అయితే మొట్టమొదట ఈ బిల్లునే తీసుకువస్తానని హామీ ఇచ్చారు. అప్పటి నుండి ఇప్పటి వరకు 10 సంవత్సరాల సమయం గడిచింది. ఈ బిల్లుకోసం 25 సంవత్సరాల సుదీర్ఘ సమయం వేచి చూశాం'.2010లో రాజ్యసభ సభ్యునిగా బిల్లు ఆమోదం కోసం ఓటు వేశా.

- సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఏచూరి

బీజేపీకి లాభం చేకూర్చడానికే ఎంఐఎం థర్డ్ ఫ్రంట్

రెండు ఫ్రంట్లకు సమానదూరమనే బీఆర్ఎస్ వైఖరి కూడా ఈ కోవలోనిదే..

- సెక్యులర్ శక్తులను ఏకం చేయడమే ప్రత్యామ్నాయం : సీపీఐ(ఎం)



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో మూడో ఫ్రంట్‌ను సీఎం కేసీఆర్‌తో కలిసి ఏర్పాటు చేస్తామని ఎంఐఎం అధినేత, పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఒవైసీ ప్రకటించడం మతోన్మాద బీజేపీకి ఉపయోగపడేలా ఉందని సీపీఐ(ఎం) పేర్కొంది. ఈ చర్య మత ప్రాతిపదిక రాజకీయాలకు మేలు చేసి, దేశ సమైక్యత, సమగ్రతకు నష్టం కల్గిస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలోని రెండు ఫ్రంట్‌లకు సమదూరం పాటిస్తామని బీఆర్ఎస్ ప్రకటించడం కూడా బీజేపీకి దోహదపడే చర్యేనని వివరించింది.

ఈ రెండు పార్టీలు పరస్పరం సహకరించుకునే ధోరణి, వైఖరులను పార్టీ రాష్ట్ర కమిటీ ఖండించింది. ఈ మేరకు సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో జరిగిన అనేక శాసనసభల ఎన్నికల్లో పోటీ చేసిన ఎంఐఎం బీజేపీ వ్యతిరేక ఓట్లను చీల్చి ఆ పార్టీకి లాభం చేకూర్చిందని గుర్తుచేశారు. ఫలితంగా బీహార్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో సెక్యులర్ ఓట్లు చీలిపోయాయని తెలిపారు. తాజాగా థర్డ్ ఫ్రంట్ అనే ప్రకటన కూడా అందులో భాగమేనని విమర్శించారు.

ప్రతీ ఎన్నికల సందర్భంలోనూ ఎంఐఎం వైఖరి ఇదే విధంగా ఉండటాన్ని గమనించాలని కోరారు. దేశంలో బీజేపీ మతోన్మాద ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి సెక్యులర్ శక్తులు ఒక్కటై ఎన్డీఏ కూటమిని ఎదుర్కొంటుంటే, ఎంఐఎం చెప్పే థర్డ్ ఫ్రంట్ వల్ల ఎవరికి లాభం? అని ఆయన ప్రశ్నించారు. మరోపక్క యూనిఫాం సివిల్ కోడ్, ఎన్నార్సీ వంటి చట్టాలను తెచ్చి దేశంలోని మైనార్టీల హక్కులు కాలరాయడానికి బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని గుర్తుచేశారు. అలాంటి పార్టీకి మేలు చేసే విధంగా ఎంఐఎం వ్యవహరించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. అదే సందర్భంలో బీజేపీ వ్యవహరిస్తున్న పద్ధతిలోనే

...13లో



బీఆర్ఎస్‌కు కౌంట్‌డౌన్

మిగిలింది 98 రోజులే...

- కారు, కమలం, కైట్ ముసుగు తొలగిపోయింది
- భారతమాత గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదు
- మెరుగైన ధరణిని తెస్తాం
- సీడబ్ల్యూసీ సమావేశాలను జయప్రదం చేసిన నేతలకు ధన్యవాదాలు : రేవంత్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ పాలనకు ఇంకా 98రోజులే మిగిలి ఉన్నాయని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ విజయభేరి సభ జయప్రదం కావడాన్ని బీఆర్ఎస్ నేతలు తట్టులేకపోతున్నారని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను నెరవేర్చారని తెలిపారు. తెలంగాణ తల్లి సోనియమ్మను స్వాగతించాల్సింది పోయి...బీఆర్ఎస్ నేతలు విమర్శించడం సిగ్గుచేటన్నారు. వారు రాజకీయ విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బహురూపుల వేషాలు వేస్తూ విజయభేరి సభను అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రానికి రావడంతో బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీల ముసుగులు తొలగిపోయాయనీ, కారు, కమలం, కైట్ వేర్వేరు కాదనీ, అవి ఒక్కటేనని తెలిపోయిందన్నారు. సోమ వారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మాజీ ఎంపీలు మధుయాష్కీగౌడ్, అంజన్‌కుమార్‌యాదవ్, మల్లు రవి, మాజీ మంత్రి షబ్బీర్ అలీ,

...13లో

ఖలిస్థానీ చిచ్చు..

- కెనడా దౌత్యవేత్త బహిష్కరణ
- ఐదు రోజుల్లో దేశం విడిచి వెళ్ళాలని కేంద్రం ఆదేశం
- ముందుగా కెనడాలోని భారత దౌత్యవేత్తపై బహిష్కరణ వేటు



వివరాలు 13లో...

ఏపీ విభజన సరిగా జరగలేదు

- రెండు రాష్ట్రాల్లో రక్తపాతానికి దారితీసింది : పార్లమెంట్‌లో మోడీ
- అవమానించడమే : రాహుల్ గాంధీ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా సోమవారం ప్రధాని మోడీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విభజనపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను విభజించడం రెండు రాష్ట్రాల్లో రక్తపాతానికి దారితీసిందని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ విభజన సరిగా జరగలేదని, ఈ విభజన రెండు రాష్ట్రాలనూ సంతృప్తి కలిగించలేదని అన్నారు. తెలంగాణ ఏర్పాటు ఎంతో కష్టంతో

...13లో

ద్వేషం కాదు దేశం ముఖ్యం

- దేశమంటే రాష్ట్రాల సమాహారం: తెలంగాణపై ప్రధాని వ్యాఖ్యలపై కేటీఆర్ ఆగ్రహం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ద్వేషం కాదు...దేశం ముఖ్యం. దేశమంటే రాష్ట్రాల సమాహారమని మంత్రి కేటీఆర్ తెలిపారు. తెలంగాణపై ప్రధానమంత్రి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఈ మేరకు మంగళవారం ట్వీట్ చేశారు. ఏ పార్లమెంటు సాక్షిగా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారో, అదే పార్లమెంటు

...13లో

నేటినుంచి డీఎస్సీ దరఖాస్తుల స్వీకరణ

- 5,089 ఉపాధ్యాయ పోస్టుల్లో 2,598 పోస్టులు మహిళలకే

వివరాలు 5లో..

నేటినుంచి ఎడ్‌సెట్, పీఈసెట్ కౌన్సెలింగ్



వివరాలు 13లో...

చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్ ...

- ఎన్నికల వేళ కుట్ర : న్యాయవాదులు హరీశ్ సాల్వే,సిద్ధార్థ్ లూథ్రా
- ఏపీ హైకోర్టులోముగిసిన వాదనలు

13లో..

రాలనున్న కమలం రేకులు..



మునుగోడులో గెలిచి.. రాష్ట్రంలో తిష్ట వేద్దామనుకుంటే, ఆ పాచిక పారలేదు... పార్టీలో చేరి ఖమ్మం జిల్లాలో మాంచి ఊపు తెస్తాడనుకున్న పొంగులేటి హ్యాండిచ్చి...కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ దెబ్బలకే వాడిపోయిన కమలానికి ఇప్పుడు మరో చిక్కొచ్చి పడింది. ఈ చిక్కుతో దాని రేకులు మరిన్ని రాలిపోనున్నాయని సమాచారం. బీజేపీలో సీనియర్లుగా ఉన్న పలువురు నేతలు ఆ పార్టీని వీడి 'అభయ హస్తం' అందుకునేందుకు రెడీ అయ్యారు.

హస్తం గూటికి బీజేపీ సీనియర్లు...?

- రాజగోపాల్, వివేక్, విజయశాంతి, కొండా విశ్వేశ్వరరెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి రహస్య మంతనాలు

హైదరాబాద్‌లో భేటీ- భవిష్యత్ కార్యాచరణపై చర్చ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వినాయక చవితి పండుగ రోజైన సోమవారం మాజీ ఎంపీలు కొండా విశ్వేశ్వరరెడ్డి, విజయశాంతి, రవీంద్రనాయక్, మాజీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి, సీనియర్ నేతలు గరికపాటి రామ్మోహనరావు, చాడా సురేశ్‌రెడ్డిలు హైదరాబాద్‌లో రహస్యంగా భేటీ అయ్యారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం... పెద్దపల్లి మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామి ఇంట్లో వీరంతా సమావేశమయ్యారు. బీజేపీ అధిష్టానం, రాష్ట్ర నాయకత్వం గత కొంతకాలంగా తమ పట్ల అనుసరిస్తున్న తీరుపై వీరు గుర్రుగా ఉన్నారు. బీజేపీ బీఆర్ఎస్‌కు దగ్గరవుతుండటంతోపాటు పార్టీలో బండి, ఈటల, కిషన్‌రెడ్డికే ప్రాధాన్యతనిస్తూ... తమను పట్టించుకోవటం లేదని వారు తమ సన్నిహితుల వద్ద వాపోయారని తెలిసింది. ప్రతీ సందర్భంలోనూ, ప్రతీ కమిటీలోనూ ఆ ముగ్గురికే పెద్ద పీట వేస్తూ సీనియర్లమైన తమను గుర్తించటం లేదంటూ వారు అలకపాన్పు ఎక్కారు. ఇదే విషయమై గతంలో కూడా ఈ సీనియర్లు తమ నిరసన గళాలను విప్పారు. అధిష్టానంతో తాడో పేడో తేల్చుకోవాలని భావించినా... ఢిల్లీ పెద్దల జోక్యంతో అది అప్పటికి ఆగిపోయింది. కానీ ఇటీవల మారిన రాజకీయ పరిణామాలు, ముఖ్యంగా కాంగ్రెస్‌కు జోష్ పెరిగిందనే వాతావరణం ఏర్పడటంతో మళ్లీ ఈ సీనియర్లందరూ తమ భవిష్యత్ కార్యాచరణపై సమాలోచనలు జరిపినట్టు తెలిసింది. మరోవైపు ఈ ఎనిమిది మందిలో ఐదారుగురిని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించాలని బీజేపీ భావించింది. ప్రస్తుతం వారు రహస్యంగా భేటీ కావటం, కాంగ్రెస్ వైపు చూస్తున్నారనే సంకేతాలతో కమలంలో కలకలం రేగుతోంది. మొన్నటి కాంగ్రెస్ విజయభేరీ సభ నేపథ్యంలో...సోనియాగాంధీని

...5లో

రేపే 'డబుల్' ఇండ్ల పంపిణీ

ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు

- మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో లబ్దిదారులకు అందజేత
- గ్రేటర్‌లోని తొమ్మిది ప్రాంతాల్లో 13,800 మందికి ఇండ్లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రెండో విడత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి అంతా సిద్ధమైంది. రెండో విడతకు ఎంపికైన లబ్దిదారులకు ఈ నెల 21న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేసేందుకు అవసరమైన ఏర్పాట్లను జీహెచ్ఎంసీ, కలెక్టరేట్ అధికారులు పూర్తి చేశారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులూ జరగకుండా సంబంధిత అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేగాక లబ్దిదారులు ఉండే ప్రాంతాల నుంచి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించిన ప్రాంతాలకు వారిని తీసుకెళ్లేందుకు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తున్నారు. ఎన్ఐసీ రూపొందించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ర్యాండమైజేషన్ పద్ధతిలో ఆన్‌లైన్ డ్రా నిర్వహించి మొదటి విడతలో 11,700 మంది లబ్దిదారులను ఎంపిక చేసి.. ఈ నెల 2న 8 ప్రాంతాల్లో మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధుల సమక్షంలో ఇండ్లను పంపిణీ చేసిన విషయం తెలిసిందే.

రెండో విడతలో ఇటీవల హైదరాబాద్ కలెక్టరేట్‌లో మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో ఆన్‌లైన్ డ్రా నిర్వహించి 11,700 మంది లబ్దిదారులను ఎంపిక చేశారు. ఇందులో వికలాంగులు, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ కోటా అమలు చేయగా.. వికలాంగులకు 470, ఎస్సీలకు 1,923, ఎస్టీలకు 655 కేటాయించగా.. ఇతరులకు 8,652 కేటాయించారు. స్థానిక కోటాలో మరో 2100 ఇండ్లు కలిపి మొత్తం 13,800 మందికి ఇండ్ల పంపిణీ చేపట్టనున్నట్టు అధికార వర్గాలు పేర్కొన్నాయి. డ్రాలో ఎంపికయిన లబ్దిదారులకు గురువారం గ్రేటర్‌లోని 9 ప్రాంతాల్లో మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ఇండ్లను పంపిణీ చేయనున్నారు.

'డబుల్' ఇండ్ల కేటాయింపు ప్రాంతాలు ఇవే..

- కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్‌లో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ 2,100 మంది లబ్దిదారులకు ఇండ్లను పంపిణీ చేస్తారు.
- మహేశ్వరం నియోజకవర్గంలోని మన్‌సాన్‌పల్లిలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి 700 మంది లబ్దిదారులకు ఇండ్ల పత్రాలను అందజేస్తారు.
- ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని అట్టిగూడలో భూగర్భ గనుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి 432 మంది లబ్దిదారులకు ఇండ్లను పంపిణీ చేస్తారు
- ఇబ్రహీంపట్నం అసెంబ్లీ పరిధిలోని తట్టి అన్నారంలో హోంమంత్రి మహమూద్ అలీ 1268 మంది లబ్దిదారులకు ఇండ్లను పంపిణీ చేస్తారు.
- ఇబ్రహీంపట్నంలోని తిమ్మాయిగూడలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి 600 మంది లబ్దిదారులకు ఇండ్లను పంపిణీ చేస్తారు.
- పటాన్‌చెరువు నియోజకవర్గ పరిధిలోని కొల్లూరు-2లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు 4800 మంది లబ్దిదారులకు ఇండ్లను పంపిణీ చేస్తారు.
- మేడ్చల్ అసెంబ్లీ సెగ్మెంట్‌లోని జవహర్‌నగర్-3లో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి 1200 మంది లబ్దిదారులకు ఇండ్లను పంపిణీ చేస్తారు.
- ఉప్పల్ నియోజకవర్గంలోని చర్లపల్లిలో పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ 1000 మంది లబ్దిదారులకు ఇండ్లను పంపిణీ చేస్తారు.
- మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని ప్రతాప సింగారంలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ 1100 మంది లబ్దిదారులకు ఇండ్లను పంపిణీ చేస్తారు.

ఆస్పత్రి బిల్లు కట్టలేక బిడ్డను వదిలేసిన తల్లిదండ్రులు

కాంచనబాగ్ ఓవైసీ ఆస్పత్రిలో ఘటన



నవతెలంగాణ-సంతోష్‌నగర్

ఆస్పత్రిలో బిల్లు కట్టే ఆర్థిక స్థోమత లేక ఆ తల్లిదండ్రులు పసికందును వదిలేసి వెళ్లారు. ఈ ఘటన హైదరాబాద్ పిసల్‌బండలోని ఓవైసీ ఆస్పత్రిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కె.నితిన్- ప్రవళ్లిక ఏడాది కిందట కులాంతర వివాహం చేసుకున్నారు. హైదరాబాద్‌లోని సైదాబాద్ సింగరేణి కాలనీలో నివాసం ఉంటున్నారు. వారికి 13 రోజుల కిందట కూతురు జన్మించింది. అయితే చిన్నారికి ఊపిరితిత్తుల్లో సమస్య ఉండటంతో స్థానిక డాక్టర్‌ను సంప్రదించారు. డాక్టర్ వెంటనే పెద్దాస్పత్రికి వెళ్లాలని సూచించారు. దాంతో వారు పిసల్‌బండలోని ఓవైసీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు చిన్నారిని ఆస్పత్రిలో చేర్చుకొని చికిత్స అందిస్తున్నారు. చిన్నారి ఆరోగ్యం మెరుగుపడింది. కానీ రూ.లక్ష 16 వేల బిల్లు కట్టి చిన్నారిని తీసుకెళ్లాలని ఆస్పత్రి నిర్వాహకులు చెప్పారు. తల్లిదండ్రులు రూ.35000 కట్టారు. మిగతా డబ్బుల కోసం ప్రయత్నించారు. కానీ డబ్బు సర్దుబాటు కాలేదు. ఏమి చేయాలో తెలియని దిక్కుతోచని స్థితిలో మంగళవారం పసికందును ఆస్పత్రిలోనే వదిలేసి వెళ్లిపోయారు. రాత్రి వరకు తిరిగి రాలేదు.

డబుల్ బెడ్‌రూం ఇండ్లా.. మూసుకొని పొండి..

- ఎవడిస్తున్నాడు.. ఎవడు డ్రా తీస్తున్నాడో వాడినే అడుక్కోండీ..
- ఇండ్ల సమాచారం అడిగిన వారిపై డీసీ దురుసు ప్రవర్తన



నవతెలంగాణ-సిటీబ్యూరో/ఉప్పల్

'డబుల్ బెడ్‌రూం ఇండ్లా.. ఎక్కడ. మూసుకొని దొబ్బేయండీ. ఎవడిస్తున్నాడు.. ఎవడు డ్రా తీస్తున్నాడో వాడినే అడుక్కోండీ..' అంటూ డీసీ దురుసుగా ప్రవర్తించారు. హైదరాబాద్ ఉప్పల్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల సమాచారం అడిగిన కొందరు మహిళలతో ఉప్పల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ (డీసీ) అన్న వ్యాఖ్యలివి. వివరాల్లోకెళ్తే..

డబుల్ బెడ్‌రూం ఇండ్ల వివరాల కోసం వందల సంఖ్యలో మహిళలు మంగళవారం ఉప్పల్ జీహెచ్ఎంసీ కార్యాలయానికి వచ్చారు. ఉప్పల్, చిలుకానగర్, హబ్సిగూడా, రామంతాపూర్ సర్కిల్‌తోపాటు వివిధ ప్రాంతాల నుంచి మహిళలు ఉదయమే కార్యాలయానికి వచ్చారు. గంటల తరబడి వేచిచూశారు. తమకు ఇండ్లు రాలేదని కొందరు, డ్రాలో పేరు లేదని, ఇంకొందరు స్థానికంగా వార్డు కార్యాలయాల్లో ఎలాంటి వివరాలూ చెప్పడం లేదని, ఉప్పల్ జీహెచ్ఎంసీ సర్కిల్-2 కార్యాలయంలో తెలుసుకోవాలంటూ చెప్పారని తెలిపారు. మరికొందరు లిస్టులో తమ పేర్లు ఉన్నా పూర్తి సమాచారం తెలియడం లేదని చెప్పారు. వివరాల కోసం ఆరా తీశారు. అయినా డబుల్‌బెడ్ రూం ఇండ్ల వివరాలకు సంబంధించి ఎలాంటి సమాచారమూ లభించలేదు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఉప్పల్ డీసీ కార్యాలయానికి వచ్చారు. ఇది గమనించిన మహిళలు ఆయనతో మాట్లాడేందుకు గదిలోకి వెళ్లారు. 'మాకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు రాలేదు సార్..' అని అడిగారు. దాంతో ఆగ్రహంలో ఊగిపోయిన డీసీ 'ఇక్కడికి ఎందుకొచ్చారు.. మూసుకొని దొబ్బేయండీ... ఎవడిస్తున్నాడో.. ఎవడు డ్రా తీస్తున్నాడో వాడినే అడుక్కోండీ' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో కంగుతిన్న మహిళలు అవేమి మాటలు సార్.. మహిళలతో ఇలా మాట్లాడుతావా అంటూ నిలదీశారు. ఈలోగా ఇతర అధికారులు, సిబ్బంది వచ్చి మహిళలకు నచ్చజెప్పారు. గ్రేటర్ పరిధిలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత లేదని, అర్హులకు కాకుండా అనర్హులకే ఇండ్లు కేటాయిస్తున్నారని బాధిత మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు మూడు నెలల నుంచి తిరిగిపోతున్నా ఎలాంటి సమాచారమూ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి లిస్టు, రెండో లిస్టును జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చినా ఎందుకు బయట పెట్టడం లేదని, అంత గోప్యత ఎందుకని ప్రశ్నించారు. సమాచారం అడిగితే మహిళలని చూడకుండా అధికారులు దురుసుగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు.

తూతూ మంత్రంగానే డబుల్ బెడ్‌రూమ్ సర్వే
సీపీఐ(ఎం) నాయకులు వెంకన్న

ఉప్పల్ సర్కిల్ పరిధిలోని రామంతాపూర్, హబ్సిగూడా, చిల్కానగర్ ఉప్పల్‌లో క్షేత్రస్థాయిలో అధికారులు సరిగ్గా పరిశీలన చేయకపోవడంతో నిజమైన లబ్దిదారులకు ఇండ్లు దక్కడం లేదు. ఇప్పటికైనా లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి.

కొత్త నిర్మాణాలపై శ్రద్ధ చూపని గత ప్రభుత్వాలు

60 ఏండ్లనాటి మూడు ఓటీలు మాత్రమే

- బీఆర్ఎస్ పాలనలో అధునాతన రోబోటిక్, మాడ్యులర్ థియేటర్లు
- ఎంఎన్ జే క్యాన్సర్ ఆస్పత్రి స్వరూపాన్ని మార్చేశాం : మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆస్పత్రుల్లో కొత్త నిర్మాణాలపై గత ప్రభుత్వాలు శ్రద్ధ చూపలేదని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. సోమవారం హైదరాబాద్ ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో రోబోటిక్ సర్జికల్ సిస్టంతో పాటు లాప్రోస్కోపిక్ పరికరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకు ముందు 60 ఏండ్ల క్రితం ఏర్పాటు చేసిన మూడు ఆపరేషన్ థియేటర్లు మాత్రమే ఉండేవనీ, ఆ ఓటీ కాంప్లెక్స్‌లో కూడా సరైన వసతులు, ఎయిర్ ప్యూరిఫికేషన్, స్టాండ్లు, సరైన వెంటిలేషన్ సెంటర్ ఏసీ లేక సమస్యలుండేవని గుర్తుచేశారు. ఇప్పటికే ఆస్పత్రిలో 8 అధునాతన రోబోటిక్, ఎనిమిది మాడ్యులర్ థియేటర్లను ప్రారంభించినట్టు తెలిపారు. రూ.32 కోట్లతో రోబోటికల్ సర్జికల్ పరికరం సమకూర్చినట్టు చెప్పారు. మరింత కచ్చితంగా ఆపరేషన్లు చేయడం దీనితో సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్రం వచ్చాక కొత్త రేడియేషన్ ఎక్విప్‌మెంట్, లైనాక్, పీఈటీ సీటీ, సీటీ స్కాన్ మిషన్, మాడ్యులర్ ల్యాబ్స్ తీసుకొచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దేశంలోనే తొలిసారి ఎంఎన్‌జే ఆధ్వర్యంలో అంకాలజీ స్పెషల్ నర్సింగ్ స్కూల్‌ను త్వరలో ప్రారంభించుకోనున్నట్టు తెలిపారు.

20 జిల్లాల్లో మొబైల్ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహించి 200 మంది బాధితులను గుర్తించి వారికి చికిత్సనందిస్తున్నట్టు తెలిపారు. రూ.120 కోట్లతో ఎంఎన్ జే క్యాన్సర్ ఆస్పత్రిని స్టేట్ క్యాన్సర్ సెంటర్‌గా తీర్చిదిద్దుతున్నట్టు చెప్పారు. ప్రయివేటులో రూ.25 లక్షల ఖర్చయ్యే బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్సలు ఆరు నెలల్లో 30 కేసులు చేయగా 98 శాతం సక్సెస్ రేటు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ జే క్యాన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ జయలత తదితరులు పాల్గొన్నారు.

మహిళా బిల్లుకు అన్ని పార్టీల మద్దతు కూడగట్టాలి

- అభ్యంతరాలు వ్యక్తం కాకుండా ఒప్పించాలి
- బిల్లు సజావుగా పాస్ అవ్వడానికి పార్టీలు సహకరించాలి : ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లోకసభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందనీ, ఆ బిల్లుకు పార్లమెంట్‌లో అన్ని పార్టీలు సహకరించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. దానికోసం అధికార పార్టీ మిగతా పార్టీలతో సంప్రదింపులు జరపాలని సూచించారు. ఆ బిల్లు ఆమోదం చెందితే పార్లమెంటులో మహిళా సభ్యుల సంఖ్య 181 కి చేరుతుందనీ, దేశ నిర్మాణానికి మరింత శక్తి చేకూరుతుందని స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అంబేద్కర్, కేసీఆర్ స్ఫూర్తితో మహిళా బిల్లు కోసం తాము ఉద్యమించామని తెలిపారు. గతంలో మాదిరిగానే ఈసారీ అభ్యంతరాలు వ్యక్తమయ్యే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఓబీసీ మహిళలకు రిజర్వేషన్లు లేవని తెలిపారు. ఓబీసీ మహిళల అంశంతో పాటు జనగణన, డీలిమిటెషన్ వంటి వాటిపై సందేహాలున్నాయనీ, వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత మోడీ సర్కారుపై ఉందని పేర్కొన్నారు. రాజ్యసభలో బిల్లు నెగ్గేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ, లేదంటే చరిత్ర పునరావృతమవుతుందని హెచ్చరించారు. మహిళా బిల్లును ప్రవేశపెట్టడానికి ఒత్తిడి చేయాలని 47 పార్టీలకు లేఖ రాశానని గుర్తు చేశారు. దీనిపై నిరంతరంగా పోరాడామని తెలిపారు.

కవిత వల్లనే మహిళా బిల్లు సాకారం : సెర్ప్ జేఏసీ

ఎమ్మెల్సీ కవిత వల్లనే మహిళా బిల్లు సాకారమైందని సెర్ప్ ఉద్యోగ సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు కుంట గంగాధర్ రెడ్డి ఏపూరి నర్సయ్య సుదర్శన్ మహేందర్ రెడ్డి, భారతి పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని సెర్ప్ కార్యాలయంలో కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కవిత పోరాటం వల్ల తెలంగాణలో 40 మంది మహిళలు శాసనసభ సభ్యులుగా ఎన్నికయ్యే అవకాశం ఏర్పడిందన్నారు.

ఎంపీహెచ్ఏ (ఫిమేల్) పోస్టుల దరఖాస్తు గడువు పొడిగింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎంపీహెచ్ఏ (ఫిమేల్) పోస్టులకు దరఖాస్తు చేసుకునే గడువును వచ్చే నెల మూడో తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు పొడిగించారు. ఈ మేరకు మంగళవారం మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్ మెంట్ బోర్డు ఒక ప్రకటన విడుదల చేసింది.

అభ్యర్థుల నుంచి వస్తున్న వినతుల మేరకు గడువును పొడిగించాలని నిర్ణయించినట్టు వెల్లడించింది.

అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్
సిఐఎన్:ఎల్72200టిజి1997పిఎల్‌సి026556
రిజిస్టర్డ్ కార్యాలయం: ప్లాట్ నెం.128/ఎ, రోడ్ నెం.12, బిఐఎల్ రోడ్డు, ఐడిఎ మల్లాపూర్, ఉప్పల్ మండలం, రంగారెడ్డి, హైదరాబాద్-500 076, తెలంగాణ, ఇండియా.
టెలిఫోన్: +91 40 2716 7000-99, ఫ్యాక్స్: +91 40 2715 0820, ఇ-మెయిల్: cs@apollo-micro.com, వెబ్‌సైట్: www.appollo-micro.com

26వ వార్షిక సర్వసభ్య సమావేశం, పుస్తక ముగింపు మరియు రికార్డు తేదీ సమాచారం ప్రకటన

సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 42కు అనుగుణంగా మరియు కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 91కు సమ్మతిగా ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా రికార్డు తేది:22, సెప్టెంబర్,2023గా ఏర్పాటు చేయబడింది. కంపెనీ యొక్క సభ్యుల యొక్క వాటాల బదిలీ పుస్తకాలు 23, సెప్టెంబర్,2023 నుండి 29, సెప్టెంబర్, 2023 వరకు (రెండు రోజులు కలుపుకొని) 29,సెప్టెంబర్,2023 తేదీన నిర్వహించనున్న కంపెనీ యొక్క 26వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) నిర్వహణ నిమిత్తం రికార్డింగ్ ఉద్దేశం కోసం మరియు డివిడెండ్ యొక్క చెల్లింపు నిమిత్తం మూసివేయబడి ఉంటాయి.

అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ కొరకు
సం/-
కరుణాకర్ రెడ్డి బద్దం
మేనేజింగ్ డైరెక్టర్
తేది:19-09-2023
ప్రదేశం : హైదరాబాద్

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

యూనిమని ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌చే తనఖా పెట్టినబంగారు ఆభరణాలవేలం 22.09.2023, 10.00 AM వద్ద No. 3-6-2-/1, Ground Floor Grandpas Royal Mansion, Liberty Jn., Himayatnagar, Hyderabad - 500029. ఎద్ద జరుగుతుందనిఇందుమూలంగా ప్రజలకు తెలియచేయబడుతోంది. వేలం వేయబడేబంగారు ఆభరణాలు తమ బకాయిలుచెల్లించడంలో విఫలమైన వివిధ కస్టమర్ల ఋణ ఖాతాలకు చెందినవి. మా వేలంపాట నోటీసులు ఈ ఋణగ్రహీతలకు కూడా జారీచేయబడ్డాయి. వివిధ కస్టమర్ల వేలం వేయబడేబంగారు ఆభరణాలకు చెందిన గడువు తీరిన ఋణ ఖాతా బ్రాంచ్ పేరుతోక్రింద ఇవ్వబడింది.

Loan Nos : HYDERABAD - CHARMINAR (HYF) - 1993567. HYDERABAD - KUKATPALLY (KTY) - 1989425, 1988115.

For more details, please contact : Mr. Praveen Naik - 9346463522
(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

రైతులకు శుభవార్త

భారత ప్రభుత్వ ఉత్తరువుల సంఖ్య ఎస్.ఒ. 2900(ఇ) తేది 24-10-2015 వ్యవసాయ సహకార మరియు రైతు సంక్షేమ శాఖ ప్రకారం మేము ఈ క్రింద తెలిపిన 100% నీటిలో కరిగిపోయే మిశ్రమ ఎరువులను (ద్రవ/గుళికల రూపంలో) తయారుచేసి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సరఫరా చేయగలమని తెలియజేస్తున్నాము.

Sl.No.	Name of the Nutrient	Nutrient Percent
1	N:P:K	6.5 : 6.5 : 33
2	N:P:K	2 : 30 : 30
3	N:P:K	6.5 : 17 : 17
4	N:P:K	6.5 : 44 : 6.5
5	N:P:K	00 : 21 : 18
6	N:P:K	00 : 33 : 22
7	N:P:K	05 : 00 : 32
8	N:P:K	13 : 34 : 00
9	N:P:K	16 : 16 : 16
10	N:P:K	00 : 30 : 30

పై ఎరువులు పంటల అభివృద్ధికి మరియు అధిక దిగుబడుల కొరకు సహకరించును.
దిగుమతి/తయారు మరియు సరఫరా చేయువారు:-
M/s. యాబామ్ ఇంటర్నేషనల్
ప్లాట్ నెం.1008/3, బి.ఇ.ఐ.ఎల్. దగ్గర, జి.ఐ.డి.సి.ఎస్టేట్, అంక్లేశ్వర్, గుజరాత్-393002
తెలంగాణ రాష్ట్రంలో సేల్ పాయింట్
ఇ.నెం.4-32-450, హనుమాన్ దేవాలయం పక్కన, I.D.A., జీడిమెట్ల, షాపూర్ నగర్, హైదరాబాద్-500055, మేడ్చల్ మల్కాజిగిరి (జిల్లా)
E-mail: yabaminternational465@gmail.com
Customer Care Number : 9032329420

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

యూనిమని ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌చే తనఖా పెట్టినబంగారు ఆభరణాలవేలం 22.09.2023, 10.00 AM వద్ద No. 3-6-2-/1, Ground Floor Grandpas Royal Mansion, Liberty Jn., Himayatnagar, Hyderabad - 500029. ఎద్ద జరుగుతుందనిఇందుమూలంగా ప్రజలకు తెలియచేయబడుతోంది. వేలం వేయబడేబంగారు ఆభరణాలు తమ బకాయిలుచెల్లించడంలో విఫలమైన వివిధ కస్టమర్ల ఋణ ఖాతాలకు చెందినవి. మా వేలంపాట నోటీసులు ఈ ఋణగ్రహీతలకు కూడా జారీచేయబడ్డాయి. వివిధ కస్టమర్ల వేలం వేయబడేబంగారు ఆభరణాలకు చెందిన గడువు తీరిన ఋణ ఖాతా బ్రాంచ్ పేరుతోక్రింద ఇవ్వబడింది.

Loan Nos: SURYAPET (SPT) - 2014522, 2012313, 1991288, 1958485, 1974166, 1993976, 2014468, 2014506, 2012649, 2011293, 2012031, 2015489, 2031484, 2014714, 2000511, 2009378, 2031586.

For more details, please contact : Mr. Praveen Naik - 9346463522
(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

యూనిమని ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌చే తనఖా పెట్టినబంగారు ఆభరణాలవేలం 22.09.2023, 10.00 AM వద్ద 8-2-60 1st floor, Beside Central Bank, Medak road, Siddipet, Telangana -502103. ఎద్ద జరుగుతుందనిఇందుమూలంగా ప్రజలకు తెలియచేయబడుతోంది. వేలం వేయబడేబంగారు ఆభరణాలు తమ బకాయిలుచెల్లించడంలో విఫలమైన వివిధ కస్టమర్ల ఋణ ఖాతాలకు చెందినవి. మా వేలంపాట నోటీసులు ఈ ఋణగ్రహీతలకు కూడా జారీచేయబడ్డాయి. వివిధ కస్టమర్ల వేలం వేయబడేబంగారు ఆభరణాలకు చెందిన గడువు తీరిన ఋణ ఖాతా బ్రాంచ్ పేరుతోక్రింద ఇవ్వబడింది.

Loan Nos : WARANGAL - MANDI BAZAR (WMB) - 2012480, 2014883, 2014537, 2014799, 2012516, 2023671, 2023029. WARANGAL (WAR) - 1975073, 1994319, 1996915, 1974711, 2015206, 1973680, 2015106, 2014874, 2018955, 2032713, 1993062, 2012270, 2012285, 2018986.

For more details, please contact : Mr. S Suresh - 9394490169
(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్
SBFC
రిజిస్టర్డ్ కార్యాలయం: యూనిట్ నెం.103, 1వ అంతస్తు, సి&బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, సిటిఎస్ నెం.95ఎ, 127, అంధేరి కుర్లా రోడ్, విలేజ్ చాకల, అంధేరి (ఈస్ట్).
ముంబయి -400059 | టెలిఫోన్ : +912267875300 | ఫ్యాక్స్: +91 2267875334 |
www.SBFC.com | కార్పొరేట్ ఐడెంటిటీ నెంబర్ : U67190MH2008PTC178270

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల వేలం దిగువ పేర్కొన్న బ్రాంచ్ చిరునామా వద్ద 26,సెప్టెంబర్, 2023న ఉ.10.30గం.లకు ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్‌చే నిర్వహించబడును. మా వివిధ ఖాతాదారులు వారి బకాయిలను చెల్లించుటలో విఫలం చెందినందున, వారి రుణ ఖాతాలకు చెందిన బంగారు ఆభరణాలు వేయబడును. వేలంకు సంబంధించిన మా నోటీసులు ఈ రుణగ్రహీతలకు సక్రమంగా జారీచేయబడినవి. వివిధ ఖాతాదారుల కొరకు కస్టమర్ ఐడి యొక్క అన్ని లింక్‌చేయబడిన ఖాతాలకు చెందిన వేలంవేయబడు బంగారు ఆభరణాల వివరాలు దిగువ పేర్కొన్న బ్రాంచ్ వివరాలతో కలవు.

హైదరాబాద్ బ్రాంచ్ చిరునామా: ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, నెం.1-8-160/8, 1వ అంతస్తు, అన్నపూర్ణ హోటల్ ప్రక్కన, మండి లేన్, ప్రెండర్‌ఘస్ట్ రోడ్, సికింద్రాబాద్-500003, తెలంగాణ. సంప్రదించు నెం.040-40077805.

హైదరాబాద్: ,AP00005653,AP00007781,AP00023161,AP00053021,AP00111538,AP00126459,AP00137287,AP00142368,AP00155319,AP00166296,AP00195973,AP00196039,AP00198469,AP00199472,AP00205231,AP00209348,AP00247782,AP00270999,AP00274201,AP00274589,AP00301339,AP00305050,AP00306621,AP00323667,AP00327981,AP00328625,AP00334144,AP00345077,AP00350250,AP00353208,AP00355328,AP00358595,AP00362875,AP00371258,AP00377112,AP00378165,AP00380218,AP00380517,AP00383463,AP00386393,AP00390950,AP00390983,AP00391365,AP00394036,AP00407770,AP00410490,AP00412969,AP00413054,AP00413230,AP00421038,AP00421479,AP00421536,AP00421875,AP00422098,AP00422617,AP00423399,AP00425633,AP00430137,AP00431275,AP00431303,AP00432144,AP00436994,AP00438206,AP00438226,AP00439668,AP00441012,AP00441395,AP00447758,AP00447820,AP00449093,AP00449939,AP00457290,AP00459721,AP00466604,AP00476779,AP00477159,AP00477575,AP00477705,AP00477816,AP00478048,AP00479848,AP00485577,AP00487476,AP00499213,AP00501224,AP00501992,AP00502708,AP00504087,AP00508249,AP00508523,AP00510665,AP00512044,AP00512464,AP00519854,AP00521895,AP00528340,AP00528930,AP00529205,AP00529249,AP00529282,AP00529561,AP00529828,AP00530200,AP00531171,AP00532018,AP00532241,AP00532367,AP00532755,AP00533303,AP00533306,AP00533589,AP00538845,AP00540277,AP00541871,AP00546213,AP00546214,AP00547423,AP00547799,AP00548428,AP00548523,AP00551126,AP00551134

మరిన్ని వివరాల కోసం, దయచేసి ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్ వారిని సంప్రదించండి, సంప్రదించాల్సిన నెంబర్లు: 18001028012
(ఏదేని ముందస్తు నోటీసు లేకుండా వేలం వేయబడు ఖాతా నెంబర్లు మార్పుచేయు &/ వేలంను వాయిదావేయు/ రద్దుచేయు అధికారం ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్‌కు ఉంది.)

pnb Housing Finance Limited
రిజిస్టర్డు ఆఫీసు: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె జి మార్గ్, న్యూ ఢిల్లీ-110001.
ఫోన్స్: 011-23357171, 23357172, 23705414, Website: www.pnbhousing.com
హైదరాబాద్ బ్రాంచ్: పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఎంసిహెచ్ నెం.15-24-173, రోడ్ నెం.1, కెపిహెచ్‌బి కాలనీ, 2వ అంతస్తు, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072

తేదీనాటికి సవరించిన సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్(1)తో చదవగల సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002లోని చాప్టర్ 3 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

మేము, సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002లోని చాప్టర్ 3 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకమీదట 'పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్') జారీచేసింది. వాయిదాలు/ వడ్డీని చెల్లించని కారణంగా ఆర్‌బిఐ/ నేషనల్ హౌసింగ్‌బ్యాంక్ గైడ్‌లైన్స్ ప్రకారం నాన్-ఫర్ఫామింగ్ (ఎన్‌పిఏ) అసెట్స్‌గా మీ ఖాతా వర్గీకరించబడినందున దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/ హామీదారులందరికీ మా అధీకృత అధికారి ద్వారా సదరు డిమాండ్ నోటీసు జారీచేయబడినది. వాటి విషయాలలో అసలు వాయిదాలు, వడ్డీని చెల్లించుటలో మీరు డిఫాల్ట్ అయినారు. తదుపరిగా, కారణాలతో, మీరుడిమాండ్ నోటీసును స్వీకరించుటలో తప్పించు కుంటున్నందున సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద కూడా డిమాండ్ నోటీసును ఈ ప్రచురణ వేస్తున్నాం. తాజా వడ్డీ మరియు చార్జీలతోపాటుగా పై పేర్కొన్న మొత్తాలను ఈ డిమాండ్ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల వ్యవధిలోపు పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్ వారికి చెల్లించుటకు మిమ్మల్ని కోరుతున్నాం, విఫలం చెందితే రుణగ్రహీతలు/ హామీదారుల సెక్యూర్డు అసెట్స్ స్వాధీనంలోకి తీసుకొనుటతోసహా సెక్యూర్డు అసెట్స్ యొక్క అన్ని లేదా ఏదేని ఒక లేదా మరిన్నిందిపై సదరు చట్టంలోని సెక్షన్ 13(4) యొక్క నియమాలతో అన్ని లేదా ఏదేని అవసరమైన చర్యను పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్ చేపట్టును. పబ్లిక్ లేదా ప్రైవేట్ ట్రీటీ నుండి టెండరు, బహిరంగ వేలం ద్వారా, కొటేషన్లు ఆహ్వానించుట ద్వారా సెక్యూర్డు అసెట్స్ అమ్మకం నోటీసు ప్రచురణ తేది నాటికి మాత్రమే పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్ చే వెచ్చించిన అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోసహా బాకీపడిన పూర్తి బకాయిలను మీ టెండరు/ చెల్లించుటకు కోరుతూ సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002లోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ నియమాల క్రింద మీ శ్రద్ధను ఆహ్వానిస్తున్నాము. తదుపరిగా, పై సెక్యూర్డు అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఏదేని రూపంలో బదిలీచేయుట నుండి సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద మీరు నిషేధించబడినారు.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత(ల) పేరు/చిరునామా	హామీదారుల పేరు & చిరునామా	తాకట్టుపెట్టిన ఆస్తి(లు)	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేది నాటికి బాకీపడిన మొత్తం
1.	HOU/HYD/0120/768809 & NHL/HYD/1219/760625 B.O.: Hyderabad	మిస్ అఫుసింగ్ చాముండేశ్వరి, తండ్రి విజయ్ కుమార్, ఫ్లాట్ నెం.401, 1569/ఎ, 4వ అంతస్తు, ఎస్‌ఎల్‌వీసీ, హోమ్స్ న్యూ మారుతి రోడ్ నెం.12బి, కొత్తపేట్, హైదరాబాద్, తెలంగాణ-500036	వర్తించదు	ఫ్లాట్ నెం.401, 4వ అంతస్తు, ఎంసిహెచ్ నెం.1-5-69/ఎ/401, ఎస్‌ఎల్‌వీసీ హోమ్స్, పటేగిరి, న్యూ మారుతినగర్. ఉత్తరం: కారిడార్ & ఫ్లాట్ నెం.402, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై	29-08-2023	14.08.2023 నాటికి బకాయిలు రూ.18,85,470.56/- (రూపాయలు పద్దెనిమిది లక్షల ఎనభైఐదువేల నాలుగువందల డెబ్బై & యాభైఆరు పైసలు మాత్రమే)
2.	HOU/HYD/0720/801375 B.O.: Hyderabad	శ్రీ.కొప్పుల శ్రీనివాస్, తండ్రి నర్సయ్య కొప్పుల, డోర్ నెం.76,ఇ.నెం.9-94/7, ఎన్‌టిఆర్ స్టాట్యూ దగ్గర, లక్ష్మీనగర్ కాలనీ, హండా బెట్, బోడుప్పల్, హైదరాబాద్, తెలంగాణ-500039 మరియు: జెమింటెక్ ల్యాబొరేటరీస్, ఫ్లాట్ నెం.10/11, ఐడిఏ నాచారం, రోడ్ నెం.5, హైదరాబాద్, తెలంగాణ-500076. శ్రీమతి.కె. పద్మావతి తండ్రి కల్లాయదయ్య, డోర్ నెం.76, ఇ.నెం. 9-94/7, ఎన్‌టిఆర్ స్టాట్యూ దగ్గర, లక్ష్మీనగర్ కాలనీ, హండా బెట్, బోడుప్పల్, హైదరాబాద్, తెలంగాణ-500039 మరియు: జెమింటెక్ ల్యాబొరేటరీస్, ఫ్లాట్ నెం.10/11, ఐడిఏ నాచారం, రోడ్ నెం.5, హైదరాబాద్, తెలంగాణ-500076.	వర్తించదు	4-114/6& 4-125/ఎ, సాయిచిత్రనగర్, రామంతాపూర్ గ్రామం, జిహెచ్ఎంసి సర్కిల్ పరిధి, ఉప్పల్ రెవెన్యూ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్దగల 643.50 చ.గ.లు లేదా 537.78 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణపు సర్వే నెం.42లోని ప్లాట్ నెం.26, 27 (పార్ట్) & 25 కలిగిన ప్లాట్‌పై నిర్మించిన 643.50చ.గ.ల విస్తీర్ణపు స్థలం మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ ప్లాట్, దక్షిణం: రోడ్ 30అ.లు.	11-09-2023	11.09.2023 నాటికి బకాయిలు రూ.56,37,633.78 (రూపాయలు యాభై ఆరు లక్షల ముప్పైఏడు వేల ఆరువందల ముప్పైమూడు & డెబ్బైఎనిమిది పైసలు మాత్రమే)

తూర్పు: ప్లాట్ నెం.29, పడమర: ప్లాట్ నెం.లు 26 & 27, షెడ్యూల్ 'బి'ఆస్తి (ఫ్లాట్): స్టిల్ట్ ఫ్లోర్‌లో కేటాయించిన పార్కింగ్ లాట్ నెం.202తోసహా ప్లాట్‌నెం.26, 26(పార్ట్) & 28, సర్వే నెం.42, 4-114/6& 4-125/ఎ, సాయిచిత్రనగర్, రామంతాపూర్ గ్రామం, జిహెచ్ఎంసి సర్కిల్ పరిధి, ఉప్పల్ రెవెన్యూ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్దగల 62.20చ.గ.ల విభజించబడని స్థలభాగంతోసహా మరియు1354చ.అ.ల సూపర్ బిల్టప్ ఏరియా (ఉమ్మడి ఏరియా & బాల్కనీలతోకలిపి) విస్తీర్ణపు 2వ అంతస్తులో నెం.202 కలిగిన అసంపూర్తి నివాసిత అపార్ట్‌మెంట్ ఏర్పాటువున్న మొత్తం భాగం & సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కైలిస్ట్, దక్షిణం: ఓపెన్ టుస్కై, తూర్పు: 8' ఉమ్మడి కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై

ప్రదేశం: హైదరాబాద్, తేది:20-09-2023 సం/- అధీకృత అధికారి, పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

Orchasp Limited
ORCHASP
CIN: L72200TG1994PLC017485
19 & 20, Moti Valley Trimulgherry, Secunderabad - 500015, Telangana.
Email: secretarial@orchasp.com website: www.orchasp.com

29వ వార్షిక సర్వసభ్య సమావేశం మరియు ఇ-ఓటింగ్ సమాచార ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా 28వ ఏజిఎం పిలుపు నోటీసులో ఇచ్చినట్లుగా వ్యాపారాల నిర్వహణకు సంబంధించి కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ), భారత ప్రభుత్వం మరియు సెబీ (ఉమ్మడిగా" సంబంధిత సర్క్యులర్లు"గా పేర్కొనబడును)చే జారీచేసిన జనరల్ సర్క్యులర్ నెం.14/2020 తేది.08 ఏప్రిల్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.17/2020 తేది.13 ఏప్రిల్, 2020 మరియు జనరల్ సర్క్యులర్ నెం.20/2020 తేది.5 మే, 2020 మరియు ఇతర వర్తించు సర్క్యులర్లతో చదవగల సెక్యూరిటీస్ ఎక్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్, 2015 మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క అన్ని వర్తించు నియమాలు మరియు దానిలోని పేర్కొన్న రూల్స్‌ను అనుసరించి వీడియోకాన్ఫరెన్సింగ్ (వీసి)/ ఇతరఆడియో విజువల్ మీన్స్ (ఓఏవిఎం) ద్వారా ఓర్చస్ప్ లిమిటెడ్ యొక్క వాటాదారులు 29వ వార్షిక సర్వసభ్య సమావేశం సోమవారం, **25 సెప్టెంబర్, 2023న ఉ.10.30గం.లకు** నిర్వహించబడును. వీసి/ ఓఏవిఎం ద్వారా సభ్యులు హాజరు కావచ్చును. కంపెనీల చట్టం, 2013 (చట్టం)లోని సెక్షన్ 103 క్రింద కోరం నిమిత్తం వీసి/ఓఏవిఎం వసతి ద్వారా పాల్గొంటున్న సభ్యులను లెక్కలోకి తీసుకోబడును.

ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు కంపెనీ యొక్క వార్షిక రిపోర్టుతోసహా అక్కడ నిర్వహించబడు సాధారణ మరియు ప్రత్యేక వ్యాపారం పేర్కొన్న సమావేశపు నోటీసును 31 మార్చి, 2023తో ముగిసిన సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక వార్షిక రిపోర్టు, దానిపై ఆడిటర్స్ మరియు డైరెక్టర్ల రిపోర్టు, మేనేజ్‌మెంట్ నిర్ణయాలు మరియు అనాలిసిస్ మరియు కార్పొరేట్ గవర్నమెంట్ రిపోర్టును డిపాజిటరీలు/ కంపెనీతో వారి ఇమెయిల్ అడ్రస్‌లను నమోదుచేసిన అట్టి సభ్యులకు ఎలక్ట్రానికల్లీ పంపబడును. సదరు పత్రాలు కంపెనీ వెబ్‌సైట్: www.orchasp.com పై నందు మరియు బిఎస్‌ఇ లిమిటెడ్ వెబ్‌సైట్: www.bseindia.com పై మరియు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ (సిడిఎస్‌ఎల్): www.evotingindia.com నందు కూడా అందుబాటులో ఉంటాయి.

సమయానుసారం సవరించిన కంపెనీస్ (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20తో చదవగల కంపెనీల చట్టం, 2013 (ది చట్టం)లోని సెక్షన్ 108 నియమాలు మరియు సెబీ (ఎల్‌ఓడిఆర్), రెగ్యులేషన్ 2015లోని రెగ్యులేషన్ 44 మరియు ఎంసిఏ సర్క్యులర్లను అనుసరించి కంపెనీ యొక్క సభ్యులందరికీ తెలియజేయునది ఏమనగా:

1. నోటీసు డిస్పాచ్ పూర్తిచేసిన తేది: **2 సెప్టెంబర్, 2023**
2. ఏజిఎం నోటీసులో పేర్కొన్న అన్ని వ్యాపారాలు సిడిఎస్‌ఎల్‌చే కల్పించిన రిమోట్ ఇ-ఓటింగ్ వసతిని పొందుటచే ఎలక్ట్రానిక్ విధానంచే నిర్వహించబడును.
3. రిమోట్ ఇ-ఓటింగ్ వ్యవధి **శుక్రవారం, 22 సెప్టెంబర్, 2023న** ఉ.10.00గం.లకు ప్రారంభై మరియు **ఆదివారం, 24 సెప్టెంబర్, 2023న సా.5.00గం.లకు** ముగియును.
4. కటాఫ్ తేది అనగా **18 సెప్టెంబర్, 2023** నాటికి కంపెనీ యొక్క సభ్యులుగా ఉన్న వ్యక్తులు మాత్రమే, ఏజిఎం వద్ద ఇ-ఓటింగ్ మరియు రిమోట్ ఇ-ఓటింగ్ వసతిని పొందవచ్చును.
5. ఎలక్ట్రానికల్లీ ఏజిఎం నోటీసు డిస్పాచ్ తరువాత కంపెనీ యొక్క సభ్యుడిగా మారినా ఎవరైనా వ్యక్తి మరియు కటాఫ్ తేది నాటికి వాటాలను కలిగియున్న వారు ఏజిఎం నోటీసులో పేర్కొన్నట్లుగా ఏజిఎం వద్ద ఇ-ఓటింగ్ మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సూచనలు అనుసరించుట ద్వారా వారి ఓటును వినియోగించుకోవచ్చును.
6. వీసి/ ఓఏవిఎం ద్వారా సమావేశానికి హాజరు అవుతున్న సభ్యులు మరియు రిమోట్ ఇ-ఓటింగ్‌చే తీర్మానాలపై వారి ఓటును వినియోగించని మరియు అలా చేయుటనుండి నిషేధించబడనివారు ఏజిఎం సమయంలో అందుబాటులోఉండు ఇ-ఓటింగ్ సిస్టం ద్వారా సమావేశంలో వారి ఓటును వినియోగించుకోవచ్చును.
7. ఏజిఎంకు ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్‌చే వారి ఓటును వినియోగించిన సభ్యులకు విసి/ఓఏవిఎం ద్వారా ఏజిఎం వద్ద పాల్గొనుటకు అర్హులు కాని మళ్లీ సమావేశంలో ఓటును వినియోగించుటకు అధికారం ఉండదు.
8. వార్షిక సర్వసభ్య సమావేశం నోటీసు మరియు అందరి సభ్యులకు పంపబడినవి మరియు కంపెనీ వెబ్‌సైట్: www.orchasp.com పై కూడా అందుబాటులో ఉంది.
9. ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏవేని ప్రశ్నల విషయంలో, సభ్యులు ఎఫ్‌ఏక్యూ మరియు సిడిఎస్‌ఎల్ వెబ్‌సైట్: www.evotingindia.com యొక్క హెల్ప్ సెక్షన్ క్రింద లభించు ఇ-ఓటింగ్ యూజర్ మ్యానువల్స్ రిఫర్ చేయవచ్చును లేదా టోల్ ఫ్రీ నెంబరు 1800-200-5533. ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏవేని సాధకబాధకల విషయంలో, సంప్రదించండి: శ్రీ.రాకేష్ దల్వీ, మేనేజర్ సిడిఎస్‌ఎల్ 25వ ఫ్లోర్, ఏ వింగ్, మారథాన్ ఫ్యూచరెక్స్, మాఫత్‌లాల్ మిల్స్ కాంపౌండ్, ఎన్‌ఎం జోషి మార్గ్, ల్యోయర్ ప్యారెల్ (ఈస్ట్), ముంబయి-400013, ఇమెయిల్: helpdesk.evoting@cdslindia.com. వ్యాపార పనివేళల్లో అన్ని పనిరోజుల్లో ఫోన్ నెం.022-23023333/ 23058542 పై సంప్రదించండి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
for Orchasp Limited
సం/-
పి.చంద్రశేఖర్
మేనేజింగ్ డైరెక్టర్ & సిఎఫ్ఓ
DIN: 01647212
ప్రదేశం: హైదరాబాద్
తేది: 19-09-2023

ఈకేవైసీ ఇక్కట్లు

కుటుంబమంతా ఒకేసారి వేలిముద్రలతో ఇబ్బందులు • సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారు రాక తప్పని స్థితి

- సాధ్యం కాకపోతే రేషన్‌కార్డుల్లో నుంచి వారి పేరు కట్
- ఈ నెలాఖరు గడువు.. దసరా వరకు పొడగించాలని విజ్ఞప్తులు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ సర్కారు రేషన్‌కార్డులపై తీసుకున్న నిర్ణయం లబ్దిదారులను ఇక్కట్లకు గురిచేస్తోంది. అస్సలైన లబ్దిదారులను గుర్తించేందుకు ఈకేవైసీ (నో యువర్ కస్టమర్) ని పూర్తి చేసేందుకు సిద్ధమైంది. ఇది రేషన్‌కార్డుదారులను ఇబ్బందుల పాలుజేస్తోంది. బోగస్ రేషన్‌కార్డుల ఏరివేతతో పాటు రేషన్ సరుకుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్వాగతించాల్సిందేనైనా.. కుటుంబసభ్యులందరూ ఒకేసారి కేవైసీ పూర్తి చేయాలనడంతో ఇబ్బందికర స్థితి ఏర్పడింది. ఈనెలాఖరు లోగా కేవైసీ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులకు తెలంగాణ పౌరసరఫరాల శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 11వ తేదీ నుంచి ఈ ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా సాంకేతిక కారణాలతో ఒకటి, రెండురోజులు వాయిదా పడింది. ప్రస్తుతం కొనసాగుతున్న ఈ ప్రక్రియపై విమర్శలు వస్తున్నాయి. దసరా సెలవుల వరకు పొడగించాలని లబ్దిదారులు విజ్ఞప్తులు చేస్తున్నారు.

అందరూ దుకాణానికి వెళ్లాలంటే అయ్యేపనిలా లేదు..

రాష్ట్రంలో రేషన్‌కార్డున్న కుటుంబసభ్యుల్లో ఎవరు వెళ్లినా వేలిముద్ర వేసి రేషన్ తీసుకుంటున్నారు. కార్డుల్లో ఎంతమంది పేర్లుంటే అందరికీ సరుకులు ఇస్తున్నారు. కుటుంబసభ్యుల్లో ఎవరైనా చనిపోయినా, పెండ్లిండ్లై వేరే చోటకు వెళ్లినా వారి పేర్లను రేషన్‌కార్డుల్లో నుంచి తొలగించడం లేదు. ఇంట్లో ఎవరో ఒకరు వెళ్లి వీరందరి పేర్ల మీద రేషన్ తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత కోసం ప్రభుత్వం కేవైసీ ప్రక్రియ చేపట్టింది. ఇంతవరకూ బాగానే ఉన్నా అందరూ రేషన్‌దుకాణానికి వెళ్లి వేలముద్రలు వేయాలనడంతో సుదూర ప్రాంతాల్లో ఉన్నవారు రావడం ఇబ్బందికరంగా మారింది. కాబట్టి దసరా సెలవుల సమయంలో ఈ ప్రక్రియ చేపడితే హాస్టల్స్, వివిధ ప్రాంతాల్లో ఉంటున్న విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని తల్లిదండ్రులు కోరుతున్నారు.

పిల్లల చదువుకు ఆటంకం

మా పాప భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని గురుకులంలో చదువుతోంది. రేషన్‌కార్డుల్లో ఉన్నవారందరూ వేలిముద్ర వేయాల్సిందేనని డీలర్ చెబుతు న్నారు. కుటుంబసభ్యులందర్నీ రేషన్ దుకాణానికి రమ్మంటే పాపను తీసుకురావాల్సి వస్తుంది. పిల్లల చదువుకు ఆటంకం ఏర్పడుతుంది కాబట్టి ఇలాంటి పనులు దసరా సెలవుల్లో పెట్టుకుంటే బాగుంటుంది.

- బండి సుజాత, సింగరాయపాలెం, కొణిజర్ల

ఈకేవైసీ కాకపోతే రేషన్ కట్టే..!

కుటుంబ యజమానితో పాటు రేషన్‌కార్డులో పేరున్న వాళ్లందరూ సమీప రేషన్ దుకాణానికి వెళ్లి ముద్రలు ఇవ్వాల్సి ఉంటుంది. రేషన్‌డీలర్లు ఈ-పాస్ మిషన్‌లో వేలిముద్రలు తీసుకుంటారు. వేలిముద్ర వేసినప్పుడు వారి ఆధార్‌కార్డు నంబర్‌తో పాటు రేషన్‌కార్డు నంబర్ డిస్‌ప్లే అవుతుంది. ఆ తర్వాత గ్రీన్‌లైట్ వచ్చి కేవైసీ ప్రక్రియ పూర్తవుతుంది.

ఒకవేళ అప్పుడు రెడ్‌లైట్ వస్తే ఆధార్ నంబర్‌తో రేషన్‌కార్డు నంబర్ మ్యాచ్ కావడం లేదని కేవైసీ రిజెక్టవుతుంది. ఇలాంటి సందర్భాల్లో రేషన్‌కార్డు నుంచి సంబంధిత లబ్దిదారు పేరును తొలగిస్తారు. రేషన్ సరుకులు ఒక యూనిట్ అంటే ఒకరికి కట్ చేస్తారు. కేవైసీ కోసం కుటుంబ సభ్యులందరూ ఒకేసారి రేషన్ దుకాణానికి వెళ్లి వేలిముద్రలు ఇవ్వాలనే నిబంధనతోనే అసలు సమస్య వచ్చిపడింది. ఏదైనా కారణంతో కుటుంబసభ్యుల్లో ఎవరైనా వెళ్లకపోతే.. ఫ్యామిలీ నుంచి వారు విడిపోయినట్టుగా భావించి వారి పేర్లను రేషన్‌కార్డు నుంచి తొలగిస్తారు.

రేషన్‌కార్డుంటే ఒక్క రేషనే కాదు..

ఖమ్మం జిల్లాలో 4,11,206 రేషన్‌కార్డులున్నాయి. ఇంకా రెండు లక్ష మందికి పైగా రేషన్‌కార్డులందాల్సి ఉంది. ప్రస్తుత రేషన్‌కార్డుదారులకు 11,36,226 యూనిట్ల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు. ఒక్కొక్కరికీ (ఒక్కో యూనిట్) 6 కేజీల చొప్పున బియ్యం ఇస్తున్నారు. రేషన్‌కార్డు ద్వారా వచ్చే బియ్యం కన్నా కూడా ప్రభుత్వం వైపు నుంచి అనేక ప్రయోజనాలు లబ్దిదారులు పొందుతున్నారు.

విద్యా, వైద్యం వంటి వాటిలో రాయితీలు లభిస్తున్నాయి. రేషన్ ఉపయోగించుకోవడం లేదనే పేరుతో వారి పేర్లను కార్డుల్లో నుంచి తొలగిస్తే పేద, మధ్యతరగతి ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉందని పలువురు అంటున్నారు. కాబట్టి సెలవుల సమయంలో ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టాలని కోరుతున్నారు.

కార్డుంటే వేలిముద్ర తప్పనిసరి..

రేషన్‌కార్డులో ఉన్న ప్రతి ఒక్కరూ కేవైసీకి కోసం సంబంధిత రేషన్ దుకాణాలకు వెళ్లి వేలిముద్ర ఇవ్వాల్సిందే. రేషన్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం ఈ ప్రక్రియ చేపట్టింది. ఈనెలాఖరు వరకు కేవైసీకి అవకాశం ఉంది.

- శ్రీలత, ఖమ్మం జిల్లా పౌరసరఫరాల అధికారి

అక్టోబర్ చివరి వరకు గడువు పొడగించాలి...

అక్టోబర్ చివరి వరకు రేషన్‌కార్డుల కేవైసీ గడువు పొడిగించాలి. అటుఇటుగానీ సమయంలో ఇలాంటి ప్రక్రియ చేపట్టడం వల్ల దూరప్రాంతంలో ఉన్న విద్యార్థులు, ఇతరులు ఇబ్బంది పడతారు. కొత్త రేషన్‌కార్డులు ఇవ్వక పదేండ్లవుతోంది. అనేక మందికి పెండ్లిండ్లయ్యాయి. పిల్లలు పుట్టారు. ఈ పేర్లేవీ రేషన్‌కార్డుల్లో నమోదు కాలేదు. కొత్త కార్డులు ఇవ్వకపోగా పాత కార్డుల రేషన్ కట్ చేసే ప్రయత్నం సరికాదు.

- నున్నా నాగేశ్వరరావు, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి



బీజేపీని గద్దెదించడమే ప్రధాన లక్ష్యం

- అక్టోబర్ 5న 'చలో ఢిల్లీ' విజయవంతం చేయాలి: ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

నవతెలంగాణ-భూపాలపల్లి

'బీజేపీని గద్దె దించండి - మహిళలను, దేశాన్నీ రక్షించండి' నినాదంతో అక్టోబరు 5వ తేదీన జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దేశంలో అతిపెద్ద మహిళా సంఘంగా ఉన్న ఐద్వా మహిళల సమాన హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏండ్లు దాటినా మహిళలపై హింస, లైంగిక దాడులు పెరుగుతూనే ఉన్నాయన్నారు. మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులపై దాడి జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా హక్కుల పరిరక్షణకు ఐద్వా పోరాడుతోందని తెలిపారు. కోటి సభ్యత్వంతో 26 రాష్ట్రాలకు విస్తరించిన ఐద్వా.. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల్లోకి చొచ్చుకుపోయి పని చేస్తోందన్నారు. 1981లో ఆవిర్భవించినప్పటి నుంచి స్త్రీల ఆహార, ఉపాధి, విద్య, వైద్య హక్కుల కోసం పోరాడుతోందని తెలిపారు. 2014లో బీజేపీ అధికార పగ్గాలు చేపట్టాక మహిళల స్వేచ్ఛా స్వతంత్రాలపై, బతుకు దెరువుపై మునుపెన్నడూ లేని రీతిలో దాడులు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న రాజ్యాంగ హక్కులను కాలరాసేందుకు సైతం కేంద్రం తెగబడుతోందన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ పోకడలను తిప్పికొట్టే దిశగా రానున్న 2024 ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించటమే లక్ష్యంగా ఐద్వా పని చేస్తోందని స్పష్టంచేశారు. తెలంగాణలో మూడు లక్షల సభ్యత్వం కలిగిన ఐద్వా నిరంతరం స్త్రీల సమస్యలపై ఉద్యమిస్తోందన్నారు. అక్టోబరు 5న జరపబోయే ప్రదర్శనను జయప్రదం చేసేందుకు జిల్లాల్లో సెమినార్లు, పది రోజులపాటు జీపు జాతాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఢిల్లీ ప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నలిగంటి రత్నమాల, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి సంగం ప్రీతి, ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ సొప్పదండి స్వర్ణలత, జిల్లా ఉపాధ్యక్షులు ముక్కెర శ్రీలత, జిల్లా కమిటీ సభ్యులు దాట్ల రజిత, ఉషారాణి, మంద కోమల, బందు సుజాత, మండల ఉపాధ్యక్షులు పులి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం సరుకుల పంపిణీ

- కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షుడు రవీందర్ రావు ఆధ్వర్యంలో...



వెల్దండ : వెల్దండ మండలం కొట్ర గ్రామ పంచాయతీ పరిధిలోని బుడ్డోన్‌పల్లిలో కుందేళ్ళ పర్వతాలు అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న కొట్ర గామ సేవా సమితి అధ్యక్షుడు పోనుగోటి రవీందర్‌రావు ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల సన్న బియ్యం, తొమ్మిది రకాల నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొప్పు వెంకటయ్య కరుణాకర్ రెడ్డి, మల్లేష్, బాలరాజు, బాల్ చంద్రయ్య, నరసింహ, గ్రామస్తులు పాల్గొన్నారు.

డీఎస్సీ రాత పరీక్షలు ఆరునెల్లు వాయిదా వేయాలి

- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సీఎంకు బహిరంగ లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ సాక్షిగా సీఎం ప్రకటించిన 13,086 ఉపాధ్యాయ పోస్టులు, ఉపాధ్యాయుల బదిలీలతో ఏర్పడే అదనపు ఖాళీల భర్తీకి రీ-నోటిఫికేషన్ జారీ చేసి, డీఎస్సీ రాత పరీక్షలను ఆరు నెల్లు వాయిదా వేయాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు మంగళవారం బహిరంగ లేఖ రాశారు. 'రాష్ట్ర ప్రభుత్వం 5,089 టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. పోస్టుల భర్తీలో 33 జిల్లాల వారీగా రోస్టర్ ప్రకారం విభజిస్తే సబ్జెక్ట్ కేటగిరీల వారీగా ఒకటి, రెండు పోస్టులు కూడా రావడం లేదు' అని తెలిపారు. ఆరేండ్లుగా సుమారు ఆరు లక్షల మంది డీఎడ్,బీఎడ్ అభ్యర్థులు టీచర్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. గతేడాది 2022, మార్చి అసెంబ్లీ సమావేశాల్లో సీఎం కేసీఆర్ ప్రసంగిస్తూ.. విద్యాశాఖ పరిధిలో మొత్తం 13,086 టీచర్ పోస్టుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేస్తామని వెల్లడించారని గుర్తు చేశారు. తర్వాత ఆ నోటిఫికేషన్ ఊసే మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల కోడ్ వస్తుందనే హడావిడితో కేవలం 5,089 టీచర్ పోస్టులకు మేలో ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. ఈ నోటిఫికేషన్ జారీలో కూడా టెట్ పరీక్ష ముగిసిన తర్వాతే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించిందని పేర్కొన్నారు. కానీ ప్రభుత్వం గత ప్రకటనలకు విరుద్ధంగా టెట్ పరీక్ష నిర్వహించకుండానే ఆఘమేఘాల మీద, అసంపూర్తిగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందని పేర్కొన్నారు. దీంతో లక్షలాది మంది డీఎడ్, బీఎస్ అభ్యర్థులు ఏకకాలంలో టెట్, డీఎస్సీ ప్రెపరేషన్ కు తగిన సమయం లేకపోవడంతో గందరగోళానికి గురవుతున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ గతంలో ప్రకటించిన ప్రకారం పూర్తిస్థాయి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

చరిత్రను వక్రీకరించే యత్నం

- అమిత్‌షాపై మహేష్‌కుమార్‌గౌడ్ ఆగ్రహం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తెలంగాణ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. భారత్ నిర్మాణంలో నెహ్రూ దూరదృష్టి అమోఘమైందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ ఉద్యమంలో బీజేపీ పాత్ర లేదన్నారు. నెహ్రూ, పటేల్ సమిష్టి నిర్ణయాల వల్లే తెలంగాణ విముక్తి జరిగిందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీజేపీ దేశంలో బ్రిటీష్ వారి నీతిని అనుసరిస్తోందన్నారు. బీజేపీ ప్రజలను విడదీసి పాలించే ప్రయత్నం చేస్తోందన్నారు.

బ్యానర్లు కట్టుకుంటే ఐదువేలు ఫైనా? వీహెచ్

విజయభేరి సభ కోసం బ్యానర్లు కట్టుకుంటే రూ. 5వేలు, రూ. 10వేలు జరిమానా వేశారని మాజీ ఎంపీ వి.హనుమంతరావు విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు రూ. 2.95 లక్షలు ఫైన్ వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీల్లో డబ్బులు లేవా? అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ ప్రజా విశ్వాసాన్ని కోల్పోయింది

- మతచిచ్చు రేపి లబ్ది పొందాలని చూస్తోంది : డీకే అరుణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణ అన్నారు. ఆ పార్టీ దేశవ్యాప్తంగా మతచిచ్చు రేపి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నదని ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. తమ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు పార్టీ మారబోరనీ, కుంభకోణాలు చేయబోమనీ, తెలంగాణ చరిత్రను వక్రీకరించబోమనే మూడు కీలకమైన హామీలను ప్రజలకు ఇవ్వాలని కాంగ్రెస్‌పార్టీని డిమాండ్ చేశారు.

రజాకార్ సినిమాను నిషేధించాలి

సినిమాల్లో అవాస్తవాల చిత్రీకరణ

- మత విద్వేషాలకు బీజేపీ ఆజ్యం: విలేకరుల సమావేశంలో జూలకంటి



నవతెలంగాణ-మిర్యాలగూడ

బీజేపీ నాయకుల సారథ్యంలో విడుదల కాబోతున్న 'రజాకార్' సినిమాను నిషేధించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి బీజేపీ నేతలు కులం, మతం రంగు పూస్తున్నారని విమర్శించారు. అది వర్గ పోరు మాత్రమేనని, పేదలు, భూస్వాముల మధ్య జరిగిన పోరాటమని తెలిపారు. పేదల పక్షాన అన్ని వర్గాల ప్రజలు వీరోచితంగా పోరాడి ప్రాణాలు పోగొట్టుకున్నారని గుర్తు చేశారు. దానిని మతాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. వాస్తవాలను పక్కనపెట్టి అవాస్తవాలతో చిత్రీకరించి ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల సమయంలో ఇలాంటి సినిమాలు విడుదల కావడం వల్ల ప్రజల్లో విభేదాలు వస్తాయని వెంటనే ఆ సినిమాను సెన్సార్ బోర్డు నిషేధించాలని డిమాండ్ చేశారు.

ఆనాటి పోరాటంలో ఆర్ఎస్ఎస్ నైజాం నవాబుకు అనుకూలంగా వ్యవహరించిందని, స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వాళ్లకు సహకరించిందని చెప్పారు. తెలంగాణలో ప్రజలందరూ సామరస్యంగా జీవిస్తున్నారని, ఇలాంటి ప్రజల మధ్య మత విద్వేషాలు సృష్టించి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారని విమర్శించారు. విభేదాలు సృష్టించే సినిమాలను సెన్సార్ బోర్డు నిషేధించాలని కోరారు.

పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టడం శుభపరిణామమని, సాకులు చూపి బిల్లు అమలు కాకుండా చూసినా, ఆటంకాలు సృష్టించినా ఊరుకోబోమన్నారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే మహిళా బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయింపులు లేకుండా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. రాష్ట్ర యూనిట్‌గా దామాషా పద్ధతిలో ఎన్నికలు జరిపి పార్టీలకు వచ్చిన ఓట్ల ఆధారంగా సీట్లను కేటాయించాలన్నారు. దీనివల్ల ఎన్నికల వ్యయం పూర్తిగా తగ్గిపోతుందన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు కందుకూరి రమేష్, లక్ష్మీనారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల విలీన గెజిట్ విడుదల

- పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి: కార్మిక సంఘాల డిమాండ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాజపత్రం (గెజిట్)ను విడుదల చేసింది. ఈనెల 15వ తేదీతో విడుదలైన ఈ గెజిట్‌లో టీఎస్ఆర్టీసీ ఉద్యోగులను ఇకపై ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తున్నట్టు పేర్కొన్నారు. అయితే దీనికి సంబంధించిన పూర్తి విధివిధానాలు ఇంకా ఖరారు కాలేదు. వీటికోసం ప్రభుత్వం ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలోని కమిటీ అధ్యయనం చేసి సిఫార్సుల్ని ప్రభుత్వానికి నివేదించాల్సి ఉంది.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

విలీన ప్రక్రియ పూర్తికాకముందే ఆర్టీసీ కార్మికుల పెండింగ్ సమస్యల్ని పరిష్కారం చేయాలని కార్మిక సంఘాలు వేర్వేరు ప్రకటనల్లో ప్రభుత్వాన్ని కోరారు. టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు, ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కే రాజిరెడ్డి, టీఎమ్‌యూ వ్యవస్థాపక అధ్యక్షులు ఈ అశ్వత్థామరెడ్డి, తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎమ్‌యూ) ప్రధాన కార్యదర్శి కే హన్మంతు, ఎన్ఎమ్‌యూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీ కమాల్‌రెడ్డి, ఎమ్ నరేందర్ తదితరులు పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ చేశారు. కార్మికులు సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న జీతాలు పెంపు, ఉద్యోగ భద్రత, రెగ్యులేషన్స్, వైద్యం, సంక్షేమ పథకాలు వంటి వాటిపై నిబంధనలు తయారు చేసి, ఆమోదించాకే ఈ చట్ట అమల్లోకి వస్తుందని తెలిపారు. ఈలోపు కార్మికులకు రావల్సిన 2017, 2021 వేతన ఒప్పందాలు, 2013 బకాయిలు, సీసీఎస్, డిఏ బకాయిల చెల్లింపులపై యాజమాన్యం, ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. రూల్స్ రూపకల్పనలో కార్మిక సంఘాలతో చర్చించి, మెజారిటీ కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

'ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయండి'

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



టీఎస్ఆర్టీసీ జూనియర్ అసిస్టెంట్ క్వాలిఫై పరీక్షల్ని అభ్యర్థులు ఆత్మస్థైర్యంతో రాయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) పూర్వ కార్యదర్శి ఏవీఎస్ ఉమామహేశ్వరరావు, మాజీ ఉప ప్రధాన కార్యదర్శి పీఎన్ మూర్తి అన్నారు. సర్వీస్‌లో ఉన్న కార్మికులు కండక్టర్, ఆర్‌సీ, టెలిఫోన్ ఆపరేటర్ కేటగిరిల నుంచి అర్హత కలిగిన వారికి క్వాలిఫయింగ్ పరీక్ష పెట్టాలని యాజమాన్యం నిర్ణయించిందనీ, అయితే డ్రైవర్, మెకానిక్, సెక్యూరిటీ ఉద్యోగులకు కూడా ఈ పరీక్షలు రాసేలా రెగ్యులేషన్స్‌లో సవరణలు చేయాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ చేసిన విజ్ఞప్తితో యాజమాన్యం ఈ నిర్ణయాన్ని అబయన్స్‌లో పెట్టిందని వివరించారు. పరీక్ష తేదీని మళ్లీ నిర్ణయిస్తామని ప్రకటించారని తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ పోస్టు కోసం అర్హత పరీక్ష రాసేవారికి అవగాహన కల్పించేందుకు ఈనెల 17న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన అవగాహన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశాన్ని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు ప్రారంభించారు. యాజమాన్యం పరీక్ష తేదీలు నిర్ణయించిన తర్వాత అవసరం అనుకుంటే అన్ని రీజినల్ కేంద్రాల్లో ఈ తరహా అవగాహనా సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు.పరీక్షల్లో ఇచ్చే సిలబస్‌ను ఎలా రాయాలో ఉమా మహేశ్వర్ రావు, పీఎన్ మూర్తి బోధించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సత్తిరి కష్ణ ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. ప్రచార కార్యదర్శి పీ రవీందర్ రెడ్డి, కోశాధికారి గంగాధర్, ఉపాధ్యక్షులు కేఎస్ రెడ్డి, సిటీ జోన్ అధ్యక్షులు చంద్ర ప్రకాష్ నిర్వహణ బాధ్యతలు చూసారు.

11వ వేతన ఒప్పందాన్ని అడ్డుకుంటే సమ్మె తప్పదు

- దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమల్లో 72 గంటల సమ్మె
- సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి



మాట్లాడుతున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి

నవతెలంగాణ-గోదావరిఖని

అమలైన 11వ వేతన ఒప్పందాన్ని అడ్డుకుంటే దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమల్లో 72 గంటల సమ్మె తప్పదని సీఐటీయూ అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని జీడీకే 11వ గనిలో మంగళవారం ఫిట్ సెక్రెటరీ అన్నం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల కక్షతోనే డీపీఈ నిబంధనలను రూపొందించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాని ఆధారంగానే అధికారుల సంఘం కోర్టుకు వెళ్లిందన్నారు. బొగ్గు గని కార్మికుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వేతన ఒప్పందంపై వెంటనే ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరిపి వేతనాల చిచ్చుకు కారణమైన డీపీఈ నిబంధనలను ఎత్తేయాలన్నారు. లేదంటే అక్టోబర్ 5, 6, 7, తేదీల్లో దేశవ్యాప్త సమ్మె చేస్తామని హెచ్చరించారు. వినతిపత్రాలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వ కోల్‌బెల్ట్ ప్రజాప్రతినిధులు సొంతింటి కలపై కార్మిక సమస్యలపై శాసనసభలో మాట్లాడకుండా తమ గొప్పలు చెప్పుకున్నారని విమర్శించారు. కార్మికుల వేతనాలపై అధికారులు కోర్టుకు వెళ్లిన విషయంపై, కేంద్ర ప్రభుత్వం విదేశాల నుంచి బొగ్గు దిగుమతిని తప్పనిసరి చేసిన ఆదేశాలను వెనక్కి తీసుకునేలా పార్లమెంటులో లేవనెత్తాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోసం జరిగిన సమావేశంలో డైరెక్టర్ అన్ని యూనియన్లను సమానంగా గుర్తిస్తూ సర్క్యులర్ జారీ చేయకుండా కేవలం రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ సమావేశంలో ఆర్జీ-1 కార్యదర్శి మెండె శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి జేల్లా గజేంద్ర, ఉపాధ్యక్షుడు అసరీ మహేష్, ఆరేపల్లి రాజమౌళి, బొద్దుల రఘువరన్, అన్నం శ్రీనివాస్, బొగ్గరం శ్రీనివాసరావు, ఇప్పలపల్లి సతీష్ కుమార్, సీహెచ్ దేవేంద్ర, జె మల్లేష్, యం రామన్న, గాండ్ల రమేష్, జె.సత్యనారాయణరావు, మహేందర్, రవితేజ, కార్మికులు పాల్గొన్నారు.

చింతలపాలెంలో భూకంపం

నవతెలంగాణ-చింతలపాలెం

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలో మళ్లీ భూకంపం సంభవించింది. సోమవారం రాత్రి 9:50 నిమిషాలకు పది సెకండ్లు కంపించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 2.3గా నమోదైంది. దీంతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడి ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. 2020 నుంచి ఈ ప్రాంతంలో అప్పుడప్పుడూ భూకంపాలు సంభవిస్తున్నాయి. అప్పట్లో ప్రతి రోజూ భూ ప్రకంపనలు వచ్చాయి. మండలంలోని ప్రజలు భూ ప్రకంపనలకు పులిచింతల ప్రాజెక్టు డ్యాం కారణమని భావిస్తున్నారు. ఆనాడు ప్రజలకు పలు సందేహాలు రావడంతో భూ భౌతిక పరిశోధన శాస్త్రవేత్తలు ఈ ప్రాంతంలో పర్యటించి పులిచింతల ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటి నిల్వ వల్ల భూ అంతర్భాగంలో పొరలపై భారం పడి ఈ భూకంపాలు సంభవిసున్నాయని తేల్చారు. ఏడాదిన్నరపాటు సుమారు వెయ్యి సార్లు భూకంపాలు వచ్చినట్టుగా భూకంపం లేఖిని (సిస్మోగ్రాఫ్)పై నమోదయ్యాయి. కాగా పులిచింతల ప్రాజెక్టులో ప్రస్తుతం 30 టీఎంసీల (45.77) నీటి నిల్వ వుంది.

తెలంగాణపై మరోసారి విషం చిమ్మిన మోడీ

- ఎక్కడ రక్తం పారిందో చూపించాలి
- కేసీఆర్ పోరాట ఫలితంగానే రాష్ట్రం ఏర్పాటు : విలేకర్ల సమావేశంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

'మోడీ మనసు నిండా విషం ఉంది. పార్లమెంట్ సాక్షిగా సోమవారం ప్రధాన మంత్రి మోడీ పచ్చి అబద్ధాలు మాట్లాడారు. తెలంగాణపై మరోసారి విషం చిమ్మారు' అని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావుతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎక్కడ రక్తం ఏరులై పారిందో ప్రధానమంత్రి చూపించాలని డిమాండ్ చేశారు. గుజరాత్‌లో రక్తపుటేరులు పారిన ఘటనలు ఇంకా మోడీ మరువనట్టు ఉందని, అవి గుర్తొచ్చి మాట్లాడుతున్నట్టు ఉందని ఎద్దేవా చేశారు. వాజ్‌పేయి హయాంలో జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఏర్పాటు చేసి తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఎందుకు ప్రకటించలేదో చెప్పాలని ప్రశ్నించారు. బీజేపీ చేసిన అన్యాయాలు, అక్రమాలు చాలా ఉన్నాయని, కేసీఆర్ అలుపెరుగని పోరాట ఫలితంగానే కేంద్రం దిగొచ్చి రాష్ట్రాన్ని ఇచ్చిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టేలా హామీలు ఇస్తున్నదని ఆరోపించారు. ఆ పార్టీ అనౌన్స్ చేసిన 6 గ్యారంటీ హామీలు ఉత్తివేనని, ఆచరణకు సాధ్యం కాని హామీలను కాంగ్రెస్ పార్టీ ప్రకటిస్తుందని విమర్శించారు. ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మొద్దన్నారు. తెలంగాణ కోసం రాజీనామా చేయాలంటే పారిపోయిన వ్యక్తి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అని విమర్శించారు.



యెండల లక్ష్మీనారాయణ రాజీనామా చేస్తే కిషన్ రెడ్డి చేయలేదని గుర్తు చేశారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడం బీజేపీ పనని, ఆ పార్టీ పతనం ప్రారంభమైందని, అందుకే మహిళా రిజర్వేషన్ బిల్లు అంటూ హడావుడి చేస్తోందని విమర్శించారు.

సంపాదకీయం

ముందడుగు

మానవ జీవితంలో డిజిటల్ సాంకేతికత ప్రతి అంశానికీ విస్తరించింది. ప్రతి మూలనూ స్పృశిస్తోంది. మన దైనందిన జీవితానికి సాంకేతికత కీలకంగా మారింది. కంప్యూటర్లకు శక్తినిచ్చే ఆపరేటింగ్ సిస్టమ్ నుంచి... స్మార్ట్‌ఫోన్‌లలోని యాప్‌ల వరకూ- సాఫ్ట్‌వేర్ సాంకేతికతే మన దైనందిన చర్యలను నిర్వచిస్తోంది. ఏదైనా సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ కానీ, యాప్ కానీ మన అవసరాలకనుగుణంగా పనిచేస్తోందంటే... అందుకు అవసరమైన సోర్స్‌కోడ్ ఆ సాఫ్ట్‌వేర్ బ్యాక్‌గ్రౌండ్‌లో ఉంటుంది. ఇది చాలామంది కంప్యూటర్ వినియోగదారులకు తెలియని, చూడని సాఫ్ట్‌వేర్ భాగం. ఒక ప్రోగ్రాం ఎలా పనిచేస్తుందో, ఎలా పనిచేయాలో నిర్దేశించగల కోడ్ ఇది. మానవ మేధస్సు సృష్టించిన అద్భుత పరిజ్ఞానం. ప్రొప్రయిటరీ సాఫ్ట్‌వేర్‌లో సోర్స్‌కోడ్‌పై గుత్తాధిపత్యం యజమానికే ఉంటుంది. సాఫ్ట్‌వేర్ ప్రపంచంపై దశాబ్దాలుగా కొందరి గుత్తాధిపత్యం కొనసాగుతూ వస్తోంది. డిజిటల్ సాంకేతికత మనిషి జీవితంలోకి చొచ్చుకొచ్చిన తర్వాత... ఈ గుత్తాధిపత్యం నుంచి బయటపడాలనే భావన మొలకెత్తింది. అలా మొలకెత్తిన అంకురమే ఫ్రీ సాఫ్ట్‌వేర్ భావన. 'శాస్త్రం నీ అస్త్రం/ మౌనం శ్మశానం/ అది కాదు జ్ఞానం/ పరీక్షించు సహేతుకంగా/ ప్రసంగించు సాధికారంగా/ సమిష్టి సూత్రం సరైన విధానం' అంటాడు మహాకవి శ్రీశ్రీ. ఫ్రీ సాఫ్ట్‌వేర్... సాంకేతిక పురోగతి, వినియోగదారు సాధికారత, సామాజిక సమానత్వానికి మూలస్తంభం.



'ఫ్రీ సాఫ్ట్‌వేర్ ప్రజాస్వామ్యం వైపు ఒక పెద్ద అడుగు. ఆర్థిక, సామాజిక నేపథ్యంతో సంబంధం లేకుండా ఎవరినైనా అనుమతిస్తుంది' అంటారు ఫ్రీసాఫ్ట్‌వేర్‌కి చెందిన పీటర్ బ్రౌన్. ఈ భావన సాధ్యమేనని కేరళ ఆచరణలో చూపింది. కేంద్రంతో సహా దేశంలోని అన్ని రాష్ట్రాలూ కేరళ నమూనాను ఆదర్శంగా తీసుకోవాలి. గుత్తాధిపత్య సాఫ్ట్‌వేర్ల ప్రభావం నుంచి బయటపడాలి.

డబ్బు ఖర్చు చేయకుండా ఉచితంగా లభ్యమయ్యే సాఫ్ట్‌వేర్ మాత్రమేకాక... స్వేచ్ఛ అనే భావన చుట్టూ తిరిగే తత్వశాస్త్రం. 'ఏదైనా ప్రయోజనం కోసం ప్రోగ్రామ్‌ను అమలు చేసే స్వేచ్ఛ, ఆ ప్రోగ్రామ్ ఎలా పనిచేస్తున్నదో అధ్యయనం చేసే స్వేచ్ఛ, మన అవసరాలకు తగినట్లుగా మార్చుకునే స్వేచ్ఛ, ఆ సాఫ్ట్‌వేర్‌ను ఎవరికైనా పునఃపంపిణీ చేయగల స్వేచ్ఛ' ఉండాలని ఫ్రీ సాఫ్ట్‌వేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రిచర్డ్ స్టాల్‌మాన్ చెబుతారు. ఈ భావన సోర్స్ కోడ్‌ను వీక్షించడానికి, సవరించడానికి ఎవరికైనా అనుమతించడం ద్వారా, అప్పటివరకూ సాఫ్ట్‌వేర్‌పై ఉన్న యాజమాన్య హక్కు సమస్యకు సృజనాత్మక పరిష్కారాన్ని చూపడానికి అవసరమైన భూమికను ఫ్రీ సాఫ్ట్‌వేర్ సృష్టించింది. లైనక్స్ ఆపరేటింగ్ సిస్టమ్, వెబ్ సర్వర్లు, ఆండ్రాయిడ్ పరికరాలు, మొజిల్లా ఫైర్‌ఫాక్స్, జింప్, స్క్రైబస్ వంటి అనేక సాఫ్ట్‌వేర్లకు ఈ సాంకేతికతే ఆధారం. ఈ సాంకేతికత ఆధారంగానే కేరళ 'ఉచిత సాఫ్ట్‌వేర్‌లో ఛాంపియన్'గా నిలిచింది. అంతర్జాతీయ మోడల్‌గా 'స్కూల్‌వికీ' అనే పోర్టల్‌ను తీర్చిదిద్ది, ఇంటర్నెట్ కనెక్టివిటీలో దేశంలోనే ముందంజలో ఉందని యునెస్కోచే ప్రశంసలు పొందింది. కేరళ విద్యారంగంలో ఉచిత సాఫ్ట్‌వేర్ సాంకేతికతను అనుసంధానం చేయడం ద్వారా సాంప్రదాయ సాఫ్ట్‌వేర్ గుత్తాధిపత్యాన్ని బద్దలు కొట్టింది. 'ఫ్రీ సాఫ్ట్‌వేర్ ప్రజాస్వామ్యం వైపు ఒక పెద్ద అడుగు. ఆర్థిక, సామాజిక నేపథ్యంతో సంబంధం లేకుండా ఎవరినైనా అనుమతిస్తుంది' అంటారు ఫ్రీసాఫ్ట్‌వేర్‌కి చెందిన పీటర్ బ్రౌన్. ఈ భావన సాధ్యమేనని కేరళ ఆచరణలో చూపింది. కేంద్రంతో సహా దేశంలోని అన్ని రాష్ట్రాలూ కేరళ నమూనాను ఆదర్శంగా తీసుకోవాలి. గుత్తాధిపత్య సాఫ్ట్‌వేర్ల ప్రభావం నుంచి బయటపడాలి.

కంప్యూటింగ్ సంస్కృతి నుండి ఉత్పన్నమయ్యే అత్యంత విజయవంతమైన సామాజిక ఉద్యమాలలో ఫ్రీ సాఫ్ట్‌వేర్ ఒకటి. ఆధునిక సాంకేతికత, స్వేచ్ఛ, ఆవిష్కరణను సమర్థించేలా ఉచిత సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చెందింది. అది డిజిటల్ యుగంలో మనం పాటించే విలువలకు ప్రతీక. ప్రపంచవ్యాప్తంగా ప్రతిభావంతులైన, సేవాతత్పరులైన ఎందరో ప్రోగ్రామర్ల మేధస్సుతో నడపబడుతోంది. 'మెదడన్నది మనకున్నది/ అది సరిగా పనిజేస్తే/ విశ్వరహః పేటికా వి/ పాటన జరగక తప్పదు' అంటాడు శ్రీశ్రీ. ఒక్కమాటలో చెప్పాలంటే- వినియోగదార్లను చైతన్యం చేయడం, సాఫ్ట్‌వేర్‌పై కార్పొరేట్ల గుత్తాధిపత్యాన్ని బద్దలు కొట్టడంపై ఉచిత సాఫ్ట్‌వేర్ విజయం ఆధారపడి ఉంటుంది.



సనాతన ధర్మం

మూడు రోజుల నుండి ఇంట్లోని పాత సామాన్లలో ఏదో వెతుకుతున్నాడు రాములు. కాని అతను వెదుకుతున్నదేదో దొరకటం లేదు. అయినా వెదుకులాట ఆపలేదు. మూడురోజుల నుండి పెద్దగా పట్టించుకోని సీతకు ఈరోజు ప్రశ్నించక తప్పలేదు. ఎందుకంటే రాములు వెదుకులాట తర్వాత తనే సర్దుకోవాలి కదా!

"ఏందయ్యా మూడు రోజుల నుండి వెదుకుతున్నావు. ఇంతకూ ఏం కావాలి!" అడిగింది సీత.

సీత వంక సీరియస్‌గా మళ్ళీ వెదుకులాటలో మునిగిపోయాడు. దాంతో సీతకు చిరాకొచ్చింది.

"ఏం వెదుకుతున్నావో, ఏం కావాలో చెప్పవు. కాని ఇల్లంతా ఆగమాగం చేస్తున్నావు. ఇంక చాలు ఆపు! లేదా ఏం కావాలో చెప్పు! అన్నది కఠినంగా.

"కత్తి కోసం వెదుకుతున్నాను" అన్నాడు.

"కత్తి ఎందుకు? అన్నది ఆశ్చర్యంగా.

"తల నరకటానికి!" అన్నాడు కోపంగా

"తల నరకుతావా? ఎవరి తల? ఎందుకు నరుకుతావు!" మరింత ఆశ్చర్యంగా అడిగింది.

"ఆ ఉదయనిధిగాడి తల నరుకుతాను! వాడి తల నరికితే రూ.10కోట్లు ఇస్తానని స్వామి ఆదేశించాడు! స్వామిజీ ఆదేశం పాటించకపోతే పాపం తగులుతుంది!" అన్నాడు.

"ఉదయనిధి తల నరకటం ఎందుకు? అంత తప్పు ఆయనేం చేశాడు! అడిగింది.

"సనాతన ధర్మాన్ని రక్షించటం కోసం చంపుతాను! ధర్మాన్ని మనం రక్షిస్తే, ధర్మం మనం రక్షిస్తుంది!" అన్నాడు.

"తల నరికితే నీవు హంతకుడవై, ఉరితీయబడతావు! నిన్ను ధర్మం ఎట్లా రక్షిస్తుంది?" అడిగింది.

"ఇదుగో నన్ను తికమక పెట్టకు! సనాతన ధర్మ పరిరక్షణలో నేను ఒక సమిధను అవుతాను. కాని ఆగేది లేదు!" మా నాయన చెప్పులు తయారు చేసేటప్పుడు వాడిన కత్తి ఎక్కడుంది? దాని కోసమే వెదుకుతున్నా!" అన్నాడు.

"సడన్‌గా మీ నాయన కత్తి గుర్తుకు వచ్చిందేమిటి? ఇప్పుడు నీవు ఉద్యోగం చేస్తున్నావు కదా?" అడిగింది.

"నేను కష్టపడి చదువుకున్నాను. కనక ఉద్యోగం వచ్చింది. అయినా దానికి దీనికి లింకు పెడతావేమిటి?" అన్నాడు.

"ఎందుకంటే సనాతన ధర్మం ప్రకారం నీవు శూద్రుడవు. చదువుకునే హక్కు లేదు! ఊరికి దూరంగా ఉండాలి. మూతికి ముంతా, వీపుకి చీపురూ కట్టుకోవాలి! ఊర్లోని అయ్యవార్లకు, దొరలకు, గులాంగిరీ చేయాలి! అదంతా మానేసి చదువుకోవటమే కాక ఉద్యోగం కూడా చేస్తావా? ఇదంతా సనాతన ధర్మానికి విరుద్ధం కాదా? నీవుముందు నీ ధర్మాన్ని ఆచరించు! ఆ తర్వాత తల నరకటం ఆలోచించవచ్చు!" అన్నది.



నజర్

"మళ్ళీ నన్ను కన్ఫ్యూజ్ చేయకు! తల నరకాల్సిందే! ధర్మం పాటించాల్సిందే! అన్నాడు మొండిగా.

"నిజమే! స్వామిజీ అంటే సర్వసంగ పరిత్యాగి కదా! కామ, క్రోధ, మోహ, లోభ, మద, మంత్సర్యాలు, ఇహలోక సంగతులు అన్ని వదలిపెట్టాలి కదా!" అడిగింది.

"అవును! ఆ స్వామి సర్వసంగ పరిత్యాగి! అందుకే ఆయన షర్టు కూడా వేసుకోడు తెలుసా? అన్నాడు గర్వంగా.

"అవును షర్టు వేసుకోడు నిజమే! ఉదయనిధి ఫొటోను కత్తితో నరికేటంత క్రోధం ఉన్నది! ధర్మాన్ని రక్షించాలన్న మోహం ఉన్నది! ఎవరూ తల నరకకపోతే నేనే నరుకుతాను అన్నంత మదం ఉన్నది. సాటి మనుషుల పట్ల మత్సరం ఉన్నది. పదికోట్ల డబ్బు ఇవ్వగలిగే సంపద ఉన్నది. అన్ని త్యజిస్తేనే సన్యాసి అవుతాడు. కాని కాషాయ వస్త్రాలు కట్టుకుంటే సన్యాసి అవుతాడా? ఇంతకూ తల నరకమన్న స్వామి నిజంగా సన్యాసేనా లేక మాఫియా డానా? అడిగింది.

నిజంగానే కన్ఫ్యూజ్ అయ్యాడు రాములు.

"ఏదేమైనా సనాతన ధర్మాన్ని తిట్టడం తప్పుకదా!" గొణిగాడు.

"నీవు అన్నది నిజమే! అంటరానితనాన్ని కుల వ్యవస్థను తిట్టాడు కాని మొత్తం ధర్మాన్ని తిట్టలేదే? పైగా కుల వివక్షను రూపుమాపితే రూ.20కోట్లు ఎదురు ఇస్తానన్నాడు కదా! దాని మీద ఎవరూ మాట్లాడటం లేదెందుకు?" అడిగింది.

రాములు కూడా మాట్లాడలేదు.

"నీవు కూడా మాట్లాడటం లేదు. అంటే అంటరానితనాన్ని, కుల వ్యవస్థను సమర్థిస్తున్నావన్న మాట! సనాతన ధర్మమంటే అనాదిగా ఉన్న ధర్మం అనీ, దాన్ని మార్చరాదని చెబుతున్నాడు కదా!" అన్నది.

అవునన్నట్లు తలూపాడు రాములు.

"మరి కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు వాడమని, ఉపగ్రహాలు పంపించమని, వాహనాల్లో, విమానాల్లో ప్రయాణం చేయమని సనాతన ధర్మంలో ఉన్నదా?" అడిగింది.

"అవన్ని కాలానుగుణంగా వచ్చిన మార్పులు! అభివృద్ధి! ధర్మం అభివృద్ధిని వ్యతిరేకించదు!" అన్నాడు.

"మరి కుల వివక్ష తప్పని, కుల వ్యవస్థను రద్దు చేసుకుందామని, చతుర్వర్ణ వ్యవస్థకు కాలం చెల్లిందని, సనాతన ధర్మపరిరక్షకులు ఎందుకు ప్రకటించలేదు! అంటే కాలానానుగుణంగా వచ్చే అభివృద్ధి కావాలి గాని, సాటి మనిషిని హీనంగా చూడటం తప్పు అనే మార్పు ధర్మంలో కాలానుగుణంగా ఎందుకు రాకూడదు?" అడిగింది.

రాములు అయోమయంలోనే ఉన్నాడు.

సనాతన ధర్మాన్ని వల్లెవేసే వారెవరూ ఈ విషయాలు మాట్లాడరు! కాని తల నరకమని ఆదేశాలు ఇస్తారు! అదే చాతువర్ణ వ్యవస్థలో దోపిడీకి గురి అవుతున్న నీలాంటీవారే కత్తులు పట్టుకుని బయలుదేరుతారు! ఇంకెన్నాళ్ళీ బానిస బతుకులు? ఒకరు ఆదేశిస్తే, అమలు చేయటానికి వెనకా ముందు ఆలోచించరా? విచక్షణ లేదా?" అడిగింది.

రాములు తలదించుకున్నాడు.

"తలదించుకోవటం కాదు! తలెత్తి ప్రశ్నించండి? ఎన్నాళ్ళీ బానిసత్వం! ఎంతకాలమీ వివక్ష? నరకటానికి కావాలంటే కత్తి ఇస్తాను! కాని దానితో తలలు నరకొద్దు! అంటరానితనాన్ని, కులవివక్షను, మనిషిని మనిషే దోచుకునే ఈ చాతువర్ణ వ్యవస్థనే తెగనరకండి!" అంటూ కత్తి తెచ్చి పడేసింది సీత.

- ఉషాకిరణ్

జి-20 ఢిల్లీ ప్రకటన, ప్రస్తావించని అంశాలు



ఆ కాలంలో నిరుద్యోగం ఆర్థిక మాంద్యం పర్యవసానంగా ఉండేది. ఆర్థిక మాంద్యంలో పెట్టుబడిదారుల లాభాలు కూడా పడిపోతాయి. ఇటు పెట్టుబడిదారులు, అటు కార్మికులు, ఇరుపక్షాలూ సంక్షోభం వలన నష్టపోయే పరిస్థితి ఉండేది. కాని ప్రస్తుత పెట్టుబడిదారీ సమాజంలో ఆవిధంగా లేదు. ఉత్పత్తిని పెంచడం ద్వారా మాత్రమే లాభాలను పెంచుకోగలం అనే పరిస్థితి ఇప్పుడు లేదు. ద్రవ్య పెట్టుబడి లావాదేవీల ద్వారా లాభాలలో గణనీయమైన భాగం సమకూరుతోంది. అందుచేత సంక్షోభ కాలంలో కూడా పెట్టుబడిదారుల లాభాలు బాగా పెరుగుతూనే ఉన్నాయి.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఒక తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో జి-20 దేశాల ఢిల్లీ సమావేశం జరిగింది. సంపన్న పెట్టుబడిదారీ దేశాల ఆర్థిక వ్యవస్థల వృద్ధి రేటు 2022లో 2.7శాతం ఉన్నది కాస్తా 2023లో 1.3శాతానికి పడిపోవచ్చునని ఐఎంఎఫ్ అంచనాలు చెపుతున్నాయి. ఐఎంఎఫ్ వేసిన మరొక ప్రత్యామ్నాయ అంచనా ప్రకారం వృద్ధి రేటు 1శాతం కన్నా తక్కువగానే ఉండవచ్చు. ఇదే కాలంలో కార్మిక ఉత్పాదకతలో పెరుగుదల రేటు ఇంతకన్నా ఎక్కువగానే ఉంటుంది. అందువలన సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో నిరుద్యోగం పెరుగుదల గణనీయంగా ఉండబోతోంది (వృద్ధిరేటు తగ్గడం అంటే ఉత్పత్తిలో వృద్ధిరేటు తగ్గడం. అదే సమయంలో ఉత్పాదకత రేటు అంతకన్నా ఎక్కువగా వృద్ధి చెందితే అంతకు మునుపు అవసరమైనంతమంది కార్మికులు ఇప్పుడు అవసరం ఉండరు. అందువలన నిరుద్యోగం పెరుగుతుంది). యూరోపియన్ యూనియన్ దేశాలలోకి తూర్పు యూరప్ దేశాల నుండి వలసలు భారీగా కొనసాగుతూనే ఉన్నాయి. అదనంగా ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఉక్రెయిన్ నుండి కూడా వలసలు సాగుతున్నాయి. వీటి ఫలితంగా ఇయు దేశాలలో నిరుద్యోగం ఇంకా ఎక్కువగా పెరగనుంది.

ఈ నిరుద్యోగం పెరిగేకొద్దీ శరణార్థులకు వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టే ధోరణులు ఇప్పటికే అక్కడ బలపడుతున్న ఫాసిజాన్ని ఇంకా బలపరుస్తాయి. "ఆల్టర్నేటివ్ ఫర్ డేయిష్ ల్యాండ్" (ఎఎఫ్‌డి) అనే నయా నాజీ పార్టీ జర్మనీలో 20శాతం ఓట్లను సాధించేందుకు చేరువలో ఉంది. అదే జరిగితే అప్పుడు అక్కడ అధికారాన్ని పంచుకోడానికి ఇతర పార్టీలతో ఒప్పందాలు చేసుకునే అవకాశం ఉంటుంది. అ పరిస్థితి కనీసం అక్కడ రాష్ట్రాల ప్రభుత్వాల ఏర్పాటులో వ్యక్తం అవుతుంది. ఇంతవరకూ ఆ పార్టీని దూరంగా ఉంచిన తక్కిన పార్టీలు కూడా ఇప్పుడు ఎఎఫ్‌డితో ఒప్పందాలకు రాక తప్పదు. ఇక ఫ్రాన్స్‌లో ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కన్నా ఫాసిస్టు నేత లి పెన్ కే ఎక్కువమంది ఓటర్లు మొగ్గు చూపుతున్నట్టు నివేదికలు వస్తున్నాయి. స్పెయిన్‌లోనూ అటువంటి పరిస్థితే ఉంది. ఎటొచ్చీ ఇటీవలి ఎన్నికలు స్పష్టమైన తీర్పు ఇవ్వనందున అక్కడ తాత్కాలికంగా ఫాసిస్టు ముప్పు నుండి ఊరట లభించింది. పెరిగే నిరుద్యోగం ఈ దేశాలన్నింట్లోనూ ఫాసిస్టు శక్తుల పెరుగుదలకు ఊతం ఇస్తుంది.

సంపన్న పెట్టుబడిదారీ దేశాలు కనీవినీ ఎరుగని రీతిలో ఎదుర్కొంటున్న సంక్షోభపు ప్రకంపనలు మూడవ ప్రపంచ దేశాలలోనూ ప్రభావాన్ని చూపిస్తాయి. జీడీపీ వృద్ధిరేటు తగ్గిపోవడం, నిరుద్యోగం పెరిగిపోవడం, రుణ సంక్షోభం తీవ్రం కావడం. ఫాసిస్టు ధోరణులు బలపడటం తదితర రూపాలలో ఆ ప్రభావం ఉంటుంది. అన్ని రకాల సంక్షేమ పథకాలనూ రద్దు చేస్తానని ప్రకటించిన వ్యక్తి ఇప్పుడు అర్జెంటీనాలో జరగనున్న ఎన్నికల్లో దేశాధ్యక్షుడిగా గెలుపొందే పరిస్థితులు ఉన్నాయి. ఇంతవరకూ ఆ దిశగా అడుగులు వేయని దేశాలలో కూడా అటువైపే అడుగులు పడే ప్రమాదం ఉంది.

ఇటువంటి నేపథ్యంలో జరిగిన జి-20 దేశాల సమావేశంలో ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించే చర్యల గురించి చర్చ జరుగుతుంది అని ఎవరైనా ఆశిస్తారు. గతంలో అమెరికాలో హౌసింగ్ బుడగ పేలిపోయి ఆర్థిక సంక్షోభం తలెత్తినప్పుడు నిర్వహించిన జి-20 సమావేశంలో ఆ విధంగానే చర్చించారు. ఇప్పుడూ అటువంటి చర్చ జరుగుతుందని ఆశించడం సహజం. జి-20 దేశాలకు తాను నాయకత్వం వహించడం వలన మూడో ప్రపంచదేశాలకు ఎంతో ప్రయోజనకారిగా జి-20 వేదిక ఉంటుందని భారత ప్రభుత్వం చెప్పుకుంటోంది.



ప్రభాత్ పట్నాయక్

అందుచేత ఆ మూడో ప్రపంచ దేశాల రుణ సమస్య ఈ సమావేశాలలో చర్చకు వస్తుందని ఎవరైనా భావిస్తారు. నిజానికి కొందరు భారత ప్రభుత్వ అధికార ప్రతినిధులు ఆ అంశం ఎజెండాలో ఉంటుందని సూచించారు కూడా.

కాని ఢిల్లీ సమావేశాలలో అటువంటి చర్చ జరగనేలేదు. జి-20 ఢిల్లీ శిఖరాగ్ర సమావేశం ప్రస్తుతం చాలా తీవ్రంగా ఉన్న ఆర్థికాంశాలగురించి ఏమీ ప్రస్తావించ లేదు. భద్రతా సమస్యలకన్నా ఆర్థికాంశాలపైనే జి-20 ఎక్కువగా దృష్టి సారించడం మంచిదని చైనా, రష్యా దేశాల ప్రతినిధులు ముందునుంచీ చెపుతూనేవున్నారు. ఇంతకు ముందు ఇండోనేసియాలోని బాలిలో జరిగిన జి-20 సమావేశ ప్రకటనలో ఉక్రెయిన్ యుద్ధానికి కారణం రష్యాయేనంటూ బాహాటంగానే విమర్శించారు. ఢిల్లీ ప్రకటనలో ఆ విధంగా రష్యాను నిందించే విధంగా ఏమీ లేదు. అక్కడ తక్షణమే శాంతి స్థాపన జరగాలన్న వాంఛను మాత్రం వ్యక్తం చేశారు. ఇదే జి-20 వైఖరిలో కనిపించిన స్వల్పమైన మార్పు. అయితే అటువంటి ప్రకటనల వలన కలిగే ప్రభావం ఏమీ ఉండదు.

ఉక్రెయిన్‌ను అడ్డం పెట్టుకుని రష్యామీద పరోక్షయుద్ధాన్ని సాగిస్తున్న నాటో కూటమిదేశాలు అక్కడ శాంతిని స్థాపించే దిశగా ఎటువంటి ప్రయత్నాలూ ముందుకు సాగకుండా అడ్డు పడుతూనే ఉన్నారు. గతంలో ఉక్రెయిన్, రష్యా దేశాల నడుమ మిన్స్క్‌లో కుదిరి ఒప్పందాన్ని చెడగొట్టినది అమెరికా, బ్రిటన్ దేశాలే. రష్యా సైనిక చర్యలు ప్రారంభించిన అనంతరం శాంతి స్థాపన కోసం మొదలైన సంప్రదింపులను చెడగొట్టినదీ ఆ దేశాలే. ఇప్పుడు కూడా యుద్ధంలో కొనసాగాలని ఉక్రెయిన్‌పై ఒత్తిడి తెస్తున్నది ఆ దేశాలే. నాటో కూటమి ఎంతకాలంపాటు ఈ యుద్ధం కొనసాగాలని కోరుకుంటోందో అంతకాలమూ ఆ యుద్ధం సాగుతూనేవుంటుంది. నాటో సభ్యదేశాలు ఢిల్లీ ప్రకటనలో ఉపయోగించిన పదజాలం తమకు అంత అనుకూలం కాకపోయినా, దానితో ఏకీభవించివుండొచ్చు. కాని యుద్ధాన్ని ముగించే విషయంలో నాటో నిర్ణయాన్ని జి-20 దేశాల ప్రకటన ఏ విధంగానూ ప్రభావితం చేయలేదు.

ఢిల్లీ ప్రకటన ఆర్థికాంశాల గురించి అసలు ఏమీ ప్రస్తావించనేలేదా అంటే ప్రస్తావనలైతే ఉన్నాయి. కాని అవి చాలా పైపైన మాత్రమే ఉన్నాయి. ఒక్క నిర్దిష్ట ప్రతిపాదన కూడా అందులో లేదు. పేద దేశాలకు రుణసహాయం అందించే విషయాన్ని చర్చించేందుకు ఒక అంతర్జాతీయ సమావేశాన్ని నిర్వహించాలన్న సూచన కూడా అందులో లేదు. పోనీ నిలకడైన వృద్ధి సాధించేవిషయంలోనైనా ఒకటైనా సూచన వచ్చిందా అంటే అదీ లేదు. ప్రకటనలో అటువంటివి ఎలా చోటు చేసుకుంటాయని కొందరు ప్రశ్నించవచ్చు. కాని, కనీసం చర్చైనా జరిగిన దాఖలాలు ఉన్నాయా అంటే అదేమీ లేదు.

ఇలా ఎందుకు జరిగింది అని ఆశ్చర్యపడవలసినదేమీ లేదు. సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్న మనదేశ ప్రభుత్వం దానినుండి గరిష్టంగా ప్రచార లబ్ధి పొందాలని మాత్రమే చూసింది. ఆ విధంగానే ప్రచారం చేసుకోగలిగింది కూడా. ఇక ప్రస్తుత సంక్షోభానికి ప్రధానంగా బలవుతున్నదీ, ఐఎంఎఫ్ రుద్దిన "పొదుపు చర్యల" కింద నలిగిపోతున్నదీ పేద దేశాలు. వాటికి ఈ సమావేశంలో ప్రాతినిధ్యమే లేదు. ఇక అభివృద్ధి చెందిన దేశాలైతే అసలు సంక్షోభం ఎక్కడుందని అంటూ దబాయిస్తున్నాయి (మరోపక్క ఆ దేశాలలో ప్రభుత్వానుకూల ఆర్థిక వేత్తలు మాత్రం సంక్షోభం ఉందని అంగీకరిస్తున్నారు). అందుచేత జి-20 సమావేశాల్లో ఆయా దేశాలు తమ తమ కారణాల రీత్యా పాల్గొన్నాయే తప్ప ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం గురించి అవి పెద్దగా పట్టించుకోలేదు.

ఇప్పుడు ఒక ప్రశ్న తలెత్తుతుంది. ఈ సంపన్న పెట్టుబడిదారీ దేశాలు ప్రస్తుత ఆర్థిక సంక్షోభం గురించి పట్టనట్టు ఎలా ఉండగలుగుతున్నాయి? గతంలో పెట్టుబడిదారీ ప్రభుత్వాలకు నిరుద్యోగ సమస్య పట్ల చాలా ఆందోళన ఉండేది. పెట్టుబడిదారీ వ్యవస్థను రక్షించేందుకు కంకణం కట్టుకున్న ఆర్థికవేత్త జాన్ మేనార్డ్ కీన్స్ "పెట్టుబడిదారులలో ఉండే వ్యక్తిగతపోకడల ఫలితంగా తలెత్తే నిరుద్యోగాన్ని ఈ ప్రపంచం సహిస్తూ ఉండడం ఇంకెంతమాత్రమూ సాధ్యం కాదు" అని ప్రకటించాడు. ఆ కాలంలో నిరుద్యోగం ఆర్థిక మాంద్యం పర్యవసానంగా ఉండేది. ఆర్థిక మాంద్యంలో పెట్టుబడిదారుల లాభాలు కూడా పడిపోతాయి. ఇటు పెట్టుబడిదారులు, అటు కార్మికులు, ఇరుపక్షాలూ సంక్షోభం వలన నష్టపోయే పరిస్థితి ఉండేది. కాని ప్రస్తుత పెట్టుబడిదారీ సమాజంలో ఆవిధంగా లేదు. ఉత్పత్తిని పెంచడం ద్వారా మాత్రమే లాభాలను పెంచుకోగలం అనే పరిస్థితి ఇప్పుడు లేదు. ద్రవ్య పెట్టుబడి లావాదేవీల ద్వారా లాభాలలో గణనీయమైన భాగం సమకూరుతోంది. అందుచేత సంక్షోభ కాలంలో కూడా పెట్టుబడిదారుల లాభాలు బాగా పెరుగుతూనే ఉన్నాయి. ఈ ద్రవ్య పెట్టుబడి లావాదేవీలలో ఏ విధమైన అదనపు విలువా ఉత్పత్తి కాదు. అందుచేత ద్రవ్య పెట్టుబడి వనరులను చేజిక్కించుకోడం మీద దృష్టి పెడుతుంది. అందుచేత ఒకపక్కన ఉత్పత్తిలో పెరుగుదల లేకపోయినా, ప్రభుత్వరంగ ఆస్తులపైన, చిన్న పెట్టుబడి దారుల ఆస్తులపైన, సహజ వనరులపైన దృష్టి పెట్టి వాటిని తమ ఆధీనంలోకి తెచ్చుకోవడం మీద బడా కార్పొరేట్లు కేంద్రీకరిస్తారు. అంటే, అదనపు విలువను చేజిక్కించుకోడంతోబాటు నేరుగా ఆస్తులను కూడా స్వాధీనం చేసుకోడానికి సిద్ధపడతారు. ఇంతవరకూ సరుకులుగా పరిగణింపబడని వాటిని కూడా సరుకులుగా మార్చివేస్తారు (పెట్టుబడి కేంద్రీకరణ అనేది కొల్లగొట్టి పోగేసుకోవడం ద్వారా జరుగుతుంది). అందుచేత ఆర్థిక మాంద్యం అనేది ప్రస్తుత పెట్టుబడిదారీ సమాజంలో ఆధిపత్యస్థాయిలో ఉన్న కార్పొరేట్ల ప్రయోజనాలకు అంతగా ఆటంకంగా పరిగణించబడదు.

కాని పెద్ద స్థాయిలో పెరిగిపోయే నిరుద్యోగానికి, పేదరికానికి కారణమయే ఈ విధానాల వలన సంభవించే సామాజిక అస్థిరత్వం మాటేమిటి? నిరుద్యోగం గురించి, దానిని అదుపు చేయడంలో పెట్టుబడిదారీ వర్గం తీసుకోవలసిన బాధ్యత గురించి ఆనాడు కీన్స్ చెప్పిన సందర్భానికి, నేడు పెట్టుబడిదారీ వర్గం నిరుద్యోగం పట్ల నిర్లిప్తంగా ఉంటున్న సందర్భానికి మధ్య తేడాను మనం చూడాలి. బోల్షివిక్ విప్లవం విజయవంతం కావడం, సోషలిజం అనేది సమీప కాలంలోనే వచ్చే అవకాశాలు కనిపిస్తూండటం కీన్స్ సిద్ధాంతాన్ని బలంగా ప్రభావితం చేశాయి. ఆ కాలంలో నిరుద్యోగాన్ని పరిష్కరించే చర్యలు వెంటనే గనుక చేపట్టకపోతే కార్మికవర్గానికి పెట్టుబడిదారీ వ్యవస్థ పట్ల విముఖత బాగా పెరిగి వ్యవస్థనే మార్చే దిశగా కార్యాచరణకు వారు సిద్ధపడే అవకాశం ఉంది. కాని ప్రస్తుతం అటువంటి పరిస్థితి లేదు. ఉనికిలో ఉన్న సోషలిజం దెబ్బతినడంతో సంపన్న పెట్టుబడిదారీ దేశాలకు సోషలిజం వచ్చేస్తుందేమో అన్న భయం ఏమాత్రమూ లేదు. ఆ దేశాల ఆధిపత్యాన్ని కొనసాగించే విషయంలో అవి కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నమాట వాస్తవమే. కాని ఆ సవాళ్ళు పెట్టుబడిదారీ వ్యవస్థనే సైద్ధాంతికంగా సవాలు చేసే స్థాయిలో లేవు. కీన్స్ కాలంలో అటువంటి సైద్ధాంతిక సవాలు కూడా ఉంది. ఇప్పుడు కార్మికవర్గం నుంచి ఎదురయే ఎటువంటి సవాలునైనా ఫాసిస్టు శక్తుల సహాయంతో దెబ్బ తీయవచ్చునని అవి భావిస్తున్నాయి.

అయితే అవన్నీ పిచ్చి భ్రమలే. ప్రస్తుతం సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో భారీ స్థాయిలో కార్మికవర్గ పోరాటాలు చెలరేగుతున్నాయి. బోల్షివిక్ విప్లవం వస్తుందని ఆనాడు పెట్టుబడిదారీ వర్గం ఊహించిందా? వాళ్ళ ఊహలకు అందని రీతిలో ఆనాడు విప్లవం జయప్రదం కాలేదా?

ం౦

జి-20 మోడీ సొంత ప్రచార కార్యక్రమమే!

సదస్సు సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన బ్రహ్మాండమైన కటౌట్లతో సహా ప్రచారార్భాటమంతా కూడా మోడీని అంతర్జాతీయ వేదికపై ముఖ్యమైన వ్యక్తిగా చూపించే యత్నం చేశారు. ఈ సదస్సును కవర్ చేయడానికి వచ్చిన విదేశీ మీడియా వెంటనే దీన్ని గుర్తు పట్టేలానే ఈ వ్యవహారం ఉంది. మోడీ తన వ్యక్తిగత పేరు ప్రతిష్టలను పెంచుకోవడానికి, వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తన విజయావకాశాలను మెరుగు పరుచుకోవడానికి ఈ సదస్సును దారుణంగా దుర్వినియోగ పరిచారంటూ బ్రిటిష్ వార్తాపత్రిక 'ది అబ్జర్వర్' తన సంపాదకీయంలో వ్యాఖ్యానించింది. ఏమీ లేకపోయినా మోడీని విశ్వగురుగా చూపించే మరో కార్యక్రమంగా జి-20 సదస్సు మిగిలిపోతుంది.

ఉక్రెయిన్ యుద్ధంపై నెలకొన్న తీవ్ర అభిప్రాయ భేదాలను దృష్టిలో ఉంచుకుంటే, న్యూఢిల్లీలో జరిగిన జి-20 సదస్సు, అన్ని సభ్య దేశాల ఆమోదంతో సంయుక్త డిక్లరేషన్‌ను ఆమోదించడం ఆ సదస్సు సాధించిన విజయంగా చెప్పవచ్చు. 2022 నుండి 2025 వరకు జి-20కి అధ్యక్షత వహించిన, వహించబోతున్న నాలుగు దేశాలు-భారత్, ఇండోనేషియా, బ్రెజిల్, దక్షిణాఫ్రికాలు చేసిన సంయుక్త కృషి కారణంగానే ఉక్రెయిన్ యుద్ధం గురించి చెబుతున్న 8 పేరాగ్రాఫ్‌లపై విజయవంతంగా చర్చలు జరిగాయి. ఉక్రెయిన్ యుద్ధంపై గల సెక్షన్‌లో, దురాక్రమణ దారుగా రష్యా గురించి ఎలాంటి ప్రస్తావన లేదు. అమెరికా, పశ్చిమ దేశాలు అంగీకరించిన విషయం ఇది. బ్రిక్స్ శక్తివంతమైన వేదికగా ఎదుగు తున్న సమయంలో, ఒక డిక్లరేషన్‌ను ఆమోదించడంలో విఫలమైతే జి-20 పలచనైపోతుందనే వాస్తవాన్ని గుర్తెరిగి రష్యా దూకుడును ఖండించాలన్న వారి దృఢమైన వైఖరి నుండి వెనక్కి మళ్ళారు. చైనాను ఎదుర్కోడానికి భారత్‌ను కీలకమైన మిత్రదేశంగా బైడెన్ చూస్తున్నారు. అందువల్ల నరేంద్ర మోడీ, భారత్ రెండూ జి-20 సదస్సును విజయవంతంగా నిర్వహించి నందుకు అభినందనలు పొందేలా చూడాలని అమెరికా చాలా ఆసక్తిగా ఉండటం ఇందుకు మరో కారణమని చెప్పవచ్చు.

అంతర్జాతీయ ఆర్థిక అంశాలపై చర్చించే వేదికగా జి-20 మొదలైంది. ఆగ్నేయాసియా ఆర్థిక సంక్షోభం తర్వాత 1999లో ఇది ఏర్పడింది. నయా ఉదారవాద ఆర్థిక సంస్కరణల పంథాను అనుసరించడం వల్ల తలెత్తిన సంక్షోభ భారాన్ని పంచుకునేందుకు వర్ధమాన దేశాలను కూడా కలుపుకోవాలని సంపన్న దేశాలు భావించడంతో జి-7 కాస్తా జి-20గా విస్తరించింది. 2008లో అంతర్జాతీయంగా ఆర్థిక మాంద్యం నెలకొన్న నేపథ్యంలో అప్పటివరకు మంత్రిత్వ స్థాయిలో జరిగే వార్షిక సంప్రదింపులను ప్రభుత్వాధి నేతల సదస్సుగా మార్చారు. జి-20 అధ్యక్ష బాధ్యతలు సభ్య దేశాల మధ్య ప్రతి ఏటా మారుతూ ఉంటాయి. జి-20 వార్షిక సదస్సు పలు అంశాలను చర్చించి, ఒక డిక్లరేషన్‌ను ఆమోది స్తుందని అనుభవం తెలియచేస్తోంది కానీ, సభ్యదేశాలన్నీ అమలు చేయగలిగేలా నిర్ణయాలు తీసుకునే సంస్థ కాదిది. జి-20 సదస్సులనేవి ఒక రొటీన్ వ్యవహారంగా మారిపోయాయి. ఈ సదస్సుల్లో ఆర్థికాంశాలు చర్చిస్తారు, కొన్ని ప్రతినలు కూడా చేస్తారు. కానీ వాటి అమలుకు కట్టుబడి ఉండటంగానీ లేదా పర్యవేక్షించడంగానీ ఉండదు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి, భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు ఉధృతమయ్యాయి. ఇది సరికొత్త ప్రచ్ఛన్న యుద్ధానికి దారి తీసింది. ఈ ప్రచ్ఛన్న యుద్ధంలో అమెరికా, దాని మిత్రపక్షాలు ఒకవైపు. చైనా-రష్యా మరోవైపు నిలిచాయి. గతేడాది బాలి సదస్సులో ఎజెండాలోకి ఉక్రెయిన్ యుద్ధాన్ని తీసుకురావడానికి జి-7 దేశాలు పట్టుబట్టాయి. కానీ దానివల్ల చీలికలు ఏర్పడ్డాయి. చివరకు సంయుక్త డిక్లరేషన్‌ను వెలువరించే సాంప్రదాయాన్ని కూడా గందరగోళంలో పడేసింది.

అంతర్జాతీయ పేద దేశాల వాణిగా జి-20 సదస్సును చూపించాలని నరేంద్ర మోడీ, భారత్ బృందం భావించాయి, అందుకోసం కృషి చేశాయి. అమెరికాతో సన్నిహితమైన వ్యూహాత్మక పొత్తును పెట్టుకుంటున్నప్పటికీ, మారుతున్న ప్రపంచ పరిస్థితులు, పెరుగుతున్న బహుళ ధృవ వైఖరులను దృష్టిలో ఉంచుకుంటే, భారత్‌ను అంతర్జాతీయ పేద దేశాల ఛాంపియన్‌గా చూపించుకోవాల్సిన అవసరం ఉందని మోడీకి తెలుసు. అయితే, వర్ధమాన దేశాలు, నిరుపేద దేశాలు ఎదుర్కొంటున్న సమ కాలీన సమస్యలపై



న్యూ ఢిల్లీ డిక్లరేషన్‌లో ఎలాంటి నిర్దిష్టమైన లేదా చెప్పుకోదగ్గ అంశం లేదు. వాతావరణ మార్పులు, ఆ కారణంగా ఎదురయ్యే ఇబ్బందులను ఎదుర్కొనడానికి అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చడం వంటి కీలకమైన అంశంపై కేవలం సాధారణ ప్రకటనలు మాత్రమే వెలువడ్డాయి. వాతావరణ విపత్తులను ఎదుర్కొనడానికి వర్ధమాన దేశాలకు ఈ క్లైమేట్ ఫైనాన్సింగ్ చాలా కీలకం. వాతావరణ మార్పులను ఎదుర్కొనడానికి అవసరమైన ఆర్థిక సాయం కోసం వంద బిలియన్ల డాలర్లను సమీకరించేందుకు పారిస్ సదస్సులో పారిశ్రామిక దేశాలు ఇచ్చిన హామీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉంది. క్లైమేట్ ఫైనాన్స్‌పై వర్ధమాన, పేద దేశాల డిమాండ్లు ఈ డిక్లరేషన్‌లో ప్రతిబింబించలేదు.

అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పెరుగుతున్న రుణ ఇబ్బందులను తగ్గించేందుకు, వారిపై భారాన్ని తొలగించేందుకు ఎలాంటి వాస్తవిక చర్యలు ఇందులో లేవు. అమెరికా నిరంతరాయంగా పెంచుతున్న వడ్డీ రేట్ల వల్ల గత సంవత్సర కాలంలో పేద దేశాల రుణ భారాలు దాదాపు 800 బిలియన్ల డాలర్ల మేర పెరిగిన విషయాన్ని ప్రస్తావించడంలో డిక్లరేషన్ విఫలమైంది. తమ రుణాల చెల్లింపు బాధ్యతల కారణంగా తీవ్రంగా ఇబ్బందులు పాలవుతున్న 60దేశాలకు రుణాలను రద్దు చేస్తామన్న హామీ కూడా ఆ డిక్లరేషన్ ఇవ్వలేకపోయింది. ఐక్యరాజ్య సమితి విధించిన 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంపై శీఘ్రగతిన పురోగతిని సాధించాలని డిక్లరేషన్ పిలుపునిచ్చింది. 2015లో వీటిని ప్రారంభించారు. 2030 కల్లా పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటి వరకు, 17లక్ష్యాల అమల్లో కేవలం 12శాతం పురోగతి మాత్రమే జరిగింది. అయితే వాటిని సాధించేందుకు మరింతగా కృషి చేయాలంటూ దేశాలకు పిలుపివ్వడంతోనే డిక్లరేషన్ సంతృప్తి పడాల్సి వచ్చింది.

భారత్-మధ్య ప్రాచ్యం-యూరప్ ఆర్థిక కారిడార్ (ఐఎంఇసి)ని ఏర్పాటు చేయడంపై ఒప్పందం కుదుర్చుకోవడం ఈ సదస్సు నేపథ్యంలో వెలువడిన రెండో ప్రకటన. ఇది కూడా అమెరికా చొరవతోనే జరిగింది. ఈ కారిడార్‌లో రైలు, సముద్ర మార్గాల అభివృద్ధి కూడా ఇమిడి ఉంది. ఈ మార్గాలు భారత్‌ను మధ్య ప్రాచ్యం ద్వారా యూరప్‌కు అనుసంధా నిస్తాయి. ఈ మొత్తం ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థికాంశాలు, వివిధ ప్రాజెక్టుల ఫైనాన్సింగ్ వంటి వివరాలు లేవు. చైనా చేపట్టిన బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్‌కు ప్రతిగా ఐఎంఇసిని తయారు చేయాలన్నది ఇక్కడ అమెరికా ఆలోచన అని వేరే చెప్పనక్కరలేదు. జి-20 ప్రధాన బహుళార్థ వేదికగా అసమర్థ మైనదిగా ఇప్పటివరకు సాగిన ప్రక్రియ నిరూపించింది. ఎందుకంటే ఇక్కడ జి-7 దేశాలు, వాటి మిత్రపక్షాలే ఆధిపత్యం చెలాయించాయి. అయితే, భారత్ అధ్యక్ష బాధ్యతలకు సంబంధించినంతవరకు చూసినట్టైతే జి-20 సదస్సుకు ఇతర ఉపయోగాలు ఉన్నాయి. మోడీ నాయకత్వం వల్ల భారత్‌కు చాలా లాభం కలిగిందని ఊదరగొట్టవచ్చని ఈ జి-20 సదస్సును నరేంద్ర మోడీ, బీజేపీ ప్రభుత్వం భావించాయి. మోడీ ప్రతిష్టను దేశీయంగా పెంచుకోవాలన్న తాపత్రయంతో పెద్దఎత్తున హంగామా చేశారు. గతేడాది కాలంలో జి-20 సమావేశాల కోసం ఏకంగా రూ.4100 కోట్లకు పైగా ఖర్చు పెట్టినట్లు తెలుస్తోంది. జి-20 కోసం చేసిన బడ్జెట్ కేటాయింపులు కేవలం రూ.990 కోట్లుగా ఉన్నాయి. సదస్సు సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన బ్రహ్మాండమైన కటౌట్లతో సహా ప్రచారార్భాటమంతా కూడా మోడీని అంతర్జాతీయ వేదికపై ముఖ్యమైన వ్యక్తిగా చూపించే యత్నం చేశారు. ఈ సదస్సును కవర్ చేయడానికి వచ్చిన విదేశీ మీడియా వెంటనే దీన్ని గుర్తు పట్టేలానే ఈ వ్యవహారం ఉంది. మోడీ తన వ్యక్తిగత పేరు ప్రతిష్టలను పెంచుకోవడానికి, వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తన విజయావకాశాలను మెరుగు పరుచుకోవడానికి ఈ సదస్సును దారుణంగా దుర్వినియోగ పరిచారంటూ బ్రిటిష్ వార్తాపత్రిక 'ది అబ్జర్వర్' తన సంపాదకీయంలో వ్యాఖ్యానించింది. ఏమీ లేకపోయినా మోడీని విశ్వగురుగా చూపించే మరో కార్యక్రమంగా జి-20 సదస్సు మిగిలి పోతుంది.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

నేటి నుంచి డీఎస్సీ దరఖాస్తుల స్వీకరణ

- జనరల్ కేటగిరీలోనూ పోటీ పడే అవకాశం
- సమర్పణకు తుదిగడువు అక్టోబర్ 20
- నవంబర్ 20 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో రాతపరీక్షలు
- జిల్లాలు, సబ్జెక్టులు, రోస్టర్ వారీగా పోస్టుల వివరాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో 2,598 పోస్టులు మహిళలకే కేటాయించబడ్డాయి. మిగిలిన 2,491 పోస్టులు జనరల్ కేటగిరీతో పాటు రిజర్వేషన్లకు అభ్యర్థులకు ఉన్నాయి. అయితే జనరల్ కేటగిరీలో ఉండే పోస్టులకు మహిళలు పోటీపడే అవకాశమున్నది. 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి జిల్లాస్థాయి నియామక కమిటీ (డీఎస్సీ) నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ ఈనెల ఎనిమిదిన విడుదల చేసిన విషయం తెలిసిందే. జిల్లాలు, పోస్టులు, కేటగిరీలు, సబ్జెక్టు, మాధ్యమం, రోస్టర్ వారీగా పూర్తి వివరాలను విద్యాశాఖ మంగళవారం ప్రకటించింది. పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పాఠశాల విద్యాశాఖ డీఎస్సీ నోటిఫికేషన్‌ను గురువారం జారీ చేసింది.

1,739 స్కూల్ అసిస్టెంట్, 611 లాంగ్వేజ్ పండి తులు, 164 వ్యాయామ ఉపాధ్యాయులు (పీఈటీ), 2,575 సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) కలిపి మొత్తం 5,089 పోస్టులు న్నాయి. అత్యధికంగా హైదరాబాద్‌లో 358 పోస్టులు, అత్యల్పంగా పెద్దపల్లి జిల్లాలో 43 పోస్టులు భర్తీ అవుతున్నా యి. ఎస్జీటీ పోస్టులకు డీఎడ్ పూర్తి చేసిన అభ్యర్థులే అర్హులుగా ఉంటారని స్పష్టం చేసింది. బుధవారం నుంచి ఉపాధ్యాయ పోస్టుల కోసం దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుంది. వాటి సమ ర్పణకు వచ్చేనెల 20 వరకు తుదిగడువు ఉన్నది. మొదటిసారిగా డీఎస్సీ రాతపరీక్ష లను నవంబర్ 20 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష (సీబీఆర్టీ) విధానంలో నిర్వహిస్తు న్నారు. అభ్యర్థుల గరిష్ట వయోపరిమితి 44 ఏండ్లు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేండ్లు సడలింపు ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకూ అది వర్తిస్తుంది. వికలాంగులకు మాత్రం పదేండ్లు సడలింపు ఉంటుంది. అయితే మొదటిసారి బైలింగ్వల్ (రెండు భాషల్లో) ప్రశ్నాపత్రం అందుబాటులోకి తెస్తున్నారు. ఉదాహరణకు తెలుగు/ఇంగ్లీష్, హిందీ/ఇంగ్లీష్ ప్రశ్నాపత్రాలుంటాయి. 11 జిల్లా కేంద్రాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్లగొండ, సంగారెడ్డిలో పరీక్షలను నిర్వహిస్తారు. అయితే 160 ప్రశ్నలకు 2.30 గంట లపాటు డీఎస్సీ రాత పరీక్షలుంటాయి. వాటిని 80 మార్కులుగా పరిగణి స్తారు. టెట్‌లో వచ్చిన మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. ఆ రెండింటినీ కలిపి డీఎస్సీ మెరిట్ జాబితాను రూపొందిస్తారు. ఇతర వివరాలకు www.schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలి.

ఉపాధ్యాయ పోస్టుల వివరాలు

మాధ్యమం	కేటగిరీ	పోస్టులు
తెలుగు	ఎస్జీటీ	2,028
"	ఎస్‌ఏ	1,368
"	పీఈటీ	127
"	ఎల్‌పీ	319
ఉర్దూ	ఎస్జీటీ	448
"	ఎస్‌ఏ	138
"	పీఈటీ	32
"	ఎల్‌పీ	53
హిందీ	ఎస్జీటీ	8
"	ఎస్‌ఏ	135
"	పీఈటీ	233
"	ఎల్‌పీ	1
ఇంగ్లీష్	ఎస్జీటీ	40
"	ఎస్‌ఏ	92
"	పీఈటీ	3
"	ఎల్‌పీ	0
కన్నడ	ఎస్జీటీ	9
"	ఎస్‌ఏ	1
"	పీఈటీ	1
"	ఎల్‌పీ	1
మరాఠీ	ఎస్జీటీ	25
"	ఎస్‌ఏ	5
"	పీఈటీ	0
"	ఎల్‌పీ	5
బెంగాలీ	ఎస్జీటీ	16
"	ఎస్‌ఏ	0
"	పీఈటీ	0
"	ఎల్‌పీ	0
తమిళం	ఎస్జీటీ	1
"	ఎస్‌ఏ	0
"	పీఈటీ	0
"	ఎల్‌పీ	0
మొత్తం		5,089

లోక్‌సభలో మహిళా బిల్లు..

(మొదటిపేజీ తరువాయి)

అందువల్ల రాజ్యసభ ఆమోదం కూడా తప్పనిసరి అని అధికారవర్గాలు తెలిపాయి. వాస్తవానికి 1996లో హెచ్‌డి దేవగౌడ నేతృత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల బిల్లును తొలుత లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఆ తరువాత వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వాలు కూడా లోక్‌సభలో ప్రవేశపెట్టినప్పటికీ ఆమోదానికి నోచుకోలేదు.

బిల్లులో ఏముంది....?


తాజా బిల్లు ప్రకారం లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీల్లో మూడవ వంతు సీట్లను మహిళలకు కేటాయిస్తారు. ఢిల్లీ అసెంబ్లీకి కూడా ఈ బిల్లు వర్తిస్తుంది. ఆరు పేజీల ఈ ప్రతిపాదిత బిల్లులో లోక్‌సభ, శాసనసభల్లో మహిళలకు మూడో వంతు సీట్లను రిజర్వు చేయాలని, ప్రత్యక్ష ఎన్నికల ద్వారా వీటిని భర్తీ చేయాలని పేర్కొన్నారు. రాజ్యసభకు, రాష్ట్రాల శాసనమండలికి ఈ కోటా వర్తించదని స్పష్టం చేశారు. ఈ కోటాలోనే ఎస్‌సీ, ఎస్టీలకు మూడవ వంతు సీట్లను కేటాయించనున్నట్లు ప్రతిపాదిం చారు. నియోజకవర్గాల పునర్విభజన తరువాత రోటేషన్ ప్రకియలో రిజర్వుడ్ సీట్లను నిర్ణయిస్తారు. నియోజకవర్గాల పునర్‌విభజనకు జన గణన తప్పనిసరి. అయితే 2021లో జరగాల్సిన జనగణన కోవిడ్ కారణంగా వాయిదా పడింది. ఇది 2027లో జరుగుతుందని భావిస్తున్నారు. ఆ తరువాతే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. జనాభా లెక్కలు అందుబాటులోకి వచ్చిన ఏడాదిలో పునర్విభజన ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని పరిశీలకుల అభిప్రాయం. దీనిని పరిగణలోకి తీసుకుని 2029 ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు అమలులోకి వస్తాయని భావిస్తు న్నారు. 2002లో ఆర్టికల్ 82కు చేసిన సవరణ ప్రకారం 2026 తరువాత జరిగే మొదటి జనగణన తరువాతే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ చేపట్టాల్సిఉంది. ఈ ప్రక్రియను మరింత త్వరగా పూర్తిచేయాలంటే ఆర్టికల్ 82ను మరొసారి సవరించాల్సిఉంటుంది. అయితే, పునర్విభజన ప్రక్రియ ను త్వరగా చేపట్టడాన్ని కొన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. మన్మో హన్ సింగ్ ప్రభుత్వంలో రూపొందించిన మహిళా బిల్లులో ఆంగ్లో ఇండియన్లకు కూడా కొన్ని సీట్లను కేటాయించగా, తాజా బిల్లులో వాటిని తొలగించారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, అజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.





అంగన్‌వాడీలపై నిర్బంధాన్ని ఆపాలి

సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చలు జరిపి పరిష్కరించాలి

- రౌండ్‌టేబుల్ సమావేశంలో కార్మిక, ఉద్యోగ సంఘాల నేతలు
- ఈ నెల 26న ఇందిరాపార్కు వద్ద ధర్నా : అంగన్వాడీ జేఏసీ



నవతెలంగాణ -ముషీరాబాద్

సమ్మెలో ఉన్న అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాన్ని వెంటనే ఆపేయాలని కార్మిక, ఉద్యోగ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. వారిని పర్మినెంట్ చేయాలనీ, అప్పటిదాకా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు, తదితర డిమాండ్లను పరిష్కరించా లని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు కె.సునీత, అంగన్‌వాడీ యూనియన్(ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్.కరుణకుమారి అధ్యక్షతన కార్మిక, ఉద్యోగ సంఘాల నేతృత్వంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ అను బంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ నెల 24న జిల్లా కేంద్రాల్లో కార్మిక, ఉద్యోగ సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించనున్నట్టు, 26న ఇందిరాపార్కు వద్ద ధర్నా చేపట్టనున్నట్టు ప్రకటించారు. సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌డీ.యూసుఫ్, ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.బి.విజయ్‌కుమార్ యాదవ్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎల్.పద్మ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌కే బోస్, బీఈఎఫ్ఐ అధ్యక్షులు సతీస్, ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు కృష్ణ, మధ్యాహ్న భోజన పథకం యూనియన్ రాష్ట్ర నాయకులు ప్రేమ్‌పావని, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంగన్‌వాడీలు ట్రేడ్ యూనియన్ చట్టం 1926 ప్రకారమే చట్టబద్ధంగా 14 రోజుల ముందు ప్రభుత్వానికి, సంబంధిత రాష్ట్ర అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చి పోరాడుతున్నారన్నారు. సమ్మెను పరిశీలించి పరిష్కారించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరించడం తగదని హెచ్చరించారు. అంగన్‌వాడీలను బెదిరిస్తూ కేంద్రాల తాళాలను పగులగొట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. అంగన్వాడీలు నిరవధిక సమ్మెలోకి వెళ్ళడానికి ప్రభుత్వమే కారణమని నొక్కి చెప్పారు. ఆగస్టు 18న ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ అంగన్వాడీ సంఘాలతో జాయింట్ సమావేశం నిర్వహించి కొన్ని అంశాలపైనే హామీలిచ్చారన్నారు. వాటికి భిన్నంగా, అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని విమర్శించారు. అంగన్‌వాడీల నుంచి నిరసన తీవ్రంగా రావడంతో కొన్ని జీవోలు, ఉత్తర్వులు జారీ చేసి చేతులు దులుపుకున్నదన్నారు. సమ్మెలో లేని సంఘాలతో మాట్లాడి ఆహా..ఓహో.. అనిపించారన్నారు. అసలు సమ్మెలోనే లేని సంఘాలతో చర్చలు జరపడమేంటని నిలదీశారు. సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను సామరస్యపూర్వంగా పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీల పట్ల అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవావాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

వినాయకునికి అంగన్‌వాడీల వినతి

- కొనసాగుతున్న సమ్మె
- తహసీల్దార్ కార్యాలయాల ఎదుట బైటాయింపు
- అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టిన అధికారులు


నల్లగొండలో...

నవతెలంగాణ- విలేకరులు

తమ సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలంటూ అంగన్‌వాడీ కేంద్రాల ఉద్యోగులు, ఆయాలు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. మంగళవారం పలుచోట్ల వినాయకుడికి వినతిపత్రాలు ఇచ్చి నిరసన తెలిపారు. ఈ క్రమంలో కొన్నిచోట్ల అధికారులు బలవంతంగా కేంద్రాలు తాళాలు పగులగొట్టి కార్యదర్శులకు అప్పగించారు. దీన్ని సీఐటీయూ నాయకులు తీవ్రంగా ఖండించారు.

రంగారెడ్డి జిల్లా కందుకూర్‌లో ఆర్డీఓ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు ఆందోళన చేపట్టారు. శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున బైటాయించారు. ఆమనగల్‌లో సమ్మెకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేంద్రరెడ్డి మద్దతు తెలిపారు. షాద్‌నగర్‌లో అంగన్‌వాడీలకు ఆశావర్కర్లు మద్దతు తెలిపారు. చేవెళ్లలో ఆర్టీసీ కార్గో ద్వారా కేంద్రాలకు తరలిస్తున్న సామాగ్రిని అంగన్‌వాడీలు అడ్డుకున్నారు. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు అంగన్‌వాడీ కార్మికులు ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

సమ్మె కారణంగా ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేసిన ఆహారం లబ్దిదారులకు అందకుండా పాడవుతుందన్న సాకుతో ఐసీడీఎస్ అధికారులు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ గ్రామంలో కేంద్రాల తాళాలు పగలగొట్టి తెరిపించారు. శంషాబాద్‌కు చెందిన అంగన్‌వాడీలు కందుకూరు వెళ్లడంతో సెక్టార్ సూపర్‌వైజర్ సుగుణ, శంషాబాద్ సెక్టార్ సూపర్‌వైజర్ భిక్షమమ్మ నర్కూడ కేంద్రానికి వచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాల వద్ద నోటీసులు అంటించారు. గ్రామ సర్పంచ్ సునిగంటి సిద్దులు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనరసింహ సమక్షంలో అంగన్‌వాడీ కేంద్రం తాళాలను కటింగ్ మిషన్‌తో విరగ్గొట్టారు. కేంద్రంలో ఉన్న ఆహారం, ఇతర సామాగ్రిని లెక్కించారు. అనంతరం అంగన్‌వాడీ సెక్టార్-2, సెక్టార్-3లో పంచాయతీలో కార్యదర్శి సమక్షంలో తాళాలు పగలగొట్టారు. అధికారులు కేంద్రాలకు వేరే తాళాలు వేసి పంచాయతీ కార్యదర్శికి అప్పగించారు. లబ్దిదారులకు ఆహారం పంపిణీ చేయాలని సూపర్‌వైజర్ సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాళాలు పగలగొట్టి, సామాన్లు పంచాయతీ కార్యదర్శులకు అప్పగించామని సూపర్‌వైజర్ సుగుణ తెలిపారు. అధికారుల వైఖరిని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నీరటి మల్లేశ్ ఖండించారు.

భద్రాచలంలో వినాయక విగ్రహానికి సీఐటీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఆళ్లపల్లిలో మూతికి గుడ్డ కట్టుకుని నిరసన తెలిపారు. పాల్వంచలో కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీలు పొర్లు దండాలు పెట్టారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట ఖాళీ ప్లేట్లు పట్టుకుని అంగన్‌వాడీలు బైటాయించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.స్వామి, ఐద్వా జిల్లా కోశాధికారి ఆర్.మంజుల, అంగన్‌వాడీ యూనియన్ సీఐటీయూ నాయకులు, మల్లికాంబ తదితరులు పాల్గొన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌక్ వద్ద భారీ మావహారంగా ఏర్పడ్డారు. దహెగాం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. రెబ్బెన మండలంలో ఒంటికాలుపై నిలబడి నిరసన తెలిపారు.

టాటా.. వీడుకోలు

(మొదటిపేజీ తరువాయి)

భారత రాజ్యాంగాన్ని తన చేతుల్లో పట్టుకుని కనిపించారు. పార్లమెంట్ నూతన భవనంలో మంగళవారం లోక్‌సభ మధ్యాహ్నం 1.15 గంటలకు ప్రారంభం కాగా.. రాజ్యసభ మధ్యాహ్నం 2.15 గంటలకు ప్రారంభం అయ్యాయి.

పాత పార్లమెంట్ భవనంలో 71 ఏండ్లు గా కీలక నిర్ణయాలు

పార్లమెంట్ పాత భవనంలోని సెంట్రల్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఉభయసభల సభ్యులనుద్దేశించి ప్రధాని మోడీ మాట్లాడారు. కొత్త పార్లమెంటు భవనంలో కొత్త భవిష్యత్తును ఈరోజు మనం ప్రారంభించనున్నామని,అభివృద్ధి చెందిన భారతదేశాన్ని సాధించాలనే ధృఢ సంకల్పంతో కొత్త భవంతిలోకి అడుగుపెడుతున్నామని అన్నారు. గత 71 సంవత్సరాల్లో పలు ప్రభుత్వాలు అనేక కీలక నిర్ణయాలను ఇక్కడే తీసుకున్నాయని ఆయన గుర్తుచేసుకున్నారు. పార్లమెంటు సభ్యులకు, దేశ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్లమెంటు సెంట్రల్ హాలులో 1952 నుంచి 41 మంది ప్రభుత్వాధినేతలు ప్రసంగించారని, 86 సార్లు రాష్ట్రపతుల ప్రసంగాలు జరిగాయని, సుమారు 4,000 చట్టాలు ఇక్కడే చేశారని మోడీ అన్నారు. ట్రిపుల్ తలాఖ్, ట్రాన్స్‌జెండర్స్ చట్టాలు ఈ పార్లమెంటులోనే ఆమోదం పొందాయన్నారు. 370వ అధికరణ రద్దు ఇక్కడే చోటుచేసుకుందని తెలిపారు.

ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందే లక్ష్యంతో భారత్ ముందుకు వెళ్తోందన్నారు. భారతదేశ అభివృద్ధి లక్ష్యంగా, ఆ లక్ష్య సాధన దిశగా ధృఢ సంకల్పంతో కొత్త పార్లమెంటు భవనంలోకి వెళ్తున్నామని అన్నారు. ఇండియా నూతన శక్తితో, నూతన సంకల్పంతో కోట్లాది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేం దుకు సిద్ధంగా ఉందన్నారు. దేశ భవిష్యత్తు కోసం సకాలంలో సరైన నిర్ణయాలు మనం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. నాలెడ్జ్, ఇన్నొవేషన్‌లపై మన మంతా దృష్టిసారించాలని చెప్పారు. చంద్రయాన్-3 విజయం తర్వాత యువత శాస్త్ర, సాంకేతిక రంగాల పట్ల మరింత మక్కువతో ఉన్నారని చెప్పారు. ఈ అవకాశాన్ని మనం జారవిడుచుకోరాదని ప్రధాని సూచించారు. సెప్టెంబర్ 19 దేశ చరిత్ర పుటల్లో చిరస్మరణీయమైన ఘట్టంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. దాదాపు మూడు దశాబ్దాలుగా ఆమోదానికి నోచుకోని మహిళ రిజర్వేషన్ బిల్లుకు సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలపాలని కోరారు. పార్లమెంట్ కార్యకలాపాలకు విఘాతం కలిగేలా ఆటంకాలను ఆయుధాలుగా మలచుకునే వ్యూహానికి ముగింపు పలికేందుకు ఇదే సరైన సమయమని రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్ అన్నారు. అటువంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.

పార్లమెంట్ హౌస్ ఆఫ్ ఇండియా

అత్యాధునిక హంగులతో నిర్మించిన కొత్త భవనం ఇకపై పార్లమెంటుగా సేవలు అందించనుంది. ఈ మేరకు కొత్తగా నిర్మించిన భవనాన్ని పార్లమెంట్ హౌస్ ఆఫ్ ఇండియాగా నోటిఫై చేస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది.

రాలనున్న కమలం రేకులు..

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తిగతంగా నేను గౌరవిస్తా...' అంటూ విజయశాంతి ట్వీట్ చేయటం ఈ వార్తలకు మరింత బలం చేకూరుస్తున్నది. దీంతోపాటు ఈటల అనుచరుడైన ఏనుగు రవీందర్‌రెడ్డి కూడా ఈ రహస్య భేటీలో పాల్గొనటంతో...మున్ముందు ఈటల కూడా హస్తం గూటికి చేరతారనే వార్తలు ఊపందుకుంటున్నాయి. హాజరైనట్టు తెలిసింది. బీజేపీ అధిష్టానం, రాష్ట్ర నాయకత్వం గత కొంతకాలంగా తమ పట్ల అనుసరిస్తున్న తీరుపై వీరు గుర్రుగా ఉన్నారు. బీజేపీకి బీఆర్ఎస్ దగ్గరవుతుండటంతోపాటు పార్టీలో బండి, ఈటల, కిషన్‌రెడ్డికే ప్రాధాన్యతనిస్తూ... తమను పట్టించుకోవటం లేదని వారు తమ సన్నిహితుల వద్ద వాపోయారని తెలిసింది. ప్రతీ సందర్భంలోనూ, ప్రతీ కమిటీలోనూ ఆ ముగ్గురికే పెద్ద పీట వేస్తూ సీనియర్లమైన తమను గుర్తించటం లేదంటూ వారు అలకపాన్పు ఎక్కారు. ఇదే విషయమై గతంలో కూడా ఈ సీనియర్లు తమ నిరసన గళాలను విప్పారు. అధిష్టానంతో తాడో పేడో తేల్చుకోవాలని భావించినా... ఢిల్లీ పెద్దల జోక్యంతో అది అప్పటికి ఆగిపోయింది. కానీ ఇటీవల మారిన రాజకీయ పరిణామాలు, ముఖ్యంగా కాంగ్రెస్‌కు జోష్ పెరిగిందనే వాతావరణం ఏర్పడటంతో మళ్లీ ఈ సీనియర్లందరూ తమ భవిష్యత్ కార్యాచరణపై సమాలోచనలు జరిపినట్టు తెలిసింది. మరోవైపు ఈ ఎనిమిది మందిలో ఐదారుగురిని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించాలని బీజేపీ భావించింది. ప్రస్తుతం వారు రహస్యంగా భేటీ కావటం, కాంగ్రెస్ వైపు చూస్తున్నారనే సంకేతాలతో కమలంలో కలకలం రేగుతోంది. మొన్నటి కాంగ్రెస్ విజయభేరీ సభ నేపథ్యంలో...'సోనియాగాంధీని వ్యక్తిగతంగా నేను గౌరవిస్తా...' అంటూ విజయశాంతి ట్వీట్ చేయటం ఈ వార్తలకు మరింత బలం చేకూరుస్తున్నది. దీంతోపాటు ఈటల అనుచరుడైన ఏనుగు రవీందర్‌రెడ్డి కూడా ఈ రహస్య భేటీలో పాల్గొనటంతో...మున్ముందు ఈటల కూడా హస్తం గూటికి చేరతారనే వార్తలు ఊపందుకుంటున్నాయి.

కాకతీయ మెడికల్ కాలేజీ ర్యాగింగ్ ఘటనలో..

ఏడుగురిపై బహిష్కరణ వేటు

- మూడు నెలలు అకాడమిక్ ఇయర్, ఏడాది హాస్టల్ సస్పెన్స్
- యాంటీ ర్యాగింగ్ కమిటీ నిర్ణయం



నవతెలంగాణ - మట్టెవాడ

ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం వైద్య విద్యార్థి మనోహర్‌పై ర్యాగింగ్ పేరుతో విచక్షణరహితంగా దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఏడుగురు సీనియర్ వైద్య విద్యార్థులపై సస్పెన్షన్ వేటు పడింది. కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దివ్వెల మోహన్దాస్ అధ్యక్షతన మంగళవారం సమావేశమైన యాంటీ ర్యాగింగ్ కమిటీ 4 గంటల పాటు సుదీర్ఘంగా చర్చించి ర్యాగింగ్‌కు పాల్పడిన సీనియర్ వైద్య విద్యార్థుల నుంచి వివరణ తీసుకొని సాక్షులను విచారించారు. ర్యాగింగ్ జరిగింది వాస్తవమేనని నిర్ధారించింది. కాగా, మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న మనోహర్ ఈనెల 14వ తేదీ రాత్రి కళాశాల లైబ్రరీలో చదువుకొని వెళ్తున్న క్రమంలో సీనియర్ వైద్య విద్యార్థులు పిలవగా రాకపోవడంతో ర్యాగింగ్ పేరుతో విచక్షణా రహితంగా అతనిపై దాడిచేశారు. గాయపడిన విద్యార్థి పోలీసులను ఆశ్రయించడంతో సీనియర్ వైద్య విద్యార్థులపై కేసులు కూడా నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో నాలుగు రోజులపాటు విచారణ కొనసాగించిన కళాశాల యాంటీ ర్యాగింగ్ కమిటీ మంగళవారం సమావేశమై మనోహర్‌పై దాడిచేసిన సీనియర్ వైద్య విద్యార్థులు అభినవ్ మోర, సిలువేరు శ్రీహరి, శ్రీ చరణ్, సూర్య ప్రకాష్, సాయి కిరణ్, హరి కృష్ణ, కె.లోకేష్‌ను ఈ విద్యా సంవత్సరంలో మూడు నెలల పాటు బహిష్కరించడంతోపాటు ఏడాది పాటు హాస్టల్ నుంచి బహిష్కరిస్తూ నిర్ణయం తీసుకున్నది. విద్యార్థులను బయపట్టే చర్యలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని తెలిపేందుకే ఇలాంటి నిర్ణయంతీసుకున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. సమావేశంలో డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి, యాదగిరి, వేణు గోపాల్, కిషన్, విజయ్ కుమార్, సుధాకర్, అనితా రెడ్డి, అనిఫ్ ఖాన్, సుజాత, రాజారామ్, దామోదర్ బాయ్, అపర్ణ, మధుసూదన్ రెడ్డితో పాటు సీనియర్, జూనియర్ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

డబ్బులిస్తే తీస్కోండి..

- ఓటు మాత్రం కారుకే వేయండి... : మంత్రి కేటీఆర్
- రజాకార్ సినిమాతో చిచ్చుకు బీజేపీ యత్నం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'కుంభకోణాలకు పాల్పడిన కాంగ్రెస్ నేతలు డబ్బులిస్తే తీస్కోండి..ఓటు మాత్రం కారు గుర్తుకే వేయండి...' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ ప్రజలకు సూచించారు. అక్రమ సంపాదనతో కాంగ్రెస్ నేతలు ఓటర్లను కొనాలనుకుంటున్నారని ఆయన విమర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షుడు కోనేరు చిన్న సత్యనారాయణ మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీలను నమ్మొద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం సెప్టెంబరు 17ను జాతీయ సమైక్యత దినోత్సవంగా నిర్వహించిందని గుర్తు చేశారు. అయితే కేంద్రంలోని బీజేపీకి ఇది నచ్చటం లేదని విమర్శించారు. తొమ్మిదన్నరేండ్లుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ భ్రమల నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నారని అన్నారు. రజాకార్ సినిమాతో ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. కాశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ అంటూ రకరకాల సినిమాల ద్వారా ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టటం ద్వారా బీజేపీ చిల్లర రాజకీయాలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



నకిలీ డాక్యుమెంట్స్, స్టాంపులు తయారీ ముఠా అరెస్ట్

- ప్రభుత్వ బ్యాంకులే లక్ష్యంగా మోసాలు
- కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి ప్రాంతాల్లో ఆఫీస్‌లు
- సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

నవతెలంగాణ-మియాపూర్

నకిలీ డాక్యుమెంట్స్, ప్రభుత్వ ఆఫీసర్ల స్టాంప్స్, ఇతర గ్రామపంచాయతీ లే అవుట్ కాపీలు తయారీ చేస్తున్న ముఠాను సైబరాబాద్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఆరుగురిని అరెస్టు చేసి, వీరి నుంచి పెద్ద మొత్తంలో డాక్యుమెంట్స్, స్టాంప్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సైబరాబాద్ కమిషనరేట్‌లో సీపీ స్టీఫెన్ రవీంద్ర మీడియాకు వెల్లడించారు. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ పరిధిలో ఆరుగురు ఒక ముఠాగా ఏర్పడి ప్రభుత్వ అధికారుల స్టాంపులను, నకిలీ డాక్యుమెంట్లను తయారు చేస్తున్నారు. ప్రధానంగా జీహెచ్‌ఎంసీ ఇంటి పర్మిషన్, ట్రేడ్ లైసెన్స్, జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని విభాగాలకు సంబంధించిన నకిలీ డాక్యుమెంట్స్, గ్రామపంచాయతీ లే అవుట్ కాపీలు, హెచ్‌ఎండీఏ నాలా కన్వర్షన్ సర్టిఫికెట్లు, బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లతో పాటు నకిలీ హౌస్ హెూల్డర్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నారు. వీటి ద్వారా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇతర ప్రభుత్వ జాతీయ బ్యాంకుల్లో లోన్లు తీసుకుంటున్నారు. హౌసింగ్ లోన్ తీసుకునే సమయంలో అధికారులు వెరిఫికేషన్‌ను నిర్లక్ష్యంగా చేయడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని సీపీ వెల్లడించారు. ఇలాంటి సంఘటనలు నిర్లక్ష్యంగా జరిగాయా లేదా ఉద్దేశపూర్వకంగా జరిగాయా? వీటి వెనుక ఎవరు ఉన్నారనే అంశంపై దర్యాప్తు వేగవంతం చేసి, త్వరలోనే వివరాలను వెల్లడిస్తామని తెలిపారు. నిందితుల నుంచి 687 నకిలీ రబ్బర్ స్టాంపులు, వివిధ డిపార్ట్‌మెంట్లకు సంబంధించిన ఫేక్ సర్టిఫికెట్స్, 1180 డాక్యుమెంట్లు, 10 లాప్‌టాప్స్ సీపీయూలు, 8 మానిటర్స్, 2 ప్రింటర్స్, స్టాంప్ తయారు చేసే ఒక మిషన్, 57 మొబైల్ ఫోన్స్, టూవీలర్ స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ. 10 కోట్ల వరకు ఉంటుందని సీపీ వివరించారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆరు హామీలూ మోసపూరితమే

- బీఆర్ఎస్‌పై రాహుల్ ఆరోపణలు హాస్యాస్పదం : ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇచ్చిన హామీలను అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్‌కు లేదనీ, ఆరు హామీలూ మోసపూరితమేని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తామని చెప్పి 2004లో టీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేసిందని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడానికి కాంగ్రెస్ చేసిన ఆలస్యమే వందలామంది చావులకు కారణమైనదని ఆరోపించారు. కేసీఆర్ నేతృత్వంలో పోరాటం ఉధృతం కావడంతో అనివార్యంగా కాంగ్రెస్ దిగివచ్చి తెలంగాణ ఇచ్చిందని తెలిపారు.

కాంగ్రెస్ ట్రాక్ రికార్డు బాగా లేద నీ, ప్రజలు ఆ విషయాన్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. మోసం చేయడం కాంగ్రెస్ ట్రాక్ రికార్డు అని, అభివృద్ధి బీఆర్ఎస్ ట్రాక్ రికార్డ్ అని తెలిపారు. బీఆర్ఎస్ అవినీతి పార్టీ అని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణను ఖండిం చారు. స్థానిక నేతలు రాసిచ్చే స్క్రిప్ట్ ను సరిచూసుకొని మాట్లాడాలని హిత వు పలికారు. రూ. 80 వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించడం హాస్యాస్పదమని పేర్కొన్నారు.

ముగిసిన ఓటర్ల జాబితా సవరణ

- కొత్త ఓటర్ల నమోదుకు 13.06 లక్షల దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈ సంవత్సరానికి చేపట్టిన ఓటర్ల జాబితా రెండో సవరణకు సంబంధించిన అభ్యర్థనలు, అభ్యంతరాల స్వీకరణ ఘట్టం మంగళవారం ముగిసింది. అర్హులైన పౌరులు కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునే ప్రక్రియ(ఫారం-6), చనిపోయినవారు, చిరునామా మారిన వారి పేర్లను ఓటర్ల జాబితానుంచి తొలగించే ప్రక్రియ(ఫారం-7), ఓటర్ల జాబితాలోని వివరాల్లో సవరణలు చేసే ప్రక్రియ (ఫారం-8) కింద అభ్యర్థనలు, అభ్యంతరాలను స్వీకరిస్తున్నట్టు ప్రకటించిన తరువాత...ఈనెల 18 వరకు కొత్త ఓటర్ల నమోదుకు 13.06 లక్షల దరఖాస్తులు వచ్చాయని ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం (సీఈవో) ఒక ప్రకటనలో తెలిపింది. పేర్ల తొలగింపునకు 6.26 లక్షల దరఖాస్తులు, వివరాల సవరణ కోసం 7.77 లక్షల దరఖాస్తులు అందాయని వివరించింది.

ఈ యేడాది జనవరి నుండి ఇప్పటివరకు 14.72 లక్షల మంది కొత్త ఓటర్లుగా నమోదు కాగా, 3.39 లక్షల మంది పేర్లను జాబితా నుంచి తొలగించారు. 10.95 లక్షల మంది ఓటర్లకు చెందిన వివరాల్లో మార్పులు చేశారు. ఈ మార్పులు చేర్పుల ఫలితంగా జాబితాలో మొత్తం 3.13 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్టు, వీరిలో 1.57 కోట్ల మంది పురుషులు కాగా, 1.56 కోట్లమంది స్త్రీలు, 2,226 మంది ఇతరులు ఉన్నట్టు తేలింది. స్త్రీ పురుష నిష్పత్తి 994గా, ఓటరు, జనాభా నిష్పత్తి (2023 వరకు) 696గా తేలింది.

కొత్తగా చేరిన యువ ఓటర్లలో చెప్పుకోదగిన మార్పు కనపించిందని సీఈవో కార్యాలయం తన ప్రకటనలో వివరించింది. జనవరి 5, 2023 నాటికి 18-19 ఏండ్ల వయసున్న ఓటర్లు 2.79 లక్షలుండగా, 19 సెప్టెంబరు నాటికి వారి శాతం 6.51 లక్షలకు అంటే 234 శాతం పెరిగింది. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ నిరంతర పర్యవేక్షణలో 33 జిల్లాల ఎన్నికల అధికారులు రాత్రింబవళ్లు చెమటోడ్చడం వల్లనే ఇది సాధ్యమమైందని ఆ ప్రకటనలో తెలిపారు. 18-19 ఏండ్ల మధ్య స్త్రీ పురుష ఓటర్ల నిష్పత్తి 717గా ఉండటం కొంత ఆందోళన కలిగించే విషయం. ఈ పరిస్థితిని మెరుగు పరచడానికి జిల్లా ఎన్నికల అధికారులు నిర్విరామంగా శ్రమిస్తున్నారు.

ఈనెల 19 వరకు అందిన దరఖాస్తులన్నింటినీ 27లోగా పరిష్కరించి, ఖరారైన తుది జాబితాను అక్టోబర్ నాలుగున ప్రకటిస్తారు. అభ్యర్థనలు, అభ్యంతరాలకు గడువు ముగిసినప్పటికీ, అర్హులైన పౌరులు తమ దరఖాస్తులను ఎప్పుడైనా పంపుకోవచ్చనీ, ఎన్నికల జాబితా సవరించిన ప్రతిసారీ వాటిని పరిష్కరిస్తామని రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి వివరించారు.

మోడీ హామీలు నీటి మూటలే !

అన్నదాతలకు రెట్టింపు ఆదాయం ఎక్కడ?

- కనీస మద్దతు ధర సైతం కరువు
- వ్యవసాయం నుంచి దూరం చేయడమే లక్ష్యం
- కార్పొరేట్ సంస్థలకే అందలం
- దిక్కుతోచని రైతన్నదిక్కుతోచని రైతన్న



న్యూఢిల్లీ : 2014 లోక్‌సభ ఎన్నికల సమయంలో అన్నదాతలపై నరేంద్ర మోడీ, బీజేపీ వరాల జల్లు కురిపించాయి. ఉత్పత్తి వ్యయం కంటే కనీసం ఒకటిన్నర రెట్లు అదనంగా కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) అందజేస్తామని నమ్మించారు. పాపం... రైతన్నలు అదంతా నిజమేనని నమ్మేశారు. మోడీ వరాల జల్లు చిలకరిస్తే వారు ఏకంగా ఓట్ల వర్షమే కురిపించారు. ఫలితంగా బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అయితే అన్నదాతల ఆశలు ఆవిరి కావడానికి ఎంతో సమయం పట్టలేదు. తాను ప్రచార సమయంలో హామీ ఇచ్చిన విధంగా ఎంఎస్‌పీని నిర్ణయించడం సాధ్యం కాదని, ఒకవేళ ధర పెంచితే అది మార్కెట్‌ను తలకిందులు చేస్తుందని సుప్రీంకోర్టులో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది.

2016 ఫిబ్రవరి 28న కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రధాని మోడీ మరో హామీ గుప్పించారు. భారత స్వాతంత్ర్య దినోత్సవ 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని నమ్మబలికారు. అన్నదాతలు నిజమేకాబోలని నమ్మారు. మరోవైపు ఎంఎస్‌పీ హామీ సంగతి ఏమైందంటూ 2017లో దేశవ్యాప్తంగా నిరసనలు మిన్నంటాయి. దీనిపై మేలో అప్పటి బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా ఓ ప్రకటన చేస్తూ అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలలోనే...అంటే 2017 నాటికే ఎంఎస్‌పీ హామీని దాదాపుగా నెరవేర్చామని పచ్చి అబద్ధం చెప్పారు. ధరను అంచనా వేసేటప్పుడు భూమి ధరను మినహాయిస్తే ఉత్పత్తి వ్యయం కంటే రైతుకు 43% అదనంగా ఎంఎస్‌పీ లభిస్తోందని తెలిపారు. భూమి ధరను పరిగణనలోకి తీసుకొని ఎంఎస్‌పీని నిర్ణయించడం అసాధ్యమని తేల్చేశారు.రైతు ఆదాయాన్ని రెట్టింపు చేసే విషయంపై అధ్యయనం చేసేందుకు కేంద్రం 2016 ఏప్రిల్ 13న అశోక్ దల్వాయ్ కమిటీని ఏర్పాటు చేసింది. వ్యవసాయ ఆదాయం ఏటా 10.4% వృద్ధి సాధిస్తేనే రైతు ఆదాయాన్ని నిర్ధారిత సమయంలో రెట్టింపు చేయగలమని కమిటీ తెలిపింది. అయితే రైతులు పంట దిగుబడులను, ఆదాయాన్ని పెంచుకునేందుకు అవసరమైన సాంకేతిక, ఆర్థిక మద్దతు ఇవ్వలేదు. అంతేకాక తీసుకోవాల్సిన చర్యలను సైతం సూచించలేదు.

లోపభూయిష్టంగా సర్వే

వ్యవసాయ కుటుంబాల పరిస్థితిని అంచనా వేసేందుకు 2021లో నిర్వహించిన సర్వే ప్రకారం 2018-19లో వ్యవసాయ కుటుంబం నెలసరి ఆదాయం రూ.10,218 మాత్రమే. ఇది లక్ష్యంగా నిర్దేశించుకున్న మొత్తానికి కనీసం దగ్గరగా కూడా లేదు. ఎందుకంటే 2022 నాటికి వ్యవసాయ కుటుంబ సగటు నెలసరి ఆదాయాన్ని రూ.22,610కి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. అయితే ఎస్‌బీఐకి చెందిన ఆర్థిక పరిశోధనా విభాగం మాత్రం కొన్ని పంటలకు సంబంధించి 2018తో పోలిస్తే 2022లో రైతుల ఆదాయం రెట్టింపయిందని చెబుతోంది. మహారాష్ట్రలో సోయాబీన్, చెరకు, కర్నాటకలో వరి, రాజస్థాన్‌లో గోధుమ, గుజరాత్‌లో వేరుశనగ, పత్తి పంటలను పండిస్తున్న రైతులను ఇందుకు ఉదాహరణగా చూపింది. మిగిలిన పంటలు వేసిన రైతుల ఆదాయం కూడా 1.3-1.7 రెట్లు పెరిగిందని తెలిపింది. అయితే ఆ రాష్ట్రాలను మాత్రమే ఎందుకు ఎంచుకున్నారు? ఆదాయం లెక్కించడానికి తీసుకున్న ప్రాతిపదిక ఏమిటి? వంటి వివరాలను మాత్రం తెలపలేదు. ఈ సర్వేలో భూమి లేని కౌలుదారులను పట్టించుకోలేదు. పైగా ఆయా పంటల సేకరణ కూడా నామమాత్రంగానే జరిగింది. చెరకు పంట విషయానికి వస్తే అసలు ప్రభుత్వాలు దానిని కొనుగోలు చేయడం లేదు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే ఈ సర్వే పూర్తి లోపభూయిష్టంగా జరిగిందని అర్థమవుతోంది.

ఎంఎస్‌పీ నిర్ణయంలో మాయాజాలం

ఇప్పుడు కనీస మద్దతు ధరకు సంబంధించిన వాస్తవ చిత్రాన్ని పరిశీలిద్దాం. 2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జూన్ 7న ప్రకటించిన ఎంఎస్‌పీ సమంజసంగా లేదు. పండించిన పంటకు తగిన గిట్టుబాటు ధర లభించేలా కూడా ఎంఎస్‌పీని నిర్ణయించలేదు. విభిన్న పంటల సాగును ప్రోత్సహించే పేరుతో వ్యవసాయంలో పెట్టుబడి పెట్టేందుకే రైతులు వెనకడుగు వేసే పరిస్థితిని కల్పించారు. రైతుల ఆదాయం రెట్టింపు అవడం మాట అటుంచి పెట్టుబడి వ్యయం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతోంది. చిన్న, మధ్యతరహా రైతులు, కౌలుదారులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. పెట్టుబడి వ్యయాన్ని లెక్కించే సమయంలో అధికారులు కౌలు ధరను పరిగణనలోకి తీసుకోవడం లేదు. కొందరు రైతులు తమ వద్ద ఉన్న సొమ్మునే పెట్టుబడిగా పెడుతుంటారు. మరి ఆ డబ్బును బయట వడ్డీకి ఇస్తే ఎంత వస్తుందో ఆ మొత్తాన్ని కూడా సాగు వ్యయంగానే చూడాలి కదా. కానీ అధికారులు ఆ విషయాన్నే పట్టించుకోరు.

అంచనాలకు దూరంగా...

ధాన్యం ఉత్పత్తికి అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వాలు అంచనా వేస్తుంటాయి. అయితే కొన్ని రాష్ట్రాల అంచనాల కంటే వ్యవసాయ ఖర్చులు-ధరల కమిషన్ (సీఏసీపీ) అంచనాలు తక్కువగా ఉంటాయి. అంటే దీనర్థం వాస్తవ ఖర్చును ఈ కమిషన్ తగ్గించి చూపుతోంది. పెరుగుతున్న ఉత్పాదక వ్యయాలకు, ద్రవ్యోల్బణానికి సీఏసీపీ అంచనాలలో చోటు లేకుండా పోతోంది. కేంద్రంలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వం బీజేపీ పాలిత రాష్ట్రాల అభిప్రాయాలను కూడా పట్టించుకోవడం లేదు. కేరళలో ధాన్యం ఉత్పత్తి వ్యయం ఎక్కువ. దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ.800 బోనస్ ఇస్తూ రూ.2,850 రూపాయలకు కొనుగోలు చేస్తోంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇలాంటి చర్యలను నిరుత్సాహపరుస్తోంది. అదేమంటే మార్కెట్‌లో పరిస్థితులు దెబ్బతింటాయని అంటోంది. సీఏసీపీ అంచనాల ప్రకారమే క్వింటాలు ధాన్యం మద్దతు ధరను రూ.2,866గా నిర్ణయించాలి. కానీ ప్రకటించిన ఎంఎస్‌పీ రూ.2,183 మాత్రమే. అదే రాష్ట్రాల అంచనాల ప్రకారమైతే ఎంఎస్‌పీ రూ.3,208.5గా ఉండాలి. తెలంగాణలో పండిస్తున్న పత్తి పంట ధరనే చూద్దాం. రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలు ధరను రూ.11,031గా అంచనా వేయగా సీఏసీపీ అంచనా కేవలం రూ.6,264 మాత్రమే. కేంద్రం మాత్రం ఎంఎస్‌పీగా క్వింటాలుకు రూ.6,620ని నిర్ణయించింది. హెక్టారుకు సగటున పదిహేను క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అనుకున్నా రైతు సుమారు రూ.31 వేలు నష్టపోతున్నాడు. దేశంలో రబ్బరు పండించే రైతులు కూడా కనీస మద్దతు ధర లభించక నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు.

వారు ఆడింది ఆట...పాడింది పాట

ఒక వైపు సాగు ఖర్చు పెరుగుతుంటే మరోవైపు కనీస మద్దతు ధర సైతం కరువై అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ విధానాల కారణంగా ధరల నిర్ణయంలో కంపెనీలదే పైచేయి అవుతోంది. వాటిపై ఎలాంటి నియంత్రణలు లేవు. ఎంఎస్‌పీని పెంచితే వినియోగదారులపై భారం పడుతుందన్న వాదనలో ఎలాంటి వాస్తవం లేదు. రైతులు, వినియోగదారుల జేబులకు చిల్లులు పెడుతూ కంపెనీలు సాగిస్తున్న దోపిడీని అరికట్టడానికి ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అగ్రి-బిజినెస్ గురించి పదేపదే ఊదరగొడుతున్న కార్పొరేట్ కంపెనీలు, అంతర్జాతీయ సంస్థలు, వ్యక్తులకే ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది.

సాగు నుంచి సాగనంపడానికే..

బీజేపీ ప్రభుత్వం కోరుకుంటున్నది... క్షేత్ర స్థాయిలో జరుగుతోంది ఒక్కటే. రైతులు అప్పుల విషవలయంలో చిక్కుకొని వ్యవసాయాన్ని వదిలేయడమే పాలకులకు కావాల్సింది. కార్పొరేట్ కంపెనీల లాభాలు గరిష్ట స్థాయికి చేరాలన్నదే వారి అభిమతం. సాగు చట్టాలు తెచ్చినా, విద్యుత్ బిల్లుకు సవరణలు ప్రతిపాదించినా ప్రభుత్వ లక్ష్యం రైతులను వ్యవసాయం నుండి దూరం చేయడమే. పెట్టుబడి వ్యయం పెరిగినా ఆశించిన దిగుబడి రాకపోవడం, వచ్చినా తగిన ధర లభించకపోవడంతో అన్న దాతలు వ్యవసాయ రంగం నుండి దూరమవుతున్నారు. ప్రభుత్వ హామీలు, తీపి కబుర్లు వారిని ఏ మాత్రం ఊరడించలేకపోతున్నాయి. గత దశాబ్ద కాలంలో దేశంలో నాలుగు లక్షల మంది రైతులు, వ్యవసాయ కార్మికులు, వలస కార్మికులు బలవన్మరణానికి పాల్పడ్డారు.రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడంలో కాదు... వారి కష్టాలను రెట్టింపు చేయడంలో బీజేపీ ప్రభుత్వం విజయం సాధించింది.మోడీ గ్యారంటీ ఇచ్చింది రైతుల ఆదాయానికి కాదు...కార్పొరేట్ సంస్థల లాభాలకు. ఇలాంటి పరిస్థితులలో రైతులకు మిగిలింది ఏమిటి? తీరని వ్యథ తప్ప...

మహిళా బిల్లు పట్ల భారతీయునిగా గర్వపడుతున్నా : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చట్టసభల్లో మహిళకు రిజర్వేషన్లు కల్పించే బిల్లును కేంద్రం పార్లమెంటులో ప్రవేశపెట్టడాన్ని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు స్వాగతించారు. మహిళా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం పట్ల భారతీయునిగా గర్విస్తున్నానని ఆయన ట్వీట్ చేశారు. మహిళా బిల్లు కోసం తాము సైతం ఎన్నో ప్రయత్నాలు చేశామన్నారు. మహిళా బిల్లు సాకారానికి తమ వంతు ప్రయత్నం చేయడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. తాము రాజకీయాలకు అతీతంగా లేవనెత్తిన కొన్ని అంశాలున్నాయనీ, చరిత్రలో గుర్తుండిపోయే ఈ చట్టానికి మద్దతిచ్చే అన్ని పార్టీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన అంశంపై అందరూ కలిసి రావాలని కోరారు. మహిళా సాధికారత కోసం సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందని గుర్తుచేశారు. చాలా ఏండ్ల క్రితమే జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు తదితర స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు.

ప్రచారానికే మహిళా బిల్లు : కూనంనేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లోక్‌సభలో బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉన్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసుకున్నామంటూ ప్రచారం చేసుకోవడానికే తప్ప, దాని అమలుకు మరో రెండు ఎన్నికల వరకు ఆగాల్సి వస్తుందని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజంగా మోడీ ప్రభుత్వానికి మహిళా రిజర్వేషన్ బిల్లుపై చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదేండ్ల క్రితమే ఆమోదింపజేసేదని పేర్కొన్నారు. అలా కాకుండా ప్రస్తుత బిల్లును పరిశీలిస్తే మరో ఆరేండ్ల వరకు అమలు కాని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. చట్ట సభలలో ఉన్న సీట్లలోనే మూడో వంతు రిజర్వేషన్ అమలు చేస్తారే తప్ప, అదనంగా స్థానాలు పెంచే విధంగా బిల్లులో పొందుపర్చలేదనపి పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన, కొత్తగా జనాభా లెక్కల అవసరం లేకుండానే వచ్చే సార్వత్రిక ఎన్నికలలో మహిళలకు మూడో వంతు రిజర్వేషన్ అమలయ్యేలా బిల్లులో మార్పు చేయాలని ఆయన కోరారు. మహిళా రిజర్వేషన్ బిల్లును స్వాగతించడమే కాకుండా సాధ్యమైనంత త్వరగా అమలు చేయాలని సూచించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఘనత సీపీఐ సీనియర్ పార్లమెంటేరియన్ గీతా ముఖర్జీదేనని స్పష్టం చేశారు.

అమలుకు అడ్డంకులేంటీ?

మహిళా రిజర్వేషన్ బిల్లు తక్షణమే అమలు చేయకుండా మోడీ ప్రభుత్వానికి ఉన్న అడ్డంకులేంటని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్‌రాజా ప్రశ్నించారు.

పదోన్నతుల్లో అడెక్వసీని అమలు చేయొద్దు : టీయూఎస్‌జేఏసీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదోన్నతుల్లో అడెక్వసీ జీవోనెంబర్ రెండును అమలు చేయొద్దని టీయూఎస్‌జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డిని మంగళవారం హైదరాబాద్‌లో ఆ జేఏసీ నాయకులు కె చైతన్య, టి సత్యనారాయణ, ప్రభాకర్, శ్రీనివాసులు, నరసింహం కలిసి వినతిపత్రం సమర్పించారు. ముందుగానే క్యాడర్ స్ట్రెంథ్‌ను ప్రకటించాలనీ, రోస్టర్ కం మెరిట్ జాబితాను ముందే విడుదల చేయాలని కోరారు. డీఎడ్‌తో ఎస్జీటీలుగా నియామకమైన వారికే ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పదోన్నతులను ఇవ్వాలని సూచించారు. అడెక్వసీని అమలు చేయబోమంటూ మంత్రి హామీ ఇచ్చారని వారు తెలిపారు.

ఎల్ఐసీ ఏజెంట్లకు గ్రాట్యూటీ పెంపు



- ఉద్యోగులకు 30శాతం కుటుంబ పెన్షన్
- ఆర్థిక శాఖ నిర్ణయం

న్యూఢిల్లీ : దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ (ఎల్ఐసీ)లో పని చేస్తున్న ఏజెంట్లకు ప్రస్తుతం అందిస్తున్న గ్రాట్యూటీ మొత్తాన్ని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతూ కేంద్ర ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. అదే విధంగా ఎల్ఐసి ఉద్యోగుల కుటుంబాల సంక్షేమం కోసం అందరికీ ఒకే తరహాలో 30 శాతం ఫ్యామిలీ పెన్షన్ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. దీంతో 13 లక్షల మంది ఏజెంట్లకు, లక్ష మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుందని ఆర్థిక శాఖ పేర్కొంది. తిరిగి అపాయింట్ అయిన ఏజెంట్లకూ రెన్యువల్ కమీషన్ పొందేందుకు అర్హత కల్పిస్తున్నట్లు వెల్లడించింది. ఏజెంట్లకు టర్మ్ ఇన్సూరెన్స్ కవరేజీని ప్రస్తుతమున్న రూ.3,000-10వేల మొత్తాన్ని ఇకపై రూ.25000-రూ.1.50 లక్షలకు పెంచుతున్నట్లు స్పష్టం చేసింది. దీంతో అకాల మరణం పొందిన ఏజెంట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొంది. ఎల్ఐసీ ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి రూ.1831.09 కోట్ల డివిడెండ్‌ను ప్రకటించింది. 1956లో రూ.5 కోట్ల మూలధనంతో సంస్థ ప్రస్థానాన్ని ప్రారంభించింది. 2023 మార్చి ముగింపు నాటికి రూ.45,50,571.73 కోట్ల ఆస్తులకు చేరింది. గడిచిన రెండు దశాబ్దాల్లో అనేక ప్రయివేటు రంగ బీమా సంస్థలు వచ్చినప్పటికీ.. ఇప్పటికీ ఎల్ఐసీనే మార్కెట్ లీడర్‌గా ఉంది.

ఉపాధి హామీ పథకంపై దాడులను నిరసిస్తూ అక్టోబరు 11న దేశవ్యాప్తంగా ఆందోళనలు

న్యూఢిల్లీ : గ్రామీణ నిరుపేదలకు, అత్యంత అణచివేతకు గురైన వర్గాలకు జీవనోపాధి కల్పించే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఏ)ను మనుగడలో లేకుండా చేసేందుకు మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం గత తొమ్మిదేండ్లుగా కుట్రలు పన్నుతోంది. ఆ పథకంపై ప్రభుత్వం చేసే విధానపరమైన దాడులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అక్టోబరు 11న నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని రైతు, కార్మిక సంఘాలైన ఏఐకేఎస్, బీకేఎంయూ, ఏఐఏడబ్ల్యూయూ, ఏఐఏఆర్ఎల్ఏ, ఏఐఏకేఎస్‌యూలు పిలుపిచ్చాయి. సాధారణంగా వ్యవసాయ కార్మికులు, గ్రామీణ కూలీల వేతనాలు క్షీణిస్తున్నా, చాలా ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం కింద వేతనాలు మాత్రం స్థిరంగా వుంటున్నాయి, లేదా కాస్త పెరుగుదల నమోదు అవుతున్నది. వాస్తవాలు ఇలా వున్నప్పటికీ ఈ పథకాన్ని రూపుమాపేయాలని మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోంది. వరుసగా బడ్జెట్లలో తగినంతగా నిధులు కేటాయించకుండా మోడీ ప్రభుత్వం ప్రధానంగా దారుణమైన దెబ్బ తీస్తోంది. ఈ ఏడాది ఇప్పటివరకు 91శాతం నిధులు కేటాయించినవి ఖర్చు పెట్టేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధి హామీ కార్మికులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు. పని ప్రదేశాల్లో ఆన్‌లైన్ హాజరు నమోదు చేయించుకోవడం, ఆధార్ ప్రాతిపదికన చెల్లింపులు ఇవన్నీ పెద్ద సమస్యలుగా మారాయి. పార్లమెంట్‌లో అందచేసిన సమాచారం ప్రకారం, ఈ ఏడాది 51891168 జాబ్ కార్డులను నిరాధారణమైన కారణాలతో తొలగించారు. ఇటీవలే గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరిగే పనుల పర్యవేక్షణకు డ్రోన్‌లను ఉపయోగించాలని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఒక కొత్త విధానాన్ని తీసుకువచ్చింది. దానికోసం కొత్తగా కేటాయింపులేవీ జరపకపోయినా, డ్రోన్ సాంకేతికతను ఉపయోగించుకోవడంలో నైపుణ్యత కలిగిన సంస్థల సేవలను అద్దెకు తీసుకోవాల్సిందిగా రాష్ట్రాలను కోరారు. ప్రతిరోజూ ఉపాధి కార్మికులకు కొత్త సమస్యలు సృష్టించేందుకు ఇవన్నీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఎత్తుగడలు. పథకం పట్ల ఆసక్తిని కనబరచనీయకుండా కార్మికులను నిరుత్సాహానికి గురి చేసే కుట్రలే ఇవన్నీ.

గీత కార్మికుల సమస్యల పరిష్కరించాల్సిందే..

- ఇచ్చిన హామీలు అమలు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం
- 22న ఇందిరా పార్కు వద్ద మహాధర్నా
- విలేకర్ల సమావేశంలో సంఘం నేతలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరించటంలో ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవీ రమణ, బెల్లం కొండ వెంకటేశ్వర్లు విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటనరసయ్య, ఎం కృష్ణస్వామితో కలిసి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పలు సందర్భాల్లో గీత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామంటూ వాగ్దానాలు చేశారనీ, వాగ్దానాలను నిలుపుకోవటంలో విఫలమయ్యారని తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కోసం 22న ఇందిరా పార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్‌లో గీత కార్మికుల సంక్షేమానికి రూ. 500కోట్లు అవసరమైతే..రూ. 100 కోట్లు ఇస్తామని చెప్పి, చివరకు నామమాత్రంగా రూ. 30 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. కేటాయించిన డబ్బుల్ని సైతం ఆరు నెల్లవుతున్నా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇంకెప్పుడు వాటిని ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. కల్లుగీత వృత్తిలో అనునిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. వీటి పట్ల ప్రభుత్వం పట్టీ పట్టనట్లు ఉంటున్నదని విమర్శించారు. ఏడాదికి సుమారు 550 మంది చెట్టుపై నుండి జారి పడుతున్నారనీ, కాళ్ళు, చేతులు విరిగి, అంగవైకల్యులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నడుములు పడిపోయి మంచానికి పరిమితమవుతున్నారని చెప్పారు. వీరిలో 180 మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి ప్రమాద నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ, సేఫ్టీ మోకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మునుగోడు ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయటం లేదని ప్రశ్నించారు. గీత కార్మికులందరికీ మోటారు బైకులు ఇస్తామనీ, లిక్కర్ షాపులు సొసైటీలకు 15శాతం రిజర్వేషన్లు కల్పిస్తామంటూ నమ్మబలికారని గుర్తు చేశారు. కుల వృత్తులు చేసే వారికి రూ.లక్ష ఆర్థిక సహాయం ఏమైందని ప్రశ్నించారు. గీతన్న బీమా పథకం అమలు చేయాలనీ, ఎక్స్ గ్రేషియా యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ఏరియాలోని సొసైటీలను పునరుద్ధరించాలన్నారు. వారికి కూడా సంక్షేమ పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నీరా కేఫ్‌ను అన్ని జిల్లాలకు విస్తరింప చేయాలని డిమాండ్ చేశారు.

560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇవ్వాలనీ, ప్రభుత్వ భూమి లేనట్లయితే కొనివ్వాలన్నారు. పెన్షన్ రూ.5 వేలకు, ఎక్స్‌గ్రేషియా రూ.10లక్షల పెంచాలని డిమాండ్ చేశారు.

హెచ్‌బీ ఆటోస్పాతో టర్టిల్ వాక్స్ ఇండియా

హైదరాబాద్ : చికాగో ఆధారిత కార్ కేర్ కంపెనీ టర్టిల్ వాక్స్ ఇంక్ తమ మరో కో-బ్రాండెడ్ కార్ కేర్ స్టూడియోని హైదరాబాద్‌లో హెచ్‌బి ఆటోస్పా భాగస్వామ్యంతో ప్రారంభించినట్లు తెలిపింది. మణికొండా సమీపంలో అత్యాధునిక టర్టిల్ వాక్స్ డిటైలింగ్ టెక్నాలజీలు, ఉత్పత్తుల విస్తృత శ్రేణీని అందిస్తున్నట్లు టర్టిల్ వాక్స్ కేర్ ఇండియా ఎండి సాజన్ మురళి పురవంగర తెలిపారు.

ప్రగతిభవన్‌లో ఘనంగా వినాయక చవితి

- సీఎం కేసీఆర్ దంపతుల పూజలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వినాయక చవితి వేడుకలు సోమవారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు, ఆయన సతీమణి శోభ గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలకు సుఖశాంతులను అందించాలనీ, అందరినీ చల్లగా చూడాలని సీఎం కేసీఆర్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రగతి ప్రస్థానానికి విఘ్నాలు రాకుండా చూడాలనీ, విఘ్నేశ్వరుడిని ఈ సందర్భంగా ఆయన ప్రార్థించారు. గణపతి పూజ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్, ఆయన సతీమణి శైలిమ, కూతురు అలేఖ్యతోపాటు మంత్రి వి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు బాల్క సుమన్, జీవన్‌రెడ్డి, ప్రగతిభవన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజ్‌భవన్‌లో వినాయకునికి గవర్నర్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని సోమవారం రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో గణనాథుడికి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలకు ఆమె వినాయచ చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించాలనీ, దేశంలో, రాష్ట్రంలో శాంతి నెలకొనేలా చూడాలని గణేష్‌ను కోరారు. ప్రగతి, అభివృద్ధి సాధించేందుకు ఉన్న అన్ని అడ్డంకులనూ తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ కార్యదర్శి కె సురేంద్ర మోహన్ ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కవితకు కోలేటి అభినందనలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన నిర్విరామ పోరాట ఫలితంగానే కేంద్రం మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టిందని ఆమోదించిందని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ కోలేటి దామోదర్ తెలిపారు. ఈసందర్భంగా కవితకు ఆయన ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు.

ఖైరతాబాద్ వినాయకునికి గవర్నర్ తొలిపూజ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లో ప్రసిద్ధిగాంచిన ఖైరతాబాద్ వినాయకునికి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సోమవారం తొలిపూజ చేశారు. 63 అడుగుల ఎత్తులో ఉన్న గణేష్ విగ్రహం వద్ద పూజ చేయడం ఎంతో గర్వకారణమని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఆమె వినాయక చవితి శుభాకాంక్షలు ప్రకటించారు. దేశం, రాష్ట్ర ప్రగతి బాగుండాలనీ, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులు ప్రతిఒక్కరూ ఈ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

మహిళా రిజర్వేషన్లపై బీజేపీకి చిత్తశుద్ధిలేదు

- సునీతారావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మహిళా రిజర్వేషన్లను అమలు చేయడంలో మోడీ సర్కారుకు, బీజేపీకి చిత్తశుద్ధి లేదని మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీతారావు విమర్శించారు. రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మహిళా ఓటర్ల శాతమే ఎక్కువ కాబట్టి మహిళా లోకాన్ని మభ్య పెట్టడానికి మోడీ నాటకమాడుతున్నారని చెప్పారు. ఇది బీజేపీ ఎన్నికల జిమ్మిక్కు అని ఎద్దేవా చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పాసైనా అమలు చేయడానికి జనాభా గణన అవసరమన్నారు. ఈ విషయం తెలిసి కూడా జనాభా గణన చేపట్టకుండా మహిళా రిజర్వేషన్ బిల్లు అనే పేరుతో కొత్త నాటకానికి మోడీ తెర లేపారని విమర్శించారు.

వైసీపీ అసమర్థ పాలనలో అన్నీ రంగాలు కుదేలు :తోట

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వైసీపీ అసమర్థ పాలనలో అన్నీ రంగాలు కుదేలై రాష్ట్రం అప్పుల ఊబిలో మునిగిపోయిందని బీఆర్ఎస్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు తోట చంద్రశేఖర్ విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆటోనగర్‌లో ఆయన వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

వినాయక చవితి పండుగలో హిందూ, ముస్లిం సోదరులు పాల్గొని తమ ఐక్యతను చాటారని కొనియాడారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్లి దేశంలోనే అగ్రగామి రాష్ట్రాలుగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

గురుకులాలు, హాస్టళ్లలో వసతులున్నాయా?

- ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాసంస్థలు, హాస్టళ్లలో కనీస వసతులున్నాయో?, లేదో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. హాస్టళ్లలో మౌలిక వసతులపై సమగ్ర వివరాలు అందజేయాలని ఆదేశించింది. అక్కడ కలుషిత ఆహారం సరఫరా కారణంగా పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఆస్పత్రిపాలు కావడంపై వివరాలు ఇవ్వాలని కోరింది. విచారణను వచ్చే ఆరో తేదీకి వాయిదా వేస్తూ పిల్‌ను చీఫ్ జస్టిస్ ఆలోక్ అరాదే, జస్టిస్ ఎన్‌వి శ్రవణ్ కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ మంగళవారం ఆదేశాలిచ్చింది. బాలల హక్కుల పరిరక్షణకు నేషనల్ కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను అమలు చేయడం లేదంటూ గతంలో హైదరాబాద్‌కు చెందిన కె అఖిల్ గురుతేజ దాఖలు చేసిన పిల్‌లో ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లాలోని హాస్టళ్లలో విద్యార్థినిలు కలుషిత ఆహారం వల్ల పెద్ద సంఖ్యలో ఆస్పత్రిలో చేరారంటూ అనుబంధ పిటిషన్ వేశారు. సుమారు 300 మంది విద్యార్థులు ఆస్పత్రిలో చేరారనీ, ఇంకా పది మందికిపైగా విద్యార్థినులు ఐసీయూలో ఉన్నారని వివరించారు. పిటిషనర్ వాదనల తర్వాత ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులను జారీ చేసింది. విచారణను వచ్చేనెల ఆరో తేదీకి వాయిదా వేసింది.

రిజర్వేషన్లకు లోబడే ఆ పోస్టుల భర్తీ : హైకోర్టు

గురుకులాల్లో బోధనా సిబ్బంది 3,026 పోస్టుల భర్తీకి ఇచ్చిన వేర్వేరు ఐదు నోటిఫికేషన్లను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ మాధవీదేవి మంగళవారం విచారించారు. రిజర్వేషన్ విధానం అమలు చేస్తున్నదీ లేనిదీ వివరిస్తూ కౌంటర్ దాఖలు చేయాలని గురుకుల విద్యాలయాల సంస్థ నియామక బోర్డును ఆదేశించింది. గురుకులాల్లో బోధనా సిబ్బంది నియామకాలప్పుడు గతంలో సుప్రీంకోర్టు రాజస్థాన్ కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేస్తున్నారో? లేదో? చెప్పాలని కోరింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. గురుకులాల్లోని డిగ్రీ కాలేజీ, జూనియర్ కాలేజీల్లో లెక్చరర్లు, ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రరియన్లు, పీజీ టీచర్లు, గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టుల భర్తీ సమాతరంగా కాకుండా వర్టికల్‌గా రిజర్వేషన్లు అమలు చేయడం చెల్లదంటూ ఏప్రిల్ ఐదున జారీ చేసిన ఐదు నోటిఫికేషన్లను సవాలు చేస్తూ కె శ్రీను ఇతరులు వేసిన పిటిషన్‌పై విచారణను వచ్చే నెల 16కి వాయిదా వేసింది.

చిరంజీవి బ్లడ్ బ్యాంకు నుంచి ప్రభుత్వాస్పత్రులకు 500 యూనిట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చిరంజీవి బ్లడ్ బ్యాంకు నుంచి 500 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు అందజేశారు. అవసరంలో ఉండి రక్తం అందక ఎవరూ చనిపోకూడదనే ఆశయంతో మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు రక్తదానం చేయాలని పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఆయన పిలుపునందుకుని అభిమానులు నిత్యం రక్తదానం చేస్తూనే ఉన్నారు. అలా అభిమానుల నుంచి సేకరించిన 500 యూనిట్లలో పేద రోగుల కోసం హైదరాబాద్ లోని ఉస్మానియా ఆస్పత్రి, గాంధీ ఆస్పత్రి, నిలోఫర్ ఆస్పత్రి వంద యూనిట్ల చొప్పున, అదే విధంగా వరంగల్ లో రోగులకు, మహబూబ్ నగర్ లో చికిత్స పొందుతున్న వారికి వంద యూనిట్ల చొప్పున పంపించారు. ఈ సందర్భంగా చిరంజీవి బ్లడ్ సెంటర్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధవి, అభిమానులను, రక్తదాతలను ప్రశంసించారు. రక్తదానం ఎందరో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నదని ఆమె తెలిపారు.

కన్స్యూమర్ రైట్స్ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా శ్రీనివాస్ నాయక్



నవతెలంగాణ - చైతన్యపురి

కన్స్యూమర్ రైట్స్ రాష్ట్ర కో ఆర్డినేటర్ గా రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ కు చెందిన ధరావత్ శ్రీనివాస్ నాయక్ నియామకమయ్యారు. ఈ మేరకు అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ (ఆసరా) ఫౌండర్, చైర్మన్ హబీబ్ సుల్తాన్ అలీ అధ్యక్షతన మంగళ వారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ సినీ హీరో సుమన్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని శ్రీనివాస్ అందుకున్నాడు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

'మహిళలు వారి హక్కులు తెలుసుకోవాలి'



నవతెలంగాణ - హయత్‌నగర్

మహిళలు తమ తమ హక్కులను తెలుసుకోవాలని ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మన్సురాబాద్ డివిజన్ బీఆర్ఎస్ మహిళా ప్రెసిడెంట్ కోసనం ధనలక్ష్మి అన్నారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా మంగళవారం సంబురాలు చేసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మన హక్కులను మనం సాధించుకున్నాం అని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క మహిళా వారి వారి హక్కులను తెలుసుకోవాలని సూచించారు. తర్వాత స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సతీమణి కమల సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ వేడుకలలో గొళ్ళెపెల్లి ధనలక్ష్మి, శ్యామల, మంజుల, సాయి కుమారి, సతీష్, స్వాతి, నవీన్ కల్పజా, విజయలక్ష్మి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కల్పనా కాంటేపై వెంటనే చర్యలు తీసుకోవాలి



- జిల్లా అధ్యక్షుడు ముజీబ్
- ఎస్టీసీ-డీటీసీవో యూనిట్‌లో నాలుగో రోజు నిరసన ప్రదర్శన

నవతెలంగాణ-సిటీబ్యూరో

డాక్టర్ కల్పనా కాంటేపై త్వరగా చర్యలు తీసుకోవాలని టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో నాలుగవ రోజు ఎస్టీసీ-డీటీసీవో యూనిట్ ఆవరణలో భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం డాక్టర్ కల్పనా కాంటేని ఆమె ఛాంబర్‌లో కలవగా.. తాను ఏ తప్పు చేయలేదని సమర్థించుకుంటూ పశ్చాతాపం లేకుండా మాట్లాడుతుందని ముజీబ్ అన్నారు. ఆమె వేధింపులకు ఉద్యోగులు తీవ్రస్థాయిలో కృంగిపోతూ.. తట్టుకోలేకపోతున్నారని తెలిపారు. జిల్లా డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ఆమెపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్, జీపీఎఫ్ లోన్, అత్యవసర లీవులు, బస్సు పాస్ పై సంతకమూ చేయని పరిస్థితి ఉందని, ప్రభుత్వం తక్షణమే చర్యలకు ఉపక్రమించాలని ముజీబ్ విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తు కార్యచరణ మరో రెండు రోజుల్లో ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్. విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్, సభ్యులు ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్, వైదీక్ శాస్త్ర, ముఖీం ఖురేషి, నాలుగో తరగతి రాష్ట్ర నాయకులు ఖాదర్ బిన్ హసన్, డిస్టిక్ టిబి కంట్రోల్ యూనిట్, హెల్త్ ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్, మానసిక వైద్యశాల, ఛాతి వైద్యశాల, ఆయుష్ డిపార్టుమెంట్, తెలంగాణ వక్ఫ్ బోర్డ్, ఐటిఐ కళాశాల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కుల వృత్తులకు చేయూత నిద్దాం : మంత్రి



నవతెలంగాణ - మీర్ పేట్

మట్టి గణపతులను ప్రతిష్టించి..కులవృత్తిదారులకు చేయూత నిద్దామని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మీర్‌పేట్ కార్పొరేషన్ 3వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ సిరూర్ బాల్ రాజ్ ఆధ్వర్యంలో సీడ్ గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మట్టి, సీడ్ గణనాథులతో పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందన్నారు. మట్టి ప్రతిమలను ప్రతిష్టించడం వలన చేతి వృత్తి దారులను ప్రోత్సహించిన వాళ్లం అవుతామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేతి వృత్తిదారులను ప్రోత్సాహకాలు అందజేస్తూ..పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. అనంతరం మట్టి గణపతులను పంపిణీ చేసిన బాల్ రాజ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, వివిధ కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో యువత రాణించాలి



- ఎమ్మెల్యే అబ్దుల్లా బలాల



నవతెలంగాణ- సంతోష్ నగర్

స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని యువత రాణించాలని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. మాలక్ పేట నియోజకవర్గం నల్గొండ ఎక్స్ రోడ్ పెట్రోల్ బంక్ వద్ద ప్రధాన రహదారి పై నూతనంగా ఏర్పాటు చేసిన స్పెక్స్ మేకర్స్ ఎండ్లెస్ ఆప్టికల్ ఛాయిస్స్ ను డివిజన్ కార్పొరేటర్ ఎండి సైపుద్దీన్ షఫీతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి.. ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సలాం, సభ్యులు, సిబ్బంది, ఎంఐఎం యాక్టివ్ లీడర్స్, అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

నియోజక వర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

మలక్ పేట్ నియోజక వర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కాలనీ పరిశ్రమల ప్రాంతాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అని అన్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ప్రజల కోసం అభివృద్ధి, సమక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. వాటిని బడుగు, బలహీన వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే..వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకులు రైతులకు న్యాయం చేయాలి


- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



నవతెలంగాణ-తుర్కయంజాల్

సహకార బ్యాంకులు రైతులకు న్యాయం చేసే విధంగా పనిచేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ సహకార బ్యాంకు 49వ మహాజన సమావేశాన్ని మంగళవారం చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. రైతుల సమస్యల పరిష్కారానికి మహాజన సమావేశం ఏర్పాటు చేస్తారని తెలిపారు. సాధారణ సమావేశంలో పరిమితులుంటాయని, మహాజన సమావేశంలో తీర్మానాలు సొసైటీకి ఉపయోగపడే విధంగా ఉంటాయని పేర్కొన్నారు. కమర్షియల్ బ్యాంకులో రైతుల సమస్యలు త్వరగా పరిష్కారం కావని, డీసీసీబీలో విలీనం చేయాల్సివచ్చిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని 9 బ్యాంకులకు అత్యధిక నిధులు కేటాయించిన ఘనత డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డికి దక్కుతుందని కొనియాడారు. రైతులకు అవసరమైన యంత్రాలను బ్యాంకులో అందుబాటులో ఉంచాలని సూచించారు. కోహెడలో సహకార బ్యాంకుకు 5 ఎకరాల స్థలం కేటాయించినట్టు తెలిపారు. రూ.8కోట్ల లోన్ తీసుకొని గోడౌన్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కోహెడలో 174 ఎకరాలలో ఆసియాలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ తీసుకొచ్చామని చెప్పారు. రైతులకు లాభం చేకూర్చాలని ఉద్దేశ్యంతో శివన్నగూడెం ప్రాజెక్టు ద్వారా దాదాపు 270 చెరువులు నింపి.. 70 వేల ఎకరాలకు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. బండరావిరాలలో 4 టీఎంసీల నీరు నిల్వ చేసేందుకు ట్యాంక్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. రూ.15 కోట్లతో ఇబ్రహీంపట్నం చెరువును అభివృద్ధి చేశామన్నారు. ఫాక్స్ కాన్ కంపెనీ ద్వారా నియోజకవర్గంలోని యువతకు 20 నుండి 30 వేల ఉద్యోగాయాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, తుర్కయంజాల్ సహకార సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, సభ్యులు సామ సంజీవ రెడ్డి, జక్క రాంరెడ్డి, కొండ్రు స్వప్న శ్రీనివాస్, చాపల యాదగిరి, చెక్క లక్ష్మమ్మ శీలం లక్ష్మమ్మ, కౌన్సిలర్లు బొక్క రవీందర్ రెడ్డి, కల్యాణ్ నాయక్, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం మహిళా కమిటీ ఎన్నిక



నవతెలంగాణ- నాగోల్

తెలంగాణ రాష్ట్ర గాడ్గే రజక సంఘం గ్రేటర్ హైదరాబాద్ మహిళా కమిటీని మంగళవారం తెలంగాణ గాడ్గే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దపూర బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పెద్దపూర బ్రహ్మయ్య..ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి మాట్లాడారు. గ్రేటర్ హైదరాబాద్ కమిటీ అధ్యక్షురాలుగా బంగారు గీత, కన్వీనర్‌గా ప్రేమలత, ఉపాధ్యక్షుడిగా యాదగిరి ప్రియాంక, అధికార ప్రతినిధిగా ధన తులసి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా యాదగిరి మంజుల, సంయుక్త కార్యదర్శిగా అపర్ణలను ఎన్నుకున్నట్టు తెలిపారు. అదేవిధంగా ఎల్బీనగర్ నియోజక వర్గం కమిటీని కూడా ఎన్నుకున్నట్టు పేర్కొన్నారు. అధ్యక్షులుగా రేణుక, ప్రధాన కార్యదర్శిగా అనితలను ఎన్నుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లాల మడెల్, కోశాధికారి కంబాల నిరంజన్, సంయుక్త కార్యదర్శి పున్నం రాములు పాల్గొన్నారు.

ఓటరు జాబితా

రూపకల్పనలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు వాకాటి కరుణ
- జిల్లా కలెక్టర్, అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



నవతెలంగాణ - సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి పారదర్శకంగా ఉండేలా ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ అమోయ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, జిల్లాలోని ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రత్యేక సంక్షిప్త ఓటరు జాబితా సవరణ, జిల్లా వ్యాప్తంగా ఐదు నియోజకవర్గాల నుంచి వచ్చిన దరఖాస్తులు, అందులో ఉన్న ఆక్షేపణలపై తీసుకున్న నిర్ణయాలపై జిల్లాలోని ఒక్కో నియోజకవర్గం చొప్పున ఐదు నియోజకవర్గాలకు సంబంధించిన వివరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా వాకాటి కరుణ మాట్లాడుతూ ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం-2023లో భాగంగా 18 ఏండ్లు నిండిన అందరి వివరాలు ఓటరు జాబితాలో నమోదు చేసే విధంగా అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన ఏజెంట్లు సమన్వయంతో కషి చేయాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపుల కోసం అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి స్థానిక బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీల ఏజెంట్లు సమీక్షించుకుని భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులను ఎన్నికల నిబంధనల మేరకు సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని, వారి అభ్యంతరాలను ఎప్పటికప్పుడు పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఐదు నియోజకవర్గాల నుంచి వచ్చిన దరఖాస్తులను అందులో మార్పులు, చేర్పులు కోరుతూ ఓటర్ల నుంచి సేకరించిన నిర్ణీత నమూనా ఫారాలను రిజిష్టర్లలో వాటి నమోదు వివరాలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని వివరించారు. జిల్లా వ్యాప్తంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు), సూపర్‌వైజర్లకు ఓటరు ఓటరు నమోదు, మార్పులు-చేర్పులకు సంబంధించి ఎలా అనుసరిస్తున్నారనే వివరాలను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ఓటరు నమోదు కార్యక్రమంపై గ్రామాల్లో మరింత విస్తృత ప్రచారం, ఇంటింటి సర్వే వివరాలను అధికారుల ద్వారా తెలుసుకొన్నారు. దీంతో పాటు ఆయా గ్రామాలు, ప్రాంతాల నుంచి ఇతర చోట్లకు వలస వెళ్లిన వారి గురించి సంబంధిత పోలింగ్ కేంద్రం అధికారులకు తెలియజేయాలన్నారు. ప్రత్యేక శిబిరాలు, తదితర కార్యక్రమాల సందర్భంగా నేరుగా వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసిన అనంతరం క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత పూర్తి చేయాల్సిందిగా సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల సంఘం నియమ, నిబంధనలు పక్కాగా పాటించాలని, ఈ విషయంలో పక్కాగా ఓటరు జాబితా రూపకల్పన జరిగేలా కషి జరుగుతోందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ఈ ప్రక్రియలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ, పూర్తి సహకారం అందించాలని కోరారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఎక్కడైనా పొరపాట్లు, తప్పిదాలను గుర్తిస్తే ఎన్నికల రిటర్నింగ్ అధికారుల దష్టికి తీసుకొస్తే వెంటనే వాటిని సరి చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం సందర్భంగా వచ్చిన దరఖాస్తులు, మార్పులు, చేర్పులను కోరుతూ ఓటర్ల నుంచి సేకరించిన నిర్ణీత నమూనా ఫారాలను, రిజిస్టర్లలో వాటిని నమోదు చేసిన వివరాల తీరును పరిశీలించారు. బోగస్ ఓటర్లకు ఆస్కారం లేకుండా పక్కాగా తుది జాబితా రూపొందేలా రాజకీయ పార్టీలు క్షేత్ర స్థాయిలో దష్టి పెట్టాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చొరవ చూపాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు విషయంలో ప్రత్యేక దష్టిని కేంద్రీకరించాలని, వారిని ఓటరు జాబితాలో నమోదు చేసేలా చూడాలని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఐదు నియోజకవర్గాల్లో ఓటరు జాబితా ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఈ విషయంలో రిటర్నింగ్ అధికారులు, సూపర్‌వైజర్లు, బూత్ లెవల్ అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేయడంతో పాటు క్షేత్ర స్థాయిలో ఆకస్మికంగా పరిశీలించినట్టు వివరించారు. ఎప్పటికప్పుడు ఎన్నికల అధికారులు, సిబ్బందితో సమీక్షలు, సమావేశాలు నిర్వహించామని, ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా, పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించినట్టు తెలిపారు. జిల్లాలోని నియోజకవర్గాల పరిధిలో బోగస్ ఓటర్ల నమోదుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పలువురు రాజకీయ పార్టీల సమావేశంలో తెలియజేయగా క్షేత్ర స్థాయిలో ప్రత్యేక బందాలతో క్షుణ్ణంగా విచారణ జరిపిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. దీంతో పాటు జిల్లాలోని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాలు సైతం ఏర్పాటు చేసి వారు చెప్పిన వివరాలను పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. ఓటరు జాబితాలో ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, అభ్యంతరాలపై అవసరమైన తగు సలహాలు కోరుతూ ఓటరు జాబితాలో ఎవరు తప్పిపోకుండా చూడాలని, ఓటరు ముసాయిదా ప్రతిలు అందచేసినట్టు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఆయా బూత్ స్థాయిల్లో ఏజెంట్లను నియమించుకుని పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలని కోరామని, ఈ విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించారని కోరారు. జిల్లాలో చేపట్టిన ప్రత్యేక ఓటరు నమోదుతో పాటు రెగ్యులర్‌గా నిర్వహిస్తున్న కార్యక్రమాలకు మంచి స్పందన ఉందని తెలిపారు. అక్టోబర్ 1న భారత ఎన్నికల సంఘం అనుమతి మేరకు పూర్తి వివరాలతో సమగ్రమైన తుది ఓటరు జాబితా రూపొందించి అక్టోబర్ 4వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించేందుకు అధికారులు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, సంబంధితశాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మంచాల హాస్టల్ విద్యార్థులకు అస్వస్థత



నవతెలంగాణ-వనస్థలిపురం

మంచాల మండలం బాలికల హాస్టల్లో అస్వస్థతకు గురైన విద్యార్థులు వనస్థలి పురం ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకొని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి గుండె శివకుమార్ మంగళవారం ఆ విద్యార్థులను పరామర్శించారు. తర్వాత హాస్టల్ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యం ఇస్తున్నాం అని గొప్పలు చెప్పుకుంటుందని విమర్శించారు. కానీ విద్యార్థులకు హాస్టల్స్‌లో నీళ్లచారు, పురుగుల అన్నం పెడుతున్నారని ఆరోపంచారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే హాస్టల్ భోజనం చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ప్రకారం సన్న బియ్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల అధ్యక్షుడు షేక్ షావలి, మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

'శిఖం భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు'



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

పెద్ద అంబర్‌పేట పురపాలక సంఘం పరిధిలోని శిఖం భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ఎస్. రవీందర్ రెడ్డి హెచ్చరించారు. పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ పరిధిలోని పత్తుల్లా గూడలో కొందరు వ్యక్తులు శిఖం భూమిని ఆక్రమించుకోవడానికి 30 టిప్పర్‌ల మొర్రంను నింపి చదును చేస్తుండగా..మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి స్పందించి, వెంటనే శిఖం భూమిని స్వాధీనం చేసుకున్నారు. తర్వాత సదరు వ్యక్తుల పై నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెద్ద అంబర్ పేట పురపాలక సంఘం పరిధిలో ఎలాంటి ఆక్రమ ణలకు తావులేదని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-హయత్‌నగర్

అంగన్ వాడీల న్యాయమైన డిమాండ్లను తీర్చాలని చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 9వ రోజుకు చేరుకుంది. హయత్ నగర్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి, జిల్లా నాయకులు ఏర్పుల నరసింహులు మాట్లాడుతూ అంగన్‌వాడీలు ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సమ్మెను విఫలం చేయడం కోసం సిడిపిఓలు, సూపర్వైజర్లు వర్కర్లను, ఆయాలను బెదిరిస్తూ.. సమ్మెకు పోయిన వాళ్లను తీసివేస్తామని, జీతాలు కట్ చేస్తామని, సెంటర్లు బందు పెడితే తాళాలు పగలగొడతామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం దిగివచ్చి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆలేటి ఎల్లయ్య, ప్రభాకర్ శివ, వర్కర్లు సరోజ చంద్రకళ, గంగా, రబ్యాసం నాగమణి, కవిత, రేణుక, సత్తమ్మ పాల్గొన్నారు.



తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి ఖాయం

- మాజీ కేంద్రమంత్రి దీపా దాస్ మున్షి





నవతెలంగాణ - మీర్ పేట్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ కేంద్ర మంత్రి, ఏఐసీసీ సభ్యురాలు దీపా దాస్ మున్షి ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పరిశీలికులుగా మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కమల నెహ్రూ నగర్, దాసరి నారాయణరావు కాలనీలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. మొదటిది 'మహాలక్ష్మి' పథకం కింద మహిళలకు ప్రతి నెలా రూ.2500, 500కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రెండోది 'రైతు భరోసా' ద్వారా ప్రతి ఏటా రైతులకు ఎకరాకు రూ.15000, కౌలు రైతులకు కూడా రూ.12000, వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. మూడోది 'గృహజ్యోతి' ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నాల్గోవది 'ఇందిరమ్మ ఇండ్లు' ఇల్లు లేని వారికి ఇంటి స్థలం లేదా ఇల్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం, ఐదోవది 'యువ వికాసం' ద్వారా విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఆరోది 'చేయూత' రూ.4000 నెలవారీ పింఛను, రూ. 10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా ఇవ్వనున్నట్లు వివరించారు. కేసీఆర్ కాలం ముగిసిందని, ఎక్కడ చూసినా ప్రజలు కేసీఆర్ బాయ్ బాయ్ అని చెపుతున్నారని.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఇన్‌చార్జి జోష్ను శివారెడ్డి, దీప భాస్కర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, కొత్త మనోహర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, చిగురింత నరసింహ రెడ్డి, సామిడి గోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దేవగోని కృష్ణ, జిల్లా జనరల్ సెక్రెటరీ ఎరుకల వెంకటేష్ గౌడ్, మీర్ పేట్ కార్పొరేటర్ సిద్ధాల శ్రీశైలం, మాజీ వార్డ్ మెంబర్ కీసర యాదిరెడ్డి, మాజీ ఎంపీటీసీ నిమ్మల వెంకటేష్ గౌడ్, మీర్పేట్ మాజీ మహిళా అధ్యక్షురాలు గంగమ్మ, ఏడు దొడ్ల సురేందర్ రెడ్డి, కంటెస్టెంట్ కార్పొరేటర్లు సోమ భూపాల్ రెడ్డి, ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, గెల సుభాష్ రెడ్డి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడి ఉత్సవాల్లో చిన్నారుల ప్రదర్శనలు



- యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కార్యాలయంలో సంగీత విభావరి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎర్రమంజిల్‌లోని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కార్యాలయంలో గణపతి నవరాత్రుల వేడుకల్లో భాగంగా రెండో రోజు సంగీత విభావరి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి, బీజీ బీస్ పౌండర్ అండ్ సీఈఓ ఉడుతనేని హిమబిందు, యూత్ ఫర్ యాంటీ కరప్షన్ జాతీయ కార్యవర్గసభ్యుడు జి.జయరాం పాల్గొన్నారు. ఈ సంగీత విభావరీ కార్యక్రమంలో చిన్నారులు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారని వారు తెలిపారు. చిన్న వయస్సు నుంచే పిల్లలకు వారికి నచ్చిన అంశం కూచిపూడి, భరతనాట్యం, సంగీతం, యోగాపై శిక్షణ ఇప్పించాలన్నారు. సంగీత టీచర్, ఆర్జే ఉడుతనేని హిమబిందు మాట్లాడుతూ పిల్లల్లో సజనాత్మకతను వెలికితీసేందుకు వారికి నచ్చిన అంశాలపై శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమత, సిసోడియా, సంపత్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శన

హిమాన్విక, దీపిక్ శ్రీరామ చంద్ర శ్లోకాలు వినిపించగా, మనుసాయి చౌదరి, గోపిక, శాన్విత, సున్విష కర్ణాటిక్ ఓకల్ సాంగ్స్ పాడగా, లాస్యప్రియకు యోగాలో చక్కటి ప్రదర్శన ఇచ్చింది (తెలంగాణ రాష్ట్ర స్థాయిలో మెడల్ సాధించింది) రవీనా డ్రాయింగ్ తన ప్రతిభను చూపెట్టారు.

నాగోల్ చౌరస్తాలో బస్ షెల్టర్ ఏర్పాటు



నవతెలంగాణ - నాగోల్

నాగోల్ చౌరస్తాలో ప్రయాణికుల సౌకర్యార్థం నూతన బస్ షెల్టర్ ను ఏర్పాటు చేసినట్టు బండ్లగూడ టీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ రమేశ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ నాగోల్ నుండి ఎల్బీనగర్ వెళ్లే ప్రయాణికుల సౌకర్యం జీహెచ్ఎంసీ, టీఎస్ ఆర్టీసీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో బస్సు షెల్టర్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అదేవిధంగా నాగోల్ నుండి ఉప్పల్ వైపు వెళ్లే ప్రయాణికులకు, నాగోల్ నుండి కొత్తపేట వైపు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం త్వరలో బస్ షెల్టర్లను ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. నాగోల్ నుండి బండ్లగూడ వైపు ఉన్న బస్ షెల్టర్లను కూడా ప్రయాణికులకు అందుబాటులోకి తెస్తామని అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
బుధవారం | సెప్టెంబర్ 20, 2023 | www.navatelangana.com

గుర్తు తెలియని మృతదేహం లభ్యం



నవతెలంగాణ-జవహర్‌నగర్

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్‌లోని గబ్బిలాల్‌పేట్‌కు వెళ్లే దారిలో ఉన్న సిక్కులోని బావి సమీపంలో మంగళవారం ఉదయం ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి 108వాహనంలో ఆ వ్యక్తిని ఆస్పత్రికి తరలించారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు అప్పటికే మృతిదాడని నిర్ధారించారు. మృతుడి బ్యాగ్‌లో ఆధార్ కార్డు పరిశీలించగా బహార్పేట గ్రామం, నారాయణపేట మండలానికి చెందిన వడ్డే బాలకృష్ణ, తండ్రి: వడ్డే బాలప్పగా గుర్తించారు. ఎవరైనా తెలిసిన వారు ఫోన్ నెంబర్ 8712662097, 9951765915, 8712580147 సంప్రదించాలని తెలిపారు.

'అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి'



నవతెలంగాణ-కాప్రా

అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని బీఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం కుషాయిగూడ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ప్రతి మంగళవారం పూలమాల వేసే కార్యక్రమం 300 రోజులకు చేరడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మస్తార్జి, గౌరవాధ్యక్షులు గొల్లూరి అంజయ్య, కుషాయిగూడ డిపో మేనేజర్ చంద్రకాంత్, డిపో ప్రెసిడెంట్ హరీశ్, ప్రధాన కార్యదర్శి రవికిరణ్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర సెక్రెటరీ శ్రీనివాస్ చైర్మెన్ రాజయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల నిధులు పక్కదారి..!

- అస్తవ్యస్తంగా గ్రామ పంచాయతీల నిర్వహణ
- సర్పంచులు, కార్యదర్శుల కుమ్మక్కు
- జోరుగా అక్రమ నిర్మాణాలు, లే అవుట్లు
- అందిన కాడికి స్వాహా
- కలెక్టర్‌కు ఫిర్యాదుల వెల్లువ



ఏదులాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయం

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రామ పంచాయతీల్లో నిధులు పక్కదారి పడుతున్నాయి. జీపీ నిధులను అధికారులు, పాలకవర్గాలు అప్పనంగా కాజేస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు 11 పంచాయతీల్లో నిధులు దుర్వినియోగం అయినట్టు ఫిర్యాదులు అందాయి. అధికారులు విచారణ చేపట్టి కొందరిపై చర్యలు తీసుకున్నారు. ఇంకా మరికొన్ని గ్రామాల్లో నిధులను కాజేసినట్టు తెలుస్తోంది. జిల్లా స్థాయి అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయని స్థానికులు చెబుతున్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 61 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఉన్న అరకొర నిధులను పాలకవర్గాలు, అధికారులు కుమ్మక్కై దుర్వినియోగం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక పంచాయతీల్లో నిధుల దుర్వినియోగం జరిగినట్టు సమాచారం. గ్రామాభివృద్ధికి ఖర్చు చేయాల్సిన నిధులను సర్పంచులు, కార్యదర్శులు దారి మళ్లిస్తున్నారు. కొన్ని చోట్ల కలిసి పంచుకుంటున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. నిధుల దుర్వినియోగంపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో అనేక అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయి. జిల్లాలోని అనేక గ్రామ పంచాయతీల్లో జరిగిన అక్రమాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. వాటిని నిగ్గు తేల్చేందుకు జిల్లా స్థాయిలో ఓ అధికారిని విచారణ అధికారిగా నియమించారు.

జోరుగా అక్రమ నిర్మాణాలు

చీర్యాల, గోధుమకుంట, రాంపల్లి దాయర, కీసర గ్రామాలతో పాటు ఘట్‌కేసర్ మండలంలోని కాచివాణిసింగారం, ప్రతాప సింగారం, చౌదరిగూడ, కొర్రెముల, ఏదులాబాద్, అవుషాపూర్, అంకుషాపూర్‌లలో అక్రమ నిర్మాణాలు, లే అవుట్లు జోరుగా జరుగుతున్నాయి. విచారణ అధికారిగా నియమితులైన అధికారి ఇప్పటికే చీర్యాల గ్రామంలో రెండు లే అవుట్‌లలో 64 అక్రమ నిర్మాణాలను గుర్తించారు.

పంచాయతీల్లో అక్రమాలు

జిల్లాల్లోని కొన్ని గ్రామ పంచాయతీలు అక్రమాలకు నిలయాలుగా మారుతున్నాయి. గౌడవెల్లి, ఎల్లంపేట, కీసర, రాంపల్లి దాయర, అలియాబాద్, ఏదులాబాద్ తదితర గ్రామాల్లోని పంచాయతీల్లో జరిగిన అక్రమాలే ఇందుకు నిదర్శనం. మునీరాబాద్ పంచాయతీ కార్యదర్శి డబ్బులు డిమాండ్ చేస్తుండటంతో మునీరాబాద్ సర్పంచ్, ఉప సర్పంచ్ రాజీనామా చేయడం జిల్లాలో సంచలనం సృష్టించి ంది. గ్రామ కార్యదర్శి అక్రమ కట్టడాల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, వారు తమ పదవులకు రాజీనామా పత్రాలను కలెక్టర్‌కు పంపారు.

కలెక్టర్‌కు ఫిర్యాదుల వెల్లువ

జిల్లాలోని ఘట్‌కేసర్ మండలం, ప్రతాప సింగారం గ్రామంలో హెచ్ఎండీఏ లే అవుట్‌లోని సర్వే నెంబర్ 51, 166, 168, నుంచి 175 వరకు. 180-182 వరకు అక్రమ లే అవుట్‌లలో సర్వే నెంబర్లు 54, 55, 56, 284, 384లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని, గ్రామానికి ఆయా వార్డుల సభ్యులు ఎంపీఓ, ఎంపీడీ ఓ, డీపీఓతో పాటు కలెక్టర్ వరకు ఫిర్యాదు చేశారు. నాలాను, రోడ్లను కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని, కన్జర్వేషన్ జోన్‌లో ఎలాంటి ఫీజు చెల్లించకుండా కట్టడాలు కొనసాగుతున్నాయని, గ్రామ కంఠం భూముల్లో కూడా డబ్బులు తీసుకుని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని, గ్రామ సభల్లో నిలదీసినా లెక్కలు చూపడం లేదని, భవన నిర్మాణ అనుమతుల ద్వారా గ్రామానికి వచ్చే ఆదాయానికి కార్యదర్శి, సర్పంచ్ కుమ్మక్కై గండి కొడుతున్నారని, సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదుదారులు దాదాపు 15 రోజులకు పైగా వరుసగా ఫిర్యాదు చేశారు.

ఏదులాబాద్‌లో అవకతవకలపై సీరియస్

ఘట్‌కేసర్ మండలం ఏదులాబాద్ గ్రామ పంచాయతీలో అవకతకవలు జరుగుతున్నట్టు గుర్తించిన అధికారులు, ఇందుకు కారకులైన గ్రామ సర్పంచ్, కార్యదర్శిపై వేటు వేశారు. సర్పంచ్‌ని తాత్కాళికంగా పదవి నుంచి తప్పించగా, సెక్రెటరీని విధుల నుంచి జిల్లా అదనపు కలెక్టర్ తొలగించారు. నకిలీ రసీదు బిల్లులతో రూ.17,25,502 డబ్బును పంచాయతీ ఖాతాలో జమ చేయనందున సెక్రెటరీని విధుల నుంచి తొలగించారు.

కాంగ్రెస్, బీజేపీ పార్టీలవి పరిపక్వత లేని హామీలు



- తెలంగాణ పథకాలను అమలు చేసే దమ్ముందా?
- ఎవరెన్ని ప్రచారాలు చేసినా బీఆర్ఎస్‌దే గెలుపు
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణలో అధికారంలోకి రావాలని కాంగ్రెస్, బీజేపీ నాయకులు పరిపక్వత లేని హామీలు ఇస్తున్నారని, దమ్ముంటే ఆయా పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే పథకాలను అమలు చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో వివిధ డివిజన్‌ల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. ఈ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు మతి భ్రమించి పోయిందన్నారు. అందుకే అమలుకు సాధ్యం కానీ హామీలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఎన్ని రకాల వాగ్దానాలు వేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. కార్యక్రమంలో బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, మంద సంజీవరెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

అమరవీరులను మోడీ హేళన చేయడం సిగ్గు చేటు

- తెలంగాణపై మోడీ మరోసారి అక్కసు
- బీఆర్ఎస్ యువ నాయకులు ఉప్పరి విజయ్



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారిని ప్రధానిమోడీ హేళన చేస్తూ మాట్లాడడం సిగ్గు చేటని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు ఉప్పరి విజయ్ అన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మోడీ ఇలాంటి వాఖ్యలు చేయడం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ విభజన హామీ చట్టంలో తెలంగాణకు రావాల్సిన విద్యాసంస్థలు, పరిశ్రమలు, నిధులు కేటాయించకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం, నేడు ప్రధానమంత్రి హెూదాలో ఉండి రాష్ట్రాల విభజన సహేతుకంగా లేదని చెప్పడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే నరేంద్ర మోడీ మాటలను ఖండించాలని డిమాండ్ చేశారు. మోడీ తన మాటలను వెనక్కి తీసుకొని అమరవీరులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ నేతల దీక్ష



నవతెలంగాణ-బోడుప్పల్

టీడీపీ అధినేత నారా చంద్రబాబును ఏపీ సర్కారు అక్రమంగా అరెస్టు చేయడంపై నిరసనగా టీడీపీ నేతలు చేపట్టిన నిరసన దీక్షలను పోలీసులు అడ్డుకున్నారు. మల్కాజిగిరి పార్లమెంటు టీడీపీ కార్యదర్శి వి.సన్ని, పీర్జాదీగూడ నగర టీడీపీ అధ్యక్షుడు కూతాడి నరసింహ, టీఎన్ఎస్ఎఫ్ బోడుప్పల్ నగర అధ్యక్షుడు రామోల శ్రవణ్ కుమార్‌లను మేడిపల్లి సీఐ సైదులు, ఎస్సై క్రిష్టయ్య ఆధ్వర్యంలో మంగళవారం అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ విజన్ ఉన్న నేతగా పేరున్న చంద్రబాబునాయుడును జగన్ సర్కారు కక్ష పూరితంగా అక్రమ పద్ధతులలో అరెస్టు చేసిందన్నారు.

టీడీపీ నిరసనకారులకు సీపీఐ(ఎం) మద్దతు



మాజీ సీఎం చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసన మేడ్చల్ జిల్లా పీర్జాదీగూడలో టీడీపీ మద్దతుదారులు ర్యాలీ నిర్వహించారు. సమాచారం అందుకున్న మేడిపల్లి పోలీసులు ర్యాలీ నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో టీడీపీ నేతలు వి.సన్నీ, కూతాడి నరసింహ, కెనరానగర్ వాసులు యూ.ఉషా, చైతన్య, రవి,సురేష్, హన్మంతరావు, శ్రీనివాస్, నర్సమ్మ ఉన్నారు. వారిని సీపీఐ(ఎం) మేడిపల్లి మండల కార్యదర్శి ఎన్.సృజన, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మద్దతు తెలిపారు.

విద్యార్థి చదువుకు 'బండారి' ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ డివిజన్ హెచ్‌బీ కాలనీకి చెందిన అనిల్ కుమార్, సరిత దంపతుల కుమార్తె ప్రవళిక St.Johnμs PG కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతోంది. ప్రవళిక కుటుంబ సభ్యులు కళాశాల ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న బండారి లక్ష్మారెడ్డి సైనిక్‌పూరిలోని తన కార్యాలయంలో మంగళవారం విద్యార్థి చదువు కోసం ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చాలా మంది విద్యార్థులకు బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, దూసరి నవీన్ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాను సందర్శించిన కార్పొరేటర్ శ్రీదేవి



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ బస్తీ దవాఖానాను కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ సందర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన ఆరోగ్య లక్ష్మి పథకం అమలు తీరుపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని, ఎవరికీ ఇబ్బందులు కలగకుండా చూడాలని డాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ నేహా, సిబ్బంది, డివిజన్ నాయకులు బాల్‌రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, నర్సింహ, రాజుగౌడ్, ధనుంజయ్ గౌడ్, పుష్పలత, రాధాకృష్ణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే బేతికి వినతి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్‌లో గాంధీ నగర్‌లో సీసీ రోడ్డు వేయించాలని కాలనీవాసులు ఉప్పల్ ఎమ్మెల్యే బేతీ సుభాష్‌రెడ్డికి ఆయన నివాసంలో వినతి పత్రం అందజేశారు. రోడ్డు నిర్మాణం చేపట్టాలని వెంటనే సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో గాంధీ నగర్, వాసులు గిరకబావి సురేఖ, కాప్రా డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సుడుగు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్, నాయకులు గరిక సుధాకర్, బద్దం భాస్కర్ రెడ్డి, లేతకుల రఘుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, చంద్రారెడ్డి, నరసింహ, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ఉప్పల్

రామంతపూర్‌లోని శ్రీనగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని మంగళవారం రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నుకున్నారు.

అధ్యక్షుడిగా దండు సంతోష్, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ యాదవ్‌ల ను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం ప్రధాన సలహాదారు సందీప్ మాట్లాడుతూ... మిగతా కార్యవర్గ సభ్యులను త్వరలోనే ఎన్నుకుంటామన్నారు. శ్రీనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లులో.. బీసీ మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

- ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన మహిళల వాటా తెల్చకుండానే మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టడం సరియైన పద్ధతి కాదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళా జనాభా దామాషా ప్రకారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లులో బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళకు రిజర్వేషన్ కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదన్నారు. 70 ఏండ్ల నుంచి దేశాన్ని దొరలు పాలించారని, ఇక నుంచి దొరల పాలన పోయి దొరసానీల పాలన వస్తదన్నారు. బీసీలను మరోసారి బీజేపీ మోసం చేసిందన్నారు. బీసీలను మోసం చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను బీసీలు బొంద పెట్టాలన్నారు. రాబోయే రోజుల్లో బీసీ ప్రజానీకం అంతా ఈ మూడు పార్టీలకు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలన్నారు.

నిమ్స్‌లో గణేశ్ పూజ

నవతెలంగాణ-సిటీబ్యూరో

పంజాగుట్ట నిమ్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాగణపతి పూజలో ఆస్పత్రి డైరెక్టర్ నగరి బీరప్ప పాల్గొన్నారు. గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానంతో మంగళవారం ఉదయం ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఆస్పత్రిలో 31 ఏండ్లుగా గణేశ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారని, ఎలాంటి విఘ్నాలు లేకుండా నిమ్స్ ఆస్పత్రి మరింత అభివద్ధి చెంది ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని, ఇక్కడికి వచ్చే రోగులు సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్లు డాక్టర్ లక్ష్మీభాస్కర్, డాక్టర్ కష్టారెడ్డి, మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్యాగౌడ్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పి.రాజ్‌కుమార్, శ్రీనివాసరావు, ఎం.రాజ్‌కుమార్, వేణుగోపాల్, విజయకుమారి, పద్మ, రాము, రాజు, వైద్యులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



'గ్రంథాలయాలు దేవాలయాలతో సమానం'



నవతెలంగాణ-ఘట్కేసర్

గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ దర్గా దయాకర్‌రెడ్డి రూ.50లక్షలతో చేపట్టిన గ్రంథాలయ ఆధునీకరణ పనులను మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ పలుకుల మాధవరెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్స్ బండారి ఆంజనేయులు, బేతాళ నర్సింగరావు, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సుధాకర్, నరేష్, రవి, శంకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

'అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం'

నవతెలంగాణ-ఉప్పల్

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటాలు ఉధృతం చేస్తామని సీఐటీయూ ఉప్పల్ నాయకులు జె. వెంకన్న అన్నారు. అంగన్వాడీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 9వ రోజుకు చేరడంతో వారికి సీఐటీయూ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించి పర్మినెంట్ చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శుక్ల, రామ, వసంత, నాగమణి, హరిప్రియ, ప్రేమలత, లలిత, ఉష, ధనలక్ష్మి, సంతోష్, వాణి, కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A.458/2022 & I.A.394/2022 in O.S.278/2022
Between :
Smt. Venni Suri Ramulu & others ...Petitioners/Plaintiffs
And
Sri Yerra Narasingh @ Narsingha Rao and others ... Respondents/Defendants
NOTICE
To,
Respondent No.9:
Sri Bandha Murali Krishna, S/o. Haranadha Babu, Hindu, aged about 51 years, R/at. Plot No.G-3, Sai Charan Residency, Old Safai Guda, Secunderabad, Rangareddy District, Telangana State.
Please take notice that the above named petitioners/plaintiffs filed the above I.A's seeking to implead 10th respondent and temporary injunction respectively and in which though the notices were sent many a time to you through Court and R.P., but you have intentionally avoided to receive the same and the Hon'ble Court was pleased to issue notice through this paper publication. Therefore, please take notice that the above matter stands posted to **05-10-2023** for your appearance. You have to attend either in person or through your counsel on that day at about **10:30 A.M.** in the above stated Hon'ble Court failing which the matter will be decided in your absence.
(As per the Orders of the Hon'ble Court)
V.S. PAVAN,
Advocate for Petitioners
Visakhapatnam. Cell: 9848119594

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.278/2022
Between :
Smt. Venni Suri Ramulu & others ... Plaintiffs
And
Sri Yerra Narasingh @ Narsingha Rao and others ... Defendants
NOTICE
To,
Defendant No.9:
Sri Bandha Murali Krishna, S/o. Haranadha Babu, Hindu, aged about 51 years, R/at. Plot No.G-3, Sai Charan Residency, Old Safai Guda, Secunderabad, Rangareddy District, Telangana State.
Please take notice that the above named plaintiffs filed the above suit for partition of the schedule property and for other reliefs and in which though the summons were sent many a time to you through Court and R.P., but you have intentionally avoided to receive the same and the Hon'ble Court was pleased to issue summons through this paper publication. Therefore, please take notice that the above matter stands posted to **05-10-2023** for your appearance. You have to attend either in person or through your counsel on that day at about **10:30 A.M.** in the above stated Hon'ble Court, failing which the matter will be decided in your absence.
(As per the Orders of the Hon'ble Court)
V.S. PAVAN,
Advocate for Plaintiffs
Visakhapatnam. Cell: 9848119594

IN THE HONOURABLE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S No. 1403 OF 2023
Between:
ICICI Bank LIMITED ...Plaintiff
AND
Katkoju Ashok Samrat ...Defendant
Katkoju Ashok Samrat, S/oKatkoj Ravindar, Aged: Major, Occ: Service 418C Lakshmi Nailayam Ground Flr, Raghavendra Colony, Mount Carmel School, Hyderabad 500084 ...Defendant
Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to 27-09-2023 at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.
//BY ORDER OF THE COURT//
B. PRAVEEN KUMAR
Advocate

"డబుల్' ఇండ్లా... ఎవడిస్తున్నాడో.. వాడినే అడుక్కోండీ'

- ఇండ్ల సమాచారం అడిగిన వారిపై డీసీ దురుసు ప్రవర్తన

నవతెలంగాణ-సిటీబ్యూరో/ఉప్పల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్‌బెడ్‌రూం ఇండ్ల విషయంలో అర్హులందరికి న్యాయం చేసేందుకు కృషి చేస్తుంటే కొందరు అధికారులు ఓవర్‌యాక్షన్ కారణంగా ప్రభుత్వం బదనాం అవుతోంది. నిలువ నీడలేని నిరుపేదలు ప్రభుత్వం మీద ఆశతో జీహెచ్ఎంసీ కార్యాలయాలకు వస్తే సమాధానం చెప్పాల్సిన అధికారులు ప్రజలను అవమానపర్చేలా హేళనగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని వారు వాపోతున్నారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్ల వివరాల కోసం మంగళవారం వందల సంఖ్యలో మహిళలు ఉప్పల్ జీహెచ్ఎంసీ కార్యాలయానికి రాగా వారికి డబుల్‌బెడ్ రూం ఇండ్ల వివరాలకు సంబంధించి ఎలాంటి సమాచారం లభించలేదు. ఇదిలావుండగా ఉప్పల్ డీసీతో మహిళలు 'మాకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు రాలేదు సార్...' అని అడిగారు.... దాంతో ఆగ్రహంలో ఊగిపోయిన డీసీ 'ఇక్కడికి ఎందుకొచ్చారు... మూసుకోని దొబ్బెయండీ... ఎవడిస్తున్నాడో... ఎవడు డ్రా తీస్తున్నాడో... వాడినే అడుక్కోండీ' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. దాంతో కంగుతిన్న మహిళలు అవేమీమాటలు సార్... మహిళలపై అసభ్యకరంగా మాట్లాడుతావా అంటూ నిలదీశారు... ఈలోగా కొందరు అధికారులు, సిబ్బంది వారికి నచ్చజెప్పారు. డీసీ తీరును మహిళలు తీవ్రంగా ఖండించారు. మహిళల పట్ల మాట్లాడిన తీరును తప్పుబట్టారు. న్యాయం కోసం వస్తే మాట్లాడే తీరు ఇదేనా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

ఎందుకంత గోప్యత

గ్రేటర్ పరిధిలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత లేదని, అర్హులకు కాకుండా అనర్హులకే ఇండ్లు కేటాయిస్తున్నారని బాధిత మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు మూడు నెలల నుంచి ఇక్కడి వస్తున్నా ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి లిస్టు, రెండో లిస్టును జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చినా ఎందుకు బయట పెట్టడం లేదని, అంత గోప్యత ఎందుకని ప్రశ్నించారు. ప్రభుత్వం తమకు డబ్బుల్ బెడ్ రూం ఇల్లు ఇస్తుందని ఎంతో ఆశతో ఉన్నామని, తీరా చూస్తే అర్హులకు కాకుండా అనర్హులకే ఇండ్లు దక్కుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకుల ఒత్తిళ్లు ఉన్నాయని అనుమానం వ్యక్తం చేశారు. తొమ్మిదేండ్లుగా పేదలు ఇండ్లపై అనేక ఆశలు పెట్టుకున్నారు. ప్రభుత్వం లబ్దిదారులందరికీ ఇండ్లు కట్టించి ఇస్తామని వాగ్దానం చేయడంతో గ్రేటర్ హైదరాబాద్‌లో కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయాల్లో, ఆన్‌లైన్‌లో లక్షలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే మొదటి విడతలో 11700మందికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించిన విషయం తెలిసిందే. రెండవ విడతలో దాదాపు 13వేల ఇండ్లకుపైగా డ్రా తీశారు. గ్రేటర్ హైదరాబాద్‌లో దాదాపు 9 ప్రాంతాలల్లో ఈ నెల 21న లబ్దిదారులకు ఇండ్లు కేటాయించనున్నారు. ఈ క్రమంలో డ్రాలో పేర్లు రానివారు, దరఖాస్తు చేసుకున్నవారు తమ పేర్లు లేవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరు కన్నీరుమున్నీరవుతున్నారు.

తూతూ మంత్రంగానే డబుల్ బెడ్‌రూమ్ సర్వే

ఉప్పల్ సర్కిల్ పరిధిలోని రామంతాపూర్, హబ్సిగూడా, చిల్కానగర్ ఉప్పల్‌లో క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలన సరిగ్గా నిర్వహించక పోవడంతో నిజమైన లబ్దిదారులకు డబ్బుల్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కడం లేదు. ఇప్పటికైనా అధికారులు డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి.

– సీపీఐ(ఎం) నాయకులు వెంకన్న

విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం,సబ్జెక్టుపై అవగాహన

- జిల్లా సైన్స్ అధికారి ధర్మేందర్ రావు



నవతెలంగాణ-సిటీబ్యూరో

సైన్స్ సెమినార్ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం, ఇంగ్లీష్ పై ఫ్లూన్సీ, సబ్జెక్టుపై అవగాహనా పెంచుతుందని జిల్లా సైన్స్ అధికారి సి.ధర్మేందర్ రావు అన్నారు. ఎస్సీఈఆర్టీ డైరెక్టర్, హైదరాబాద్ జిల్లా డీఈవో ఆర్.రోహిణి ఆదేశాలకు అనుగుణంగా డీఎస్‌వో ధర్మేందర్ రావు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ చిరుధాన్యాలు ఉత్తమ ఆహారమా లేదా ఆహార వ్యామోహమా? అనే అంశంపై ఈనెల 16న హిమాయత్‌నగర్‌లోని నృపతుంగ హై స్కూల్ పోటీ నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లాలోని 16 మండలాలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా.. బోల్లారంలోని సెయింట్ ఆన్స్ హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని పి. రితికా రెడ్డి జిల్లా సైన్స్ సెమినార్‌లో మొదటి స్థానంలో నిలిచి డీఎస్‌వో, స్కూల్ ప్రిన్సిపాల్ చేతులమీదుగా బహుమతి అందుకున్నది. రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో పి. రితికా రెడ్డి పాల్గొనే అవకాశం లభించిందని ఆయన తెలిపారు.

BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC)RANGA REDDY REGION:: HYDERABAD.
Case no. 715/MSEFC/2022

Dispute Between:
M/s. Sri Ganesh Forwarder
CLAIMANT
Plot No : 18/A H.No : 7-1-644 , 2nd Floor, opposite Raythu Bazaar, Sundar Nagar, Erragadda, Hyderabad, Telangana 500038
Vs
M/s. Shankambari Agro Industries, Sy No.304, Jangampally, Bhiknoor, Kama Reddy,Telangana-503102
RESPONDENT

NOTICE

The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Conciliation as per MSMED Act of 2006.Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at GM DIC, S-31, Second Floor, Integrated District Offices Complex(IDOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M), Ranga Reddy District -Pin code-501510 on 23.09.2023 at 3.30 PM. In case of non-compliance, the said claim will be decided on merits by Council.

// BY ORDER OF THE CHAIRMAN MSEFC : RANGA REDDY

BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC)RANGA REDDY REGION:: HYDERABAD.
Case no. 938/MSEFC/2022

Dispute Between:
M/s. Shasta Freight Services Pvt Ltd, Flat No.205, 2nd Floor, Bhanu Enclave, Erragadda, Hyderabad, Telangana-500018.
CLAIMANT
Vs
M/s. VijayasriPharma Chem., Flat No.502, Harivillu Apartment, Prasanthi Hills, Road No.2, Nizampet, Kukatpally, Hyderabad, Telangana-500090.
RESPONDENT

NOTICE

The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Conciliation as per MSMED Act of 2006.Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at GM DIC, S-31, Second Floor, Integrated District Offices Complex(IDOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M), Ranga Reddy District -Pin code-501510 on 23.09.2023 at 3.30 PM. In case of non-compliance, the said claim will be decided on merits by Council.

// BY ORDER OF THE CHAIRMAN MSEFC : RANGA REDDY

BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC)RANGA REDDY REGION:: HYDERABAD.
Case no. 709/MSEFC/2022

Dispute Between:
M/s. Sri Ganesh Forwarder
CLAIMANT
Plot No : 18/A H.No : 7-1-644 , 2nd Floor, opposite Raythu Bazaar, Sundar Nagar, Erragadda, Hyderabad, Telangana 500038
Vs
M/s.Yasadi Global Exports & Imports Pvt Ltd H.No.44/A,7-1-397/110/A/2, Sanjiv Reddy Nagar, Hyderabad-500038.
RESPONDENT

NOTICE

The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Conciliation as per MSMED Act of 2006.Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at GM DIC, S-31, Second Floor, Integrated District Offices Complex (IDOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M), Ranga Reddy District -Pin code-501510 on 23.09.2023 at 3.30 PM. In case of non-compliance, the said claim will be decided on merits by Council.

// BY ORDER OF THE CHAIRMAN MSEFC : RANGA REDDY

BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC)RANGA REDDY REGION:: HYDERABAD.
Case No. 726/MSEFC/2022

Dispute Between:
M/s. Sri Ganesh Forwarder
Plot No : 18/A H.No : 7-1-644 , 2nd Floor, opposite Raythu Bazaar, Sundar Nagar, Erragadda, Hyderabad, Telangana 500038
CLAIMANT
Vs
M/s. Terra Stones, 1-8-92,Ground Floor, Chikkadpally,Hyderabad-500020.
RESPONDENT

NOTICE

The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Conciliation as per MSMED Act of 2006.Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facili tation Council located at GM DIC, S-31, Second Floor, Integrated District Offices Complex (IDOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M), Ranga Reddy District -Pin code-501510 on 23.09.2023 at 3.30 PM. In case of non-compliance, the said claim will be decided on merits by Council.

// BY ORDER OF THE CHAIRMAN MSEFC : RANGA REDDY

గౌరవనీయ III ADDL.జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానంలో సంగారెడ్డి వద్ద
O.S. నెం.194 ఆఫ్ 2023

దిగువ వారి మధ్య:
శ్రీ ఎస్. అంజయ్య గౌడ్ ... వాది
మరియు
శ్రీ డి. రాజ్‌కుమార్ & మరొకరు .... ప్రతివాదులు

నోటీసు

దిగువ వారికి: శ్రీ డి. రాజ్‌కుమార్ తండ్రి లేటు వెంకట స్వామి, వయసు సుమారు 55 సంవత్సరాలు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, R/o. ఇం.నం. D-8, ESI హాస్పిటల్ క్వార్టర్స్, S.R.నగర్, హైదరాబాద్ - 500038. .... ప్రతివాది నం.1

ప్రతివాది నం.1 పై నం. 15285/2005 ప్రకారం రిజిస్టర్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ విదౌట్ పొసెషన్‌పై నిర్దిష్ట అమలు కొరకు పై దావాను వాది దాఖలు చేసారు. పై కేసు 18-10-2023న ఉ. 10.30 గం.లకు వాయిదా వేయబడినది. మీరు హాజరుకావలెను. సదరు తేదీన మరియు సదరు న్యాయస్థానంలో మీరు స్వయంగా లేదా అడ్వకేట్ ద్వారా హాజరుకావలెను. ఏకారణంగానైనా పై సదరు న్యాయస్థానంలో మీరు హాజరుకుటలో విఫలమైనచో దావా మెరిట్స్ ఆధారంగా ఉంటుంది.

న్యాయస్థానం ఉత్తర్వు మేరకు
ఎమ్. గోవర్ధన్, జి. నాగిరెడ్డి, యుంకి. అలిల్, ఎమ్. దేవి, కె. వెంకటేష్, జి.రాకేష్
అడ్వకేట్స్, సంగారెడ్డి

PUBLIC NOTICE

The general public are hereby informed that **Sri. Dandugula Krishnaiah S/o. D. Mallaiah**, has approached M/s Shriram Finance Ltd, Shalibanda Branch, Hyderabad for depositing his title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) Seven days from today, failing which the loan amount will be sanctioned to **Sri. Dandugula Krishnaiah S/o D. Mallaiah** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF PROPERTY

All that the Open Plot No. 55, in survey No. 31 & 32, admeasuring 200 Square. Yards or Equivalent to 167.22 Square. Meters, situated at "SILPA ENCLAVE" Batasingaram village, Hayathnagar Revenue Mandal, under Batasingaram Grampanchayat, Ranga Reddy District, Telangana and bounded as follows:
North : Plot No. 54
South : Plot No. 56
East : 25' Wide Road.
West : Plot No. 52.

For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:- 9849091266

IN THE COURT OF HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S. No. 3337 OF 2023

BETWEEN:-
VATTEPALLY UMA & 2 OTHERS
.....PLAINTIFFS
AND
Tahsildar, Amberpet Mandal and another
....DEFENDANTS

TO
ALL CONCERN

Take notice that the plaintiffs have filed the above Suit for Declaration to declare them as legal heirs of Late Sri. Pochampally Srinivas Rao and the suit stands posted to 05.10.2023. If any person or persons having any objections or claims with respect to the suit schedule properties, they may appear before the above Court on **05.10.2023** at about 10:30 am either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

(by order of the Court)
M/s. Vanam Vishwanatham, Dushyantala Rudra & Vanam Vinay Kumar,
ADVOCATES
#16-10-27/27,(39/SRT), Municipal Colony,
Old Malakpet, Hyderabad-36,
T.S. Mobile: 9849033459, 9030451379, 9848371459.
Counsel for the plaintiffs.

BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC)RANGA REDDY REGION:: HYDERABAD.
Case no. 936/MSEFC/2022

Dispute Between:
M/s. Shasta Freight Services Pvt Ltd, Flat No.205, 2nd Floor, Bhanu Enclave,Erragadda, Hyderabad, Telangana-500018.
CLAIMANT
Vs
M/s. DSN Labs., Plot No.9/A, Road No.9, IDA Nacharm, Hyderabad, Telangana-500076.
RESPONDENT

NOTICE

The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Conciliation as per MSMED Act of 2006.Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at GM DIC, S-31, Second Floor, Integrated District Offices Complex(IDOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M), Ranga Reddy District -Pin code-501510 on 23.09.2023 at 3.30 PM. In case of non-compliance, the said claim will be decided on merits by Council.

// BY ORDER OF THE CHAIRMAN MSEFC : RANGA REDDY

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE HAYATHNAGAR, AT: HAYATHNAGAR
OS No 905 OF 2021

Between:
1. Babji Srinivasan, S/o Srinivasan, Aged 37 years, Occ: Professor,
2. Ujwala Kotti, W/o Babji Srinivasan, Aged 36 years, Occ: House Hold,
Both R/o S1,35 Neyagam Apartments, Park Avenue 3rd Street, Seshadripuram, Velacherry, Chennai, Tamil Nadu-600042.
Represented by theirSPA holder Kotti Rajeswara Vijaya Bhanu Prakash, S/o Krishna Murthy, Aged about 67 years, Occ: Retire Employee, R/o H. No 3-9-84, Road No 16, Central Bank Colony, Near Kamineni Hospital, Mansoorabad, Hayathnagar Mandal, Ranga Reddy District.
.....Plaintiffs
AND
1. G. Santosh Kumar, S/o G. Narsaiah, Aged about 50 years, Oce: Business, R/o H. No 9-127/A, Vijayapuri Colony, Street No 22, Kothapet, Hyderabad.
2. Sub-Registrar, Hayathnagar sub-registration office, At Hayathnagar, R.R District.
Defendants

To.
G. Santosh Kumar, S/o G. Narsaiah, Aged about 50 years, Oce: Business, R/o H, No 9-127/A, Vijayapuri Colony, Street No 22, Kothapet, Hyderabad.
-Defendant No 1

Whereas the above Plaintiffs filed the suit for declare the sale deed bearing No 3290/2006 is null and void, about the plot bearing No 703, admeasuring 300 Sq. Yards in Sy. No. 120 to 127, 138 to 142, 155, 156 and 157, situated at Kankadurga nagar, Kuntloor village, Hayathnagar Mandal, R.R. District against to you, vide OS No 905/2021, on the file of ADDL. JUNIOR CIVIL JUDGE, HAYATHNAGAR, R.R DISTRICT, AT: HAYATHNAGAR., in which you are arrayed as defendant No 1, but you could not received the notices, therefore the Honble court was pleased to direct me to give notice through paper publication, in which you are arrayed as defendant No 1, therefore please take this notice that, the above suit is posted for your appearance on **26.9.2023** and cause your appearance either personally or through a dully instructed counsel on the above said date at 10.30 A.M before the above mentioned court, otherwise the court will be decided the suit exparte.

SCHEDULE OF PROPERTY of DOCUMENT No 3290/2006

That the land bearing Plot No 703, admeasuring 300 Sq. Yards, in Sy. No. 155 & 156, situated at Kuntloor village, Hayathnagar Mandal, R.R.District, boundaries are
North: Plot No 712
South: 25 wide Road
East: Plot No 704
West: Plot No 702

(By Order of the Honble Court)
KMALLIKARJUN,ADVOCATE
FLAT No. 302, 5TH FLOOR, SAI BHAVANA HEIGHTS
BLOCK No. 4, ARUNOODAYA NAGAR, BESIDE GST OFFICE, NAGOLE, HYDERABAD-500 058
T-0841240242, 6305712314

BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC)RANGA REDDY REGION:: HYDERABAD.
Case no. 714/MSEFC/2022

Dispute Between:
M/s. Sri Ganesh Forwarder
Plot No : 18/A H.No : 7-1-644 , 2nd Floor, opposite Raythu Bazaar, Sundar Nagar, Erragadda, Hyderabad, Telangana 500038
CLAIMANT
Vs
M/s. Swatik Exports, H.No.145,Main Market,NewKhursipur, Durg-Chattisgar- 490011
RESPONDENT

NOTICE

The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Conciliation as per MSMED Act of 2006.Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at GM DIC, S-31, Second Floor, Integrated District Offices Complex (IDOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M), Ranga Reddy District -Pin code-501510 on 23.09.2023 at 3.30 PM. In case of non-compliance, the said claim will be decided on merits by Council.

// BY ORDER OF THE CHAIRMAN MSEFC : RANGA REDDY

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT:HAYATHNAGAR
O.S.NO. 740 OF 2023

Between:-
1.Pannala Narsimha Reddy, S/o Late Pannala Ramachandra Reddy, Aged: about 76 years, Occ:R/o H.No. 1-4-879/56, Chikkadpally, gandhi nagar, Museerabad, Hyderabad,
2.Pannala Sanjeeva Reddy, S/o Late Pannala ramachandra reddy, Aged:About 68 years, Occ: R/o H.No. 17-1-391/c/23, Road No.8, Krishna nagar, Near vaidehi Ashramam Saidabad, Hyderabad.
3.Chilkurthy Premalatha, W/o Chilkury Channa reddy, Aged: About 59 years, Occ:R/o 1-473/54, 1st Floor, Krishna nagar, Saidabad, Hyd, T.S.
....PLAINTIFF No1 to 3
AND
1.The Tahsildar, Hayathnagar, R.R District.
AND
2.All Concerned.
....DEFENDANTS

NOTICE TO RESPONDENT NO.2

It is hereby informed to the General Public that, the above Plaintiffs i.e., 1) Pannala Narsimha Reddy, 2) Pannala Sanjeeva Reddy, 3) Chilkurthy Premalatha have filed suit O.S. No. 740 of 2023 against 1) All Concerned on the file of Hon'ble Junior Civil Judge Ranga Reddy District, at Hayathnagar, praying to declare the Plaintiffs as being only legal heirs of the deceased person named Smt. P. Anasuyamma @ Anasuya W/o LateP. Ramachandra Reddy during her lifetime Plot No.8 in S.Nos.193, 194 , 195, 203 and 205, admeasuring 184.5 square yards equivalent to 154.26 sq.meters, situated at Saheb Nagar Kalan village, Hayathnagar Mandal, Rangareddy District under L.B Nagar municipality and within the Registration Jurisdiction of sub registrar, Hyderabad East, Registration District Ranga Reddy through a Sale deed doc No. 6836 of 1991 on dated 09/07/1991.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of plot of land bearing Plot No.8 in Sy.Nos.193 ,194, 195, 203 and 205, admeasuring 184.5 square yards equivalent to 154.26 sq.meters, situated at Saheb Nagar Kalan village, Hayathnagar Mandal, Rangareddy District under L.B Nagar municipality and within the Registration Jurisdiction of sub registrar, Hyderabad East, Registration District Ranga Reddy and bounded by: **North**: 25 ft wide Road, **South**: Plot Nos. 6 and 10, **East**: Plot No.9, **West** : Plot No.7, Hereinafter called the scheduled property). The Hon'ble had directed to file paper publication in Nava Telangana daily newspapers . If any interested persons in the above matter are hereby informed that, they would appear in the court at 10.30 A.M on **06/10/2023** in the above court either through counsel or party-in-person, otherwise the Hon'ble court will decide the case on merits.

(BY ORDER OF THE COURT)
P.BOSU BABU, P.Shiva Kumar
K.Pranank, Advocates,
Office : Plot No.16, High Court Colony,Vanasthalipuram, Hyderabad,
Mobile No.9948151860

IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE CUM VII ADDL METROPOLITAN MAGISTRATE RANGA REDDY DISTRICT :: AT : HAYATHNAGAR
O.S.No. 698 OF 2023

Between:-
1. Gangula Prathibha, W/o Late G.Chandra shekar Reddy Aged about 41 years, Occ: Housewife
2. Gangula Sai Prakash Reddy, S/o.Late G.Chanra Shekar Reddy Aged about 24 Years, Occ: Student
3. Gangula Ashish Reddy, S/o Late G.Chandra Shekar Reddy Aged about 23 Years, Occ:Student
All are R/o.3-022, Nedunoor Village, Kandukoor Mandal, Ranga Reddy District.
....Plaintiffs
AND
1. Sama Bala Krishna Reddy S/o. Sama Sanjeeva Reddy A/a 40 Years, Occ; Business R/o H.No 1-83/A, Plot No.150, Nagarjuna Colony, Ragannaguda Village, Turkayamjal Muncipality Ranga Reddy Dist.
2. All concerned
.....Defendants

To, All Concerned

NOTICE

Please take notice that all the General Public is informed that, the above named Plaintiffs have filed the above suit for declaration of plaintiffs as the Legal Heir of deceased Gangula Chandra shekhar Reddy S/o.G.Buchi Reddy. and the same is posted on 29.09.2023, at about 10:30 AM, on the file of above Hon'ble Court for any objections. As such any person or persons have any objections to declare the plaintiff herein as Legal Heir of Gangula Chandra shekhar Reddy S/o.G.Buchi Reddy make it convenient to appear either in person or through an Advocate, before the above Court on above mentioned date and time. Failing which, the matter will be decided as prayed.

SCHEDULE OF PROPERTY

All that the piece and parcel of Plot No.146, admeasuring 200 sq.yds or 167.23 sq metres, in Survey No.282, Situated At Ganesh Nagar Phase-II, Ragannaguda,H/o Turkayamjal Village and Grampanchyath, Previously Hayathnagar Revenue Mandal, Present Abdullapurmet Mandal, Ranga Reddy District, Registration SubDistrict, Vanasthalipuram, and bounded as follows:- **North** :- Plot No.147, **South** :- Plot No.145, **East**: - :- Plot No.153, **West** :- 25' feet wide Road

(BY THE ORDER OF THE HON'BLE COURT)
M/s. B.MADHUSUDHAN REDDY
Advocates
17-1-386/SN/16/16/1, S.N. Reddy Nagar, Sama Saraswathi A/C Gardens Lane, Champapet, Hyderabad. Ph: 8688882754

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-XIII ADDL. METROPOLITAN MAGISTRATE:: AT:: RAJENDRANAGAR
O.S.NO. 191 OF 2023

Between:-
Smt. Muddagouni Vijayalaxmi & others
.....Plaintiffs
And
The Tahasildar, Shamshabad & another
.....Defendants

NOTICE

To
All Concerned

That the above named plaintiffs have filed the above suit for Declaration of Legal Heirs to declare them as Legal heirs of late Muddagouni Venkatesham Goud s/o late M. Swamy, and the Hon'ble court posted the said matter on 28.9.2023. And if any person/persons has got any claim/objection in the above matter shall appear before the said Hon'ble court along with relevant documentary evidence in support of their claim on the above said date i.e., **28.9.2023 at 10.30 AM,** if no objections are received the Hon'ble court will proceed in the matter and decide on merits.

// By order of the Court //
M/s. J. BHASKER GOUD
ADVOCATE
Plot No.53, Padmanagar Colony, Karmanghat, Hyderabad
Ph: 9391038814

IN THE COURT OF HON'BLE X JUNIOR CIVIL JUDGE, AT HYDERABAD.
E.P. No. 747 OF 2019

Between:-
S. Nageswaera Rao
.....Decree holder
AND
S. Venkat Reddy & others
.....Judgement debtor - 2

To,
Mr. G. Bhaskar, S/o. G. Anjaneulu A/A major, Occ : Employee R/o. H.No.1007/5, Rly Quarters, Chilkalguda, Secunderabad, Working as Helper Grade - 1, Rivitting Section, Work shop, PF/NPS No.90333792, Dy.Chief singnal & Telecommunication, Mettuguda, Secunderabad.
... Judgement debtor - 2

Please take notice that Plaintiff has filed the above case for execution of the Decree in OS No.1402 of 2015 dated 30-7-2018 and Honourable Court has posted the above EP to 20/9/2023 for your appearance. You may appear either in person or by pleader on the said date before the said Court **at 10:30 AM**. and if you fail to appear, the matter will be decided in your absence as per law.

**\\ By order of the court **
Sd/-
M.ANAND KUMAR
Advocate
Flat No. 501, Manju mansion, East Maredpally, Secunderabad.
Cell: 9393417202

IN THE COURT OF HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MALKAJGIRI-MEDCHAL DISTRICT AT MALKAJGIRI.
O.S.NO. 1863 OF 2022

Between:-
C.Pavani
.....Plaintiff
And
Lamaba Yellaiah and others
...Defendants

To,
1. Penda Padma D/o Lamba Yellaiah, Age 45 years, Occ: House hold, R/o H.No. 3-108/7/6, Srimatha Arvind Colony, Chengicherla Village, Medipally Mandal, Medchal-Malkajgiri District.
2. M.Jothi D/o Lamba Yellaiah, Age about 43 years, Occ: House wife, r/.o H.No. 3-6-188/64, Muthyala Bagh, Himayathnagar, Hyderabad.
3. Salandri Sunitha D/o Lamba Yellaiah, Age abut 41 years, Occ: House Hold, R/o H.No. 1-3-445/26, Kavadiguda, Hyderabad.

Whereas the above named Plaintiff has filed above suit for partition and Separate possession against you and others and you arrayed as Defendant No.3 to 5 respectively. You are hereby summoned to appear in this court in person or by a pleader on 26-09-2023 at 10.30 AM, failing which the matter will be heard and decided in your absence as exparte.

(BY ORDER OF THE COURT)
M/s M.S Tirumal Rao
M.Vinod Kumar
Advocate
H.No. 1-4-586/53,
New Bakaram,
Musheerabad, Hyderabad

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎట్: నకిరేకల్ సమక్షములో
IA.No.219/2023
IN
IA.No.445/2019
IN
O.S.No.107/2019

మధ్య:
అక్కెనపల్లి వీరబ్రహ్మచారి
....పిటిషనర్/పిటిషనర్
మరియు
పొటు అశ్విని కుమార్ మరియు ఇతరులు
....రెస్పాండెంట్స్/రెస్పాండెంట్ నెం.1 నుండి 3.

టూ,
పొటు లీలా కుమారి భర్త: (లేట్) పొటు అశ్విని కుమార్,వయస్సు:80 సంవత్సరాలు, ఇంటి నెంబర్:3-6-366,బషీర్‌బాగ్,హిమయత్‌నగర్,హైద్రాబాద్-500029.(డి.4)

Take Notice that my client Groant Ravindar Reddy had filed the above suit O.S. No.812/2019 on the file of the IInd Senior Civil Judge, R.R. District, at. L.B.Nagar for declaration of ownership and possession over suit schedule property Plot No. 15 adm. 300 Sq. yards in Sy.No.180 & 187, Ward No.4, Block No.9, Situated at Bagh Hayathnagar Village. Hayath nagar Mandal, R.R. District under GHMC bounded by Noth: Plot No.16, South: Plot No.15, East: 25' Wide Road, West: Plot No.23 and for consequential reliefs for declaration of sale deed doc.No.4814/2004, 4854/2004 as null and void and for further relief of not to interfere with the possession and enjoyment of Plaintiff over the suit schedule property. The Suit was posted to 03-10-2023 for appearance of above said Defendants No.2, 23, 25 and 27.Hence, it is called upon Defenants No.2, 23, 25 & 27 may requested to appear in person or through advocate on 03-10-2023 at 10:30 AM before the above said Hon'ble Court, failing which the matter will be decided exparte accordingly.

//BY ORDER OF THE COURT//
M/S.OGIRALA RAMESH. A. ANIL KUMAR D. SURYA KUMARI ADVOCATES
3-11-92, Opp. T.V. Studio, Ramanthapur, Hyderabad

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT : SANGAREDDY
IA.No.977 OF 2022 IN IA.No.978 OF 2022 IN O.S.No. 1873 OF 2022

Between:-
Smt. Gunti Pentamma ....Plaintiff
AND
Sri.Sandugudem Durgaiah & Others ....Defendant No 4 & 6

To,
Defendant No.4 - Sri.P.Vasudeva Reddy, S/o P.Joga Reddy, Occ: Business, R/o. H.No. 2-19-90, Kalyanpuri, Uppal, Hyderabad.
Defendant No.6 - Smt. G.Sirisha, W/o.G.Srinivas,Occ:Household, R & C/o. Dr. M.Jayasree, Tejasree Nursing Home, Jagayapeta, Krishna District, AP.

Kindly take Notice that the above named Plaintiff have filed the above Suit for Partition, separate possession & consequential Relief for the plaintiff suit schedule property i.e., agricultural land to an extent of Ac.01-12 gts, in Sy.No.508/A situated at Velimela Village, Ramachandra puram Mandal, Sangareddy District,Telangana state. The above said case stands posted to 03-10-2023 for objections if any from Defendant No.4 & 6 may contest on or before the posted date.
Therefore, make it to be convenient to present at 10:30 A.M on **03-10-2023** before the Hon'ble III Additional junior Civil Judge, Sangareddy District at Sangareddy with your objections or claims if any, failing which the matter will be heard and decided in your absence as per the records available on record before the Hon'ble court. Hence this Notice.

(BY ORDER OF THE COURT)
M/s.SUMAN MANUKONDA
G.PRIYANKA
ADVOCATES & ASSOCIATES
Off: Plot.No.37, Durga vihar colony, Thirumalagiri, Secunderabad-15

IN THE COURT OF THE IV ADDL. DIST. JUDGE: RANGA REDDY DIST. AT L.B.NAGAR.
O.S.No. 682 OF 2022.

Between:
Chegu Buchilingam. ......Plaintiff.
A N D
Chegu Shivalingappa & another. .....Defendants.

To, Defendants 35 to 60, 62 to 85.

35. Smt.Achanta Sirisha W /0 Vinod Achanta, Age 30 years, Occ: Household, Rio H.No.1-20-444, Lane No. 21, Subhodaya Nagar, Secunderabad-500 015.
36. Duggirala Sathya Prakash S/o Late Anantha Lakshmi Narayana Murthy, age 43 yrs, Occ: Service (Private), R/o B-90, APHB Colony, For IA, Behind Inter Graph, Begumpet, Secunderabad500003.
37. Damagatla Siva Rama Krishna S/o D.Venkateswarlu, age 48 years, R/o H.No.16-2-738/4j12, Asman gadh, Malakpet, Hyd-36.
38. A.U.Bhaskara Rao S/o Late Venkata Rama Rao, age 66 years Occ : Pensioner Retd., Govt. Employee R/o H.No. 1-20-444, Road No.21, Subhodaya Nagar, West Venkatapuram, Sec'bad-15.
39. Smt.Vani Tippabhatla W/o Ravi Shanker Tippabhatla, age 44 years, Occ: Teacher R/o H.No.12-2-419/A/24/1, Alapati Nagar Colony, Mehdipatnam, Hyderabad - 500 028.
40. Velagapudi Sreeramachandra Murthy S/o Late V. Nimmeswara Rao, age 54 years, Occ: Central Govt. Employee R/o H.No. 14-160, Sai Crown Apartment, Flat No. 002, New Mirjala Guda, Malkajgiri, Hyderabad, Ranga Reddy District - 500 047.
41. Yellapragada Anil Gopal S/o Y.V.Ramana Rao, age 37 years, Occ: LT. Professional, R/o 153, Defence Colony, Sinikpuri, Sec-bad.
42. Smt.Thutupalli Naga Lakshmi W/o T.Chandra Sekhar, age 35 yrs, Occ: House wife, R/o Flat No.104, Prabhat Apartments, Siripuri Colony, Near Shenoy Nursing Home, East Maredpally, Sec'bad-026.
43. Banswada Venkat Raman S/o late B.Maruti Rao, age 25 years Occ:Lecturer, R/o H.No.II-20-26/5, Kranthi Harika Apartment, Huda Complex, Saroornagar, Rangareddy Dist. 500035.
44. Smt. Banswada Ratnamala W/o late B.Maruti Rao, age 44 years Occ: Home Maker, R/o H.No.1l-20-26/5, Kranthi Harika Apartment, Huda Complex, Saroornagar, Rangareddy Dist - 500035.
45. Sista Ravi Kumar S/o Sista Laxmi Narasimha Murthy, age 44 yrs, R/o H.No.C-42, S.B.H. Staff Colony, Saidabad Unit-III, Hyderabad-059.
46. Smt.Sista Lalitha W/o Sista Ravi Kumar, age 38 years, R/o H.No.C-42, S.B.H. Staff Colony, Saidabad Unit-III, Hyderabad -
47. Pattaswami Jaya Kishore S/o P.Rama Mohan Rao, age 44 years, Occ: Service, R/o H.No.I-7-142/I/303, Fort House Apartments, Golconda 'X' Roads, Hyderabad.
48. Smt.Kompalli Vijaya Lakshmi W/o KSrikanth, age 41 years, Occ: Housewife, R/o MIG-I, Musk Mahal Complex, Bahdurpura (Post), Hyderabad -500 264.
49. Kandala Srinivasa Rao S/o Narasimham, age 63 years, Occ: Pvt. Employee, R/o H.No.I-9-2781 5/3, Lalitha Nagar, Near Balaji Nagar, Hyderabad - 500 044.
50. Smt.Kandala Saraswathi W/o KSrinivasa Rao, age 57 years, Occ: Household, R/o H.No.I-9-278/5/3, Lalitha Nagar, Near Balaji Nagar, Hyderabad - 500 044.
51. Smt.Sista Sundarm W/o S.L.N.Murthy, age 63 years, Occ: Household, Rio Flat No.102, Samanyu Residency, S.B.H. Colony, Srinagar Colony (Post), Hyderabad - 500 073.
52. Smt.Ganduri Siva Kumari W/o G.Aravinda Gosh, age 45 years, Occ: Household, R/o MIG-I, H.No.043, 9th Phase, KP.H.B. Colony, Kukatpally, Hyderabad - 500 072.
53. Smt.Appala Komali W/o A.Srinivas, age 38 years, Occ: Pvt. Teacher, R/o H.No.17-1-39/I/77, Industrial Colony, Saidabad, Hyderabad.
54. Yeleswarapu Venkateswar Rao S/o Y.S.R.V. Krishna Sastry, age 57 yrs, Occ: Principal, R/o H.No.2-2-3/B/I22/302,D.D.Colony,Hyd'bad
55. Smt.Sista Maitreyee W/o S. Krishna Kumar, age 38 years, Occ: Housewife, R/o Flat No.102, Samanyu Residency, SBH Colony, Near Satya Sai Nigamagamam, Srinagar Colony, Hyderabad.
56. Smt.Chavali Krishna Kalyani W/o Chavali Dakshina Murthy, age 37 years, Occ: Housewife, R/o H.No.1-9-285/5, Sri Nilayam, Ramnagargundu, Hyderabad - 500044.
57. Maddury Venkateshara Sai Srirama Rao S/o Madduri Venkata Dhanunjaya Rao, Age 22 years, R/o 21/3/RT, Prakashnagar, Begumpet, Hyderabad.
58. SmtJ.Ragavarapu Sudha Valli W/o I.Gopala Krishna Murthy, age 45 year, Occ: Housewife, R/o H.No.2-1-302/2A, 3rd Floor, St.No.12, Sri Sai Residency, Nallakunta, Hyderabad - 500044.
59. Dintyala Uday Sekhar S/o D.Venkateswara Rao, age 33 years, Occ:Employee, R/o H.No.700, Sriniketan Colony, Banjara Hills, Road No.3, Hyderabad - 500 034.
60. Smt.Balantrapu Vijaya Lakshmi W/o Kasibhatla Rama Krishna age 57 years, Occ: Housewife, R/o H.No.5-4-75, Kamalanagar, Vanasthalipuram, Hayatnagar, Rangareddy District - 500 010.
62. Kasuba Rama Krishna Jithendra S/o K.S.R.Prasad, age 31 years, Occ: Software Engineer, R/o Plot Nos.37 & 39, Flat No.304, Sri Sai Nivas Apartment, Rajiv Nagar, Motinagar, Hyderabad.
63. Bhimavarapu Satya Murthy S/o Bhimavarapu Venkata Sesha Giri Rao, age 39 years, Occ: Accountant Private, R/o Plot No.33, Navodaya Colony, Mehadipatnam, Hyderabad - 28.
64. Tummalapalli Naga Srinivasa Rao S/o Late T.Koteswara Rao, age 45 years, Occ:Business, R/o H.No.12-11-176, Brahman Basti, Seethafalmandi, Secunderabad.
65. Tata Durga Prasad S/o T.S.S.Narayana, age 31 years, Occ: Employee, R/o H.No.1-1O-45, Temple Alwal, Alwal, Sec-bad - 10.
66. Smt.K.Prameela W/o K.V.G.Narasi Babu, age 39 years, Occ: Private Employee, R/o H.No.16-11-310/9/3/2, Saleemnagar Colony, Near MCH Park, Malakpet, Hyderaad-36.
67. Smt.Medipally Sunitha W/o Medipally Shyam Sunder Sharma, age 47 years, Occ: Housewife, R/o H.No.12-11-1415, Dvyasree Residency, Flat No.302, Boudhanagar, Warasiguda, Secunderabad
68. Smt.Manepalli S.Gyatri W/o S.V.E.Shankar Swamy Nandan, age 32 years, Occ: Civil Engineer, R/o H.No.7-1-619/A/42/I, Plot NoAO, Gayatri Nagar, Hyderabad.
69. Smt.Velamuri Lalitha W/o Velamuri Seetha Rama Sastry, age 43 yrs, Occ: House wife, R/o H.No.2-2-1425/68, New Nallakunta, Hyd'bad.
70. Smt.Gondyala Jayasri W/o G.Naga Raju, age 32 years, Occ: House wife, R/o Quarter No.6, Block No.3, S.I Quarters, SAR CPL, Amberpet, Hyderabad - 500 013.
71 Josyula Sasikrishna S/o Sundara Rao, age 40 years, Occ: Pvt. Employee, R/o H.No.12-27, Sai Homes, Nadargul, Saroornagar, Maridal, Rangareddy District.
72. Budi Bhaskar Bhatt S/o Prabhakar Bhatt, age 37 years, Occ: Pvt. Employee, R/o H.No.16-11-16-6-1, Sreepuram Colony, Malakpet, Hyderabad - A.P.
73. Valluri Madhusudana Rao S/o Valluri Sree Ramulu, age 59 years, Occ: Govt Emloyee, R/o H.No.2-2-11337/7, Renuka Nivas, New Nallakunta, Hyderabad - 500 044.
74. Prasanna M.S. S/o M.R. Sidhanti, age 36 years, Occ: Business R/o H.No. 8-1-239, Shivaji Nagar, Secunderabad A.P. 500003.
75. Smt.Kappagantula Kamkshi W/o V.Krishna Prasad, age 56 yrs, Occ: Central Govt, Employee, R/o Flat No.302, III Floor, 10-5-6, North Block, My Home Glory Apartments, Masab tank, Hyd-500 028.
76. Smt.Nanduri Venkata Satya Vani Subba Lakshmi W/o N.Shyamsunder, age 42 years, Occ: Govt. Teacher, R/o H.No.12-1O-665, Street No.1, Indiranagar Colony, Warasiguda, Secunderabad - 500 061.
77. Smt.Apparaju Rajani W/o A.Nagabhushan Rao, age 51 years, Occ: House wife, R/o H.No.2-3-18/52, Plot No.lOl, Tulasi Nagar, Golnaka, Hyderabad - 500013.
78. Smt.Vempalle Sree Latha W/o R.Sreenath, age 29 years, Occ: Soft Ware Engineer, R/o H.No.12-2-460-23, Jeevan Kalyan Nagar, Opp: Reliance Fresh Mehadjpatnam, Hyderabad
79. Smt.Damagatla Padmavathi W/o Venkateswarlu, age 71 years, Occ: House wife, R/o H.No.16-2-738/4/12, Asmangadh, Malakpet, Hyderabad - 500 036.
80. Eturu Prasad Rao S/o Krishna Murthy, age 59 years, Occ: A.P.S.W.C.Secretary, R/o H.No. 3-14-128, Shailajapuri Colony, Mansoorabad, L.B. Nagar, Hyderabad.
81. Smt.Rapthadu Bharathi W/o R.Ram Prasad Rao, age 61 years, Occ: House wife, R/o H.No.12-2-460-23, Jeevan Kalyan Nagar, Opp: Reliance Fresh Mehadipatnam, Hyderabad _ 500 028.
82. Smt.Apparaju Sravani W/o R.Sriharsha,age 29 years, Occ: Software Engineer, R/o H.No.2-3-18/52, Tulasinagar, Golnaka, Hyd'bad-013.
83. Smt.Kamala M.Sidhanthi W/o Sri Madhusudan R.Sidhanthi, age 62 years, Occ: House wife, R/o H.No.8-1-239, Shivaji Nagar, Secunderabad - 500003.
84. Smt.Padmaja Girish Ahankari W/o Sri Girish Ahankari, age 33 yrs, Occ: House wife, R/o H.No.8-1-239, Shivaji Nagar, Sec-bad-003.
85. M.Sree Krishna Murthy S/o Late Lakshmi Narayana, age 58 years, Occ: Retd. Bank Officer, Clo Smt.K.Prameela W/o K.V.O.Narasi Babu, age 39 years, Occ: Private Employee, R/ H.No.16-11-310/9/3/2 and 7-100180, Venkataraya Nagar Colony, Nizampet, Rangareddy District - 500 090.

Take notice that the above O.S. No. 682 of 2022 filed for partition and separate possession of the 1/5th share of the plaintiff out of the suit schedule properties situated at Chegur village, Nandigama Mandal (old Kothur Mandal) Ranga Reddy Dist. (old Mahboob Nagar Dist.) on the file of the IV Addl. Dist. Judge, Ranga Reddy Dist. at L.B. Nagar, the above suit is posted on **13-10-2023**, for your appearance in person or through advocate, failing which the case will be decided in your absence.

BY ORDER OF THE COURT
Mohd. Mazhar Ali, Advocate.
H.No.12-2-800/50, Dilshad Nagar Colony, Colony, Rethi Bowli, Hyd-28. Ph: 9246375870.
Counsel for Plaintiff.

కెప్టెన్ జె.రామారావు మృతికి పలువురు సంతాపం

నవతెలంగాణ-అంబర్ పేట



భారత నౌకాదళ విశ్రాంత అధికారి కెప్టెన్ జె.రామారావు మృతి పట్ల ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్ చైర్మన్ ప్రొఫెసర్ వేదకుమార్ మణికొండ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన నౌకాదళంలో పనిచేసిన కాలంలో విశిష్ట సేవా పతకం (వి.ఎస్.ఎం) పొంది కెప్టెన్ హెూదాలో పదవీ విరమణ చేశారు. పదవీ విరమణ తరువాత, సుస్థిర అభివృద్ధి మరియు వనరుల పరిరక్షణ యొక్క ప్రచారాన్ని హైలైట్ చేసే సామాజిక మరియు కమ్యూనిటీ కార్యకలాపాలలో నిమగ్నమయ్యారు. ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ వ్యవస్థాపకుల్లో ఒకరైన ఆయన మూడేళ్ల పాటు చైర్మన్ గా పనిచేశారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

12

హైదరాబాద్

బుధవారం | సెప్టెంబర్ 20, 2023 | www.navatelangana.com

పండుగల నేపథ్యంలో పోలీసుల ఈ ఫ్లాంగ్ మార్చ్

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



గణేష్ ఉత్సవం, మిలాద్-ఉన్-నబీ పండుగల నేపథ్యంలో మంగళవారం ఈస్ట్ జోన్ డిసిపి ఆధ్వర్యంలోఆర్ ఏఎఫ్ బలగాలతో కలిసి ఈ ఫ్లాంగ్ మార్చ్ నిర్వహించారు. మంగళవారం అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ నుంచి గౌలిగూడ చమన్ ,గురుద్వార్, పుత్లిబౌలి , 94 గల్లి, సుల్తాన్ బజార్ మెట్రో స్టేషన్ ఆంధ్ర బ్యాంకు వరకు ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి సునీల్ దత్ ఐపీఎస్, అడిషనల్ డీసీపీ పృథ్వీధరావు, సుల్తాన్ బజార్ ఏసిపి బాల గంగిరెడ్డి, కాచిగూడ ఏసిపి శ్రీనివాస్, ఓయూ ఏసీపీ సైదయ్య చిక్కడపల్లి ఏసిపి జైపాల్ రెడ్డి , సుల్తాన్ బజార్ ఇన్ స్పెక్టర్ కే ముత్తు, అఫ్జల్ గంజ్ ఇన్ స్పెక్టర్ నారాయణగూడ ఇన్ స్పెక్టర్, ఎస్ఐ లు,150 ఆర్ ఎఫ్ బలగాలతో ఈ ఫ్లాగ్ మార్చి నిర్వహించారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ కృషి చేయాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం

నవతెలంగాణ-హిమాయత్ నగర్



పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ కృషి చేయాలని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్య దర్శి బి.వెంకటేశం పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నేర్లకంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఎన్.సత్యనారాయణరెడ్డి భవన్ ముందు మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బి.వెంకటేశం మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజించమని పూర్వీకులు చెబితే నేడు ప్లాస్టర్ ఆఫ్ పారిస్, సీసం లాంటి ప్రమాదకరంగా చేసిన విగ్రహాలను నీటికుంటలో వేసి కలుషితం చేయడం ద్వారా తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.సహజ సిద్ధంగా తయారయ్యే మట్టి ప్రతిమలను వాడాలని, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఆయన సూచించారు. సుమారు 600 వందలకు పైగా విగ్రహాలు పంచినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు షబ్బీర్, కళ్యాణ్, ఏఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.చైతన్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కోటా లేకుండా మహిళా బిల్లును ఆమోదించం



- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ

నవతెలంగాణ-ముషీరాబాద్

పార్లమెంట్లో ప్రవేశపెట్టున్న మహిళా రిజరేషను బిల్లులో బీసీ వాటా, కోటా లేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఆమోదించమని రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు ర్యాలీలు చేపడుతామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే మహిళా బిల్లుకులో బీసీ మహిళా కోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ విద్యానగర్‌లో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎర్ర సత్యనారాయణ మాట్లాడుతూ 73 సంవత్సరాల క్రితం ఎస్సీ,ఎస్టీ,బీసీలతో రిజర్వేషన్‌ల రాజ్యాంగం అవకాశం ఇస్తే అప్పుడు కూడా బీసీ రిజర్వేషన్లు తొక్కి పెట్టారన్నారు. ఎన్నికల ముంగిట్లో బీసీల చైతన్య అని తక్కువ అంచనా వేసి తీసుకున్న నిర్ణయంపై యావత్ బీసీ ప్రపంచం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తుందన్నారు. బీసీలను అణగదొక్కడంలో బీజేపీ, కాంగ్రెస్ తో సహా మద్దతు ప్రకటిస్తున్న అన్ని అగ్రకులాల పార్టీల వైఖరి ఒకటేనని స్పష్టమైందని అన్నారు. రాజ్యాగ సమసమాజ లక్ష్యాన్ని తొక్కిపెట్టి కొత్త పార్లమెంటు తీసుకొన్న చెత్త నిర్ణయమిదని ఆయన తెలిపాడు. చట్ట సభల్లో ఇప్పటికే వీరి ప్రాతినిధ్యం శూన్యం అయితే, రాబోయే ఈ నిర్ణయంతో బీసీ మహిళల ప్రాధాన్యత పూర్తి స్థాయిలో అడుగంటుందన్నారు. ఈ నిర్ణయంపై 21నజంతర్ మంతర్ వద్ద భారీ స్థాయిలో ఆందోళన నిర్వహి స్తూ ఉద్యమాన్ని విస్తృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసనల్లో వేముల రామక్రిష్ణ, నర్సింహా గౌడ్, రాందేవ్ పల్లెల , నీలం వెంకటేష్ మహిళా విద్యార్థినీ సంఘాలు పాల్గొన్నాయి.

70 కోట్ల మంది బీసీలను మోసం చేసిన ప్రధాని మోడీ

- బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలి
- బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలి
- 27 పార్టీలు మహిళా బిల్లును వ్యతిరేకించాలి
- నేడు నిరసన, ఆందోళన కార్యక్రమాలు
- జాజుల శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గతంలో అగ్రవర్ణాలకు చెందిన ప్రధానులు చేయలేని మోసం నేడు బీసీ ప్రధాని అయిన నరేంద్రమోడీ దేశంలోని 70 కోట్ల మంది బీసీలను మోసం చేశారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. మంగళ వారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు ప్రాతినిధ్యం లేని మహిళా బిల్లును తాము తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు.బీసీ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లు ప్రధానంగా బడుగు బలహీన, అణగా రిన వర్గాల మహిళల కోసం మహిళా బిల్లును తీసుకురావాలని, కానీ మహిళా బిల్లు పేరుతో పటేళ్ల పోయి పటేలమ్మలు, రెడ్డిలు పోయి రెడ్డమ్మలు, దొరసానిలు వస్తారని విమర్శించారు.ఈ మహిళా బిల్లుతో భవిష్యత్తులో అసెంబ్లీ స్థానం బీసీ మహిళలకు దక్కే అవకాశం లేదని, బీసీలను చట్ట సభలకు అంటరానితనంగా చేశారని మండిపడ్డారు. పార్లమెంట్ లో ప్రవేశపెట్టే మహిళా బిల్లు దేని కోసం, ఎవరి కోసం, ఏ మహిళలకు అని ఆయన ప్రశ్నించారు. జనాభా దమాషా ప్రకారం 62 శాతం ఉన్న బీసీలకు 62 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బీసీలకు ప్రాతినిధ్యం లేని మహిళా బిల్లును 27 రాజకీయ పార్టీలు వ్యతిరేకిం చాలని డిమాండ్ చేశారు.బీసీ పార్లమెంట్ సభ్యులు బీసీల డిమాండ్లపై సమావేశాల్లో నిలదీయాలని లేకపోతే బీసీ మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తామని హెచ్చరి ంచారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు శ్యామ్ కురుమ, విక్రమ్ గౌడ్, కుందారపు గణేశాచారి, గొడుగు మహేష్, గూడూరు భాస్కర్, జాజుల లింగం గౌడ్, ఈడిగ శ్రీనివాస్, సింగం నాగేష్, నరసింహ నాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



గణేష్ ఉత్సవాలు సందర్భంగా కాచిగూడలోని బజరంగ్ సేన రాష్ట్ర కార్యాల యంలో రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరావు ఆధ్వర్యంలో బజరంగ్ సేన తెలంగాణ టీమ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలు ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరు జరుపుకోవాలని దీనికి ప్రతి ఒక్కరు సహకరిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా, లక్ష్మణ్, నరేష్, శంకర్, బబ్లి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్ పేట

గ్యారంటీ పథకాలను వివరిస్తూ పాదయాత్ర

- మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంటు పరిశీలకురాలు దీపా దాస్ మున్షి

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



ప్రజలకు కాంగ్రెస్ గ్యారంటీ కార్డు పథకాలను అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ. హైదరాబాద్ పార్లమెంట్ పరిశీలకురాలు దీపాదాస్‌మున్షి అన్నారు. మంగళ వారం గన్ ఫౌండ్రీ డివిజన్‌లో హనుమాన్ టెక్డి ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సి కె మూర్తి ఆధ్వర్యంలో ఆమె పాదయాత్ర చేస్తూ కాంగ్రెస్ గ్యారెంటీ కార్డు కరపత్రాలను ప్రతి ఇంటికి అందిస్తూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల 2500, వంటగ్యాస్ సిలిండర్‌కు 500, రైతు భరోసా ద్వారా ప్రతి ఏటా 15 వేలు, ఎరువులకు వ్యవసాయకూలీలకు 12 వేలు, గృహజ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలానికి5లక్షలు, తదితర గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి,గోషామహల్ నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీకే మూర్తి, చంద్రమోహన్, సంజయ్ కుమార్ యాదవ్, శ్రీధర్ గౌడ్, కన్నయ్య లాల్, బండ అశోక్ కు మార్, మమ్మద్ రషీద్, జహంగీర్, నాయకులు పాల్గొన్నారు.

మా సమస్యలను పరిష్కరించండి

- రాజశేఖర్‌రెడ్డి ఎదుట తమ సమస్యలను తెలిపిన డ్రైవర్లు

నవతెలంగాణ-కంటోన్మెంట్



తమ సమస్యలను పరిష్కరించాలని పలువరు డ్రైవర్లు మల్కాజిగిరి బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాజశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. మంగళవారం బోయినపల్లి క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌కేవీ టాక్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అత్తిమోని నగేష్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 33జిల్లాల దళిత టాక్సీ డ్రైవర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా డ్రైవర్లు మాట్లాడుతూ కొన్ని బ్యాంకులు అధిక వడ్డీ వేసి ఇబ్బందులు పాలు చేస్తున్నారని, కరోనా సమయంలో ఈఎంఐ కట్టకపో వడం వల్ల వారికి బ్యాంకు వారు వడ్డీల పై వడ్డీ వేశారని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న దళిత బంధు పథకం అందట్లేదని డ్రైవర్లు తమ ఆవేదనను రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ టాక్సీ డ్రైవర్ల సమస్యలు పరిష్కరిస్తామని, అర్హత ఉన్న డ్రైవర్లకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, టాక్సీ డ్రైవర్ కుటుంబలకు 5లక్షల ప్రమాద బీమాతో పాటు, నిరుపేద డ్రైవర్ కుటుంబాలకు కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందించేందుకుచర్యలు చేపడతామని, బ్యాంక్ లోన్ సమస్యను ప్రభుత్వం రాష్ట్ర ఐటీ పరిశ్ర మలు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్లి డ్రైవర్లకు న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీ యూ టాక్సీ సెక్టార్ రాష్ట్ర అధ్యక్షులు అత్తినమోని నాగేష్ కుమార్, ఉపాధ్యక్షులు మహమ్మద్ ఫాహిముద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి, ఆర్గనైజర్ సెక్రెటరీ గాజులపాటి నరేష్‌తో పాటు గుని నాగరాజు, చిన్నా, ఉపేంద్ర, రఘు ప్రసాద్, కమిటీ మిత్రులు పాల్గొన్నారు.

గ్రాండ్ పేరెంట్స్ డే



నవతెలంగాణ-అంబర్‌పేట

కొండపూర్‌లోని వెస్టిఫీల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో గ్రాండ్‌పేరెంట్స్ డే ఉత్సవాన్ని మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులు, గ్రాండ్ పేరేంట్స్ ఈ కార్యక్ర మంలో సందడి చేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ మంజుల జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా, చిన్నారుల ఆట పాటలతో కార్యక్రమం సందడిగా సాగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ ప్రభుత్వాన్ని ఓడించండి



- సీడబ్ల్యూసీ సభ్యురాలు, మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్

నవతెలంగాణ- బేగంపేట్

ప్రజల సంక్షేమం కోసమే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ఇచ్చిందని సిడబ్ల్యూసి సభ్యురాలు, మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్ అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారెంటీలను తప్పనిసరిగా అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చారు. దోపిడి ప్రభుత్వంను గద్దె దించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సనత్ నగర్ నియోజకవర్గం లోని బన్సీలాల్ పేట డివిజన్లో సోమవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీలను ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మీనాక్షి నటరాజ్యం మాట్లాడుతూ అవినీతి పాలనకు అంతం అందించాలంటే కాంగ్రెస్కు ఓటు వేయాలని సూచించారు. కర్ణాటక లాగే తెలంగాణలోనూ కాంగ్రెస్ విజయం తథ్యమని చెప్పారు. డాక్టర్ కోట నిలిమ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చి న హామీలను కచ్చితంగా అమలు చేసి తీరుతుందని భరోసా ఇచ్చారు. మహిళా శక్తి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం, చేయూతతో పాటు ఇంకా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజయవర్ధన్ నాయుడు, సంతోష్, వినయ్ రెడ్డి, రవీందర్ గౌడ్, ఆదిత్య, చిరంజీవి, రమేష్, విజయ్, ఇబ్రహీం పటేల్ తదితరులు పాల్గొన్నారు.

చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మక నిర్ణయం

- బీజేపీ మహంకాళి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు డాక్టర్ కొలను పద్మజ

నవతెలంగాణ-ముషీరాబాద్



మహిళలకు చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్ర కేబినెట్ ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణ యమని బీజేపీ మహంకాళి జిల్లా మహిళా మోర్చా ఉపా ధ్యక్షురాలు డాక్టర్ కొలను పద్మజ అన్నారు. గాంధీ నగర్‌లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బీజేపీ పార్టీ కమిటీల్లో ను 33శాతం రిజర్వేషన్‌ను అమలు చేసి బీజేపీ తన చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. ఆర్థిక, విదేశీ వ్యవ హారాల, రక్షణ లాంటి కీలక శాఖలను సైతం మహిళలకు కేటాయించిందని తెలిపారు. భారత దేశ మహిళల తరు పున, ముఖ్యంగా రాష్ట్ర మహిళల తరుపున నరేంద్ర మోడీకి, కేంద్ర మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్ల మెంట్ ఉభయ సభల్లో కూడా మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

- అన్ని పండుగలకు ప్రభుత్వం సమా ప్రాధాన్యత ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట



అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కాచిగూడ డివిజన్ పరిధిలోని లింగంపల్లి చౌరస్తాలో రాఘవేంద్ర ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ వేడుకలకు ప్రత్యేకంగా హాజరై పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని పండుగలకు సమానంగా నిర్వహి స్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దిడ్డిరాంబాబు, సీని యర్ నాయకులు డాక్టర్ శిరీష యాదవ్, డాక్టర్ ఓం ప్రకాష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఎర్ర భీష్మ దేవ్, బాబు, జగ్గు యాదవ్, ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, మన్నె శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

మహిళా బిల్లులో ఉప కోటా ఉండాలి

- బీసీ మహిళ రిజర్వేషన్ కల్పించాలి
- తెలంగాణ బీసీ జాగృతి డిమాండ్ కే.పీ.మురళీకృష్ణ

నవతెలంగాణ-అంబర్‌పేట



మహిళా బిల్లును కేంద్రం ఆమోదించడం హర్షించదగ్గ విషయం, కానీ మహిళా బిల్లులో ఉపకోట బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌తో ఉప కోట కల్పించాలని వివిధ రాజకీయ పార్టీ లకు డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులు బీసీ ఎస్టీ ఎస్సీ మహిళలకు మహిళా బిల్లు 33 శాతంలో బడుగు బలహీన వర్గాల మహిళలకు చట్టసభల్లో ప్రాధాన్యత కేవలం రిజర్వేషన్ ద్వారానే బడుగు బలహీన వర్గాలకు చట్ట సభల్లో అవకాశం వస్తుందని, లేని పక్షాన అగ్రవర్ణ మహిళలకు మాత్రమే అవ కాశం వస్తూ చట్ట సభల్లో వారి ప్రాధాన్యత పెరుగుతూ ఈ మహిళా బిల్లు తోడ్పడుతుం దన్నారు. అందువల్ల ఎస్సీ ఎస్టీ బీసీ మహి ళలకు రిజర్వేషన్‌తో అవకాశం కల్పించాలని తెలం గాణ బీసీ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కేపీ మురళీకృష్ణ తెలిపారు. లేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు రాస్తా రోకోలు చేస్తా మని అన్ని రాజకీయ పార్టీలను హెచ్చరిస్తున్నాయన్నారు.

బీసీ సంక్షేమానికి రూ. 10వేల కోట్లు కేటాయించాలి



- తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లాపు దుర్గారావు

నవతెలంగాణ - ముషీరాబాద్

రాష్ట్ర బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి 10వేల కోట్లు కేటాయించాలి అని తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లాపు దుర్గారావు డిమాండ్ చేశారు. తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ప్రధాన కార్యదర్శి కీర్తి యుగేందర్ ఆధ్వ ర్యంలో ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద మంగళవారం బీసీ రాజకీయ చైతన్య దీక్ష నిర్వహించారు. ఈ దీక్షకు బెల్లపు దుర్గారావు హాజరై మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు తక్షణమే రుణాలు విడుదల చేయాలని, బీసీ కమిషన్‌లో ఎబిసిడి లుగా గౌరవ సభ్యులను నియామకం జరిపి స్వయం ప్రతిపత్తి కల్పించాలన్నారు. బీసీ కమిషన్ కు ప్రభుత్వంచే చట్టబద్ధ నిర్ణయాధికారాలు కల్పించాలి అని డిమాండ్ చేశారు. బీసీ కులగనన చేపట్టాలని కోరారు.ఎంబీసీ కార్పోరేషన్ కు చైర్మన్ ను నియమించాలన్నారు.ఈ దీక్షలో అధికార ప్రతినిధి భాస్కర్, పూర్ణచందర్ రాజు ,వసంత రాయలు, రాజు పసుపులేటి కర్ణాకర్ కందూరు వెంకటరాముడు అహ్మద్ హుస్సేన్, సంఘ వీరప్ప, పూస సత్యం, మంగిళ్ళపల్లి శంకర్, రానా నగేష్ సింగ్, షేక్ సయ్యద్ బాషా, తదితరులు పాల్గొన్నారు

అర్హులైన వాళ్లందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి

నవతెలంగాణ కంటోన్మెంట్



మోండా డివిజన్ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ లు కల్పించాలని కోరుతూ మంగళవారం డివిజన్ కార్పొరేటర్ కొంతమ దీపిక అధికారులను రెవిన్యూ అధికారులను కలిశారు రెవెన్యూ అధికారి రవికుమార్, తహసీల్దార్‌ాండు నాయక్‌ను కలిశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వారందరికీ రెం డవ దశలో డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని కోరారు. అనంతరం పలు సమ స్యలను కూడా వారి దృష్టికి ఆమె తీసుకెళ్లినట్లు తెలిపారు. దీపికతో పాటు సీనియర్ నాయకుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్తిగా అవినీతిమయమైన సీఎం కేసీఆర్ ప్రభుత్వం



- సీడబ్ల్యూసీ సభ్యురాలు, షాలాపూర్ ఎమ్మెల్యే ప్రణితి షిండే

నవతెలంగాణ - ముషీరాబాద్

కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయమైందని, మంత్రులు కేవలం డబ్బు సంపాదన కోసమే ఉన్నారని, పదవులను దుర్వినియోగం చేస్తున్నారని సిడబ్ల్యూసి సభ్యురాలు, మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రసిడెంట్, షాలాపూర్ ఎమ్మెల్యే ప్రణతి షిండే విమర్శంచారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్వర్‌రావు ఆధ్వర్యంలో అడిక్‌మెట్ డివిజన్ టీఆర్టీ క్వాటర్స్ లో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడబ్ల్యూసీ సభ్యురాలు, మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రసిడెంట్, షాలాపూర్ ఎమ్మెల్యే ప్రణీతి షిండే హాజరై రోడ్డు పక్కల ఉన్న చిరు వ్యాపారులను, ఇళ్లలోని మహిళలను కలిసి కరపత్రాలను అందచేశారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోతున్న ఆరు గ్యారంటి కార్డుల గురించి ఆమె ప్రజలకు వివరించి చెప్పారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆమె మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి నియోజకవర్గానికి ఒక్కో సిడబ్ల్యుసి సభ్యులం వచ్చామని, కాంగ్రెస్ పార్టీ తెస్తున్న ఆరు గ్యారంటి కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు తెలిపారు రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా అదే జరగబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిఎన్.కేశవ్, అంజిరెడ్డి, తేజ గౌడ్, టిల్లు, సమద్, దినేష్, చారి, రమేష్, కరీం, ఇబ్రహీం, అంజయ్య గౌడ్, ఆంటోని, నర్సింహా, సుదాకర్ తదితరులున్నారు.

'అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీనే

- మహారాష్ట్ర టీపీసీసీ అధ్యక్షురాలు వర్ష గైక్వాడ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



రానున్న ఎన్నికల్లో రాష్ట్రాలతో పాటు దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుం దని ముంబాయి ఎమ్మెల్యే, మహారాష్ట్ర టీపీసీసీ అధ్యక్షురాలు వర్ష గైక్వాడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఇటీవల కాంగ్రెస్ పార్టీ చీఫ్ రాహుల్ గాంధీ ప్రకటించిన గ్యారెంటీ కార్డుతో మంగళవారం నగరంలో మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సమీర్ కుర్బీ నేతృ త్వంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు మిట్టకంటి వినోద్‌రెడ్డి, డీసీసీ ప్రెసిడెంట్ రోహిణిరెడ్డిలతో కలిసి పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ గ్యారెంటీ కార్డుల వెనక సంతకాలు చేసి పంపిణీ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనంతరం తమకుఈకార్డును చూపించి ఆరు పథకాలను అందుకోవాలని సూచించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్, ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దానం నాగేందర్ ఓడిపోవాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవాలని ఆమె కోరారు.

సర్వర్ డౌన్‌తో రోగులకు ఇబ్బందులు

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



కోఠి ఈఎన్‌టి ఆస్పత్రికి నగరంలోని చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున రోగులు వైద్యం చికిత్స కోసం వస్తుంటారు. ఈ క్రమంలో పేరు నమో దు ప్రక్రి యలో సైట్ లో సర్వర్‌డౌన్ కారణంగా రోగులు తీవ్ర ఇబ్బందులు పడినట్లు ఆస్పత్రిలో చికిత్స కోసం వచ్చిన రోగులు తెలిపారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన ఆస్పత్రి సూపరి ంటెండెంట్ డాక్టర్ శంకర్ ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరించారు.

బీఆర్ఎస్ నాయకులు భాస్కర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-ముషీరాబాద్



ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు భాస్కర్ నేత చెరుకు ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు ముఠా జైసింహా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ కొండా శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకుల అరుణ్, బి.శ్రీనివాస్, గౌరీ శంకర దేవాలయం చైర్మన్ పులిగిల్ల శ్రీధర్ చారి, ముషీరాబాద్ మహంకాళి దేవాలయం చైర్మన్ ఎయిర్‌టెల్ రాజు, నాయకులు అజయ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



చుండ్రు సమస్యకు...

ఈ రోజుల్లో పది మందిలో ఆరుగురు ఎదుర్కొనే సమస్య చుండ్రు... ఇందుకు ప్రధాన కారణం జుట్టుకు సరైన పోషణ లేకపోవడం.. నూనె సరిగా అప్లై చేయకపోవడం వల్ల మాడుపై ఎండినట్లు అయి ఫంగస్ ఏర్పడుతుంది. దీంతో చుండ్రు మస్యలు మొదలవుతాయి. దీనికి కొన్ని చిట్కాలు క్రమం తప్పకుండా పాటిస్తే సమస్యను పరిష్కరించుకోవచ్చు. అవేంటంటే...

- నాలుగు చెంచాల హెన్నా పౌడర్, నిమ్మకాయ ఒకటి, పెరుగు తీసుకోవాలి. హెన్నా పౌడర్‌లో పెరుగు, నిమ్మరసం వేసి ఉండలు లేకుండా కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు అప్లై చేసుకోవాలి. అరగంట తర్వాత షాంపూతో తలస్నానం చేయాలి. తల పూర్తిగా ఆరిన.. తర్వాత కండిషనర్ రాసుకోవాలి. నిమ్మరసం వల్ల ఈ ప్యాక్ వేసుకొన్నప్పుడు కాస్త మంట పెట్టే అవకాశం ఉంది. అయినప్పటికీ చుండ్రు సమస్యకు ఇది చక్కటి పరిష్కారం.
- హెన్నా పౌడర్ నాలుగు చెంచాలు, కుంకుడుకాయల పొడి రెండు చెంచాలు, పెరుగు రెండు చెంచాలు తీసుకోవాలి. ఓ గిన్నెలో హెన్నా పౌడర్, కుంకుడు కాయల పొడి కలిపి మిశ్రమంగా చేయాలి. దీనిలో పెరుగు కూడా వేసి బాగా కలపాలి. ఈ ప్యాక్ తలకు అప్లై చేసి అరగంట తర్వాత మైల్డ్ షాంపూతో తలస్నానం చేయాలి. ఈ ప్యాక్ వారానికోసారి అప్లై చేసుకుంటే చుండ్రు తగ్గిపోతుంది. ఈ ప్యాక్‌లో ఉపయోగించిన కుంకుడు కాయలు.. మాడును మొత్తం శుభ్రం చేసి చుండ్రు రావడానికి కారణమైన ఫంగస్‌ను నాశనం చేస్తుంది.
- హెన్నా నాలుగు చెంచాలు, నిమ్మరసం చెంచా, ఆలివ్ నూనె చెంచా, వైట్ వెనిగర్ చెంచా, మెంతుల పొడి చెంచా, పెరుగు రెండు చెంచాలు తీసుకోవాలి. శుభ్రమైన గిన్నెలో అన్నీ వేసి ఉండలు కట్టకుండా బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని 12 గంటల పాటు పక్కన పెట్టి ఉంచేయాలి. దీనిని రాత్రి సమయంలో నానబెట్టుకొని ఉదయం ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుంది. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి రెండు నుంచి మూడు గంటల తర్వాత మైల్డ్ షాంపూతో తలస్నానం చేయాలి. డ్రై హెయిర్ కలిగిన వాళ్ళు తలస్నానం తర్వాత కండిషనర్ రాసుకోవాల్సి ఉంటుంది. వారానికి ఒకసారి ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల చుండ్రు సమస్య తగ్గుముఖం పడుతుంది.
- హెన్నా మూడు చెంచాలు, ఆలివ్ నూనె చెంచా, ఎగ్ వైట్ రెండు చెంచాలు, నీరు తీసుకోవాలి. ఓ గిన్నెలో హెన్నా, ఆలివ్ నూనె, ఎగ్ వైట్ వేసి తగినంత నీరు పోసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు అప్లై చేసి అరగంట నుంచి 45 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత మైల్డ్ షాంపూతో తలస్నానం చేయాలి. వారానికోసారి ఈ హెయిర్ ప్యాక్ వేసుకోవడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది. పైగా కోడిగుడ్డులో ఉండే ప్రొటీన్ వల్ల జుట్టు బలంగా తయారవుతుంది.

సవాళ్ళను ధైర్యంగా స్వీకరిస్తేనే...

ఏ తల్లైనా మొదటగా కోరుకునేది ఏమిటి? తన పిల్లలకు ఆరోగ్యకరమైన, శుచి, రుచికరమైన ఆహారం అందించాలనే కదా! కానీ నేటి బిజీ జీవితం వల్ల ఇంటా, బయటా పనులతో క్షణం తీరిక ఉండడం లేదు. చాలా మంది ఇంట్లో వండే ఓపిక లేక కృత్రిమ రంగులు, రసాయనాలతో కూడిన ప్యాకేజ్డ్ ఫుడ్‌లను ఆశ్రయిస్తున్నారు. లేదంటే హోటల్ ఫుడ్‌తోనో, పూట భోజనంతో గడిపేస్తున్నారు. రుచి, శుచి లేని ఆ ఆహారం వల్ల సంపాదనలో సగం ఆసుపత్రి బిల్లులకు సమర్పిస్తున్నారు. అందుకే అన్నీ కల్తీమయమైన ఈ రోజుల్లో రసాయనాలు కలపని రుచికరమైన పోషకాహారాన్ని అందించే వ్యాపారం ప్రారంభించారు శిల్పిసింగ్. అసలు ఈ ఆలోచన ఆమెకు ఎలా వచ్చిందో తెలుసుకుందాం...



జంక్ ఫుడ్‌తో కలుగును జబ్బులు.. అధిక కొవ్వు అనారోగ్య హేతువు! గింజ పైపొరలో పోషకాలు.. శరీరపుష్టికి నెలవులు చిరుధాన్యాలు.. మానవులకు ఆయురారోగ్య ములనిచ్చు వరములు.. శరీరపుష్టిని కలిగించు తృణధాన్యాలు... తాతముత్తాతల కాలం నాటివని.. తృణప్రాయమని తృణీకరించకుమా తృణ ధాన్యాలు.. ఆరోగ్యభాగ్యమునకవే మేటి నిలువలు... అని చాటిచెప్పేలా 2019లో మొదలుపెట్టిన తన వ్యాపార విస్తరణలో మైలురాళ్లను దాటుతూ, సానుకూల దృక్పథంతో లక్ష్యాన్ని చేరే ప్రయత్నం నిరంతరం చేస్తూనే ఉన్నారు శిల్పి సింగ్.

చదివిన చదువుకు సార్థకత

ఉత్తరప్రదేశ్‌లో జన్మించి ఐ. ఐ. టి.రూర్కీలో బి.టెక్, లోవా స్టేట్ యూనివర్సిటీలో ఎం.ఎస్ పూర్తి చేసిన ఈ ఉన్నత విద్యావంతురాలు హైద్రాబాద్ ఐఎస్‌బిలో ఎం.బి.ఎ. కూడా చేసారు. పద్నాలుగేండ్ల పాటు వివిధ కంపెనీలకు వృత్తిపరంగా తన సేవలనం దించారు. తన చదువుకు సార్థకత చేకూరేలా ఆరోగ్యానికి రుచికరమైన పోషకాహారం అని అర్థం వచ్చేలా FittR Bitesను ప్రారంభించారు.

మధుమేహులకు సైతం


చిరుధాన్యాలంటే వంటకు ఎక్కువ సమయం పడుతుంది, రుచిగా ఉండవు వంటి అపోహలు కరోనా తర్వాత ప్రజల్లో తొలగిపోయాయి. అందరికీ వీటి పట్ల పెరిగిన మక్కువ, ఆరోగ్య స్పృహను ఆమె గమనించారు. ఏడాదిన్నరపాటు వీటిపై పరిశోధన చేశారు. అన్ని వయసుల వారికీ ఆరోగ్యాన్నిచ్చే ఉత్పత్తులపై దృష్టి పెట్టారు. ఏ కృత్రిమ రసాయనాలను, రంగులను వాడకుండా సహజంగా లభించే చిరుధాన్యాలతో తిండి పదార్థాల ఉత్పత్తి ప్రారంభించారు. వాటిలో గోధుమపిండి, బెల్లం, పల్లీలు మొదలైనవి కలిపి చేసే మిల్లెట్ కిచిడీ, దోసె, ఓట్స్ ఇడ్లీ, జొన్న ఉప్మా, నూడుల్స్, రెడీ టు మిక్స్‌లు, చిక్కీలు, కుకీస్ వంటివి ఎన్నో వున్నాయి. అంతేకాక రోగనిరోధకశక్తిని పెంచే పానీయాలు, సత్తు మిక్స్‌లు కూడా ఉన్నాయి. ప్రస్తుతం హైద్రాబాద్, విజయవాడ, వైజాగ్, తిరుపతి నగరాల్లో 400 పైగా స్టోర్స్‌లో ఇవి అందుబాటులో ఉన్నాయి.

నిపుణుల పర్యవేక్షణలో

తయారీలో పరిశుభ్రత, నాణ్యత పాటిస్తూ సుమారు ఆరునెలల పాటు నిల్వ ఉండే పోషకాహార పదార్థాలను శిల్పిసింగ్ ఉత్పత్తి చేయిస్తున్నారు. ఇవి మధుమేహులు కూడా నిర్భయంగా తీసుకోవచ్చు. అమెజాన్,ఫ్లిప్ కార్ట్, బిగ్ బాస్కెట్ వంటి ఆన్లైన్ సోర్స్‌లోనూ లభిస్తున్నాయి. వారి ఉత్పత్తులు FSSAI ఆమోదముద్రను కూడా పొందాయి. ఇదంతా అంత సులభంగా జరగలేదు. కొత్త బ్రాండ్ కనుక మొదట్లో డిస్ట్రిబ్యూటర్ దొరకలేదు. దాంతో వినియోగదారులకు ఉత్పత్తులు ఆమే స్వయంగా అందించేవారు. అంతేకాక తాను సొంతంగా పొదుపు చేసిన డబ్బునే మొదట పెట్టుబడిగా పెట్టారు. తర్వాత కుటుంబం, మిత్రుల సహాయంతో వ్యాపారాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేసారు. 'సాధించాలనే సంకల్పం దృఢంగా ఉంటే సాకారం కానిదేముంది. అందులోనూ అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్న నేటి మహిళలకు అసాధ్యమన్నది ఏమున్నది' అంటారు ఆమె.

రిస్కలను కిస్ చేయడం తన నైజం

'ఇంత చదువు చదివి పెద్ద జీతమొచ్చే ఉన్నతోద్యోగం వదులుకొని వ్యాపారం చేస్తావా' అంటూ చాలామంది మిత్రులు, బంధువులు యథాప్రకారంగా వెనుకకు లాగే ప్రయత్నం చేశారు. కానీ అవేమీ పట్టించుకోలేదు. సహజంగా తనకున్న ఆరోగ్యస్పృహ, శ్రద్ధ, సొంతవ్యాపారంపై గల మక్కువతో తప్పకుండా అనుకున్నది సాధించగలననే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి విజయాన్ని సాధించారు శిల్పి. కాల్షియం నిల్వల ఖజానా అయిన రాగి చిక్కీలు తనకు చాలా ఇష్టమని చెప్పే శిల్పి వృత్తిగతంగా, వ్యక్తిగతంగా ఎన్నో సవాళ్ళను ఎదుర్కొన్నారు.



రిస్కలను కిస్ చేయడం తన నైజం అంటారు.

మహిళలకు సహాయ సహకారాలు

pharmaseuticles రంగంలో పనిచేసే తన భర్త, కుటుంబం అండదండలు ఆమెకు మెండుగా వున్నాయి. అలాగే శిక్షణ, రిటైల్ స్టోర్స్‌కి తమ ఉత్పత్తుల అనుసంధానం చేయడం, ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు, ఇలా చాలా అంశాల్లో వి హబ్ వారి సహాయ సహకారాలు, మార్గదర్శకత్వం లభించాయి. స్టాండర్డ్ పార్క్ సీడ్ ప్రోగ్రాంకు కూడా ఎంపికయ్యారు. 'ప్రతి మహిళా వృత్తిగత, వ్యక్తిగత పనులను బేరీజు వేసుకోవాలి. పనులకు తగిన సమయం కేటాయించుకోవాలి. అన్నింటినీ సమన్వయం చేసుకుంటూ, ఎత్తుపల్లాలను, సవాళ్ళను ధైర్యంగా స్వీకరించాలి. అప్పుడే మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధించగలరు' అంటారు ఆమె. సాటి మహిళలకు సహాయ సహకారాలు అందించడం తనకు తృప్తినిస్తుందని అంటారు. అంతేకాక వర్కింగ్ మదర్ పిల్లల కెరీర్‌పై సానుకూల ప్రభావం చూపగలదని, అది తన స్వీయానుభవం అంటారు ఆమె. భవిష్యత్‌లో అన్ని మెట్రో నగరాల్లో తమ ఉత్పత్తులు అందుబాటులోకి రావాలని, విదేశాలకు తమ నాణ్యమైన ఉత్పత్తులు ఎగుమతి చేయాలనే ప్రయత్నంలో ఆమె ఉన్నారు.

- చంద్రకళ. దీకొండ, 9381361384



చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్ ...

అమరావతి: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో వాదనలు ముగిశాయి. మంగళవారం మధ్యాహ్నం 12గంటల నుంచి దాదాపు ఐదు గంటల పాటు వాదనలు హెూరాహెూరీగా కొనసాగాయి. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం ఉన్నత న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది.

ఈ కేసులో ఇరు పక్షాల తరఫున మొత్తం ఐదుగురు న్యాయవాదులు వాదనలు వినిపించారు. సుదీర్ఘంగా కొనసాగిన వాదనల్లో పలు కీలక అంశాలను న్యాయవాదులు కోర్టులో ప్రస్తావించారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ, అసలు ఈ కేసులో అవకతవకలు జరిగాయా? లేదా? డబ్బులు పోయాయని ఒకవైపు సీఐడీ ఆరోపిస్తున్నప్పటికీ.. అసలు ఆ డబ్బు ఎక్కడికి వెళ్లిందో ఆధారాలు చూపకపోవడం, నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఇప్పటికీ తెరిచే ఉండటం, వాటిలో యువతకు శిక్షణ సైతం కొనసాగుతున్న పరిస్థితులను కోర్టుకు వివరించారు. ఎన్నికల వేళ కావాలనే కుట్రపూరితంగా ఈ కేసులో చంద్రబాబును ఇరికించారని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో ఫిర్యాదే ఓ అభూత కల్పన అని, ఎఫ్ఐఆర్ చట్టవిరుద్ధంగా ఉందంటూ చంద్రబాబు తరఫు న్యాయవాదులు హరీశ్ సాల్వే, సిద్ధార్థ్ లూథ్రా హైకోర్టు ధర్మాసనం ముందు తమ వాదనలు వినిపించారు. మరోవైపు, అటు ప్రభుత్వం తరఫు న్యాయవాదులు ప్రధానంగా షెల్ కంపెనీల ద్వారా నగదు వెళ్లిందని.. ఆ డబ్బంతా ఎక్కడికి వెళ్లిందో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టాల్సి ఉందని బెంచ్ ముందు వాదనలు వినిపించారు. ఈ దశలో కోర్టులు కలుగజేసుకోరాదన్నారు. ఈ కేసులో చంద్రబాబుకు 17ఏ వర్తించదని వాదించారు.

ఏకీకృత సిద్ధాంతం దేశానికి ప్రమాదం

- ఆదివాసీ గిరిజన హక్కులకు భంగం
- ఐక్య ఉద్యమాలతోనే వెనక్కి కొట్టగలం : ఆర్మ్ నాలుగో జాతీయ మహాసభలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఏకీకృత సిద్ధాంతాన్ని గిరిజనులపై బలవంతంగా రుద్దుతున్నదని కేరళ పరిశ్రమల శాఖ మంత్రి పి రాజీవ్ ఆందోళన వ్యక్తం చేశారు. తమిళనాడులోని నమక్కల్ జిల్లా కేంద్రంలో మంగళవారం ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ (ఆర్మ్) జాతీయ నాలుగో మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆర్మ్ జాతీయ చైర్మెన్, మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మిడియం బాబురావు సంఘం జెండాను ఆవిష్కరించారు. తమిళనాడులోని వివిధ గిరిజన ప్రాంతాలనుంచి తీసుకొచ్చిన అమరవీరుల జ్యోతిని బృందా కారత్, బాబురావు, జతిన్ చౌదరిలకు అందజేశారు. అనంతరం రాజీవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా తరతరాలుగా గిరిజనులు అనుసరిస్తున్న సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు కనుమరగయ్యే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలను కాలరాసే విధంగా నూతన చట్టాలను కేంద్రం తీసుకొస్తున్నదని విమర్శించారు. అడవులు, అటవీ సంపదను అంబానీ, ఆదానీ లాంటి కార్పొరేట్లకు కట్టబెడుతూ అటవీ సంరక్షణ నియమాల చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. కామన్ సివిల్ కోడ్ పేరుతో వివిధ తెగలు, జాతులు,మతాల ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు ప్రయత్నిస్తున్నాయని విమ ర్శించారు. బాబురావు మాట్లాడుతూ మణిపూర్ హింసకు బీజేపీయే బాధ్యత వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని విమర్శించారు. పేదలు మత ఉన్మాదంలో కాలిపోతుంటే.. ఆ మంటలతో ఆ పార్టీ చలికాచుకుంటున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో గిరిజన తెగల ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్న బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా గిరిజన తెగలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.మహాసభలో సంఘం జాతీయ కన్వీనర్ జతిన్ చౌదరి, బృందాకారత్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్, దళిత సోషల్ ముక్తి మంచ్ జాతీయ నాయకులు సామ్యేల్‌రాజ్, ఐద్వా జాతీయ ఉపాధ్యక్షులు సుమతి, మాజీ ఎంపీ పులిన్ బస్కి, త్రిపుర మాజీ మంత్రి జమాతియ, తెలంగాణ టీజీఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మానాయక్, ఆర్ శ్రీరాంనాయక్,ఏటీజీఎస్ ప్రధాన కార్యదర్శి పూసం సచిన్, తొడసం బీంరావ్ తదితరులు పాల్గొన్నారు.

ఖలిస్థానీ చిచ్చు ..

న్యూఢిల్లీ : భారత్-కెనడా దేశాల మధ్య ఖలిస్థానీ చిచ్చు తీవ్ర ఉద్రిక్తమయ్యింది. ప్రముఖ ఖలిస్థానీ నాయకుడు హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత ప్రభుత్వ పాత్ర ఉందని ఆరోపిస్తూ కెనడా ప్రభుత్వం భారత సీనియర్ దౌత్యవేత్తను బహిష్కరించింది. కెనడా ఆరోపణలను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. అలాగే కెనడా చర్యకు ప్రతి చర్యగా ఆ దేశానికి చెందిన సీనియర్ దౌత్యవేత్తను కేంద్రం బహిష్కరించింది. ఐదు రోజుల్లోగా దేశం విడిచివెళ్లాలని మంగళవారం ఆదేశించింది. ఖలిస్థానీ అనుకూల నాయకుడు హర్‌దీప్ సింగ్ నిజ్జర్‌ను జూన్ నెలలో కెనడాలోని సర్రే ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు. నిజ్జర్ హత్య గురించి సోమవారం హౌస్ ఆఫ్ కామన్స్‌లో కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో మాట్లాడుతూ ఈ హత్య వెనుక భారత దేశం ఉందని ఆరోపించారు. ఈ సంఘటను ఆమోదయోగ్యం కాని ఉల్లంఘనగా అభివర్ణించారు. అలాగే, కెనడాలోని భారత దౌత్యకార్యాలయంలోని రీసెర్చ్ అండ్ ఎనాలసిస్ వింగ్ అధికారి పవన్ కుమార్ రాయ్‌ను దేశం నుంచి బహిష్కరించినట్టు కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలి పార్లమెంట్‌కు తెలియచేశారు.

ట్రూడో ప్రభుత్వం ఆరోపణలను, భారత దౌత్యవేత్త బహిష్కరణను కేంద్రం తీవ్రంగా పరిగణించింది. భారత్‌లోని కెనడా హైకమిషనర్ అయిన కామెరూన్ మెక్‌కేకు కేంద్ర విదేశాంగ శాఖ మంగళవారం సమన్లు జారీ చేసింది. దీంతో ఉదయం న్యూఢిల్లీలోని సౌత్‌బ్లాక్‌లో గల విదేశాంగ శాఖ ప్రధాన కార్యాలయానికి మెక్‌కే చేరుకున్నారు. మెక్‌కేకు భారత్‌లోని సీనియర్ కెనడియన్ దౌత్యవేత్తను బహిష్కరిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని విదేశాంగ తెలిపింది. ఐదు రోజుల్లోగా ఆ దౌత్యవేత్త దేశాన్ని వీడి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. 'మన అంతర్గత వ్యవహారాల్లో కెనడా దౌత్యవేత్తల జోక్యం, భారత వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కారణంగా ఆ దౌత్యవేత్తను బహిష్కరించాం' అని విదేశాంగ శాఖ వెల్లడించింది.

మరోవైపు, విదేశాంగ కార్యాలయానికి వచ్చిన కెనడా హైకమిషనర్ కామెరూన్.. మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. ఆఫీసు నుంచి బయటకు వచ్చిన ఆయన్ను విలేకరులు ప్రశ్నించేందుకు ప్రయత్నించగా కామెరూన్ వారిని పట్టించుకోకుండా వేగంగా వెళ్లిపోయారు.

ద్వేషం కాదు దేశం ముఖ్యం

(మొదటిపేజీ తరువాయి)

సాక్షిగా బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పట్ల ప్రధాని పదే పదే అక్కసును వెళ్లగక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది మంది ప్రజల మనోభావాలతో ముడిపడిన చారిత్రక అంశాల పట్ల సున్నితంగా వ్యవహరించడం నేర్చుకోవాలని ప్రధానికి సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సంబరాలు జరగలేదనడం...ప్రధాని అహంకారానికి, అజ్ఞానానికి నిదర్శనమని విమర్శించారు.

రాష్ట్రం ఏర్పడిన నాడు ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు అంబరాన్నంటిన సంబరాలు కంటి కనబడలేదా? అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించే ఉద్దేశంతో కోట్లాది మంది ప్రజల మనోభావాలని గాయపరిచేలా గతంలోనూ తల్లిని చంపి బిడ్డను తీశారని మోడీ వ్యాఖ్యానించారని గుర్తుచేశారు. గాంధేయ మార్గంలో కొనసాగిన తెలంగాణ ఉద్యమంలో రక్తపాతం జరిగిందని అనడం అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి నిధుల మూటలివ్వడం లేదు..కనీసం మాటల్లోనైనా మర్యాద చూపించాలని సూచించారు.

ఏడు మండలాలను లాక్కొని లోయర్ సీలేరు ప్రాజెక్టులో కలుపుకుని తొలి ద్రోహం చేశారని మండిపడ్డారు. నిటిఅయోగ్ సూచించిన మిషన్ కాకతీయ, మిషన్ భగీరథలకు బీజేపీ సర్కార్ నిధులివ్వడానికి నిరాకరించిందని గుర్తుచేశారు.కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్ కు తరలించుకుపోయారనీ, 157 మెడికల్ కాలేజీల్లో తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదనీ, అప్పర్ భద్ర, పోలవరంకు జాతీయ హెూదా ఇచ్చి మధ్యలో తెలంగాణకు మొండి చేయి చూపించారని విమర్శించారు. ఏపీ విభజన హామీలనూ నెరవేర్చలేదని తెలిపారు. డబుల్ ఇంజిన్ నినాదంతో ఊదరగొట్టిన డబుల్ డిజిట్ సీట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. డిపాజిట్లు పోగొట్టుకోవడంలో బీజేపీ మళ్లీ సెంచరీ కొట్టడం పక్కా అని తెలిపారు. తెలంగాణ పుట్టుకనే అవమానించిన బీజేపీకి పుట్టగతులుండవని విమర్శించారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ

- అదనపు ఎన్నికల ప్రధానాధికారి ఎల్. లోకేష్ కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో రానున్న శాసనసభ ఎన్నికల సన్నాహక చర్యల్లో భాగంగా ఎన్నికల విధులు నిర్వర్తించే ఈవీఎం నోడల్ అధికారులకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సిబ్బందికి మంగళవారం ఎన్నికల ప్రధాన కార్యాలయంలో శిక్షణా శిబిరాన్ని నిర్వహించినట్టు అదనపు ఎన్నికల ప్రధానాధికారి ఎల్. లోకేష్ కుమార్ తెలిపారు.ఈవీఎంలు, వీవీపాట్ యంత్రాల నిర్వహణ, సాంకేతిక విషయాలు, ఓటింగుకు ముందు, ఓటింగ్ సమయంలో, ఓటింగ్ పూర్తి అయిన తరువాత వాటిని నిర్వహించే పద్ధతులు, ప్రక్రియలపై సీనియర్ అధికారులతోపాటు, ఓటింగ్ యంత్రాల తయారీ సంస్థ అయిన ఈసీఐఎల్ కు చెందిన ఇంజనీర్లు సుకంత కుమార్ భోళా, కె. నితిన్ కుమార్ లు సిబ్బందికి అవగాహన కల్పించారని పేర్కొన్నారు. సీలు తీసే సమయంలో, వేసిన తరువాత ఓటింగ్ యంత్రాల నిర్వహణ, భద్రత, కౌంటింగ్ లపై కూడా సిబ్బందికి ఆచరణాత్మకంగా వివరించినట్టు తెలిపారు.

బీఆర్ఎస్‌కు కౌంట్‌డౌన్

(మొదటిపేజీ తరువాయి)

మాజీ ఎమ్మెల్యే నందికంటి శ్రీధర్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. నీళ్ళు, నిధులు, నియామకాలు అనేవి తెలంగాణ ప్రజల నినాదాలు కాదనీ, అవి కేసీఆర్ నినాదాలని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు కోరుకున్నది స్వేచ్ఛ, ఆత్మ గౌరవమని వివరించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చింతకు ఉరేసుకొని సచ్చినా ధరణి రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ధరణి కేసీఆర్ కుటుంబానికి ఏటీఏంలాగా మారిందన్నారు. రాష్ట్రంలో భూసమస్య ప్రధానమైనదన్నారు. భూమి కోసమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందన్నారు. దేశంలో అత్యధిక ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. దేశం గురించి బీజేపీకేం తెలుసని ప్రశ్నించారు. మత విద్వేషాలతో రాజకీయాలు చేసే బీజేపీకి భరతమాత గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా? అని ప్రశ్నించారు. ఉద్యమకారులకు భూమి ఇవ్వడమంటే వారిని గుర్తించి గౌరవించడమేనన్నారు. బండి సంజయ్, రాజ్‌గోపాల్‌రెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి లేవనెత్తిన అంశాలపై బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యమని ఆదివారం నాటి విజయభేరి సభలో తేల్చి చెప్పిందన్నారు. కాంగ్రెస్ గ్యారంటీలతో బీఆర్ఎస్ నేతలు కకావికలమవుతున్నారని ఎద్దేవా చేశారు. మేం ప్రజలకు ఏం చేస్తామో చెబుతూ వారివద్దకు వెళతామన్నారు. గతంలో ఇచ్చిన ప్రతీ హామీని కాంగ్రెస్ నెరవేర్చిందన్నారు. ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, అర్హులకు పోడు భూముల పట్టాలు, ఆరోగ్యశ్రీ పథకాలు అమలు చేసి చూపించామని గుర్తు చేశారు. 'నల్లధనం తెస్తామనీ, ఉద్యోగాలు ఇస్తామని మోడీ మోసం చేశారు. దళిత సీఎం, దళితులకు మూడెకరాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అంటూ కేసీఆర్ మోసం చేశారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ ఇచ్చిన హామీలపై చర్చ పెట్టండి. ఎవరు మాట తప్పారో? ఎవరు అమలు చేశారో? తెలుస్తుంది' అని సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం, ప్రజల అవసరాలకనుగుణంగానే తమ పార్టీ కార్యాచరణ ఉంటుందన్నారు. కాంగ్రెస్ వస్తే జాతీయ స్థాయిలో నిర్ణయాలు తీసుకోవాలంటూ మంత్రి హరీశ్‌రావు మొండి వాదనలు చేస్తున్నారని విమర్శించారు. సీడబ్ల్యూసీ సమావేశాలను విజయవంతం చేసిన జాతీయ, రాష్ట్ర నాయకులకు రేవంత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఏపీ విభజన సరిగా జరగలేదు

(మొదటిపేజీ తరువాయి)

జరిగిందని, రక్తం చిందించాల్సి వచ్చిందని, నూతన రాష్ట్రం ఏర్పడినా తెలంగాణ వేడుకలు జరుపుకోలేకపోయిందని మోడీ పేర్కొన్నారు. ఈ పార్లమెంట్‌లోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని, అయితే ఉత్తరాఖండ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ మాదిరిగా ఏపీ, తెలంగాణ విభజన జరగలేదంటూ పరోక్షంగా కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. వాజ్‌పేయీ ప్రధానిగా ఉన్నప్పుడు కూడా రాష్ట్రాల విభజన జరిగిందని, ఎంతో ప్రణాళికబద్ధంగా మూడు కొత్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని ప్రధాని మోడీ అన్నారు. ఆ మూడు రాష్ట్రాల విభజన టైంలో అవి సంబరాలు జరుపుకున్నాయని, కానీ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు మాత్రం అలా సంబరాలు జరుపుకోలేకపోయాని అన్నారు. ప్రధాని మోడీ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ మండిపడ్డారు. తెలంగాణపై ప్రధాని మోడీ చేసిన ప్రసంగం.. రాష్ట్రాన్ని అవమానపరచడం లాంటిదని ధ్వజమెత్తారు. "తెలంగాణ అమరులను, వారి త్యాగాలను అవహేళన చేస్తూ.. ప్రధాని మోడీ మాట్లాడటం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని అవమానించడమే" అంటూ మంగళవారం ట్వీటర్ (ఎక్స్ ప్లాట్‌ఫామ్) మాధ్యమంగా రాహుల్ పోస్ట్ చేశారు. ఇందుకు ప్రధాని మోడీ తెలంగాణ రాష్ట్రానికి క్షమాపణలు చెప్పాల్సిందేనని హ్యాష్‌ట్యాగ్ జత చేశారు.

నేటినుంచి ఎడ్‌సెట్, పీఈసెట్ కౌన్సెలింగ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఎడ్ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్, డీపీఈడీ, బీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీఈసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఎడ్‌సెట్ ప్రవేశాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్, పరిశీలన, ఫీజు చెల్లింపునకు సంబంధించిన వివరాలను బుధవారం నుంచి ఈనెల 30 నమోదు చేయాలి. ధ్రువపత్రాల పరిశీలనకు స్కాన్ చేసిన వాటిని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. ఎన్‌సీసీ, సీఏపీ, వికలాంగులు, క్రీడల అభ్యర్థులకు సంబంధించి భౌతికంగా ధ్రువపత్రాల పరిశీలన ఈనెల 25 నుంచి 29 వరకు నిర్వహిస్తారు. వచ్చేనెల మూడు నుంచి ఐదు వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేయాలి. ఆరున వెబ్ ఆప్షన్ల సవరణకు అవకాశముంటుంది. తొమ్మిదిన మొదటి విడత సీట్ల కేటాయింపు ఉంటుంది. వచ్చేనెల పది నుంచి 13 వరకు కేటాయించిన కాలేజీల్లో అభ్యర్థులు రిపోర్టు చేయాలి. వచ్చేనెల 30న బీఎడ్ అభ్యర్థులకు తరగతులు ప్రారంభమవుతాయి. పీఈసెట్ ప్రవేశాలకు సంబంధించి ఈనెల 20 నుంచి 25 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్, పరిశీలన, ఫీజు చెల్లింపు వివరాలు అందుబాటులో ఉంటాయి. 24, 25 తేదీల్లో ఎన్‌సీసీ, సీఏపీ, వికలాంగులు, క్రీడల అభ్యర్థులకు భౌతికంగా ధ్రువపత్రాల పరిశీలన ఉంటుంది. 28, 29 తేదీల్లో వెబ్‌ఆప్షన్లను నమోదు చేయాలి. 30న ఆప్షన్ల సవరణకు అవకాశముంటుంది. వచ్చేనెల మూడున మొదటి విడత సీట్ల కేటాయింపు ఉంటుంది. సీట్లు పొందిన అభ్యర్థులు నాలుగు నుంచి ఏడు వరకు కేటాయించిన కాలేజీల్లో రిపోర్టు చేయాలి. వచ్చేనెల 30 నుంచి డీపీఈడీ, బీపీఈడీ తరగతులు ప్రారంభమవుతాయి.

బీజేపీకి లాభం చేకూర్చడానికే ఎంఐఎం థర్డ్ ఫ్రంట్

(మొదటిపేజీ తరువాయి)

ఎంఐఎం వ్యవహారశైలి కూడా మత రాజకీయాలు బలపడే విధంగా ఉండటం దేశానికి హాని కలిగిస్తున్నదని తెలిపారు. అందువల్ల మైనార్టీలపై జరుగుతున్న దాడులను ప్రోత్సహించే బీజేపీకి వత్తాసు పలికే విధంగా ఎంఐఎం వ్యవహరించడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

స్వాగతిస్తున్నాం... : కాసాని

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

పార్లమెంటులో మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడాన్ని తెలుగుదేశం తెలంగాణ శాఖ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ స్వాగతించారు. అసెంబ్లీ, పార్లమెంటులో మహిళలకు రిజర్వేషనత కల్పించటం ఆహ్వానించదగ్గ పరిణామని తెలిపారు. ఈ రిజర్వేషన్లను వాయిదా వేయకుండా... వచ్చే ఎన్నికల నుంచే అమలుచేయాలని కోరారు.

అశ్విన్‌కు పిలుపు

- కెఎల్ రాహుల్‌కు కెప్టెన్సీ పగ్గాలు • ఆసీస్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టు

2023 వన్డే వరల్డ్‌కప్ ముంగిట టీమ్ ఇండియా చివరి ద్వైపాక్షిక సిరీస్‌కు సెలక్షన్ కమిటీ ఊహించని నిర్ణయాలు తీసుకుంది. 15 మందితో కూడిన ప్రపంచకప్ జట్టుకు పూర్తి స్థాయి ప్రపంచ కప్ వేట సన్నద్ధతకు కంగారూలతో సిరీస్ వేదిక కానుందని భావించినా.. అందుకు భిన్నంగా బెంచ్, ఫామ్‌లోని ఆటగాళ్లకు అవకాశం కల్పించేందుకు సెలక్షన్ కమిటీ నిర్ణయించింది. భారత్, ఆస్ట్రేలియా వన్డే సిరీస్ ఈ నెల 22 నుంచి ఆరంభం కానుంది.



నవతెలంగాణ-ముంబయి

స్వదేశంలో 2023 వన్డే వరల్డ్‌కప్ ముంగిట ఆఖరు క్షణాల్లో సైతం సీనియర్ సెలక్షన్ కమిటీ, జట్టు మేనేజ్‌మెంట్ ప్రయోగాలకు తెరదించలేదు. ఆసియా కప్ విజేతగా నిలిచిన టీమ్ ఇండియా.. సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌లో ఆడాల్సి ఉంది. అక్టోబర్ 5న ఆరంభం కానున్న ఐసీసీ వన్డే వరల్డ్‌కప్‌కు ముందు.. భారత్ ఆడబోయే చివరి ద్వైపాక్షిక సిరీస్ ఇదే. దీంతో సహజంగానే ఈ సిరీస్‌లో ప్రపంచకప్ తమ ప్రణాళికలను అమలు చేసేందుకు ప్రయోగ వేదికగా చేసుకుంటుందనే అంచనాలు కనిపించాయి. ప్రయోగాలకే పెద్ద పీట వేసిన అజిత్ అగర్కార్ సారథ్యంలోని బీసీసీఐ ఆల్ ఇండియా సీనియర్ సెలక్షన్ కమిటీ.. మూడు మ్యాచుల వన్డే సిరీస్‌కు రెండు జట్లను ఎంపిక చేసింది. తొలి రెండు వన్డేలకు బెంచ్ ఆటగాళ్లు, ఫామ్‌లో లేని క్రికెటర్లు ఎంపిక కాగా.. చివరి వన్డేకు మాత్రం వరల్డ్‌కప్ జట్టు బరిలోకి దిగుతుంది. భారత్, ఆస్ట్రేలియా వన్డే సిరీస్ సెప్టెంబర్ 22న తొలి వన్డేతో షురూ అవుతుంది.



> 'అశ్విన్ మా ప్రణాళికల్లో ఉన్నాడు. అతడి విషయంలో మ్యాచ్ ప్రాక్టీస్ పెద్ద విషయం కాదు. ఆసీస్‌తో సిరీస్‌లో అశ్విన్‌పై ఓ అవగాహన వస్తాం. ప్రపంచకప్‌లో అశ్విన్ విశేష అనుభవం జట్టుకు ఉపయుక్తంగా ఉంటుంది. ఫిజికల్ ఫిట్‌నెస్ కంటే మెంటల్ ఫిట్‌నెస్ అత్యంత కీలకం'
> - రోహిత్ శర్మ, భారత కెప్టెన్

అశ్విన్ వచ్చాడు

సీనియర్ ఆఫ్ స్పిన్నర్, 37 ఏండ్ల రవిచంద్రన్ అశ్విన్‌కు ఎట్టకేలకు వన్డే జట్టుకు పిలుపు అందింది. చివరగా 2022 జనవరిలో వన్డే మ్యాచ్ ఆడిన అశ్విన్.. ఏకంగా ప్రపంచకప్ ప్రణాళికల్లో భాగంగా జాతీయ జట్టులో చోటు దక్కించుకున్నాడు. వరల్డ్‌కప్ జట్టులో జడేజా, అక్షర్ పటేల్ లెఫ్టార్మ్ స్పిన్నర్లు. కుల్దీప్ యాదవ్ మణికట్టు మాయగాడు. సంప్రదాయ, నాణ్యమైన ఆఫ్ స్పిన్నర్ భారత జట్టులో కరువయ్యాడు. దీంతో అశ్విన్ సహా వాషింగ్టన్ సుందర్‌ను ఆస్ట్రేలియాతో సిరీస్‌కు ఎంపిక చేశారు. అక్షర్ పటేల్ తొడ కండరాల గాయం బారిన పడగా ఆసియా కప్ ఫైనల్లోనూ ఆడిన వాషింగ్టన్ సుందర్.. వరల్డ్‌కప్ బ్యాకప్ బృందంలో చోటు సాధించాడు. ఇక వన్డే ఫార్మాట్‌లో మిడిల్ ఆర్డర్‌లో కీలక పాత్ర పోషించగల బ్యాటర్, సమయోచిత పార్ట్ టైమ్ స్పిన్నర్‌గా క్రికెట్ పండితుల కితాబు అందుకున్న తెలుగు తేజం తిలక్ వర్మకు సైతం ప్రపంచకప్ తలుపులు ఇంకా తెరిచే ఉన్నాయి!. ఆసియా కప్‌లో తిలక్ వర్మకు అవకాశం దక్కినా.. బంగ్లాదేశ్‌పై రాణించలేకపోయాడు. బలమైన ఆస్ట్రేలియాతో తొలి రెండు వన్డేల్లో తిలక్ వర్మ మెప్పిస్తే.. ప్రపంచకప్ సమయంలో తెలుగు తేజాన్ని జట్టులోకి ఎంచుకునే అవకాశం లేకపోలేదు.

రాహుల్‌కు పగ్గాలు

ఇప్పుడిప్పుడే ఫిట్‌నెస్ సాధించి జట్టులోకి వచ్చిన కెఎల్ రాహుల్.. ఆస్ట్రేలియాతో తొలి రెండు వన్డేలకు సారథ్య పగ్గాలు దక్కించుకున్నాడు. రోహిత్ శర్మతో పాటు హార్దిక్ పాండ్యకు సైతం విశ్రాంతి లభించటంతో రాహుల్‌ను కెప్టెన్సీ అవకాశం వరించింది. రవీంద్ర జడేజా వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. బౌలింగ్ విభాగంలో కుల్దీప్ యాదవ్‌కు మాత్రమే విశ్రాంతి లభించింది. అక్షర్ పటేల్ గాయంతో దూరమయ్యాడు. బుమ్రా, సిరాజ్, షమి, శార్దుల్ ఠాకూర్, ప్రసిద్ కృష్ణలు జట్టులో నిలిచారు. ఆసియా కప్‌కు ఎంపికైనా మెప్పించని.. సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్‌లు ఆసీస్‌తో సిరీస్‌లో ఫామ్ సాధించటంపై దృష్టి సారించనున్నారు. ఆసియా క్రీడల భారత జట్టు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ తొలి రెండు వన్డేలకు జట్టులోకి వచ్చాడు. సెప్టెంబర్ 24న ఇండోర్‌లో రెండో వన్డే అనంతరం.. బెంగళూర్‌లోని ఆసియా క్రీడల జట్టుతో రుతురాజ్ కలవనున్నాడు. సెప్టెంబర్ 27న భారత జట్టు ఆసియా క్రీడల వేదిక హౌంగ్జౌకు బయల్దేరనుంది.

ఇదిలా ఉండగా, ఆస్ట్రేలియాతో మూడో వన్డేకు టీమ్ ఇండియా పూర్తి స్థాయి జట్టు అందుబాటులో ఉండనుంది. వరల్డ్‌కప్ జట్టులోని 15 మందికి అదనంగా అశ్విన్, వాషింగ్టన్ సుందర్‌లు జట్టులో కొనసాగనున్నారు.



> 'ఆసియా కప్‌లో విలువైన క్రికెట్ ఆడారు. లేదంటే, ఈ సిరీస్ మరో కోణంలో ఉండేది. ప్రపంచకప్ ముంగిట కీలక ఆటగాళ్లకు ఫిజికల్ కంటే మెంటల్‌గా విరామం ఇవ్వాలని అనుకున్నాం. మూడో వన్డేకు అందరూ అందుబాటులో ఉంటారు. ఆసీస్ సిరీస్‌లో జట్టుకు దూరంగా ఉన్న ఆటగాళ్లకు అవకాశం కల్పిస్తుంది'
> - అజిత్ అగర్కార్, చీఫ్ సెలక్టర్

భారత వన్డే జట్టు

తొలి రెండు వన్డేలకు	మూడో వన్డేకు
కెఎల్ రాహుల్ (కెప్టెన్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, శార్దుల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమి, తిలక్ వర్మ, ప్రసిద్ కృష్ణ, రవిచంద్రన్ అశ్విన్, వాషింగ్టన్ సుందర్.	రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, రవీంద్ర జడేజా, శార్దుల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమి, విరాట్ కోహ్లి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, రవిచంద్రన్ అశ్విన్, వాషింగ్టన్ సుందర్.

అస్త్ర పరీక్షకు ఇదే ఆఖరుమారు!

2023 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ సమీపిస్తున్న వేళ టైటిల్ రేసులో నిలిచిన ఇతర జట్లు రేసు గుర్రాలతో గెలుపు సమీకరణాలను సరి చూసుకుంటుండగా.. మరోవైపు మాజీ చాంపియన్ టీమ్ ఇండియా ఇంకా రేసు గుర్రాలను ఎంపిక చేసుకునే పనిలోనే నిమగ్నమైంది!. ప్రపంచకప్ జట్టునే ఆసియా కప్‌కు పంపించి.. సమర సన్నద్ధతకు శంఖం పూరించింది సెలక్షన్ కమిటీ. కానీ ప్రపంచకప్ ముంగిట భారత జట్టు ఆడబోయే చివరి ద్వైపాక్షిక వన్డే సిరీస్‌కు కొత్త ముఖాలకు అవకాశం కల్పించారు. వరల్డ్‌కప్ ముంగిట అగ్ర జట్టు, టైటిల్ ఫేవరేట్లలో ఒకటి ఆస్ట్రేలియా. దీంతో సహజంగానే ఆసీస్‌తో వన్డే సిరీస్‌లో రోహిత్‌సేన



పూర్తి స్థాయి జట్టుతో బరిలోకి దిగుతుందని ఆశించగా.. సెలక్షన్ కమిటీ అభిమానులకు ఝలక్ ఇచ్చింది.

ఆసియా కప్ విజేతగా నిలిచిన భారత్.. శ్రీలంకలో ఎన్నో ప్రశ్నలకు సమాధానం దొరకబట్టింది. అయినా, కొన్ని కీలక ప్రశ్నలు అలాగే మిగిలి ఉన్నాయి. పరుగుల వేటలో జోరందుకునే క్రమంలో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ హార్దిక్ పాండ్యలకు విశ్రాంతి కల్పించటం తెలివైన నిర్ణయంగా అనిపించటం లేదు. నెమ్మదిగా స్పందించే పిచ్‌లపై పరుగుల వేట టీమ్ ఇండియాకు ఇప్పటికీ ఓ మిస్టరీగా మిగిలింది. ఆసియా కప్ ఉత్సాహంలో ఉన్న ప్రపంచకప్ జట్టును ఆస్ట్రేలియాపై ప్రయోగించకుండా.. మళ్లీ కొత్త ప్రయోగాలకు శ్రీకారం చుట్టారు. 2022 జనవరి నుంచి వన్డేల్లో కనిపించిన అశ్విన్.. ఇప్పుడు ప్రపంచకప్ ముందు ఎందుకు జట్టు ప్రణాళికల్లోకి వచ్చాడు అనేది తర్కానికి అందటం లేదు. 2019 ప్రపంచకప్ జట్టు ఎంపికలోనూ ఇటువంటి చారిత్రక తప్పిదాలతో టీమ్ ఇండియా భారీ మూల్యం చెల్లించింది. 2023 వరల్డ్‌కప్ వేట ముంగిట అస్త్ర పరీక్షకు టీమ్ ఇండియాకు ఇదే ఆఖరు అవకాశం. కనీసం చివరి వన్డేలోనైనా ప్రపంచకప్ జట్టుతో బరిలోకి దిగి అసలు సమరానికి సై అంటుందేమో చూడాలి.

ముగిసిన బ్యాడ్మింటన్ పోటీలు

- 35వ సబ్ జూనియర్ జాతీయ చాంపియన్‌షిప్స్



విజేతలతో మంత్రి శ్రీనివాస్ గౌడ్, బ్యాడ్మింటన్ లెజెండ్ గుత్తా జ్వాల

నవతెలంగాణ, హైదరాబాద్ : 35వ జాతీయ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్ మంగళవారం హైదరాబాద్‌లోని గుత్తా జ్వాల అకాడమీలో ఘనంగా ముగిశాయి. సెప్టెంబర్ 14న మొదలైన జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల క్రీడాకారులు పోటీపడ్డారు. మంగళవారం అన్ని విభాగాల్లో ఫైనల్స్ జరుగగా.. అండర్-15, అండర్-17 (బాలురు, బాలికలు) విభాగాల్లో విజేతలుగా నిలిచిన షట్లర్లకు రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి భారత బ్యాడ్మింటన్ దిగ్గజం గుత్తా జ్వాల ట్రోఫీ, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ' హైదరాబాద్‌లో ఆధునాతన సదుపాయాలు, సౌకర్యాలతో అతిపెద్ద బ్యాడ్మింటన్ అకాడమీ నెలకొల్పి, వర్ధమాన క్రీడాకారులను తీర్చిదిద్దుతున్న గుత్తా జ్వాలకు అభినందనలు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం చక్కటి ప్రోత్సాహం అందిస్తుంది. టోర్నీలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు శుభాకాంక్షలు' అని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. టోర్నీ ముగింపు కార్యక్రమంలో గుత్తా జ్వాల తండ్రి క్రాంతి గుత్తా, ఆదాయపన్ను కమిషనర్ రాజేంద్ర కుమార్, మహా సిమెంట్ చీఫ్ కర్ణాకర్ రావు సహా తదితరులు పాల్గొన్నారు.

అభిమానులకు నో ఎంట్రీ!

పాక్, కివీస్ వార్మప్‌పై కీలక నిర్ణయం



హైదరాబాద్ : పాకిస్థాన్, న్యూజిలాండ్ వార్మప్ మ్యాచ్‌కు అభిమానులకు ప్రవేశం ఉండబోదు!. ఇప్పటికే ఈ వార్మప్ మ్యాచ్‌కు టికెట్లు బుక్ చేసుకున్న అభిమానులకు డబ్బు తిరిగి చెల్లించాలని బుక్‌మైషోకు బీసీసీఐ సూచించనుంది. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో సెప్టెంబర్ 29న పాకిస్థాన్, న్యూజిలాండ్ వార్మప్ మ్యాచ్ షెడ్యూల్ చేశారు. ఇటీవల రీ షెడ్యూల్‌లో భాగంగా వార్మప్ మ్యాచ్‌ల తేదిలు సైతం మారాయి. సెప్టెంబర్ 28న గణేశ్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబి పండుగల భద్రత ఏర్పాట్లతో తీరిక లేకుండా గడుపనున్న పోలీసులకు.. ఆ మరుసటి రోజే పాక్, కివీస్ వార్మప్‌కు భద్రత కల్పించటం కష్టంగా మారింది. ఇదే విషయాన్ని హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) ఉన్నతాధికారులకు పోలీసులు తెలియజేశారు. అక్టోబర్ 9, 10న వరుసగా రెండు మ్యాచులకు భద్రత కల్పించేందుకు సుముఖత వ్యక్తం చేసిన హైదరాబాద్ పోలీసులు.. వార్మప్ మ్యాచ్‌కు సాధ్యం కాదని తేల్చిచెప్పారు. పాక్, కివీస్ వార్మప్ మ్యాచ్‌కు టికెట్లు బుక్ చేసుకున్న అభిమానులకు బీసీసీఐ రీఫండ్ చేయనుంది. దీంతో ఈ వార్మప్ అభిమానులు లేకుండానే ఖాళీ స్టేడియంలో జరుగనుంది. అక్టోబర్ 3న పాకిస్థాన్, ఆస్ట్రేలియా వార్మప్ మ్యాచ్ మాత్రం అభిమానుల నడుమ జరుగుతుంది.

నవచిత్రం

వెండితెరపై భారతీయ సినిమా జీవితం

ఇప్పటివరకు వెండితెరపై ఎన్నో బయోపిక్‌లను చూశాం. సినిమా జీవితాన్నే బయోపిక్‌గా తీస్తే పైగా భారతీయ సినిమా జీవితాన్ని వెండితెరపై ఆవిష్కరిస్తే, ఆ అద్భుతం ఎలా ఉంటుందో వేరే చెప్పక్కర్లేదు. భారతీయ సినిమాకు పునాది ఎక్కడ పడింది? ఆ తర్వాత ఏ విధంగా ఎదిగింది వంటి విషయాలతోపాటు భారతీయ సినిమాకు నివాళిగా 'మేడ్ ఇన్ ఇండియా'ను తెరకెక్కించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. భారతీయ సినిమా చరిత్రలో ఎప్పటికీ గుర్తుంచుకునే విధంగా దర్శకుడు రాజమౌళి దీనికి శ్రీకారం చుట్టారు. ఆయన సమర్పణలో రూపొందుతున్న ఈ చిత్రానికి జాతీయ పురస్కార గ్రహీత నితిన్ కక్కర్ దర్శకత్వం వహించనున్నారు. మాక్స్ స్టూడియోస్, షోయింగ్ బిజినెస్ పతాకాలపై వరుణ్ గుప్తా, ఎస్-ఎస్ కార్తికేయ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. మరాఠీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది.



రాజమౌళి

కథ, కథనాలే హైలెట్



మనోజ్‌కుమార్ అగర్వాల్, బాబా పి.ఆర్

ఎం.కె.ఎ.కె.ఎ ఫిలిం ప్రొడక్షన్ సమర్పణలో బాబా పి.ఆర్. దర్శకత్వంలో మనోజ్‌కుమార్ అగర్వాల్ నిర్మించిన చిత్రం 'అష్టదిగ్బంధనం'. సూర్య, విషిక జంటగా నటించిన ఈ చిత్రం ఈనెల 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు బాబా పి.ఆర్. మాట్లాడుతూ, 'అష్టదిగ్బంధనం' అనే పవర్‌ఫుల్ టైటిల్‌కి తగ్గట్టు దాన్ని జస్టిఫై చేసేలా ప్రతి అంశంలో జాగ్రత్తలు తీసుకున్నాం. అలాగే ఇందులోని ప్రతి క్యారెక్టర్ అవతలి వారిని అష్టదిగ్బంధనం చేయాలని చూస్తుంటారు. ఇలా పలువురు వ్యక్తుల స్వార్థంతో కూడిన జీవితాలకు సంబంధించినదే ఈ కథ. ఇది యాక్షన్, థ్రిలర్స్‌ను ఎక్కువగా ఇష్టపడే వారికి బాగా కనెక్ట్ అవుతుంది' అని అన్నారు.

'ఇది స్క్రీన్‌ప్లే బేస్డ్ సినిమా. ఈ కథ వినగానే చాలా ఎగ్జైట్ ఫీలయ్యా. ఇలాంటి కథతో నిర్మాతగా మారుతున్నందుకు చాలా హ్యాపీగా ఉంది. ప్రేక్షకులను 'అష్టదిగ్బంధనం' చేసే కథ, కథనాలే ఈ సినిమాకి హైలెట్. మా సినిమాకి బిజినెస్ సైడ్ నుంచి రెస్పాన్స్ చాలా బాగుంది. ఆంధ్ర, తెలంగాణల్లో దాదాపు 150 నుంచి 200 థియేటర్స్‌లో విడుదల చేస్తున్నాం. ప్రస్తుతం మా బ్యానర్‌లో ఒక సినిమా సెట్స్ మీద ఉంది. త్వరలో దాని వివరాలు తెలియజేస్తాం' అని నిర్మాత మనోజ్‌కుమార్ అగర్వాల్ చెప్పారు.

నిజంగానే మాయ.. చేస్తోంది

కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'డెవిల్'. 'బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్' అనేది ట్యాగ్ లైన్. నవంబర్ 24న ఈ చిత్రం రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా నుంచి 'మాయే చేశావే..' అంటూ సాగే తొలి పాటను మేకర్స్ విడుదల చేశారు. "ఐకాన్ మ్యూజిక్ రిలీజ్ చేసిన ఈ అద్భుతమైన మెలోడీ సాంగ్ అందర్నీ మెస్మరైజ్ చేస్తోంది. స్టార్ సింగర్ సిద్ శ్రీరామ్ ఈ పాటను పాడటం హైలైట్.. బృంద మాస్టర్ కొరియోగ్రఫీ, హర్షవర్ధన్ రామేశ్వర్ సూపర్బ్ రెట్రో ట్రాక్, కళ్యాణ్ రామ్, సంయుక్త మధ్య కుదిరిన కెమిస్ట్రీతో మేకర్స్ ఓ ఎగ్జైటింగ్ మ్యూజికల్ జర్నీని స్టార్ట్ చేసి ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్యం రాక ముందు ఉన్న బ్యాక్‌డ్రాప్‌తో ఈ సినిమాను తెరకెక్కించారు. అభిషేక్ పిక్చర్స్ పతాకంపై అభిషేక్ నామా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తూ, నిర్మిస్తున్నారు.



కళ్యాణ్‌రామ్, సంయుక్త

మెప్పించే క్లాసిక్ లవ్‌స్టోరీ

కన్నడలో ఘన విజయం సాధించిన 'సప్త సాగర దాచే ఎల్లో' చిత్రాన్ని 'సప్త సాగరాలు దాటి' పేరుతో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెలుగు ప్రేక్షకులకు అందిస్తోంది.

రక్షిత్ శెట్టి హీరోగా నటిస్తూ, నిర్మించిన చిత్రమిది. హేమంత్ ఎం రావు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటించారు. ఈనెల 22న ఈ చిత్రం తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది.



రుక్మిణీ వసంత్, రక్షిత్ శెట్టి

ఈ నేపథ్యంలో నిర్వహించిన రిలీజ్ ప్రెస్‌మీట్‌లో హీరో రక్షిత్‌శెట్టి మాట్లాడుతూ, 'నా 'చార్లీ' సినిమాని ఆదరించి, ఇక్కడ 'సప్త సాగర దాచే ఎల్లో' విడుదలకు బాటలు వేసిన తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు. దర్శకుడు హేమంత్ పూర్తి స్థాయి దర్శకత్వ ప్రతిభను తెలిపే చిత్రమిది' అని అన్నారు. దర్శకుడు హేమంత్ ఎం రావు మాట్లాడుతూ, "కన్నడలో మాదిరిగానే ఇక్కడ కూడా ఈ సినిమా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది' అని తెలిపారు. 'మేం తెలుగులో రిలీజ్ చేసిన టీజర్‌కి సోషల్ మీడియాలో అనూహ్య స్పందన వచ్చింది. ఇక్కడ కూడా ఈ సినిమాకి ఎందరో అభిమానులు ఉన్నారని అర్థమైంది. ఈ చిత్రం తెలుగులో కూడా ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది' అని సహ నిర్మాత వివేక్ కూచిభొట్ల చెప్పారు.

ఈ చిత్ర ట్రైలర్‌ని సోషల్ మీడియా వేదికగా హీరో నాని విడుదల చేసి, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. కన్నడలో సూపర్ హిట్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం తెలుగులోనూ సక్సెస్ అవుతుందనే ఆశాభావాన్ని నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ వ్యక్తం చేశారు.

మహిళల ఆత్మ గౌరవంతో..

ఏనుగంటి ఫిలిం జోన్ బ్యానర్ పై దర్శక-నిర్మాత లక్ష్మణ్ చిన్నా ప్రధాన పాత్ర పోషిస్తూ, స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'నచ్చినవాడు'. ఈ నెల 22న ఈ సినిమా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకలో కూడా విడుదలకు రెడీగా ఉంది. ఈ సందర్భంగా దర్శకుడు లక్ష్మణ్ చిన్నా మాట్లాడుతూ,' స్త్రీ ఆత్మ గౌరవం ప్రధాన ఇతివృత్తంగా దీన్ని తెరకెక్కించాను. మిజో జోసెఫ్ అందించిన సంగీతం, హర్షవర్ధన్ రెడ్డి అందించిన సాహిత్యం, జావేద్ అలీ, యాజిన్ నిజార్, సైనోరా పాడిన పాటలు ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. ఆదిత్య మ్యూజిక్ ద్వారా రిలీజైన మా ఆల్బమ్ యూట్యూబ్‌లో విశేష ప్రేక్షకాదరణ పొంది, సూపర్‌హిట్ అయ్యింది. కొత్త తరం నటీనటులను ప్రోత్సహించాలనే సంకల్పంతో తెలుగు, కన్నడ నటీనటులకు ఇందులో అవకాశం ఇచ్చాను. కర్ణాటక, పాండిచ్చేరి, గోవా వంటి తదితర ప్రాంతాల్లో షూటింగ్ చేశాం. నేటి యువతరానికి, ఫ్యామిలీ ఆడియన్స్‌కి నచ్చే విధంగా ఈ చిత్రం ఉంటుంది' అని చెప్పారు.




లక్ష్మణ్ చిన్నా

తెలుగులో పా..పా..

తమిళంలో విశేష ప్రేక్షకాదరణ పొందిన చిత్రం 'దా...దా...'. ఈ చిత్రాన్ని కన్నడలో ఒలింపియా మూవీస్ సంస్థ ఎస్.అంబేత్ కుమార్ సమర్పించగా తెలుగులో నీరజ సమర్పిస్తున్నారు. పాన్ ఇండియా మూవీస్, జె కె ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా ఎమ్మెస్ రెడ్డి నిర్మాతగా శ్రీకాంత్ నూనెపల్లి, శశాంక్ చెన్నూరు సహ నిర్మాతలుగా దీన్ని 'పా...పా...'గా మన ముందుకు తీసుకొస్తున్నారు.

ఈ సందర్భంగా నిర్మాత ఎం.ఎస్.రెడ్డి మాట్లాడుతూ, 'తమిళంలో మంచి యూత్‌ఫుల్, లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా నిలిచి కోట్ల రూపాయలు వసూళ్లు చేసిన 'దా...దా...'ని 'పా...పా...'గా తెలుగులో తీసుకొస్తున్నాం. అతి త్వరలో గ్రాండ్‌గా ట్రైలర్ లాంచ్ చేస్తాం' అని తెలిపారు.



నా లైఫ్‌లో ఫస్ట్ టైమ్..



వేణు

వేణు తొట్టెంపూడి, అవంతిక మిశ్రా లీడ్ రోల్స్‌లో నటించిన వెబ్ సిరీస్ 'అతిథి'. రాండమ్ ఫ్రేమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై దర్శకుడు భరత్ వైజీ రూపొందించారు. దర్శకుడు ప్రవీణ్ సత్తారు షో రన్నర్‌గా వ్యవహరించిన ఈ సిరీస్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో నేటి నుంచి స్ట్రీమింగ్ అవుతోంది.

ఈ సందర్భంగా హీరో వేణు మాట్లాడుతూ, 'కొందరు క్లాసీగా ఉందని, మరికొందరు మాస్ ఎలిమెంట్స్ ఉన్నాయని అంటున్నారు. నన్ను అడిగితే ఇదొక కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ మూవీ లాంటిది. ఇందులో కామెడీ, సస్పెన్స్, డ్రామా, సెంటిమెంట్ అన్నీ ఉన్నాయి. హర్రర్ ఎలిమెంట్స్ తక్కువ. అందుకే ఫ్యామిలీ ఆడియెన్స్ అంతా కలిసి హాయిగా చూడొచ్చు. నా కెరీర్‌లో ఫస్ట్ టైమ్ హర్రర్ కంటెంట్‌లో నటించాను. నా పర్‌ఫార్మెన్స్‌కు మంచి పేరొస్తుందంటే ఆ క్రెడిట్ దర్శకుడు భరత్‌కే ఇవ్వాలి. ప్రవీణ్ సత్తారు ఈ సిరీస్ కోసం మంచి ఎఫర్ట్ పెట్టారు' అని చెప్పారు.

ఎవరూ చూపించని అంశాలు

సీనియర్ నటి జయలలిత సమర్పకులుగా వ్యవహరిస్తూ ఓ కీలక పాత్రలో నటిస్తున్న చిత్రం 'రుద్రంకోట'. ఏఆర్ కె విజువల్స్ పతాకంపై రాము కోన దర్శకత్వంలో అనిల్ ఆర్కా కండవల్లి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రుద్ర, శక్తి, విభీష హీరో, హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమా ఈనెల 22న స్క్రీన్ మాక్స్ సంస్థ ద్వారా గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు రాముకోన మీడియాతో మాట్లాడుతూ, 'ఇప్పటి వరకు అన్ని మేజర్ టీవీ ఛానల్స్‌లో దాదాపు ఐదు వేలకు పైగా ఎపిసోడ్స్ డైరెక్ట్ చేశాను. జీ తెలుగు, మాటీవీకి సీరియల్ ప్రొడక్షన్ కూడా చేశాను. ఆ సమయంలోనే ఈ సినిమాకి డైరెక్ట్ చేసే ఛాన్స్ వచ్చింది. రుద్రం కోట దగ్గర జరిగిన కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా ఈ చిత్రం చేశాం. శ్మశాన వాటికలో పెరిగి, పెద్దైన ఓ యువకుడి ప్రేమకథా చిత్రమిది. ఇప్పటి వరకు ఎవరూ చూపించని అంశాలను చూపిస్తున్నాం. అలాగే అండర్ కరెంట్‌గా మంచి సందేశం కూడా అందిస్తున్నాం. కోటమ్మ పాత్రలో జయలలిత అద్భుతంగా నటించారు. ఇందులో ప్రతి పాత్ర సినిమాకు కీలకంగా ఉంటుంది. దీనికి సుభాష్ ఆనంద్, నిరంజన్ ఇద్దరు సంగీత దర్శకులు. ఇందులో 5 పాటలు ఉన్నాయి. ఇటీవల టిప్స్ ఆడియో కంపెనీ ద్వారా పాటలు విడుదలై, మంచి వ్యూస్‌తో దూసుకెళ్తున్నాయి. దర్శకుడిగా నాకు రాజమౌళి ఆదర్శం' అని తెలిపారు.



రాము కోన

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.



కాంగ్రెస్ మాటలు సంతకం లేని డెబిట్ చెక్కుల్లాంటివి

- ఆ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు నెలలకో సీఎం
- అరచేతిలో వైకుంఠం చూపిస్తున్న కాంగ్రెస్
- పెద్ద శంకరంపేటలో డబుల్ బెడ్‌రూమ్‌లను ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ పెద్ద శంకరంపేట

'కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు సంతకం లేని డెబిట్ చెక్కులాంటివని, అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని, వారి మాటలను ఎవ్వరూ నమ్మే పరిస్థితిలో లేరని వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా పెద్ద శంకరంపేటలో రూ.564 లక్షలతో నిర్మించిన 96 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఆయన ప్రారంభించి లబ్దిదారులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి పేరు ఢిల్లీ నుంచి రావాల్సి వస్తుందని, అందుకే ఆరు నెలలకో సీఎం మారతారన్నారు. అలాగే, ఆరు నెలలకోసారి కర్ఫ్యూ, ఆరు గంటల కరెంటు మాత్రమే ఉంటుందని తెలిపారు. పరిశ్రమలకు వారంలో రెండు రోజులు పవర్ హాలిడే ఉంటుందన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ అధికారంలో ఉందని అక్కడ కేవలం రూ.600 పింఛన్ మాత్రమే ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసపూరిత మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో చేయని అభివృద్ధి పనులను తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలనలో కాలిపోయిన మోటార్లు పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు ఉండేవన్నారు. కాళేశ్వరం నీటిని పెద్ద శంకరంపేట మండలంలోని ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి అందిస్తామని హామీ ఇచ్చారు. సబ్ మార్కెట్ యార్డ్‌ను ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయం మేరకు నూతన పూర్తిస్థాయి మార్కెట్ యార్డుగా తొందరలో ప్రకటిస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో త్వరలో వస్తుందని, చాలా అద్భుతంగా ఉంటుందన్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో అన్ని కేసులు, కొట్లాటలే తప్ప అభివద్ధి ఏమాత్రం జరగలేదన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత నారాయణఖేడ్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, నియోజకవర్గంలో ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా మూడవసారి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా నిపుణుల కమిటీని వేయండి

అదానీ-హిండెన్‌బర్గ్ కేసులో సుప్రీంను కోరిన పిటిషనర్

- ప్రస్తుత సభ్యులకు పరస్పర విరుద్ధ ప్రయోజనాలున్నాయని వాదన



న్యూఢిల్లీ : అదానీ-హిండెన్‌బర్గ్ కేసుకు సంబంధించి గతంలో నియమించిన నిపుణుల కమిటీలోని సభ్యులకు పరస్పర విరుద్ధ ప్రయోజనాలు ఉన్నాయని, కాబట్టి కొత్తగా కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టును పిటిషనర్ కోరారు. అదానీ గ్రూపులో అవకతవకలపై హిండెన్‌బర్గ్ నివేదిక బహిర్గతమైన తర్వాత మదుపుదారుల సొమ్ము ఆవిరికావడం వెనుక దర్యాప్తు సంస్థ వైఫల్యం ఏమైనా ఉన్నదా అనే విషయాన్ని తెలుసుకునేందుకు సుప్రీంకోర్టు మార్చిలో నిపుణుల కమిటీని నియమించింది. దీనికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఏఎం సప్రే నేతృత్వం వహించారు. ఈ కమిటీలో మాజీ బ్యాంకర్లు కేవీ కామత్, ఓపీ భట్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని, సెక్యూరిటీల న్యాయవాది సోమశేఖర్ సుందరేశన్, హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జేపీ దేవ్‌ధర్ సభ్యులుగా ఉన్నారు. అంతకుముందు కేంద్ర ప్రభుత్వం కొందరు సభ్యుల పేర్లను సూచిస్తూ సుప్రీంకోర్టుకు సీల్డ్ కవరులో వివరాలు అందించింది. అయితే ఆ పేర్లను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. సొంతగా నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది.

ఆరుగురు సభ్యులతో కూడిన ఈ కమిటీ మే 8న సీల్డ్ కవరులో నివేదిక అందజేసింది. అయితే కమిటీలోని సభ్యులలో చాలా మందికి పరస్పర విరుద్ధ ప్రయోజనాలు ఉన్నాయని పిటిషనర్ కోర్టు దృష్టికి తెచ్చారు. 'కమిటీ సభ్యుడైన ఓపీ భట్ ఎస్‌బీఐ మాజీ ఛైర్మన్. ఆయన ప్రస్తుతం ప్రముఖ పునరుత్పాదక ఇంధన కంపెనీ గ్రీన్‌కోకు ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. 2022 మార్చి నుండి గ్రీన్‌కో, అదానీ గ్రూప్ కలిసి భాగస్వామ్యం కోసం కృషి చేస్తున్నాయి. దేశంలోని అదానీ గ్రూప్ సంస్థలకు ఇంధనాన్ని అందించే విషయంపై కలిసి పనిచేస్తున్నాయి. ఈ భాగస్వామ్యానికి సంబంధించి గ్రీన్‌కో సంస్థ 2022 మార్చి 14న పత్రికా ప్రకటన కూడా విడుదల చేసింది' అని పిటిషనర్ తెలిపారు. పైగా ఎస్‌బీఐ సహా పలు బ్యాంకులకు రుణాలు ఎగవేసిన ఆర్థిక నేరగాడు, మద్యం వ్యాపారి విజయ్ మాల్యాకు రుణాలు జారీ చేయడంలో అవకతవకలకు పాల్పడ్డారన్న అభియోగంపై భట్‌ను 2018 మార్చిలో సీబీఐ విచారించిందని కోర్టు దృష్టికి తెచ్చారు. పిటిషన్‌లో పొందుపరచిన వివరాల ప్రకారం... 2006-11 మధ్యకాలంలో భట్ ఎస్‌బీఐ ఛైర్మన్‌గా ఉన్నప్పు డు మాల్యా కంపెనీలకు అనేక రుణాలు మంజూరయ్యాయి. మాల్యా కంపెనీల ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్నదని తెలిసినప్పటికీ ఎస్‌బీఐ నేతృత్వంలోని కన్సార్టియం ఎలాంటి ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించలేదు. నిపుణుల కమిటీలోని మరో సభ్యుడు కేవీ కామత్ పేరు ఐసీఐసీఐ బ్యాంక్ కుంభకోణం కేసులో సీబీఐ ఎఫ్ఐఆర్‌లో ఉంది. సెబీ బోర్డు సహా అనేక వేదికల ఎదుట అదానీ తరఫున న్యాయవాది సోమశేఖర్ సుందరేశన్ వాదించారు. కాగా ఇలా పరస్పర విరుద్ధ ప్రయోజనాలు కలిగిన వారి స్థానంలో ఆర్థిక, న్యాయ, స్టాక్ మార్కెట్ రంగాల నుండి అలాంటి ప్రయోజనాలు లేని నిపుణులతో కొత్తగా కమిటీని నియమించాలని సుప్రీం కోర్టును పిటిషనర్ కోరారు.

ఆర్థిక ఇబ్బందులతో తాపీ మేస్త్రి ఆత్మహత్య

నవతెలంగాణ - నార్సింగి

ఆరోగ్యం సహకరించక పనికి వెళ్లకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడి మనస్తాపంతో తాపీ మేస్త్రి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మెదక్ జిల్లా నార్సింగిలో మంగళవారం జరిగింది. ఎస్ఐ అహ్మద్ మోహిద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగికి చెందిన రాకాసి విఠల్(52) వృత్తి రీత్యా తాపీ మేస్త్రీ. విఠల్, అరుణ దంపతులకు 18 ఏండ్ల వయసు గల కవల పిల్లలు అజయ్, అరుణ ఉన్నారు.

కాగా, నాలుగేండ్లుగా కాళ్ల నొప్పులతో బాధపడుతున్న విఠల్.. ఆరోగ్యం సహకరించకపోవడంతో పనులకు వెళ్లలేకపోతున్నాడు. ఒక రోజు పనికి వెళ్లినా చాలా రోజుల వరకు నొప్పులతో బాధపడేవాడు. దాంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. తన పనులు కూడా చేసుకోలేకపోవడం, పనికి వెళ్ల లేకపోవడంతో కలుగుతున్న ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెందాడు. దాంతో సోమవారం రాత్రి 10 గంటలకు పట్టణ శివారులోని సహకార సంఘం భవనం వద్ద నున్న బస్ స్టాండ్ పైకప్పులోని ఇనుప రాడ్డుకు నైలాన్ తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని రామాయంపేట ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించాడని వైద్యులు తెలిపారు. మృతుని భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

మహిళల 33 శాతంలో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు

ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి

డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

చట్టసభల్లో మహిళలకు కల్పించిన 33శాతం రిజర్వేషన్లలో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేంద్రం ప్రవేశపెట్టిన మహిళా బిల్లును స్వాగతిస్తున్నట్టు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో లబ్ధిపొందడం కోసమే బీజేపీ 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిందన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన 50 శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత ఐఏఎస్ అధికారి జి.కృష్ణయ్యను హత్య చేసిన ఆనంద్ మోహన్ శిక్షను తగ్గించి జైలు నుంచి ఎందుకు విడుదల చేశారో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, ఇండియా కూటమిలో ఉన్న బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈడీ కేసులను తప్పించుకోవడం కోసమే కవిత మహిళా బిల్లు కోసం ధర్నా చేసిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్‌లో మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సంఖ్య కేవలం ఆరుగురు ఆధిపత్య వర్గాలకు చెందిన వారేనన్నారు. నిజంగా కవితకు చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్‌లో మహిళకు రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలు అమలకు ఆచరణ సాధ్యం కావని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఒరిగిందేమీలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న పార్టుటైమ్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు ఆయన బహిరంగ లేఖ రాశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దయానందరావు, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, అధికార ప్రతినిధులు డా.దేశగాని సాంబశివ గౌడ్, అరుణక్వీన్, జక్కని సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌డీఎఫ్ తీర్మానాలను పాలసీలుగా అమలు చేయండి : ప్రవీణ్‌కుమార్‌కు ఆకునూరి మురళి వినతి

తెలంగాణలో విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని మాజీ ఐఏఎస్ అధికారి, సోషల్ డెమొక్రటిక్ ఫోరం (ఎస్‌డీఎఫ్) కన్వీనర్ ఆకునూరి మురళి విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీఎస్పీ కార్యాలయంలో ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ఆయన కలిశారు. సోషల్ డెమొక్రటిక్ ఫోరం (ఎస్‌డీఎఫ్) చేసిన తీర్మానాలను పాలసీలుగా అమలు చేయాలని ఆకునూరి మురళి కోరారు. రాష్ట్రంలో 40 లక్షల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

దేశంలో బీసీ కులగణన చేపట్టడంలో కేంద్రం నిర్లక్ష్యం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ విద్యను ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో వ్యవసాయ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. రైతు బంధు కౌలు రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌డీఎఫ్ కో కన్వీనర్లు రేగట్టే వెంకటరెడ్డి, ప్రొఫెసర్ లక్ష్మినారాయణ, డాక్టర్.ప్రీతి దయాల్, డాక్టర్.రమా, డాక్టర్.జగదీశ్వర్ ఉన్నారు.

రాజస్థాన్‌ను దేశంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం

ఆ రాష్ట్ర సీఎం అశోక్ గెహ్లాట్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాజస్థాన్‌ను దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తున్నదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ అన్నారు. భౌగోళిక పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ, రాజస్థాన్ వేగంగా అభివృద్ధి చెందుతున్నదని చెప్పారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం "మిషన్-2030"ని ప్రారంభించిందనీ, ఇది రాజస్థాన్ పురోగతిని పదిరెట్లు వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ ప్రణాళిక తమ కలల రాజస్థాన్‌గా మార్చడానికి రూపొందించబడిందని గుర్తు చేశారు. ఈ చొరవలో భాగంగా, ఒక సమగ్ర "విజన్-2030" పత్రం తయారు చేయబడుతున్నదనీ, రెండు కోట్ల మంది ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నామన్నారు. అశోక్ గెహ్లాట్ సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని వలస రాజస్థానీ కమ్యూనిటీ, పారిశ్రామికవేత్తలు, ఇతర వాటాదారులతో మారియట్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన సమావేశం సామూహిక చర్చల్లో పాల్గొన్నారు. రాజస్థాన్ అభివృద్ధి, భవిష్యత్తు గమనాన్ని నిర్దేశించే లక్ష్యంతో రాబోయే విజన్-2030 డాక్యుమెంట్ కోసం విలువైన సూచనలను ఆహ్వానితుల నుంచి స్వీకరించారు. రాష్ట్ర ప్రగతి పయనంలో వలస వచ్చిన రాజస్థానీయులు ఆన్‌లైన్ , ఇతర మార్గాల ద్వారా వీలైనంత ఎక్కువ మంది తమ సూచనలను అందించాలని విజ్ఞప్తి చేశారు. దేశాభివద్ధికి రాజస్థాన్‌కు చెందిన పారిశ్రామికవేత్తలు చేస్తున్న గణనీయమైన కషిని గుర్తించారు. జీడీ బిర్లా, జమ్నాలాల్ బజాజ్ తదితర ప్రముఖ వలస రాజస్థానీయులు మహాత్మాగాంధీతో పాటు స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్రలు పోషించారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి గెహ్లాట్ తన మొదటిసారి



ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజస్థాన్ ఫౌండేషన్ స్థాపనను హైలైట్ చేశామన్నారు. ఇది వలస రాజస్థానీలు రాజస్థాన్ మధ్య బంధాన్ని బలోపేతం చేసిందని గుర్తుచేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి, రాజస్థాన్ జీడీపీ రూ. 15 లక్షల కోట్లకు చేరుతుందనీ, 2030 నాటికి రూ. 30 లక్షల కోట్లను అధిగమించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో 1.50 లక్షల కిలోమీటర్ల రహదారుల నిర్మాణంలో అద్భుతమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ పౌండేషన్ చైర్మెన్ ధీరజ్ శ్రీవాస్తవ, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

రష్యాతో మాకున్న సంబంధాలతో మీకేం పని?

మక్రాన్‌తో సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ అధ్యక్షుడు

మాస్కో : సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్(సీఏఆర్), రష్యా దేశాల మధ్యగల సంబంధాలతో ఫ్రాన్స్‌కు సంబంధం లేదని సీఏఆర్ అధ్యక్షుడు ఫాస్టిన్ అర్చాంగె టోడేరా ఫ్రెంచ్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మక్రాన్‌తో అన్నాడని ఫ్రెంచ్ ప్రభుత్వ వార్తా సంస్థ ఓ రిపోర్టులో పేర్కొంది. క్యూబాలో జరగనున్న జీ-77 శిఖరాగ్ర సమావేశానికి వెళుతూ బుధవారంనాడు మక్రాన్‌ను ప్యారిస్‌లో కలిసినప్పుడు టోడేరా ఇలా వ్యాఖ్యానించినట్టు ఆ వార్తా సంస్థ పేర్కొంది. రెండు దేశాల మధ్య రక్షణ, శిక్షణ సంబంధిత ఒప్పందం అమలులో భాగంగా సిఏఆర్ రష్యకు సహకరిస్తోందని, దీనిలో వ్యాపారం ఏమీ లేదని ఆ దేశ అధ్యక్షుడు అన్నారు.

రష్యాతో సహకరించటం, వాగ్నర్ గ్రూపు సీఏఆర్ లో కార్యకలాపాలను నిర్వహించటంవల్ల ఇరు దేశాల మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించటం కోసం గతవారం ఫ్రెంచ్ అధ్యక్షుడు మక్రాన్ టోదేరాను కలిశారు. సార్వభౌమాధికారాన్ని పరస్పరం గౌరవిం చటం, స్థిరత్వం కోసం పనిచేయటం, సానుకూల వాతా వరణంలో చర్చలను జరపటంవంటి విషయాలపైన కలిసి పనిచేయాలని ఇరుదేశాల నాయకులు అంగీకరిం చారని ఫ్రెంచ్ ప్రెసిడెంట్ ఆఫీస్ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఫ్రాన్స్‌తో బలమైన సంబంధాలను కలిగివుండటానికి టోదేరా తన మద్దతు పలుకుతూ రష్యాతో కూడా భాగస్వామ్యం ఉంటుందని చెప్పాడు. మాలి, బర్కినా ఫాసోతో సహా సెంట్రల్ ఆఫ్రికన్ దేశాల భద్రతకు రష్యా నమ్మకమైన భాగస్వామిగా ఉందని ఆయన అన్నాడు. అనేక సంవత్సరాలుగా ఆఫ్రికాలోని మాజీ వలస దేశాల అంతర్గత విషయాలలో ఫ్రాన్స్



జోక్యం చేసుకుంటోందనే ఆరోపణలు ఉన్నాయి. సాహేల్ ప్రాంతంలో జిహాదిస్టు తిరుగుబాట్లను ఎదుర్కోవటంలో ఫ్రెంచ్ సైన్యం విఫలమైందనే విమర్శ ఉంది. ఈ సంవత్సరం జులై నెలలో నైజర్‌లో జరిగిన తిరుగు బాటులో అధికారం కోల్పోయిన మహమ్మద్ బజోమ్‌కు అనుకూలంగా నయావలసవాదాన్ని కొనసాగి ంచటం కోసం ఫ్రాన్స్ జోక్యం చేసుకుంటోందన్న విమర్శ ఉంది. ఈ నేపథ్యంలో ఒక ఫ్రెంచ్ వలస దేశంగా సీఏఆర్ తన సార్వభౌమత్వాన్ని రక్షించుకోవటానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తుందని ఆ దేశ అధికార ప్రతినిధి చెప్పారు.

భారత్‌తో వాణిజ్య చర్చలు కొనసాగుతాయి : బ్రిటన్

లండన్ : కెనడాలో సిక్కు వేర్పాటువాద నాయకుడి హత్యపై వచ్చిన తీవ్రమైన ఆరోపణలు భారత్‌తో సాగుతున్న తమ వాణిజ్య చర్చలను ప్రభావితం చేయబోవని బ్రిటన్ ప్రభుత్వం మంగళవారం తెలిపింది. భారత్-బ్రిటన్ సంబంధాలను ఈ అంశం ప్రభావితం చేస్తుందా అని ప్రధాని రిషి సునాక్ ప్రతినిధిని ప్రశ్నించగా, కెనడా అధికారులతో బ్రిటన్ టచ్‌లో వుందని చెప్పారు. ఖలిస్తాన్ టైగర్ ఫోర్స్ చీఫ్ హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యతో భారత్‌కు సంబంధాలున్నాయని వచ్చిన 'విశ్వసనీయమైన ఆరోపణలు'ను పరిశీలిస్తున్నామని సోమవారం కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడెయు ప్రకటన చేసిన నేపథ్యంలో కెనడా, భారత్ దౌత్యవేత్తను బహిష్కరించింది.

కాగా కెనడా ప్రధాని చేసిన వ్యాఖ్యలను "అసంబద్ధమైనవి, దురుద్దేశపూరితమైనవి"గా పేర్కొంటూ భారత విదేశాంగ శాఖ మంగళవారం వాటిని నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది.

గోప్యత ఎందుకో...!

- వికలాంగుల సమాచారాన్ని దాచిపెడుతున్న కేంద్రం
- సామాజిక, ఆర్థిక వివరాల ఊసే లేదు
- కుంటిసాకులతో తప్పించుకునే ప్రయత్నం

న్యూఢిల్లీ : వికలాంగుల నమోదు సమయంలో సేకరించిన సామాజిక, ఆర్థిక సమాచారాన్ని బహిర్గతం చేయరాదని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దివ్యాంగులకు గుర్తింపు కార్డులు (యూడీఐడీ) జారీ చేసే నిమిత్తం గత ఆరు సంవత్సరాలుగా కేంద్రం వారి పేర్లను నమోదు చేస్తోంది. ఈ క్రమంలోనే వారి సామాజిక, ఆర్థిక సమాచారాన్ని సేకరించింది. అయితే అందులో నాణ్యత లేదని, అందుకే సమాచారాన్ని బయటపెట్టడం లేదని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ చెబుతోంది.

వికలాంగుల నమోదు సమయంలో వారి కులం, విద్యార్హతలు, ఉద్యోగం, ఆదాయం (వ్యక్తిగత, కుటుంబ), వివాహితులా అవివాహితులా అనే వివరాలు తీసుకున్నారు. అయితే వాటిని అధికారులు గోప్యంగా ఉంచుతున్నారు. వికలాంగులకు సంబంధించిన సమాచారం పైనే దృష్టి కేంద్రీకరించామని, అనేక ప్రశ్నలను ఐచ్ఛికం చేశామని, చాలా మంది వాటికి సమాధానం ఇవ్వలేదని అధికారులు తెలిపారు. దివ్యాంగ సర్టిఫికెట్ జారీ చేయడమే సమాచార సేకరణ ప్రధాన ఉద్దేశమని, పత్రాన్ని అనేక ప్రశ్నలతో నింపి చాంతాడంత బారున తయారు చేయలేదని, పైగా అన్ని అంశాలనూ సరిచూడడం సాధ్యం కాదని సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖలో కార్యదర్శిగా వ్యవహరిస్తున్న రాజేష్ అగర్వాల్ చెప్పారు.

అంతా దాపరికమే

దేశంలోని 94 లక్షల యూడీఐడీ రిజిస్ట్రేషన్ల నుంచి సేకరించిన సగటు సమాచారాన్ని సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ ప్రచురించింది. అయితే అందులో సామాజిక, ఆర్థిక సమాచారం మాత్రం లేదు. సామాజిక, ఆర్థిక సమాచారం సహా వికలాంగులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని క్రోడీకరించడమే ప్రాజెక్ట్ ఉద్దేశమని గతంలో మంత్రిత్వ శాఖ తెలిపింది.

కానీ ఆచరణలో మాత్రం సామాజిక, ఆర్థిక సమాచారాన్ని గోప్యంగా ఉంచింది. సామాజిక, ఆర్థిక అంశాలకు సంబంధించిన ప్రశ్నలకు ఎంతమంది వికలాంగులు సమాధానం ఇవ్వలేదో కూడా మంత్రిత్వ శాఖ చెప్పడం లేదు. వ్యక్తిగత-కుటుంబ ఆదాయం ఎంత, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారా, ఉద్యోగం చేస్తున్నారా, వృత్తి ఏమిటి, ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ/జనరల్ కేటగిరీలో దేనికి చెందిన వారు, విద్యార్హతలు ఏమిటి వంటి ప్రశ్నలకు వికలాంగులు ఇచ్చిన సమాధానాలను కూడా ప్రభుత్వం గోప్యంగానే ఉంచింది.

ఐచ్ఛిక ప్రశ్నలే అధికం

సమాచారాన్ని అంత గోప్యంగా ఎందుకు ఉంచుతున్నారన్న ప్రశ్నకు ఓ అధికారి సమాధానమిస్తూ 'వివాహం అయిందా కాలేదా అని అడిగిన ప్రశ్నకు కేవలం 15% మంది మాత్రమే సమాధానం ఇచ్చారు. ఇది సరిపోదు. ఆదాయం వివరాలు అడిగితే 40% మంది మాత్రమే ఇచ్చారు. ఇచ్చిన సమాచారం సరైనదా కాదా అని నిర్ధారించుకోవడం కూడా మాకు కష్టంగా ఉంది' అని బదులిచ్చారు. వైద్య పరమైన సమాచారాన్ని, వికలాంగ సంబంధమైన సమాచారాన్ని కేవలం వైద్యులు మాత్రమే నిర్ధారించగలరని చెప్పారు. వికలాంగులా కాదా అనే ప్రశ్నకు మాత్రమే తప్పనిసరిగా సమాధానం ఇవ్వాలని కోరామని, చాలా ప్రశ్నలు ఐచ్ఛికమేనని వివరించారు. ఏదేమైనా వికలాంగుల సమాచారాన్ని బయటపెట్టకుండా ప్రభుత్వం కుంటిసాకులు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది.

అయితే ఇక్కడ ఓ విషయాన్ని అధికారులు గోప్యంగా ఉంచుతున్నారు. ప్రత్యేక విద్యార్హతలు, ఒకేషనల్ శిక్షణా కార్యక్రమాలు, నైపుణ్య శిక్షణ, స్కాలర్‌షిప్పులు వంటి అంశాలలో ప్రతిభ చూపిన దివ్యాంగులకు మంత్రిత్వ శాఖ కొన్ని ప్రయోజనాలు కల్పించింది. కానీ ఆ వివరాలు కూడా ప్రభుత్వం బయటపెట్టలేదు. వికలాంగులను 'డిజిటల్ ఇండియా'తో అనుసంధానం చేస్తామని ప్రభుత్వం గొప్పలు చెప్పినప్పటికీ వారి కంప్యూటర్, మొబైల్, ఇంటర్నెట్ వినియోగంపై ప్రశ్నలేవీ అడగలేదు. ఆరో రౌండ్ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేకు సంబంధించిన సమాచార పత్రం నుండి వికలాంగ సంబంధమైన ప్రశ్నలను తొలగించడంపై ప్రతిపక్షాలు ఇప్పటికే ప్రభుత్వంపై విమర్శల దాడి చేశాయి.

బిజినెస్

బీఓఎం వార్షికోత్సవ వేడుకలు



విజయవాడ : ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బీఓఎం) 89వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను విజయవాడ జోనల్ ఆఫీసులో నిర్వహించారు. ఇటీవల ఈ వేడుకను జోనల్ మేనేజర్ జీఎస్‌డీ ప్రసాద్, డిప్యూటీ జోనల్ మేనేజర్ రజిని కుమార్ లాంచనంగా ప్రారంభించారని బీఓఎం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా మిత్రా హాస్పిటల్స్, న్యూసిటీ బ్లడ్ బ్యాంక్‌తో కలిసి మెడికల్ చెకప్, రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తమ బ్యాంక్ సిబ్బంది రక్తదానం చేశారు. వివిధ శాఖలకు చెందిన ఖాతాదారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఖాతాదారులే తమ బ్యాంక్‌ను ఉన్నత స్థానంలో నిలిపుతున్నారని జిఎస్‌డి ప్రసాద్ అన్నారు. మరింత మెరుగైన సేవలను అందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ జోనల్ ఆఫీసు స్టాఫ్, నగరంలోని పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఒరైమో నుంచి కొత్త ఫ్రీపాడ్స్ లైట్ ఇయర్‌బడ్స్ విడుదల



హైదరాబాద్ : ఆడియో ఇన్నోవేషన్ ఉత్పత్తుల కంపెనీ ఒరైమో కొత్తగా 'ఫ్రీపోడ్స్ లైట్ ఇయర్‌బడ్స్‌ను విడుదల చేసింది. ఒకసారి ఛార్జింగ్ చేస్తే 40 గంటల పాటు వీడిని వాడుకోవచ్చని ఆ సంస్థ పేర్కొంది. కేవలం 10 నిమిషాలు ఛార్జింగ్ చేస్తే 120 నిమిషాల వరకు వినియోగించవచ్చని తెలిపింది. దీని ధర రూ.1000 దిగువన ఉంటుందని పేర్కొంది. తమ ఉత్పత్తులకు బాలీవుట్ నటీ మృణాల్ ఠాకూర్‌తో క్యాంపెయిన్ చేస్తోన్నట్లు తెలిపింది. ఫ్రీపోడ్స్ క్రిస్టల్ క్లియర్ ధ్వనీతో సంగీత ప్రియులకు మంచి అనుభూతిని అందిస్తుందని వెల్లడించింది.

త్వరలో ట్విట్టర్ వాత..!

- సబ్‌స్క్రిప్షన్ ఫీజు చెల్లించాల్సిందే

వాషింగ్టన్ : ప్రముఖ సామాజిక మీడియా దిగ్గజం ట్విట్టర్ (ఎక్స్) యూజర్లకు వాత పెట్టనుంది. ప్రతీ వినియోగదారుడు నెలకు సబ్‌స్క్రిప్షన్ ఫీజు చెల్లించాల్సి రానుంది. ఈ విషయాన్ని స్వయంగా ఎక్స్ అధినేత ఎలన్ మస్క్ వెల్లడించారు. మస్క్ సబ్‌స్క్రిప్షన్ ఫీజును అమలు చేయనున్నట్లు ఇజ్రాయిల్ ప్రధాని నేతన్యాహుతో జరిగిన భేటీలో మస్క్ తెలిపారు. ఎక్స్‌ను వాడే వారు ప్రతి నెలా ఎంతో కొంత చెల్లించాల్సి ఉంటుందన్నారు. అయితే ఎంత మొత్తమనేది ఆయన వెల్లడించలేదు. ఎక్స్‌లో ప్రస్తుతం 55 కోట్ల నెలవారి వినియోగదారులు ఉండగా.. రోజుకు సగటున 10-20 కోట్ల పోస్టులు పెడుతుంటారన్నారు. ప్రస్తుతం బ్లూటిక్ సబ్‌స్క్రిప్షన్ అయినా ఎక్స్ ప్రీమియం కోసం ప్రతీ నెలకు రూ.900 వసూలు చేస్తోంది.

త్వరలోనే ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ లేని వారి నుంచి కూడా ఛార్జ్ వసూలు చేయాలనేది ఎలన్ మస్క్ నిర్ణయంగా ఉంది. అదే జరిగితే ఎక్స్ వాడకం దారులు భారీగా తగ్గిపోయే ప్రమాదం ఉంది.

బిల్డర్లకు 'రెరా' జరిమానాలు

నిబంధనలు ఉల్లంఘిస్తే తప్పదు

చైర్మెన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ హెచ్చరిక

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) రిజిస్ట్రేషన్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థలపై పాలకమండలి కన్నెర్ర చేసింది. మౌఖికంగా చెప్పినా, షోకాజ్ నోటీసులు జారీ చేసినా, పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంస్థలపై 'రెరా' చైర్మెన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ కొరడా ఝుళిపించారు. పలు సంస్థలకు భారీ మొత్తంలో జరిమానాలు విధించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా సొంతింటి కలలు నెరవేరుస్తామంటూ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్న మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కొంపల్లిలోని శ్రీనివాసం డెవలపర్స్ సంస్థకు రూ. 3 లక్షలు, కుత్బుల్లాపూర్ సుచిత్ర ప్రాంతంలోని డీఎస్ఎస్ ఇన్ఫ్రా కంపెనీకి రూ.36.50 లక్షలు, సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని సువర్ణ భూమి ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థకు రూ.25 లక్షలు అపరాధరుసుముగా విధిస్తూ మంగళవారం ఆదేశాలు జారీచేశారు. 'రెరా' నిబంధనలు ఉల్లంఘించి ఈ సంస్థలు అడ్వర్ టైజింగ్, మార్కెటింగ్ కార్యక్రమాలు చేపడుతున్నాయని చైర్మెన్ వివరించారు. 'రెరా' వినియోగదారుల పక్షాన నిలుస్తుందనీ, వారి హక్కులకు భంగం కలిగితే చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు.

భూ నిర్వాసితులను బెదిరించి..

- ఎకౌంట్‌లో నగదు జమ చేయడం పద్ధతి కాదు
- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు

నవతెలంగాణ-బోనకల్

నాగపూర్ - అమరావతి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించాలని, వెంటనే జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ రైతులతో చర్చించి ధర నిర్ణయించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు, నిర్వాసితుల ఉద్యమ కన్వీనర్ తకెళ్ళపాటి భద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామంలో మంగళవారం నాగపూర్ - అమరావతి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి భూ నిర్వాసితులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. రెవెన్యూ అధికారులు రైతులతో చర్చలు జరిపి రైతులను సానుకూలంగా ఒప్పించాలే గానీ రైతులను బలవంతం చేయడం, కోర్టులో డబ్బులు డిపాజిట్ చేస్తామని, కోర్టులో నుంచి డబ్బులు తీసుకోవడం బహు కష్టం అని బెదిరించి ఎకౌంట్ పాస్ పుస్తకాలు నకళలు వసూలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. కలెక్టర్ ధర నిర్ణయం చేయాల్సి ఉంటుందని, అలా కాకుండా గ్రామానికొక ధర చెప్పి రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. భూ నిర్వాసితులు ధర నిర్ణయం జరిగే వరకు, ఇతర సమస్యలు పరిష్కారంపై హామీ ఇచ్చే వరకు ఐక్యంగా భూ నిర్వాసిత రైతులు ఉద్యమం చేయాలని కోరారు. సమావేశంలో సంఘం మండల కార్యదర్శి తూళ్ళూరి రమేష్, సీపీఐ(ఎం) మధిర పట్టణ మాజీ కార్యదర్శి పాపినేని రామనర్సయ్య, భూ నిర్వాసిత రైతులు నాగండ్ల శ్రీధర్, మందడుపు రవీంద్ర, సాధినేని వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.